తెలుగులో

# అలంపుర క్షేత్ర సాహిత్య సమీక్ష

రచయిత

డా॥ పి. శ్రీనివాసులు ఎం.ఎ.,

1995

తెలుగులో

# అలంపుర క్షేత్ర సాహిత్య సమీక్ష

రచయిత

డా॥ పి. శ్రీనివాసులు ఎం.ఏ.,

1995

ప్రథమ ముద్రణము : 19[illegible]

ప్రతులు : 1000

వెల : రూ. 75-[illegible]

This book is published with the financial assistance of Tirumala - Tirupati Devasthanams undertheir Scheme "Aid to Publish ReligiousBooks."

NKATES
RAL LIBR
Acc.
Date
PATI

Printed at :
Sri Satya Sai Printers
TIRUPATI

## —కృతజ్ఞతాంజలులు—

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో "తెలుగులో అలంపురక్షేత్ర సాహిత్యసమీక్ష" అనే అంశంపై పరిశోధన చేయడానికి అవకాశం కల్పించి, వాత్సల్యపూర్వకంగా సహకరించి, అమూల్యమైనసలహాలనిచ్చి ప్రోత్సహించిన డా॥ గార్లపాటిదామోదర నాయుడు గారికి భక్తిపూర్వక కృతజ్ఞతాంజలులు.

నా పరిశోధనకు అవకాశాన్ని, సహకారాన్ని అందించిన తెలుగు అధ్యయన శాఖాధ్యక్షులకు నమస్సుమాంజలులు.

నా పరిశోధనా వ్యాసంగంలో సహకరించిన ఆచార్య కె. సర్వోత్తమరావు గారికి, డా॥ షంపతి గారికి, తెలుగుశాఖ అధ్యాపక బృందానికి, శ్రీయుతులు గడియారం రామకృష్ణశర్మ గారికి, వైద్యం వేంకటేశ్వరాచార్యులు గారికి, కపిలవాయి లింగమూర్తి గారికి.... అలంపుర క్షేత్ర శాసనాన్ని అధ్యయనం చేయడానికి సహకరించిన "ఆంధ్రప్రదేశ్ దేవాలయ శాసన సమీక్ష" కర్త యస్. యస్. రామచంద్రమూర్తి గారికి వినయపూర్వక కుసుమాంజలులు.

పరిశోధనా విషయంలో అన్నివిధాలా సహకరించిన కుమారి కోట శారద, కె.వి. రావు, యస్.ఎస్. శివప్రసాద్, సురేంద్రబాబుగార్లకు కృతజ్ఞతాంజలులు.

పరిశోధన చేయడానికి ప్రోత్సహించిన తల్లిదండ్రులకు, అన్ని విషయాల్లో అండదండలందించిన అన్నలు విజయభాస్కరశాస్త్రి, నాగరాజు, అక్క నాగలక్ష్మి, బావ కళ్యాణరామశాస్త్రి గారికి, నివర్తి విద్యాసాగర్, అక్క రాజేశ్వరిగార్లకు హృదయపూర్వక అభివందనలు

పుస్తకము ముద్రించుటకు తగిన ఆర్థికసహాయము ఇచ్చిన తిరుమల-తిరుపతి దేవస్థానమువారికి మరియు పుస్తకమును అందంగా ముద్రించి శ్రీసత్యసాయి ప్రింటర్స్‌వారికి నా కృతజ్ఞతా సుమాంజలులు సమర్పిస్తున్నాను.

—పి. శ్రీనివాసులు

## — విషయసూచిక —


ప్రస్తావన

మొదటి అధ్యాయం

అలంపురం - చారిత్రక పరిశీలన

రెండో అధ్యాయం

అలంపురం-శాసన వాఙ్మయం

మూడో అధ్యాయం

అలంపురం-కావ్య సాహిత్యం

నాలుగో అధ్యాయం

అలంపురం-జానపద సాహిత్యం

ఉపసంహారం

# తెలుగులో అలంపుర క్షేత్ర సాహిత్య సమీక్ష

## ప్రస్తావన

భారతీయ సాహిత్యం మతంతో ముడివడి ఉంటుంది. భారతీయ భాషల్లోని వివిధ సాహిత్య ప్రక్రియల్లో మతం పూలదండలో దారం వలె తన ప్రత్యేకతను నిలుపుకుంటూ వచ్చింది. భారతదేశం మతాలకు పుట్టినిల్లని చెప్పవచ్చు. భారతదేశంలో ఎన్ని మతాలు పుట్టినా ఆ మత వ్యాప్తికై తగిన విధంగా సాహిత్యం రావడం సాహిత్య ప్రియులకు తెలియందికాదు.

కావ్యాన్ని లౌకికమని, మతాన్ని ఆధ్యాత్మికమని అంటారు. తెలుగు సాహిత్యంలో లౌకికమైన సాహిత్య సాంప్రదాయాల్తో పాటు మతపరమైన సంప్రదాయాన్ని మిళితం చేసినవారు శైవ, వైష్ణవ కవులని చెప్పవచ్చు. భక్తి ప్రధానమైన శైవమత ఆచారాల్ని కావ్యాంగాలతో సమన్వయపరచి అటు కావ్యానందాన్ని, ఇటు భక్తి రసానందాన్ని ఒకేసారి కలిగించినవారు శైవ కవులు. అందువల్లే శివకవుల కావ్యాలు, సాహిత్య కావ్యాలు; మత కావ్యాలుగా కూడ వ్యాప్తి చెందాయి.

మతానికి కేంద్రస్థానంగా పుణ్యక్షేత్రాల్ని చెప్పవచ్చు. పుణ్య క్షేత్రాలను ఆశ్రయించి మతాలు, కళలు అభివృద్ధి చెందాయి.

### క్షేత్రం - నిర్వచనం :

నిఘంటువుల్లో క్షేత్ర శబ్దానికి క్రింది అర్థాలున్నాయి:

శబ్ద రత్నాకరం : పరిమడి, గణితశాస్త్ర విశేషం, పెండ్లాము,
క్షే శరీరము, సిద్ధస్థానము.

బ్రౌన్ : A Field - పంటభూమి, A Place, a Spot - స్థలం,
The body - శరీరం, A wife భార్య, A Sacred Spota, place of piligrimage - పుణ్యభూమి

సూర్యరాయాంధ్ర నిఘంటువు - పరిమడి, నేల, స్థానం, ఉనికిపట్టు,
పుణ్యస్థలం, శరీరం, ఆకాశం, గృహం.

జి యన్. రెడ్డి, తెలుగు, పర్యాయపద నిఘంటువు :

భూమి, భార్య, పొలము, చాటు.

క్షేత్ర శబ్దానికి ఎన్ని అర్థాలున్నా వాడుకలో పుణ్యక్షేత్రమనే నిలిచిపోయింది. తీర్థం, దైవం, క్షేత్రాలకు ప్రాధాన్య మివ్వడాన్ని పుణ్యక్షేత్రమంటారు.

ఆయా మతాలను బట్టి కొన్ని పుణ్యక్షేత్రాలు నిలిచిపోతుంటాయి శైవులకు కాశీ, శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షారామం, అలంపురం మొదలైనవి పుణ్యక్షేత్రాలు, వైష్ణవులకు తిరుపతి, శ్రీరంగం, మొదలైనవి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలుగా నిలిచిపోయాయి.

సంసార చక్రంలో విసిగి వేసారినవారు, మనశ్శాంతి కోరేవారు వృద్ధులు, కళాపోషకులు సాధారణంగా క్షేత్ర పర్యటన చేస్తుంటారు. పుణ్యక్షేత్రాలు కొండల్లోను, నదీతీరాల్లోను వెలసి వుంటాయి. నిత్య జీవితానికి దూరంగా మానవుడు ప్రకృతి రమణీయతను, పవిత్రతను మోక్ష సాధనాలైన నదీ జలాల్లోను. తీర్థాల్లోను స్నానంచేసి తరించే ఉద్దేశ్యంతోనే మన పూర్వీకులు క్షేత్రాన్ని దూరంగా ఏర్పాటుచేసి వుం

వుంటాడు అని మనం ఊహించ వచ్చు. క్షేత్రదర్శనం వైద్యపరంగా కూడా ఆరోగ్యవంతమైందంటారు.

క్షేత్ర దర్శనం వల్ల మనిషికి ఆధ్యాత్మిక భావం పెరిగి, పరానికి మార్గం నిర్మించుకోవడం సాధ్యం అవుతుంది. ఇదికాక క్షేత్ర పర్యటన వల్ల యితరులతో పరిచయాలు ఏర్పడి తద్వారా లౌకికంగా కూడా ఎదుగుతాడు. ఆధ్యాత్మిక చింతన దృష్టిలో ఉంచుకునే మన కవులు క్షేత్ర కావ్యాలు వ్రాసి వుంటారు. మహాకవులు తమ ప్రబంధాల్లో కొన్ని ప్రాంతాల్ని క్షేత్ర పర్యటన కావించారు. ఉదాహరణానికి - అల్లసాని పెద్దన - మనుచరిత్రలో ప్రవరాఖ్యుని హిమాలయ సందర్శనం, పింగళి సూరన - కళాపూర్ణోదయంలో మణికంధరుని యాత్ర చెప్పకో వచ్చు.

అలంపురాన్ని శ్రీశైలానికి పశ్చిమద్వారంగా చెప్తారు. అలంపురాన్ని దక్షిణకాశీ అని కూడ పిలుస్తారు, అలంపురం చాలా ప్రాచీనమైంది. ప్రసిద్ధమైంది, దక్షిణ భారతదేశంలోని క్షేత్రాల్లో అలంపురం ఒక విశిష్టమైన ఖ్యాతిపొందింది. ఇక్కడ నవబ్రహ్మాలయాలున్నాయి అలంపురంలోని శిల్పాలు భారతీయుల్నే కాక ఖండాంతరవాసుల మనసులను కూడా రంజింప చేస్తున్నాయి. ఈక్షేత్రాన్ని ఒక్కసారి చూసినవాడు ధన్యజీవి. అలంపురం మహబూబ్‌నగర్ జిల్లాలో కర్నూలు పట్టణానికి పట్టణానికి దగ్గరలో వుంది.

తెలుగు సాహిత్యంలో నృసింహ పురాణం మొట్టమొదటి క్షేత్ర కావ్యంగా చెప్పకోవచ్చు, ఈ కావ్యం తర్వాతనే తెలుగులో భీమేశ్వర పురాణం, కాశీఖండం, కాళహస్తీశ్వర మహాత్మ్యం మొదలయిన క్షేత్ర కావ్యాలు వచ్చాయి,

ఒక క్షేత్ర కావ్యానికి సంబంధించిన కావ్యాల్ని తీసుకొని పరిశీలించడాన్ని ప్రధానంగా క్షేత్ర సాహిత్య పరిశీలనమంటారు. ఇంతకు ముందు "తిరుపతి క్షేత్ర సాహిత్య సమీక్షను" సమర్పించి శ్రీరాంపల్లి నాగభూషణం శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ఎం.ఫిల్ పట్టా పొందారు. వీరేకాక కంబాల శ్రీనివాసప్పగారు 'శ్రీశైల క్షేత్రసాహిత్య సమీక్ష' అనే పేరున ఎం. ఫిల్ చేసి శ్రీవేంకటేశ్వర విశ్వ విద్యాలయం లోనే పట్టా పొందారు. నేను కర్నూలులో పి. జి. సెంటర్‌లో ఎం. ఏ. చేసేటప్పుడు నాలుగైదుసార్లు అలంపుర క్షేత్రాన్ని చూడ్డం జరిగింది. అలా వెళ్లినప్పుడల్లా నాలో ఒక అనిర్వచనీయమైన భావం కలిగేది. నా ఎం. ఏ. తర్వాత అలంపుర క్షేత్రం మీద పరిశోధన చేయాలనుకునే వాన్ని, నేను పరిశోధనలో చేరాక, ఆ విషయాన్ని మా గురుదేవులు డా॥ జి. దామోదరనాయుడు గారికి తెలిపినపుడు ఆయన సంతోషంగా అంగీకరించారు. ఆచార్య సర్వోత్తమరావుగారు కూడా అలంపురంమీద పరిశోధన చేయమని చెప్పి నన్ను ప్రోత్సహించారు. ఆ విధంగా నేను అలంపుర క్షేత్రంపై పరిశోధన చేయడం జరిగింది.

ఈసిద్ధాంత గ్రంథం నాలుగు అధ్యాయాలుగా విభజించబడింది.

ప్రథమాధ్యాయంలో అలంపుర క్షేత్ర భౌగోళిక పరిస్థితులు పరిసర ప్రదేశాలు, చారిత్రక పరిశీలన, ఆలయ శిల్ప విశేషాలు, ఆలయాలు, తీర్థాలు, ఘట్టాలు చేర్చబడ్డాయి.

రెండో అధ్యాయంలో అలంపుర ప్రాంతాన్ని పరిపాలించిన రాజులు, వారి కాలాలను, శాసనాలను పరిశీలించడం జరిగింది

మూడో అధ్యాయంలో అలంపుర స్వామిని ప్రస్తుతించే సంస్కృత తెలుగు కావ్యాల్ని, అలంపురాన్ని గూర్చి వ్రాసిన వ్యాసాలను పరిశీలించడం జరిగింది.

నాల్గో అధ్యాయంలో జానపద సాహిత్యంలో అలంపురాన్ని వివరించడం జరిగింది.

అలంపుర క్షేత్ర సాహిత్యం పరిశీలించినా అవసరమైనపుడు మిగిలిన గ్రంథాల్లోని విషయాల్ని కూడా ఉదహరించడం జరిగింది. ఈ పరిశోధన అలంపుర క్షేత్ర సాహిత్యాన్ని వెలుగులోకి తేవడానికి ఉపకరించగలదని ఆశిస్తున్నాము.

మొదటి అధ్యాయము

# అలంపురక్షేత్రం - చారిత్రక పరిశీలన

అలంపుర క్షేత్ర భౌగోళిక పరిస్థితులు, పరిసర ప్రదేశాలు, చారిత్రక పరిశీలన, ఆలయ శిల్పవిశేషాలు, ఆలయాలు, తీర్థాలు, ఘట్టాలు మొదలైన అంశాల్ని గూర్చి ఈ అధ్యాయంలో వివరించడం జరిగింది.

## భౌగోళిక పరిస్థితులు

అలంపుర క్షేత్రం కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య వెలసి వుంది. దీన్ని "నడిగడ్డసీమ" అని కూడ అంటారు.

"నడిగడ్డ సీమ నామాదేశఃఖలు
భాతితేన నగరేణ
మధ్యస్థశ్చాత్ పుణ్యం యత్
కృష్ణా తుంగభద్రయోః శ్రేష్ఠమ్" 1

అలంపురంతాలూకా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మహబూబ్ నగర్ జిల్లాలో ఉంది. ఈ మధ్య జరిగిన మండల విభజన ప్రకారం అలంపురం తాలూకా మండలాలుగా విభజించ బడింది. అవి.

1. అలంపురం 2. మానోపాడు 3. వడ్డేపల్లి.

---

1 అలంకార శిరోభూషణం

ఆయాలూరి కందళచార్యులు.

## 4. ఉనికి.

పూర్వం అలంపురం తాలూకా కర్ణాటక రాష్ట్రంలోని రాయచూరు జిల్లాలో ఉండి, 1956 తర్వాత తెలంగాణా ప్రాంతంలోని మహబూబ్ నగర్ జిల్లాలో చేరింది.

అలంపూర్ తాలూకాకు తూర్పున - నందికొట్కూరు (కర్నూలు జిల్లా) దక్షిణాన - కర్నూలు, పడమట - గద్వాల-ఉత్తరాన వనపర్తి ఉన్నాయి. అలంపూర్ శ్రీశైలానికి పశ్చిమద్వారంగా ఉంది.

అలంపురం - పరిసర ప్రదేశాలు :

సీ॥ పరమ పావని తుంగభద్రా స్రవంతియు
  కలుషంబులడంచు గంగ గాగ
రసలింగరూపుడౌ బ్రహ్మేశ్వరస్వామి
  యుల్లర దన్పు విశ్వేశ్వరుడుగ
సకల కామనులు దీర్చు జోగుళాంబా శక్తి
  అభిలషితముల బ్రోచు అన్నపూర్ణ
వాస్తుశిల్ప విశేష వైభవాఢ్యము హేమ
  లాపురంబే కాశికాపురంబు
దివ్యదేవర్షి పుట్ట సంభరితమగుచు
దలప శ్రీగిరి పశ్చిమ ద్వారమగుచు
వ్యాసముని సన్నుతికి పాత్రమైన భూమి
భద్రగుణ రాశి దక్షిణ వారణాసి." [1]

---

1. దక్షిణ వారణాసి -
 గడియారం రామకృష్ణ శర్మ.

ఇటువంటి పవిత్ర క్షేత్ర పరిసర ప్రాంతాల్లో పుణ్యక్షేత్రాలు, చారిత్రక ప్రాధాన్యం కలిగిన స్థలాలు ఎన్నో ఉన్నాయి.

## పావనాశిని క్షేత్రం:

అలంపుర సమీప క్షేత్రాల్లో పావనాశిని ప్రముఖమైంది. ఈ పావనాశిని అలంపూర్‌కు 1 కి. మీ. దూరంలో దక్షిణ దిశలో ఉంది. ప్రసిద్ధ క్షేత్రాలకు దగ్గర్లో పావనాశిని ఉండడం మనం గమనించవచ్చు. తిరుమలకు దగ్గరిలో పాపనాశనం ఉండడం గమనార్హం. అలంపురం దగ్గరిలో ఉండే పావనాశిని అష్టాదశ తీర్థాలలో ఒకటి.

పావనాశని క్షేత్రం చిన్న చిన్న (గుళ్లతో) ఆలయాలతో నిండి ఉంది. ఈ ఆలయ గోపురాలు రకరకాల విమానాలతో విరాజిల్లుతుంటాయి ఇక్కడి గజ పృష్ఠాకారంతో, అర్థవృత్తంతో నిర్మించబడిన ఆలయం నాటి వాస్తు శిల్ప కళా వైశిష్ట్యానికి ఉదాహరణగా మనం గుర్తించవచ్చు. ఈ క్షేత్ర నిర్మాణానికి ఉపయోగించిన స్తంభాలపై రామాయణ గాథలతోపాటు అనేక పురాణగాథలు చెక్కబడివున్నాయి. పైకప్పు బండలపై శ్రీ మహావిష్ణువు అవతారాలు, అష్టదిక్పాలకుల సుందరంగా చెక్కబడ్డాయి.

పావనాశిని క్షేత్రంలో పావనాశేశ్వరుని లింగముంది. మహిషాసుర మర్దిని, సప్తమాతృకలు, ఆంజనేయ విగ్రహాలతోపాటు గదాధర స్వామి విగ్రహం ఇక్కడ ప్రతిష్ఠించబడి ఉంది. కాబట్టి భారతదేశంలో సుదూరం నుంచి కూడా హిందువులు పెద్దలకు శ్రాద్ధాలు పెట్టాలనే తలంపుతో తీర్థయాత్రలకు వస్తుంటారు. ఇక్కడొక విద్యాశాల వెలసినట్లు దానికి 11 వ శతాబ్ది వాడైన త్రైలోక్యమల్లు చక్రవర్తి భూదానం చేసి

వల్లు మంటప స్తంభం మీద చెక్కబడి ఉంది. ఈ క్షేత్రం నుంచి తుంగభద్ర నదిలోనికి దిగడానికి మెట్లున్నాయి.

### కూడలి సంగమేశ్వర క్షేత్రం:

అలంపురానికి సుమారు 11 కి.మీ. దూరంలో కూడ (లి) వెల్లి గ్రామానికి 2 మైళ్ల దూరంలో కృష్ణా తుంగభద్రల సంగమ స్థలంలో సంగమేశ్వర క్షేత్రం ఉంది. ఈ రెండు నదులమధ్య ఎత్తయిన దిబ్బ మీద సంగమేశ్వరాలయం ఉంది దీన్ని బాదామి చాళుక్యులు కట్టించారు. ఈసంగమేశ్వర క్షేత్రప్రశంస బసవపురాణంలో కన్పిస్తుంది.

" అసమానలీల నిట్లని ప్రస్తుతింప
సెసగు నప్పుడి సంగమేశ్వరం బందు
గుడిసన్న కూడలి సంగమేశ్వరుని
గుడికేగి తన్ను భక్తు లెదుర్కొనంగ
గుడి ముందటను నిల్చి గురులింగమూర్తి
యడుగుల కపుడు సాష్టాంగుపై మ్రొక్కి
వేదపురాణార్థ విమల సూక్తులకు
నాదంబు పూరించి సల ప్రస్తుతింప" 1.

ఆలయంచుట్టు బలమైన ప్రాకారం నిర్మించబడి ఉంది. గుడి చుట్టు ఉన్న గోడల గూళ్లలో ద్వారపాలకులు - గంగా యమునలు - అర్ధనారీశ్వరుడు - శివుని లీలామూర్తులు చాలా రమణీయంగా, ఆకర్షణీయంగా నిర్మించబడి ఉన్నాయి.

---

1. బసవ పురాణం పాల్కురికి సోమనాథుడు.

క్షేత్రపాలకుడు సంగమేశ్వరుడు గర్భాలయముచుట్టు ప్రదక్షిణా పథం ఉంది, ముందరిభాగంలో విశాలమైన మొగసాలలో ఒక ప్రక్క పార్వతి, వినాయకుడు, మరోప్రక్క వీరభద్రస్వామి - ప్రతిష్ఠించబడి ఉన్నారు. గుడి బయట ఆగ్నేయ దిశలో విష్ణుదేవాలయం, ఈశాన్య దిశలో ఆంజనేయుని గుడి వున్నాయి.

సాధారణంగా భక్తులు - యాత్రికులు దూరప్రదేశాల నుంచి ఈ క్షేత్రానికి వస్తుంటారు. మహాశివరాత్రి పర్వదినాన స్వామివారికి ఐదురోజులు ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. అందులో రథోత్సవం ముఖ్యమైంది. ఇక్కడ కల్యాణి చాళుక్యుల శాసనాలు కన్పిస్తాయి.

## బీచుపల్లి క్షేత్రం

బీచుపల్లి క్షేత్రం ఆలంపురానికి సుమారు 25 కి.మీ. దూరంలో కర్నూలు - హైదరాబాదు బస్సు రోడ్డుమీద కృష్ణానది ఒడ్డున ఉంది. క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామి.

శ్రీకృష్ణదేవరాయల గురువైన వ్యాసరాయలచే యిక్కడ ఆంజనేయ స్వామి ప్రతిష్ఠించబడినట్లు లోకంలో వాడుక.

వ్యాసరాయలు కృష్ణానదిలో స్నానంచేసి అనుష్ఠానంగావిస్తుండగా తన మూర్తిని ప్రతిష్ఠించమని ఆంజనేయస్వామి కోరినాడట. అట్లే వ్యాసరాయలు నిర్మించాడట. ఆరాత్రి కలలో హనుమంతులవారు వ్యాసరాయలకు కన్పించి, ఉదయం మొదట కన్పించే వ్యక్తిని పూజారిగా నియమించమని కోరాడట.

వ్యాసరాయలకు మొదట కన్పించినది పశువుల కాపరి బీచుపల్లి అనే బాలుడు. అతనే ఆ ఆలయానికి మొదటి పూజారి. నేటికి అక్కడ

ఆ వంశస్థులే పూజారులు. ఆ బాలుని పేరు మీదుగా ఆ క్షేత్రం బీచుపల్లిగా పిలిపించబడిందని కథనం. అక్కడికి దగ్గరలోని గుట్టపై ఉన్న కరియచెట్టుకు కూడా భక్తులు పూజిస్తుంటారు.

వైశాఖ శుద్ధ త్రయోదశి నుండి విదియ వరకు తిరునాళ్ళు జరుగుతాయి. అందులో రథోత్సవం ప్రధానమైంది.

ఈ క్షేత్రాలే కాక అలంపుర మండలంలో కొన్ని చారిత్రక ప్రదేశాలు కూడా వున్నాయి. అవి

### ఉండవెల్లి:

ఉండవెల్లి అలంపూర్ రైల్వేస్టేషన్‌కు మూడు మైళ్ళ దూరంలో వుంది. ఈ గ్రామంలో హేమలాంబ ఆలయం మిక్కిలి ప్రసిద్ధిచెందింది. అది ప్రాచీన మైంది. ఉండవల్లిలో నేటికి 'హేమల' అనే పేరుతో ఒక కిరీటం ధరించిన శిరస్సు పూజింపబడుతుంది. గ్రామనామ విచారంలో హేమలాపురమే అలంపురంగా మారిందన్న అభిప్రాయంకూడా వుంది. హేమలాంబాలయమే కాక, చెన్నకేశవ స్వామి ఆలయం, శివాలయం, ఆంజనేయస్వామి ఆలయాలున్నాయి.

### తక్కశిల:

తక్కశిల గ్రామం అలంపూరు రైల్వేస్టేషన్‌కు 8 కి.మీ. దూరంలో వుంది. తక్కశిలను పూర్వం బౌద్ధులు కట్టారని ప్రతీతి. తక్కశిలలో రామేశ్వరస్వామి, కేశవస్వామి ఆంజనేయస్వామి మొదలైన దేవతల ఆలయాలున్నాయి. వీటిలో రామేశ్వరస్వామి ఆలయం ప్రధానమైంది. ఈ స్వామికి ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ చతుర్దశి నుండి బహుళ విదియ వరకు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి.

### మా రా ము న గా ల

అలంపురానికి 20 కి. మీ. దూరంలో మారాముునగాల గ్రామ ముంది. దీని ప్రాముఖ్యాన్ని తెలుసుకోవాలంటే పురాణ కాలానికి వెళ్లక తప్పదు.

మార్కండేయుడు యమధర్మరాజు బారినుండి తప్పించుకోవ డానికి శివుని గూర్చి ఇక్కడే తపస్సు చేశాడని ప్రజల విశ్వాసం. ఈ గ్రామంలోని సుందరమైన సూర్యనారాయణస్వామి విగ్రహం ఇక్కడి నుండి అలంపూరు మ్యూజియానికి తరలించారు. ఇక్కడి ఆలయాన్ని కళ్యాణి చాళుక్యులు కట్టించారు.

### ప్రా గ టూ రు :

అలంపురానికి 20 కి. మీ. దూరంలో ప్రాగటూరు ఉంది. ఇది ఒకప్పుడు సంస్థానంగా ఉండి ఎనలేని వైభవాన్ని అనుభవించిందని చిట్టల తిమ్మభూపాలుడు తన అనర్ఘ రాఘవంలో వర్ణించాడు. నేడు కోట శిథిలావస్థలో వుంది.

### బో ర వె ల్లి :

బోరవెల్లి చారిత్రక ప్రాధాన్యతను కలిగి వుంది. ఇది ఒకప్పుడు గద్వాల ప్రభువులకు రాజధానిగా ఉండేది ఇక్కడ పురాతనమైన కోట వుంది. ఈ ఊరికి కోట చెన్నకేశవస్వామి ఆలయాలు పెట్టని ఆభరణాలు.

### లిం గ న వా యి :

అలంపుర మండలంలోని గ్రామం లింగనవాయి. రస సిద్ధుడు అలంపూరు ఆలయ నిర్మాణం ముగిసిన తర్వాత ఈ గ్రామంలో బావిని త్రవ్వించి,తనవద్దవున్న రసలింగాన్ని నిక్షేపించి,వందిని ప్రతిష్ఠించాడట

"లింగవ"–లంభనం–ఆ సవాసం–వాయి–బావి–లింగవవాయి. ఈ బావిలో నీరు, ఆహారం తీసుకోకుండా రససిద్ధులు కైవల్యం పొందారట అందుకే ఈ ఊరికి "లింగవవాయి" అనేపేరు వచ్చిందని కథనం. వంది పేర ఈ ఊర్లో గ్రామదేవత అయిన వంద్యాలమ్మ జాతర వైభవంగా జరుగుతుంది.

మూడు సంవత్సరాలకు ఒకసారి చైత్రమాసంలో రససిద్ధులు కైవల్యం చెందిన బావిలో "కుండ" పైకి తేలివస్తుంది. దాన్ని చూసి గ్రామ ప్రజలు మరో కొత్తకుండను చక్కగా అలంకరించి, బావి వద్దకు మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకొని వచ్చి దాన్ని బావిలో కుండకు జతగా విడుస్తారు. అవి రెండు నీటిలో కలిసేవరకు ఈ వింతను ప్రజలు చూస్తారు.

# అలంపురం - చారిత్రక పరిశీలన

**పురాణయుగం :**

పూర్వం బ్రహ్మదేవుడు అలంపురంలో ఘోర తపస్సుచేసి శివ లింగాన్ని ప్రతిష్ఠించాడట. ఈ కారణంగా ఈ లింగానికి బ్రహ్మేశ్వర లింగం అనే పేరు వచ్చినట్లు స్కాంద పురాణం తెల్పుతుంది. 1

పరమేశ్వరుడు బ్రహ్మతపస్సుకుమెచ్చి బాలరూపంలో ప్రత్యక్ష మయ్యాడనీ, బ్రహ్మ, సరస్వతులు శంకరుని అర్థించి అలంపురంలో బ్రహ్మ-బ్రహ్మేశ్వరునిగా, సరస్వతి - జోగులాంబగా అవతరించారని కూడా ఒక ఐతిహ్యం వాడుకలో ఉంది.

**చారిత్రక యుగం :**

అలంపురం, అలంపుర పరిసర ప్రాంతాల్లో ప్రాచీనావశేషాలు చాలా కన్పిస్తాయి. అలంపుర క్షేత్రాధిదేవత జోగులాంబాదేవి కోటలో పురాతత్వ శాఖవారు త్రవ్వకాలు జరిపినప్పుడు అందులో శాతవాహనుల నాణాలు, పూసలు, దక్షిణావర్త శంఖంతో కూడిన అందమైన గాజులు, నలుపు, ఎరుపురంగు పూత పూయబడిన మట్టిపాత్రలు, ఇటుకలు బయట పడ్డాయి. వీటిని శాస్త్రీయరీతిలో పరిశోధిస్తే వేల సంవత్సరాల భారతీయ సంస్కృతి బయటపడుతుందనడంలో ఎటువంటి సందేహంలేదు.

**మౌర్యుల యుగం :**

అలంపురం మహబూబ్ నగర్ జిల్లాలో ఉన్నప్పటికీ యిది కర్నూలు పట్టణానికి సమీపములో ఉంది. తుంగభద్రా నదికి అటు

---

1. స్కాందపురాణం, శ్రీశైలఖండం ద్వితీయాధ్యాయం.

వైపు అలంపురం అటు వైపు కర్నూలు వెలసి వున్నాయి. కర్నూలు జిల్లాలో పత్తికొండ దగ్గర ఉన్న జొన్నగిరి, ఎర్రగుడి మొదలైన ఊర్లు అలంపురం సమీపములోనే ఉన్నాయి. ఈ ఊర్లలో అశోకుని లిపులు మనకు లభించాయి. ఒకనాడు అలంపురం రాయచూరుజిల్లాలోది రాయచూరు జిల్లాలోని మాస్కిలో అశోకుని శిలాశాసనాలు లభించాయి. కాబట్టి అలంపురం కూడ 3 వ శతాబ్దంలో మౌర్యుల ఏలుబడిలో వుండి ఉండవచ్చని మనము ఊహించవచ్చు.

శాతవాహనుల యుగం :

అలంపురానికి 5 మైళ్ళ దూరములో శాతవకోట వుంది. అక్కడ ప్రాచీన విశేషాలు కన్పిస్తున్నాయి. శాతవకోట శాతవాహనులకు ముఖ్య కేంద్రమై వుండేది. అలంపురం పరిసర ప్రాంతాల్లో శాతవాహనుల నాణాలు దొరుకుతున్నాయి. ఈ కారణంగా అలంపురం ప్రాంతాన్ని శాతవాహనులు పాలించి వుండవచ్చని మనమూహించవచ్చు.

ఇక్ష్వాక యుగం :

శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకులు పరిపాలించడానికి గురజాలలో దొరికిన "బ్రాహ్మి లిపి శాసనం" ఆధారమని చెప్పవచ్చు. ఇక్ష్వాకుల మొదటిరాజు చాంతిమూలుని కాలములో విశాఖ స్కందనాగుడు అనే వ్యక్తి అలంపుర ప్రాంతానికి పాలకుడిగా ఉండేవాడని తెలుస్తుంది.

బాదామీ చాళుక్యుల యుగం :

ఇక్ష్వాకుల తర్వాత పల్లవ కదంబులు శ్రీశైలం ప్రాంతానికి అధిపతులై రాజ్యమేలారు. వీరి మూలస్థానాలు అలంపుర ప్రాంతంలోనే ఉండవచ్చని గడియారం రామకృష్ణశర్మగారి అభిప్రాయం. పల్లవుల్లో

జరిగిన యుద్ధాల తర్వాత కదంబులు వనవాసి రాజధానిగా ఈ అలంపుర ప్రాంతాన్ని రాజ్యమేలారు. వీరిని ఓడించి బాదామీ చాళుక్యులు ప్రభువులయ్యారు. వైదిక మతోద్ధరణకై చాళుక్యులు పల్లవులు ఒకరిని మించి ఒకరు స్పర్థతో అనేక దివ్య దేవాలయాలను విద్యా పీఠాలను స్థాపించారు. బాదామీ చాళుక్యుల కాలంలోనే అలంపురములో నవబ్రహ్మలయాలు కట్టబడి వుండాయని చారిత్రకుల అభిప్రాయం. బ్రహ్మేశ్వరాలయ ఆవరణలో బాదామీ ప్రభువైన విజయాదిత్యుడు వేయించిన శాసనముంది. స్వర్గ బ్రహ్మలయ ద్వారపాలకుని మీద విజయాదిత్యుని కాలపు లేఖనం కన్పిస్తుంది. ఈ లేఖనంలో ఇంతవరకు చరిత్రకందని ఒక లోకాదిత్యుడు కన్పిస్తున్నాడు. అలంపురంలోని నవ బ్రహ్మలయాలు చాళుక్య వాస్తు పద్ధతిలో నిర్మింపబడ్డాయని పలువురు చారిత్రకుల అభిప్రాయం. అలంపురం తాలూకా అమిదేలపాడులో ఒకటవ విక్రమాదిత్యుని తామ్ర శాసనం లభించింది. పై విషయాల్ని బట్టి అలంపుర ప్రాంతాన్ని బాదామీ చాళుక్యులుకూడా పరిపాలించారని తెలుస్తుంది. 1 (పై విషయాలన్ని గడియారం రామకృష్ణశర్మ గారి "అలంపుర క్షేత్రం"లో వ్రాయబడ్డాయి.)

రాష్ట్రకూటుల యుగం :

బాదామీ చాళుక్యల్ని జయించి రాష్ట్రకూటులు అలంపుర ప్రాంతాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాష్ట్రకూట ధారావర్షుని ప్రథమరాజ్య కాలంలో వేయించిన ఒక శాసనం మహాద్వారంలోని గోడలపై చెక్కబడి వుంది. సేనాపతి చాళుక్య బలవర్మ ఈ మహాద్వారాన్ని కట్టించినట్లు తెలుస్తుంది.

---

1. అలంపుర క్షేత్రం - గడియారం రామకృష్ణశర్మ

కళ్యాణి చాళుక్యులు :

రాష్ట్రకూట ప్రభువైన కక్కలుని కాలంలో చాళుక్య వంశీయుడైన రెండో తైలపుడి రాజ్యాన్ని ఆక్రమించాడు. బాదామీ చాళుక్యలకు, తర్వాతి చాళుక్యులకు చాలా సంబంధం ఉంది. తర్వాతి చాళుక్యులు కళ్యాణి రాజధానిగా ఏలడంవల్ల కళ్యాణి చాళుక్యులైనారు. వీరు మహాసామ్రాజ్యాన్ని స్థాపించారు. ఆలంపురంలో కళ్యాణి చాళుక్యుల శాసనాలు చాలా ఎక్కువగా ఉన్నాయి. 10 11 శతాబ్దాల్లో దక్షిణ భారతదేశంపై తమ ఆధిపత్యాన్ని సాధించడానికి కళ్యాణి చాళుక్యులు తంజావూరు చోళులతో అనేక యుద్ధాలు చేశారు. ఈ యుద్ధాలకు రాయచూరు, మహబూబ్‌నగరం, నల్లగొండలు రంగస్థలాలై ఉండినాయి. ఆలంపురంలో ఈ యుద్ధాలకు సంబంధించిన శాసనాలు కనబడనప్పటికీ, కళ్యాణ చక్రవర్తులైన త్రైలోక్యమల్ల, భువనైకమల్ల, త్రిభువనమల్ల చక్రవర్తుల కాలాల్లో సామంత మండలేశ్వరులు, ప్రధానులు, రాణులు, వర్తకశ్రేష్ఠులు, ఇతరులు వేయించిన అనేక దాన శాసనాలు కనిపిస్తాయి. దీన్నిబట్టి ఆ యుద్ధాలకు వీరంతా వచ్చి ఉంటారని మనం గ్రహించవచ్చు. కళ్యాణి చాళుక్యులు పరమమహేశ్వరులై శైవమత వ్యాప్తికి విశేషకృషి చేశారు. వీరి కాలంలో కాలాముఖ శైవం ప్రచారంలో ఉండేది. ప్రతి దేవాలయం, ప్రతి శైవమఠం చాళుక్యుల కాలంలో విద్యాస్థానాలై విరాజిల్లాయి. వీరి కాలంలోనే వాస్తు శిల్ప నృత్య సంగీతాది కళలు పోషించబడ్డాయి. అలంపురం పరిసర ప్రాంతాల్లో కనిపించే నల్లరాతి శిల్పం వీరి కాలం నాటిదే. అలంపురంలోని నరసింహ, సూర్యనారాయణ ఆలయాలు, తుంగభద్రా నదీతీరంలోని ఘట్టాలు వీరి కాలంనాటివిగా ప్రసిద్ధి చెందాయి.

కాలచుర్యులు :

కల్యాణి చాళుక్యుల తర్వాత కాలచుర్యులు అలంపుర ప్రాంతాన్ని పరిపాలించారు. అలంపురంలోని సూర్యనారాయణస్వామి దేవాలయ స్తంభంపై బిజ్జలుని కొడుకు భుజమల్లుని కాలంలో ఒక వర్తకసంఘం వారు చేసిన దానాన్ని తెలిపే శాసనముంది. కాలచుర్యుల కాలపు వీర గల్లులుకూడ అలంపురంలో కన్పిస్తాయి.

కాకతీయులు :

కాలచుర్యుల తర్వాత ఈ ప్రాంతాన్ని కాకతీయులు పరిపాలించారు. అలంపుర మ్యూజియంలో ప్రతాపరుద్రదేవుని కాలంలో "వీరబలంజ్య సమయధర్మ" ప్రతిపాలకులైన వర్తకశ్రేష్ఠులు వేయించిన శాసనముంది. కాకతీయుల కాలంలోనే అప్పటి జోగుళాంబాలయం పక్కన ఉన్న వీరభద్రాలయం కట్టబడింది. కాకతీయుల కాలంలోనే "వీరపూజ" అనే కొత్త ఆచారం వాడుకలోకి రావడం జరిగింది. రాజక్షేమం కోసం శైవవీరులు తమ్ము తాము బలి ఇచ్చుకోవడం ఆచారమై ఉండేది. అట్టి శైవవీరుల విగ్రహాలు. గుళ్ళ అలంపురం పరిసర ప్రాంతాల్లో కన్పిస్తాయి.

షా అలీ పహిల్వాన్ :

కాకతీయ సామ్రాజ్య పతనానంతరం అలంపుర ప్రాంతం అల్లకల్లోలంగా ఉండింది. ఈ సమయంలో మతప్రచారానికై భారత దేశానికి అనేకమంది ముస్లిం సాధువులు రావడం జరిగింది. వీరిలో షా అలీ పహిల్వాన్ ఒకడు. అతడు తన అనుచరులతో కలిసి అలంపూర్ దేవాలయాల్ని నాశనం చేయడానికి పూనుకొన్నాడు. అప్పుడు

అలంపూరు స్థానికులకు, అతనికి జరిగిన యుద్ధంలో షా అలీ మరణించాడు.1 అతని సమాధి ఆలయ మహాద్వారంవద్ద కట్టబడింది. అతని పేర ప్రతి సంవత్సరం వైశాఖ బహుళ అష్టమి నుండి మూడు రోజులు ఉర్సు జరుగుతుంది.

కాకతీయుల అనంతరం ఏర్పడిన అరాచకాన్ని, అల్లకల్లోలాన్ని అరికట్టడానికి ముసునూరు నాయకుల నేతృత్వంలో ఆంధ్ర జాతీయోద్యమం సాగింది. ఆ ఉద్యమ నిర్వాహకుల్లో ఒకరైన ఆర్వేటి దేవరాజు తన సైన్యంతో ఈ ప్రాంతాన్ని స్వాధీనంచేసుకొని శాంతిని స్థాపించగలిగాడు.2 ప్రజల్లో ఉప్పొంగిన ధర్మాభిమానమే అలంపుర క్షేత్రం ధ్వంసం కాకుండ రక్షించబడింది.

విజయనగర రాజుల యుగం :

క్రీ. శ. 1336లో విజయనగర సామ్రాజ్యం 1347లో బహమనీ రాజ్యం స్థాపించబడ్డాయి. వీరిరువురు తమ ప్రాబల్యంకోసం పోరాటాలు సాగించారు. నిరంతరం కృష్ణా, తుంగభద్రా నదులమధ్య యుద్ధాలు సాగినవి. 1521లో శ్రీకృష్ణదేవరాయలు రాయచూరును జయించి దిన్నెపాడు మీదుగా అలంపురం చేరుకున్నాడు. బాలబ్రహ్మేశ్వర స్వామికి, నరసింహస్వామికి కొన్ని దానాలు చేసినట్లు అక్కడి శాసనాలు తెలుపుతున్నాయి. అప్పటి నుండి శ్రీకృష్ణదేవరాయల ప్రతినిధిగా అలంపురాన్ని మండలేశ్వర బసవరాజు పరిపాలించాడు. రాక్షస తంగడి యుద్ధం వరకు (1565) అలంపుర ప్రాంతం విజయ

1. "అవలియోపెదకర్" ఉర్దూ చరిత్ర

2. సోమశేఖరాశీయం

నగర చక్రవర్తుల ఏలుబడిలో ఉంది తర్వాత కుతుబ్షాహీల అధీనంలోకి వెళ్ళింది.

అర్వాచీన యుగం :

నవాబుల ప్రతినిధులుగా బిజ్జల వంశీయులు అలంపుర ప్రాంతాన్ని పరిపాలించారు. 1672 - 1686 మధ్యకాలంలో బిజ్జల తిమ్మభూపాలుడు అలంపురాన్ని పరిపాలించాడు. ఈయన గొప్పవీరుడు కవి. మురారి కవి సంస్కృతంలో నాటకంగా వ్రాసిన "అనర్ఘ రాఘవాని" తెలుగులోకి అనువదించాడు. ఔరంగజేబు దండయాత్రతో వీరి పాలన అంతరించింది.

ఔరంగజేబు పరిపాలనతో 1686లో దక్కన్ ముస్లిం రాజ్యాలన్ని మొగల్ ప్రవాహంలో కలిసిపోయాయి. కృష్ణానదికి దక్షిణాన గల ప్రదేశాల్ని స్వాధీనం చేసుకోవడానికి గయాసుద్దీన్‌ఖాన్ పంపబడ్డాడు. అతడు ఏకంగా కర్నూలును పట్టుకొన్నాడు. తర్వాత బిజ్జలవారు కర్నూలు సీమను గుత్తకు తీసుకొన్నారు. ఇంతలో చండశాసనుడైన అలంగీరు మరణించడంతో దక్కన్ సుబేదారుడైన నిజాంవుల్‌ముల్క్ అసఫ్జా 1724 వ సంవత్సరంలో స్వతంత్రుడై ఈ ప్రాంతాన్ని ఏలాడు. దీంతో బిజ్జల వారి అధికారం పూర్తిగా అంతరించింది.

1821వ సంవత్సరం అలంపురం షాయురుల్‌ముల్క్‌కు జాగీరుగా ఇవ్వబడింది. అతని తర్వాత రౌనఖలీఖాన్ కొన్నాళ్ళు పరిపాలించాడు. ఏ కారణంచేతనో 1851లో అలంపుర ప్రాంతం తిరిగి నిజాం సర్కారులో కలిసిపోయింది.

1854వ సంవత్సరంలో రాయచూరును బ్రిటిష్ వారికి నిజాం

TIRUPATI

ప్రభువు సైనిక సహాయార్థం ఇచ్చారు. 1857లో జరిగిన సిపాయిల తిరుగుబాటులో బ్రిటిష్ వారికి నిజాం ప్రభువు సహాయం చేశాడు. ఈ కృతజ్ఞతా కారణంగా బ్రిటిష్ వారు 1860లో రాయచూరును తిరిగి నిజాంకు ఇచ్చివేశారు. అప్పటి నుండి అలంపురం నిజాం సర్కార్‌లో ఉండింది. భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత భారత ప్రభుత్వం 1948లో హైదరాబాదులో పోలీసు చర్య జరిపినపుడు హైదరాబాదు స్వతంత్ర రాష్ట్రమైంది. 1956లో రాష్ట్ర విభజన జరిగి రాయచూరు మైసూరు రాష్ట్రంలోకి చేర్చబడ్డాయి. ప్రస్తుతం అలంపురం మహబూబ్‌నగర్ జిల్లాలో ఉంది.

అలంపురం - నామ పరిశీలన :

భారతదేశంలో పట్టణాలకంటె గ్రామాలే ఎక్కువగా ఉన్నాయి. దాదాపు అన్ని గ్రామాలకు ఐతిహ్యాలు, కథలు, మనకు వినిపిస్తున్నాయి. ఇవి కొన్ని వాస్తవాలు కావచ్చు. కొన్ని కల్పనలు కావచ్చు ఆయా గ్రామాల చరిత్రను, ప్రాచీనతను తెలుసుకోవడానికి ఈ కథలతోపాటు శాసనాలు, కావ్యాలు, అందలి సాహిత్యపరమైన విషయాలు, ఇంకా ప్రాచీన కట్టడాలైన కోటలు, బురుజులు, శిథిలావస్థలో ఉన్న ఆలయాలు, విగ్రహాలు, తీర్థాలు వాటి కథలు మనకు దోహదపడతాయి. ఆయా ప్రాంతాల్లో గల సాంస్కృతిక, చారిత్రిక విశేషాల ఆధారంగా ఆ గ్రామనామాన్ని, ఆ గ్రామ ప్రాచీనతను, నామ విశిష్టతను కొంతకు కొంత మనం అవగాహన చేసుకోవచ్చు.

ప్రాచీనకాలం నుండి శైవక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన "అలం

పూర్ గ్రామ నామం పరిశీలించవలసి వుంది. "అలంపురం" అనే పేరుపై పండిత విమర్శకులు భిన్నాభిప్రాయాల్ని తెలియజేసి ఉన్నారు. అలంపురం గ్రామానికి ఆ పేరు రావడానికి అనేక ఐతిహ్యాలు వినిపిస్తున్నాయి.

అలంపురానికి ఈ పేరే కాకుండా "హలంపురమని" (గురజాం బ్రాహ్మీ శాసనం - శివ శకాబ్దం) "అలంపూరు" అని (కాలచుర్య శాసనాలు పల్లవ రాజ్యవర్షం) "అళంపూరు" అని (రాష్ట్రకూట శాసనం- ప్రథమ రాజ్యవర్షం) "బ్రహ్మపురి" అని (కళ్యాణీ చాళుక్యశాసనాలు) "హతంపురమని" (కళ్యాణి చాళుక్య శాసనాలు), "హేమాలపురమని" విజయనగర శాసనాలు), బ్రహ్మేశ్వరం, పరశురామక్షేత్రం, భాస్కర క్షేత్రం మొదలైన పేర్లు కూడా ఉన్నట్లు తెలుస్తుంది, "అలంపురం" అని ఈ గ్రామానికి పేరు రావడానికి గల కారణాలుగా అనేక కథలు వాడుకలో ఉన్నాయి.

అలంపుర గ్రామదేవతగా ఇప్పటికీ ఎల్లమ్మ పూజింపబడుతుంది ఎల్లమ్మపురంగా ప్రాచీనకాలంలో ఉండి క్రమక్రమంగా ఇది అలం-పురంగా మారివుంటుందని ఈ పుర నివాసి, ఈ పురంపై ప్రత్యేక పరిశోధన చేసిన గడియారం రామకృష్ణ శర్మ గారు అభిప్రాయ పడ్డున్నారు.1 స్కాందపురాణంలో హేమలాపురం అని పేర్కొనబడింది ఈ హేమలాపురం ఎల్లమ్మపురానికి సంస్కృతీకరణరూపమని శర్మ గారి అభిప్రాయం.

భారత ప్రభుత్వ అర్షశాఖ వారిచే సేకరించబడి డా॥ కె. ఎ.

---

1. అలంపుర క్షేత్రం - గడియారం రామకృష్ణ శర్మ

నీలకంఠ శాస్త్రి గారిచే ప్రకటించబడ్డ "గురజాల బ్రాహ్మీశాసనం"లో "హలంపుర" ప్రస్తావన ఉంది.1 మూడో శతాబ్దానికి చెందిన ఇక్ష్వాక వంశీయుడైన రుద్రపురుషదత్తుని కాలంలో "నడుకసిరి" అనేవాడు భగవంతుడైన హలంపుర స్వామికి కొంత భూదానం చేసినట్లు గురజాల బ్రాహ్మీశాసనం తెలుపుతుంది. అందలి హలంపురమే - అలంపురమైతే మూడో శతాబ్దంలో ఈ పట్టణం హలంపురంగా ప్రసిద్ధి చెంది ఉండవచ్చు. ఈ హలంపురమే తర్వాతి కాలంలో ఉచ్చారణలో హ-అగా మారి అలంపురమై ఉండవచ్చు.

పూర్వం జైనం, శైవం మధ్య తీవ్రమైన మతపోరాటాలు సంభవించి చాలామంది ఈ పుర ప్రాంతంలో హతులైన కారణంగా ఈ గ్రామానికి హతంపురమని పేరు వచ్చినట్లుగా ఐతిహ్యముంది.2

అలంపురం అనేపేరు "షా అలీ" పేరు మీదుగా వచ్చిందని నసీరుద్దీన్‌సాహెబ్ అనే ఉర్దూకవి వ్రాసుకొన్నాడని గడియారం రామకృష్ణ శర్మ గారు తన "అలంపుర శిథిలాల్లో" వ్రాశారు. నసీరుద్దీన్ సాహెబ్ "షా-అలీ" అనే పహిల్వాన్ ఇక్కడికి రావడంవల్ల "షా - అలీపురం" ఏర్పడిందని క్రమంగా షా-అలీపురం > అలీపురం > అల్పూరం > అలంపురం అయి ఉంటుందని అభిప్రాయపడ్డారు. కానీ ఇతని అభిప్రాయం అర్థరహితం. విమర్శకు నిలిచేదికాదు. షా అలీ కాలం 15వ శతాబ్దం. కానీ అలంపురమనే పేరు మనకు 9, 10 శతాబ్దాలనుండే కనబడుతుంది. ఈ ఆధారంగా నసీరుద్దీన్‌సాహెబ్ అభిప్రాయం సరైంది కాదని నిర్ధారించవచ్చు.

---

1. Epigraphia India Vol XXVI Page 123-125

2. అలంపురం తాలూకా గ్రామనామాలు-భాషా సామాజిక పరిశీలన

అలంపురానికి బ్రహ్మేశ్వరమనే పేరుకూడా ఉంది. అలంపురంలో బ్రహ్మేశ్వరాలయం ప్రసిద్ధదేవాలయం కాబట్టి బ్రహ్మేశ్వరమంటారు ఈ అలంపురానికి "విద్యాపురి" అనికూడ పేరుంది. ఒకప్పుడు అలంపుర ప్రాంతం ప్రఖ్యాతి చెందిన విద్యాపీఠం కాబట్టి విద్యాపురి అనికూడ పిల్చారు. 1953లో పురాతత్త్వశాఖవారు స్థాపించిన ప్రదర్శనశాలయే అనాటి విద్యాపీఠం.

అలంపురాన్ని "దక్షిణకాశి" అనికూడ అంటారు.

"బ్రహ్మేశోయం స విశ్వేశః కాశీ హేమలాపురీ।
సాగంగా తుంగభద్రేయం సత్యమే తన్నసంశయః॥

అనే శ్లోకమాధారంగా హేమాలాపురిని కాశిగా, బ్రహ్మేశ్వరునిగా తుంగభద్రా నదిని, గంగానదిని వర్ణించడం జరిగింది. దీని అధారంగా దక్షిణాదిలో అలంపురాన్ని "దక్షిణకాశిగా" చెప్పడం గమనించ తగ్గ విషయం.1

అలంపురానికి భాస్కరక్షేత్రమనే పేరు కూడా ఉంది. పర్వత శిఖరంపైనగాని, నదీతీరానగాని, బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులు - దుర్గాదేవి - కుమారస్వామి మొదలైన దేవతలతో సూర్యుడు కూడ ఉండే స్థలాన్ని భాస్కరక్షేత్రమంటారని పురాణాల్లో ఉంది.2

భాస్కరక్షేత్రాలు పదిఉన్నట్లు గోకర్ణమహాత్మ్యం తెలుపుతుంది ఈ పది క్షేత్రాల్లో అలంపురం కూడా ఉంది. కాబట్టి దీన్ని భాస్కర క్షేత్రం అనవచ్చు.

---

1. స్కందపురాణం - శ్రీశైల ఖండం
   మహిమావర్ణన - ప్రథమోధ్యాయం
2. గోకర్ణమాహాత్మ్యం - 38వ అధ్యాయం

అలంపురాన్ని పరశురామ క్షేత్రమనికూడ పిలుస్తారు. పూర్వం జమదగ్ని అనే ఋషి అతని కుటుంబంతో అలంపురంలో నివసించేవాడట. ఇతని భార్య రేణుకాదేవి ప్రతిదినం ఉదయాన్నే లేచి తుంగభద్రా నదికి వెళ్ళి అక్కడ ఇసుకతో తయారుచేసిన కుండతో తన భర్త పూజకోసం నీళ్ళు తీసుకొని వచ్చేదట. ఒకరోజు నదికి నీళ్ళకు వెళ్ళి అక్కడ ఒక జంటను చూసి ఆమె మనసు చెదిరి కుండ తయారు చేయక ఇంటికి తిరిగి వచ్చింది. రేణుక అంతర్యాన్ని దివ్య దృష్టితో గమనించిన జమదగ్ని ముని ఆమెను చంపమని కొడుకుల్ని ఆజ్ఞాపించగా, చివరి వాడైన పరశురాముడు తన తల్లిని చంపి పితృ భక్తి చాటుకొన్నాడు. అతని భక్తికి మెచ్చి జమదగ్ని వరం కోరుకొమ్మనగా పరశురాముడు తన తల్లిని బ్రతికించమని వేడుకున్నాడు అందుకు జమదగ్ని అంగీకరించాడు. కానీ రేణుకాదేవి తల చండాల వాటికలో పడిందని కాబట్టి అపవిత్రమైందని ప్రజలందరు ఆమె తలను ఎల్లమ్మగా, మొండాన్ని యాదేవిగా, సంతానం లేని స్త్రీలు సంతాన గ్రహీతలుగా పూజిస్తారని వరమిచ్చాడు. ఈ కారణంగానే అలంపురాన్ని పరశురామక్షేత్రమని పిలుస్తారు.

అలంపురాన్ని కోటిలింగాల క్షేత్రమనికూడ పిలుస్తారు. ఆలయం ఎటుచూసినా లింగాలు కన్పిస్తాయి. వీటిలో కొన్ని లింగాలు పాల్కురికి సోమన తన పండితారాధ్య చరిత్రలో తెలిపాడు. కోటిలింగాలు అలంపుర పరిసర ప్రదేశమైన కూడలి సంగమేశ్వరం మొదలు పంచ లింగాలవరకు వ్యాపించి ఉన్నాయి.

ఎన్నిపేర్లతో ప్రాచీనకాలంలో వ్యవహరించినా, నేడు అలంపురమనే వ్యవహారంలో ఉంది.

**అలంపురం – ఆలయశిల్ప విశేషాలు :**

మనకున్న అనేకరకాల కళల్లో బహుజనామోదం పొందిన శిల్ప కళ దైవదత్తమని పలువురి అభిప్రాయం. భారతదేశం ఎన్నో క్షేత్రాలకు, తీర్థాలకు నిలయమైంది. ఏ క్షేత్రమైనా ఎంతో కొంత శిల్పకళతో విరాజిల్లుతూనే ఉంటుంది. శిల్పసంపద మానవునికి అనిర్వచనీయమైన ఆనందాన్ని కలుగజేస్తుందనడం సత్యదూరంకాదు. మామూలు రాతిని కమనీయ విగ్రహంగా చెక్కి, దానికొక రూపాన్ని ఆపాదించి చూపరులను తరింపచేసే శిల్పి నిజంగా సృష్టికర్తకు ఎందులోనూ తీసిపోడంటే అతిశయోక్తికాదు. శిల్పి తన శిల్పంద్వారా శిలా ది మనసున్న వారినికూడ ఆనందింపజేస్తాడు.

శిల్ప ధర్మాన్ని గూర్చి *Zieg beld* ఇలా తెలిపారు.

"సమస్త శిల్ప కళలకు మూలాధారం మానవుని హృదయానుభూతియే. ఆ అనుభూతిని మానవీకరించి సంస్కృతిని సాకూత మొనరించుటయే కళాధర్మం."1

ఆంధ్రదేశంలోని శిల్పసంపద భారతీయులకేకాక, ఇతర దేశస్థుల్నికూడ రంజింపచేస్తుంది. అట్టి శిల్పకళల్నిగూర్చి కొంత తెలుసుకుందాం.

**శిల్పం :**

మనిషి తనకు ఆనందాన్నిచ్చే సాధనం కోసం నిరంతరం ప్రయత్నిస్తూనే ఉంటాడు. ఆ ప్రయత్నఫలితాల్లో శిల్పకళ ఒకటిగా చెప్పుకోవచ్చు.

---

1. *Art today P-523. Ed. Faul kner*

మనకు 32 విద్యలు, 64 కళలు ఉన్నట్లు ప్రాచీనాలంకారికుల మతం. ఈ 32 విద్యల్లో శిల్పం ఒకటని శుక్రనీతి పేర్కొంటుంది.1

కళ అంటే శిల్పమని, కళలు 64 అని శబ్దరత్నాకరంలో పేర్కొనబడింది. సూర్యరాయాంధ్ర నిఘంటుకారుడు " కళ అనగా గీతా వాద్యాది చతుష్షష్టి కళల్లో ఏదో ఒకటి, అది శిల్పమని" పేర్కొన్నాడు.

శిల్పశబ్దం కర్మకౌశలమని "వేదం" చెబుతుంది. అమరకోశం కూడా శిల్పం "కర్మకళాదికమ్" అని తెలుపుతోంది. (కళాదికమైన కర్మ శిల్పం.) ఈ కర్మ ముఖ్యంగా "హస్తకర్మ" అని వేదవాఙ్మయంలో వుంది. ఉపనిషత్తులుకూడ " కర్మేతి హస్తమోః " (కర్మ ముఖ్యంగా హస్తనిష్ఠమని) చెప్తున్నాయి. దీన్నిబట్టి మనిషి తన బుద్ధికుశలతను ఉపయోగించి, చేతిపై పుణ్యంచేత చేసే విగ్రహాల్ని, ఇతర వస్తువుల్ని శిల్పాలుగా చెప్పుకోవచ్చు.

అవి 1) ఇనుము, 2) కొయ్య, 3) రాగి, ఇత్తడి, కంచు మొదలైన లోహం, 4) రాయి, 5) బంగారం అనేవి పంచశిల్పాలుగా ప్రసిదిచెందాయి. ఈ పంచశిల్పాల్ని మను, మయి, త్వష్ట, శిల్పి, విశ్వజ్ఞులనే బ్రహ్మలు, సానగ, సనాతన, అహభూన, ప్రత్న, సువర్ణులనే మునులు ఖ్యాతిలోకి తెచ్చారని పురాణాలు పేర్కొంటున్నాయి. కేవలం పంచశిల్పాలేకాక అనేకమైన శిల్పాలున్నాయని, వీటికి విశ్వకర్మ కర్త అని మహాభారతాది గ్రంథాలు తెల్పుతున్నాయి

---

1. శుక్రనీతి 4-3-23
అంతేకాక అమరకోశంలో 'శిల్పశబ్దానికి కళ అని, కళాశబ్దానికి శిల్పమని అర్థం చెప్పబడింది.

శిల్పాలు అనేకం అవడం సహజమే. ఎందుకంటే నాగరికత అభివృద్ధి చెందే కొద్ది కళావికాసం పెరుగుతూంది. అప్పుడు నేతపని, మట్టిపని, చర్మక్రియ, చిత్రకర్మ మొదలైనవన్నీ శిల్పంతో చేరిపోతాయి.

వాస్తు :

"దేవతానాం నరాణాం చ గజగోవాజినామపి
నివాసభూమిః శిల్పజ్ఞైర్వాస్తు సంజ్ఞయేరితే"

దేవతలు, మనుష్యులు, ఏనుగులు, ఆవులు, గుర్రాలు మొదలైన జంతువులు కలిసి ప్రయాణించే భూమిని, ప్రదేశాన్ని "వాస్తు" అని శిల్ప పండితులు నిర్వచిస్తున్నారు. "వసనివాసే" అనే ధాతువునుంచి "వాస్తు" శబ్దం పుట్టింది. నివాసస్థానమనే అర్థంలో "వాస్తు" శబ్దం ఋగ్వేదంలో చెప్పబడింది. వాస్తునే వస్తువని "మానసారం" పేర్కొంటుంది. వస్తువనగా నివసించడానికి అనువైన ప్రదేశం అర్థం, వస్తు సంబంధాలైన శుభాశుభాల్ని శాసించేది వాస్తుశాస్త్రమని చెప్పవచ్చు.

మనిషి నివసించడానికి అనుకూలమైన గృహ, గ్రామాదుల నిర్మాణానికి సంబంధించింది వాస్తుశాస్త్రం. అది క్రమక్రమంగా దేవాలయ నిర్మాణానికికూడా విస్తరించింది. "ఆలయ" శబ్దానికి గృహమనీ, నివాసమని అర్థాలున్నాయి. ఎవరు నివసించే నివాసాలైనా వాటిని వారి ఆలయాలని చెప్పవచ్చు. దేవతల నివాసమైన స్వర్గానికి "త్రిదశాలయ"మనే పేరున్నట్లు అమరకోశం పేర్కొంటుంది. దేవాలయమనే పదానికి పర్యాయంగా సంస్కృతంలో దేవమందిరం, దేవప్రసాదం పదాలు వాడబడినట్లు తెలుస్తుంది. హిందీ మొదలైన భాషల్లో "మందిర"శబ్దాన్ని నేడు దేవాలయమనే అర్థంలోనే ఎక్కువగా వాడడం గమనార్హం.

ఆలయాలకు, మతాలకు అవినాభావ సంబంధం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించవచ్చు. హిందూదేశంలో వైదికమతాలు, జైన, బౌద్ధమతాలు ప్రధానంగా మనకు కన్పిస్తున్నాయి. ఈ మూడు మతాలవారికి ఏదో ఒక రూపంలో ఆలయాలున్నాయి. వేదకాలంలో ఇంద్ర, మిత్ర, వరుణ, రుద్ర, అగ్నులకు రూప కల్పనలు చేసి ఆరాధిస్తున్నట్లుగా వేదమంత్రాలు ఘోషిస్తున్నాయి. తాంత్రిక విధానం బాగా పెరిగిన పౌరాణిక కాలంలో త్రిమూర్తుల పూజ, శక్త్యారాధన బాగా అభివృద్ధిచెందింది. వీరికి ఏదో ఒకరూపంలో ఆలయాలు నిర్మింపబడ్డాయి కానీ ఆలయస్వరూపం ఎలా ఉండేదో తెలుసుకోవడానికి ఈనాడు సరైన ఆధారాలు కన్పించడంలేదు.

చాణక్యుని అర్థశాస్త్రం నగర నియమిత ప్రదేశాల్లో కొంతమంది దేవతలకు మందిరాలు విధిగా నిర్మించాలని చెప్తుంది. నగరమధ్యలో లక్ష్మీదేవికి ఆలయం ఉండాలనేది చాణక్యుని అభిప్రాయం. దీన్నిబట్టి చూస్తే అంతకు పూర్వం నుండి కూడా దేవాలయ నిర్మాణం ఆచరణలో ఉంటే కానీ అతని కాలానికి అది ఒక శాస్త్రవిధానంగా రూపొంది ఉండదని మనం ఊహించవచ్చు. తర్వాత శుంగరాజులు వైదిక మతాన్ని అభివృద్ధిపరచి దేవతామూర్తులకు ఆలయాలు నిర్మించి, వాటికి పూజ, పురస్కారం ఏర్పాటుచేశారు. మద్రాసు రాష్ట్రంలోని "గుడిమల్లం"లో ఒక శివలింగం లభించింది. ఇది ఐదడుగుల ఎత్తు కలిగి శివలింగంమీద శివమూర్తి మీద చెక్కబడి ఉంది. ఈ శివలింగం శుంగరాజుల కాలానికి చెందిందిగా చరిత్రకారులు అభిప్రాయపడ్తున్నారు. దీన్నిబట్టి చూస్తే ఈ కాలంలో శివలింగార్చన బాగా ప్రచారంలో ఉండేదని తెలుస్తుంది.

శుంగవంశం తర్వాత నాగవంశపు రాజులు పరిపాలించారు.

వీరు యాదవకుల క్షత్రియులు. పరమ శైవభక్తులు. శిల్ప - వాస్తు శాస్త్రాల్లో ఒక శైలిగా స్థానం సంపాదించుకొన్న నాగరశైలికి వీరే ఆద్యులని కొందరుపండితులు అభిప్రాయపడుతున్నారు. వీరికాలంలో వీరి పోషణలో ప్రచారమైంది కాబట్టి దీన్ని "నాగరశైలి" అన్నారు, నాగవంశపు రాజుల తర్వాత వాకాటకులు పాలన చేశారు. వీరుకూడా అనేక శైవమందిరాలు నిర్మించారు. ఏకముఖ-చతుర్ముఖ శివమూర్తుల విగ్రహాలు వీరి కాలంలోనే వ్యాప్తిలోకి వచ్చాయి. వీరితో అభివృద్ధి చెందిన శైవమందిరాలు గుప్తరాజుల కాలానికి ఒక సంపూర్ణమైన స్థానాన్ని నిలబెట్టుకున్నాయి. గుప్తరాజులు హిందూ-బౌద్ధాదిభేదాలు లేకుండా కళాసేవ చేశారు, వీరేకాక పల్లవులు, చాళుక్యులు కూడా మతో ద్ధరణకై అనేక శిల్పాల్ని నిర్మించారు. ఐహోలులోని ఆలయాలన్నీ చాళుక్య పద్ధతికి చెందినవే.

చాళుక్య పద్ధతి :

భారతీయ శిల్పరీతుల్లో చాళుక్య పద్ధతి ఒక ప్రత్యేకస్థానాన్ని నిలబెట్టుకొంది. ప్రత్యేక లక్షణాలు కలిగిన ఉత్తర, దక్షిణ శిల్పరీతులను మేళవించుకొని చాళుక్య పద్ధతి ఏర్పడిందని విద్వాంసుల అభిప్రాయం.1 దాక్షిణాత్య పల్లవపద్ధతే అనేకమార్పుల్తో చాళుక్యపద్ధతిగా రూపుదిద్దుకొందని మరి కొందరి మతం. గుప్తరాజుల్లాగే చాళుక్యులు కూడా వైదిక మతోద్ధరణకై విశేషంగా కృషి చేశారు. చాళుక్యులు కట్టించిన ఆలయాలన్నీ మతవ్యాప్తికి దోహదపడతాయి. వీరి కుల

---

1. హెన్రీ కజిన్స్

'Chalukyan Architecture of Canaries Districts'

దేవతలైన కార్తికేయుడు, సప్తమాతృకలు, వరాహమూర్తి వీరి కట్టడాల్లో మనకు కన్పిస్తారు.

చాళుక్య పద్ధతిని రాష్ట్రకూటులు, కళ్యాణి చాళుక్యులు, హోయసలులు, కాకతీయులు, అనేకవిధాలుగా మార్చి, చాళుక్య పద్ధతికి ఎవరేని పేరు తెచ్చిపెట్టారు. చాళుక్య శిల్పం భారతదేశం అంతా వ్యాప్తి చెందింది.

అలంపుర క్షేత్రంలో నవబ్రహ్మాలయాలు ఉన్నాయి. ఇవన్నీ ఒకేసారికాక బాదామీ చాళుక్యులు పాలించిన రెండు శతాబ్దాల కాలంలో నిర్మించబడి ఉంటాయని గడియారం రామకృష్ణ గారి అభిప్రాయం.1

అలంపూరును దర్శిస్తే మనకు మహాద్వారం మొదలు అనేక ఆలయాలు కన్పిస్తాయి. వాటిలో శిల్పకళా సైపుణ్యం వైదికమత విశేషాలతోపాటు చారిత్రక విశేషాలు కూడా మనం తెలుసుకోవచ్చు.

మహాద్వారం :

ఆలయాలకు పశ్చిమదిశలో మహాద్వారం ఉంది. దీన్ని 8వ శతాబ్దంలో రాష్ట్రకూట ధారావర్ష ధ్రువ మహారాజు సేవాని బలవర్మ కట్టించాడని అక్కడి శాసనాల్నిబట్టి తెలుస్తుంది.

శిల్పదృష్టితో చూస్తే ఈ మహాద్వారం చాలా గొప్పదిగా కన్పిస్తుంది. మహాద్వారం మూడంకణాలుగా విభజించబడింది. మొదటి అంకణంలో - పద్మంపై నిలిచిపైన శేషఫణాలు కల విష్ణుమూర్తి, మధ్య అంకణంలో అంధకాసుర సంహారక శివమూర్తి, మూడో అంకణంలో చతుర్ముఖ బ్రహ్మ తీర్చబడి వున్నారు.

---

1. అలంపుర క్షేత్రం, పుట. 20

**నవబ్రహ్మాలయాలు :**

శక సంవత్సరం 1448 నాటి శ్రీకృష్ణ దేవాలయం శాసనం ఒకటి ఈ నవబ్రహ్మల్ని పేర్కొంది. దీని ప్రకారం వీరు గరుడ, వీర, పద్మ, విశ్వ, కుమార, స్వర్గ, తారక, సూర్య, బాలబ్రహ్మలు'

1. గరుడబ్రహ్మ దేవాలయం :

గరుడ బ్రహ్మ ఆలయం బాలబ్రహ్మేశ్వర ఆలయానికి దక్షిణ దిశలో ఉంది. గర్భగృహద్వారానికి ఇరుపైపులా గంగాయమునల శిల్పాలు చెక్కబడ్డాయి. ఈ ఆలయంపైగల దేవ గంధర్వాదిమూర్తులు చూపరులను ఆకట్టుకొంటాయి.

2. వీరబ్రహ్మదేవాలయం :

ఇందులో ప్రదక్షిణాపథంతో చుట్టబడ్డ గర్భగృహం, అంతరాళం మండపం ఉన్నాయి. గర్భగృహంపై విమానం ఉత్తర భారత శైలిలో కన్పిస్తుంది. ద్వారానికి ఇరుపైపులా గంగాయమునల శిల్పాలు, గర్భగృహద్వారంపై శివపార్వతులు ఆలింగనమూర్తిగా చూపబడిన శిల్పాలు ఉన్నాయి. ఆలయ గోడల వెలుపలి భాగంలో అష్టదిక్పాలకులకోసం నిర్దేశించిన ప్రతిమానికలున్నాయి.

పద్మబ్రహ్మేశ్వరాలయం :

స్వర్గబ్రహ్మాలయానికి వెనుక ఉంది. గర్భగృహద్వారంపై దక్షిణమూర్తి శిల్పముంది. ఆలయ ప్రవేశానికి ఇరుపైపులా ద్వారపాలకులైన జటామకుటముండి, రెండుపైపుల త్రిశూల చిహ్నముండి దాక్షిణాత్య పల్లవ పద్ధతి కన్పిస్తుంది.

### 4. విశ్వబ్రహ్మ దేవాలయం :

చాళుక్య శిల్పకళ ఉట్టిపడేటట్లు నిర్మించబడ్డ బహు చక్కని దేవాలయం విశ్వబ్రహ్మ ఆలయం. ఇందులో గర్భగృహం, అంతరాళం, ప్రదక్షిణ మండపం ఉన్నాయి. ద్వారబంధాలపై గంగా యమున శిల్పాలు బహురమణీయంగా ఉన్నాయి. పైన గరుత్మంతుడు నాగుపామును పట్టుకొన్నట్లు చిత్రించారు. దేవాలయ గోడలపై దశావతారాలు, నటరాజు, గంగావతరణ, త్రివిక్రమ మిధున శిల్పాలు చూడముచ్చటగా ఉన్నాయి. విశేషంగా "వరూధినీప్రవరుని" కథ ఈ దేవాలయంపై బహురమణీయంగా చెక్కబడింది. ఒక స్తంభంపై ప్రలంబపాద గజలక్ష్మి శిల్పం ఉంది. మండపంలోని స్తంభాల అడుగు పీఠాలు సింహాకృతిలో శోభిల్లుతున్నాయి.

### 5. కుమారబ్రహ్మ ఆలయం :

బాలబ్రహ్మేశ్వరాలయానికి ఉత్తరదిశగా ఎత్తైనపీఠంమీద కుమారబ్రహ్మేశ్వరాలయం ఉంది. గర్భగృహం చుట్టూ ప్రదక్షిణాపథం, ముఖమండపం, తోర్చి (వసారా) ఉన్నాయి. గర్భగృహంపై త్రితల రేఖా విమానం, ఆమలక శిఖరం ఉన్నాయి. ద్వారానికి ఇరుపైపులా స్తంభాలపైన పూర్ణకుంభాలు అందంగా చెక్కారు. మండపంలో పొడవైన రాతిలో సప్తమాతృకల మూర్తులు చిత్రించబడ్డాయి.

### 6. స్వర్గ బ్రహ్మాలయం :

నవ బ్రహ్మాలయాల్లోకెల్లా ఎక్కువ నేత్రానందం కలిగించే దేవాలయం ఇది. దీన్ని వాతాపి చాళుక్య రాజైన వినయాదిత్యుని రాణి (మహాదేవి) గౌరవార్థం లోకదిత్య ఏలా అరస అనేవ్యక్తి నిర్మించి

నట్లు ఇక్కడి శాసనంవల్ల తెలుస్తుంది. ద్వారబంధాలపై గంగా యమునల శిల్పాలున్నాయి. గర్భగృహం బయటి గోడలపైన లింగోద్భవమూర్తి, త్రిపురాంతకమూర్తి, నటరాజు మొదలైన విగ్రహాలు కనిపిస్తాయి.

7. తారక బ్రహ్మేశ్వరాలయం :

తూర్పు ముఖమై ఉన్న ఈ ఆలయంలో చాళుక్యుల కుల, ఇష్ట దేవతలు మహిషాసురమర్ధిని, కార్తికేయ, గణపతి మొదలైన శిల్పాలు కమనీయంగా చిత్రించబడ్డాయి. గర్భగృహంపై ఉన్న ప్రలంబ పాద గజలక్ష్మి ముఖ్యమైన శిల్పం. ఈ తారక బ్రహ్మేశ్వరాలయం ధ్వంసమై, దేవాలయం ఎక్కడ ఉండేదో గుర్తించడానికూడా వీలు లేని స్థితిలో ఉంది.

8. అర్క బ్రహ్మ దేవాలయం :

పైకప్పులేని అర్క బ్రహ్మ దేవాలయం ప్రస్తుతం శిథిలావస్థలో ఉంది. ఈ దేవాలయంలోని స్తంభాలు నాసిక అమరావతి నాగార్జున కొండల్లో దొరికిన బౌద్ధస్తంభాల్లాగ, అర్ధచంద్రాకారపు నమూనాతో అలంకరించబడి చూపరులకు ఆనందాన్ని కలుగజేస్తున్నాయి.

9. బాల బ్రహ్మేశ్వరాలయం :

నవబ్రహ్మల్లో బాలబ్రహ్మేశ్వరుడు ప్రధానుడు. ప్రత్యేకించి ఈ క్షేత్రపాలుడు. ఈ దేవాలయంచుట్టు బహిః ప్రదక్షిణపథం, ప్రాకారం, ముఖమంటపాన్ని చాళుక్య విజయాదిత్యుడు క్రీ. శ. 702 సంవత్సరాన కట్టించాడని అలంపురక్షేత్రమనే గ్రంథం పేర్కొంటుంది. ఆ ప్రాకార ద్వారమే నేడు ప్రవేశ మార్గమైంది. ప్రాకారాన్ని

నిర్మించిన శిల్పాచార్యుడైన ఈశానాచార్యుడు మహారాజు సత్కారాన్ని పొందినట్లు తెలుస్తుంది. ద్వితీయద్వారమే ఆలయ ప్రధానద్వారం. దీని రెండువైపులా బ్రహ్మ, అర్ధనారీశ్వర మూర్తులున్నాయి. గోడ గూళ్ళలో అష్టదిక్పాలురు తప్ప మరే ఇతర శిల్పమూ లేదు.

ముందరి కాలంలో ద్వారానికి ఉత్తరాన ఒక చిన్న గుడిలో త్రిమూర్తులు, దక్షిణాన ఉన్న రెండు గుళ్ళలో క్షేత్రాధిదేవత జోగులాంబ, వీరభద్రస్వామి ప్రతిష్ఠించబడి ఉన్నారు.

స్థలపురాణంలో ఈ బాల బ్రహ్మేశ్వరుడు "జ్యోతిర్జ్వాలామయం శివం" అని కీర్తించబడ్డాడు. రససిద్ధులైన మహాయోగాచార్యులతో సేవించబడ్డ ఈ స్వామి ప్రసిద్ధ ద్వాదశ జ్యోతిర్లింగాల్లో చేరకపోయినప్పటికీ, క్షేత్రమహాత్మ్యంలో జ్యోతిర్లింగంగా పేర్కొనబడ్డాడు. బ్రహ్మేశ్వర లింగం విశిష్టమైంది. లింగ శిరోభాగం దోసిలిలాగా ఉండి గోపాదంచే తొక్కబడినట్లు గుంటలు పడి ఉంది.

గర్భాలయానికి మూడువైపులా మూడు గూళ్ళలో ప్రసిద్ధ గణపతి, ఆలింగనమూర్తి, రెండు సింహాలపై సమభంగిలో ఖడ్గాన్ని ధరించి నిలిచియున్న దుర్గామూర్తి ఉంచబడ్డాయి. ప్రదక్షిణాపథంలో దక్షిణాన ఒక స్త్రీమూర్తి ఉంది. ఈమెనే కన్యాకుమారి అని పిలుస్తారు. ఉత్తరంవైపు కొన్ని విగ్రహాలు ఎత్తు పీఠంపై ఉంచబడ్డాయి. బహుశా అవన్నీ ఇక్కడి స్థానాపతులు, విద్యాలయ అధ్యాపకుల మూర్తులై వుండవచ్చు.

విగ్రహాలు ఎర్ర ఇసుకరాతితో చెక్కబడ్డాయి. అవి తమ ప్రాచీనత్వాన్ని చాటుకుంటూ తగినంత ప్రాధాన్యాన్ని కలిగివున్నాయి. గర్భాలయంపైన చతురస్రంతో ఉన్నతంగా నిర్మించిన విమానం.

దానిపై మహాకమలం, పై భాగాన శిఖరం వున్నాయి. అవన్నీ చాళుక్య పద్ధతిలో నిర్మించబడ్డాయి. నవబ్రహ్మలయ విమానాలన్నీ ఒకే ఆకృతిలో వుంటాయి. ఈ గోపురానికి ముందున్న శుకనాసనానికి తీర్చబడ్డ గుండ్రటి గూటిలో దండధారి అయిన పురుష విగ్రహ ముంది. బహుశ లకులీశ మూర్తి అయి వుండవచ్చు. అలంపుర క్షేత్రంలో లకులీశ శైవానికి చాళుక్యుల కాలంలో విశేషాదరణ లభించి వుంటుందని అక్కడి ఆధారాల్ని బట్టి తెలుసుకోవచ్చు.

బాలబ్రహ్మలయ ముఖమంటపానికి పక్కగా గజస్తంభంవద్ద చిన్న శివాలయముంది. ఈ శివాలయంలో ఒక పురుష విగ్రహ ముంది. ఈ విగ్రహాన్ని చండికేశ్వరుడంటారు. సాధారణంగా శివా లయానికి ఈశాన్య భాగంలో శివునికి అంగరక్షకునిగా చండికేశ్వరుని ప్రతిష్ఠ కావిస్తారు.

ఒక్కొక్క దేవాలయం ఒక్కొక్క శిల్పాచార్యుని పర్యవేక్షణలో నిర్మించబడి వుంటాయి. ఆలయాలమీద వీరి పేర్లు కనిపిస్తున్నాయి.

అలంపూరుకు అరమైలు దూరంలో పాపనాశన తీర్థం వుంది. ఇక్కడ వేసర, ద్రావిడ, సంప్రదాయాల్ననుసరించి కట్టిన ఆల యాల్ని చూడవచ్చు. అలంపూరులోని మ్యూజియంలో అనేక రమ ణీయమైన శిల్పాలున్నాయి. నవబ్రహ్మలయాల గోడలమీద ఉన్న మిధున విగ్రహాలు రమ్యమైనవే కాని ఖజురహే, పూరీ, కోణార్క ఆలయాల్లాగా అశ్లీలమూర్తులు కావు. అలంపుర దేవాలయాల విమానాలు లింగరాజ్ మొదలైన ఉత్తర భారతదేశ దేవాలయాల విమానాల్ని పోలివున్నాయి. భువనేశ్వర్ దేవాలయాల్లోలాగా

అలంపూర్ దేవాలయాల్లోకూడా అష్టదిక్పాలకుల శిల్పాలుచెక్కబడ్డాయి. కాబట్టి అలంపురాన్ని "ఆంధ్ర భువనేశ్వరమని" కూడా పిలుస్తారు.

అలంపుర శిల్పాల్లోని మూర్తి లక్షణ, ప్రతిమా లక్షణాలు చాలా విశిష్టమైనవి. ఈ శిల్పానికి శైవం మూలాధారమని చెప్పవచ్చు. అక్కడి శిల్పనైపుణ్యం తెలుసుకోవడానికి హైందవపురాణం, తత్త్వ విచార పరిచయం చాలా అవసరం.

ఉదాహరణకు అక్కడి అంధకాసుర సంహారమూర్తిని ధ్యాన ముద్రా శివమూర్తిగా గ్రహించవచ్చు. త్రిమూర్తి మహేశ్వరమూర్తి ప్రత్యేకమైంది. అలాంటిది ఎలిఫెంటా గుహాలయంలో వున్నట్లు తెలుస్తుంది. ఈ ఆకృతి ఈశ్వరుని సృష్టి, స్థితి, లయకారత్వాన్ని సూచిస్తుంది. అక్కడి మూర్తుల్లో నటరాజ, మహిషాసురమర్దిని, సప్త మాతృకలు ప్రత్యేకస్థానాన్ని కలిగివున్నాయి. ఈ మూర్తులన్నిట్లో గాంభీర్యాదిగుణాలే ఎక్కువగా చోటుచేసుకునివున్నాయి. మ్యూజియం లోకి చేర్చబడ్డ మూర్తుల్ని ఆయా లక్షణాల క్రమవికాసాన్ని సూచిస్తూ శిల్పుల నిర్మాణపటిమను చాటుతున్నాయి. వీటిలో మహిషా సురమర్దిని, నటరాజు, సూర్యుడు, కార్తికేయుడు, శివమూర్తులు, భూదేవి, నంది, వీరగల్లులు చెప్పుకోతగ్గవి. అలంపుర మ్యూజియాన్ని విజ్ఞాన యాత్రికులెందరో దర్శించి ప్రశంసించారు.

అలంపురం - ఆలయాలు :

దివ్యక్షేత్రమైన అలంపురంలో నవ బ్రహ్మ ఆలయాల్తోపాటు క్షేత్రాధిదేవత జోగుళాంబ, కామాక్షి, నరసింహ, సూర్యనారాయణ, వెంకటేశ్వర, దత్తాత్రేయ, కోటమీది ఆంజనేయస్వామి, బసవేశ్వర, నీలకంఠేశ్వర ఆలయాలున్నాయి.

నవబ్రహ్మ ఆలయాల్లో ప్రముఖమైంది బ్రహ్మేశ్వరాలయం. కాగా మిగిలినవి గరుడ, వీర, పద్మ, విశ్వబ్రహ్మ, కుమార, స్వర్గ తారక, సూర్యబ్రహ్మ ఆలయాలు.

బ్రహ్మేశ్వరాలయం :

బాలబ్రహ్మేశ్వరుడు అలంపుర క్షేత్రపాలకుడు. అలంపురక్షేత్ర స్థలపురాణంలో బ్రహ్మేశ్వరుడు "జ్యోతిర్జ్వాలామయం శివం" అని కీర్తించబడ్డాడు. నవసిద్ధులైన మహాయోగాచార్యులచే కీర్తింపబడ్డాడు

గండకీ నది సాలగ్రామ లింగ శిరోభాగం దోసిలిలాగా ఉంది, గోపాదంతో తొక్కబడినట్లు గుంటలుపడి ఉంది సిద్ధులచే మంత్రౌషధీ సంస్కారాల్ని పొంది బ్రహ్మేశ్వరుడు తన్ను సేవించే వారిని అనుగ్రహిస్తున్నాడు. బ్రహ్మేశ్వర లింగంలో ఒక విశేషం ఉంది. ఈ లింగాన్ని ఎన్ని వేల కడవల నీళ్ళతో అభిషేకించినా ఆ నీరు బయటకు రావు. ఆ నీళ్లు ఎక్కడికి పోతాయో తెలియదు.

బ్రహ్మేశ్వరస్వామికి మాఘ బహుళచతుర్దశి మొదలు ౫ రోజులు ఘనంగా ఉత్సవాలు జరుగుతాయి. మొదటిరోజు నంది వాహనంపై, రెండోరోజు రావణునిపై, మూడోరోజు రథంపై, నాల్గోరోజు అశ్వంపై, ఐదోరోజు హంస వాహనంపై ఊరేగింపు జరుపుతారు. ఉత్సవాల్లో నాల్గోరోజు పారువేట జరుపుతారు. వీటిని చూచి తరించడానికి జనులు రెండోపతండాలుగా వస్తారు. ఈ విధంగా స్వామి భక్తులపాలిట కొంగు బంగారమై అలంపుర క్షేత్రంలో వెలసివున్నాడు.

జోగుళాంబాలయం :

జోగుళాంబాదేవి అష్టాదశ శక్తి పీఠాల్లో ఒక శక్తిగా పూజింప

జరుగుతోంది. పూర్వం అమ్మవారికి ఒక ప్రత్యేక ఆలయముండేది. అది మతాంతరులచే ధ్వంసం చేయబడగా, ప్రస్తుతం బ్రహ్మేశ్వరస్వామి ఆలయం ముందరికాలలో ద్వారానికి దక్షిణాన వున్న రెండు చిన్న గుళ్ళలో ఒకదాంట్లో అమ్మవారు ప్రతిష్ఠించబడింది.

జోగుళాంబ పేరుతోను, ప్రతిష్ఠించిన స్థల విషయంలోను అభిప్రాయభేదాలున్నాయి. అలంపురానికి సంబంధించినంత వరకు రెండు స్థలపురాణాలు లభిస్తున్నాయి. అందులో ఒకటి పశ్చిమద్వార మహాత్మ్యమ్[1] రెండోది కీ.శే. కుంతల రామిరెడ్డి గారు సంపాదించిన వ్రాతప్రతి. ఇదికూడా స్కాందాంతర్గతమనే చెప్పబడింది. దీని లేఖకులెవరో తెలియదు. ఈ రెండో గ్రంథాన్ని వీలైనంతవరకు గ్రహించి పునరుక్తుల్ని తొలగించి శ్రీ గడియారం రామకృష్ణశర్మ గారు "శ్రీ మదలంపురీ క్షేత్రమహాత్మ్యమ్" అనే పేరుతో ప్రకటించారు.

మొదటి గ్రంథమైన "పశ్చిమద్వారమహాత్మ్యమ్" ఈ దేవతను "యోగినీశ్వరి"గా పేర్కొంది. "శ్రీమదలంపురీ క్షేత్ర మహాత్మ్య గ్రంథంలో ఈ దేవత పేరు "జోగుళాంబ" అని వ్యవహరించబడింది. పాల్కురికి సోమన "పండితారాధ్యచరిత్ర"లో అలంపురక్షేత్ర ప్రస్తావన చేసినా ఈ దేవత ప్రస్తావన చేయలేదు. కీ. శే. సురవరం ప్రతాప రెడ్డిగారు ఈ దేవత పేరును పురస్కరించుకొని ఈమె "జైనదేవత"

---

1. ఇది స్కాందాంతర్గత సనత్కుమార సంహితలోని శ్రీశైలఖండ ఉత్తరభాగమందు "పశ్చిమద్వారమహాత్మ్యమ్" అనే పేరున్న రెండధ్యాయాల గ్రంథం.

అయి ఉంటుందని భావించారు. కాని పండిత విమర్శకులు ఎక్కువగా వైదికశక్తి అయిన యోగీశ్వరికి తద్భవరూపమే "జోగీశ్వరి" అని భావిస్తున్నారు.

జోగులాంబ మొదటి స్థలపురాణంలో బ్రహ్మేశ్వరునికి ఉత్తర భాగంలో ఉన్నట్లు చెప్పబడగా, శ్రీమదలంపురి క్షేత్రమహాత్మ్య గ్రంథంలో ద్వారానికి దక్షిణాన నైఋతిమూల ఒక బిలమధ్యంలో ఉన్నట్లు చెప్పబడింది. రసరత్నాకరం, ఆనందకందం అనే గ్రంథాలు బ్రహ్మేశ్వరునకు నైఋతిభాగాన తింత్రిణీ వనమధ్యమందలికుండంలో జోగులాంబ ఉన్నట్లు పేర్కొన్నాయి.

రసరత్నాకరం జోగులాంబను యోగాంబ1 అనీ, ఆనందకందం ఈ దేవతను "యోగీశ్వరి"2 అని పేర్కొన్నాయి.

జోగులాంబకు 'విశృంఖలా'3 అని పేరున్నట్లు "లలితాసహస్ర నామభాష్యం"లో (సౌభాగ్య భాస్కర భాష్యం) పేర్కొనబడింది

---

1. రసరత్నాకరం - అష్టమోపదేశం
50-66 శ్లోకాలు.
2. ఆనందకందం-ద్వాదశోల్లాసం
68-79 శ్లోకాలు.
3. విశృంఖలాయై "ఇతి విగతా శృంఖలా యస్యాః విధి నిషేధా నామ విద్యావదృవిషయత్వాత్, నగ్నా శివా, అలంపూరాది పీఠేషు తాదృశ్యదేవీమూర్తి దర్శనాత్—శృంఖలాస్యాత్ కటివస్త్రబంధేపి నిగళేపిచ ఇతి విశ్వః
సౌభాగ్య భాస్కరభాష్యం-అధ్యాయం

ఇటీవల పురావస్తుశాఖవారు జరిపిన త్రవ్వకాల్లో ఇక్కడ పూర్వం ఆలయముండి, శిథిలమైనట్లు తెలుస్తుంది. నైఋతిభాగాన ప్రత్యేకంగా "జోగుళాంబాలయం" ఉండి మతాంతరులచే భగ్నం చేయబడగా, అందలి దేవిని ప్రధాన ఆలయంలో ప్రతిష్ఠించారు. ఆ తర్వాత ఈ శక్తికి ఆదిశంకరులు చక్రోద్ధారం చేశారని ప్రతీతి.

స్థలపురాణాల్లో ఈ క్రింది స్తుతి శ్లోకంలో ఈ దేవతయొక్క స్వరూపం వర్ణించబడింది.

"లంబస్తనీం వికృతాక్షీం ఘోర రూపాం మహాబలాం
ప్రేతాసన సమాయుక్తాం జోగుళాంబాం
నమామ్యహమ్ "

అమ్మవారికి అఖండదీప నిత్యపూజా నైవేద్యాలు, ఆశ్వయుజ మాసంలో దేవీ నవరాత్రులు, రథోత్సవాలు జరుగుతాయి. నవరాత్రుల్లో ప్రతిరోజు దేవికి అలంకరణ చేసి, కన్యకాపూజ, శాక్తేయ నామపూజ1 చేస్తారు. ఒక ముత్తైదువకు మంగళస్నానం చేయించి, మంగళకర వస్త్రాలు ధరించజేసి ఆమెకు కుంకుమ, పసుపు, పండ్లు ఇస్తారు.

అమ్మవారు కడు భయంకరాకారం కలిగివున్నా తన చల్లని కరుణాకటాక్షాలతో భక్తులపాలిట కొంగుబంగారమై ఆలంపుర సీమలో వెలసి వుంది.

---

1. శాక్తేయం ఆరువిధాలైన భక్తిరసాల్లో ఒకటి. శైవ, గణపత్య వైష్ణవ, సౌర, శాక్తేయ, స్కాంద అనేవి ఆరురకాలు.

నరసింహాలయం :

నరసింహాలయం అలంపుర కోటలో వుంది. ఈ ఆలయం 9-10 శతాబ్దులలో కట్టబడినట్లు చెప్పబడుతుంది. ఈ ఆలయం పూర్వం శిథిలం కాగా త్రిభువనమల్లుని (కళ్యాణ చాళుక్యుని) కాలంలో జీర్ణోద్ధారణ జరిగినట్లు ఇక్కడి శాసనాలవల్ల తెలుస్తుంది. నరసింహస్వామిని పూర్వం "మాధవదేవర"గా పిల్చేవారు. ప్రస్తుతం నరసింహస్వామి అని పిలుస్తున్నారు.

త్రిభువన మల్లుని కాలంలో వేయించిన నల్లరాతి శాసనం. శ్రీకృష్ణదేవరాయలు 1521లో వేయించిన ఎర్రరాతి శాసనం ప్రవేశ ద్వారానికి అటుకొని ఉన్నాయి. దేవాలయం ప్రక్కన వాహనాలుంచే శాలలోని స్తంభంమీద (11వ శతాబ్ది) మహాతలవర బ్రహ్మనాయకుని బిడ్డ చాకమ్మ వేయించిన శాసనముంది.

ప్రవేశద్వారం ప్రక్కన ఎత్తైన ఆంజనేయవిగ్రహం, గుడిలో రంగనాయకులు, కొన్ని ఆళ్వారుల విగ్రహాలున్నాయి. బహుశ ఇవి విజయనగర రాజుల కాలంలో ప్రతిష్ఠించబడి ఉండవచ్చు. లోపల ప్రదక్షిణా మార్గంలేదు. వరుసగా మూడు గర్భాలయాలున్నాయి. మొదటి గర్భాలయంలో మాధవీశక్తి, రెండోదాంట్లో నరసింహమూర్తి మూడోదాంట్లో లక్ష్మీ విగ్రహానికి ఇరుల చాకమ్మ(మహాతలవర బ్రహ్మనాయకుని కూతురు) విగ్రహాలున్నాయి. నరసింహస్వామికి వైశాఖ మాసంలో ప్రతిఏటా ఉత్సవాలు జరుగుతాయి. విజయదశమినాడు ఊరేగింపు జరుగుతుంది. నరసింహస్వామికి రెంటూరి రంగరాజు గారు "భానుమతి పరిణయం" అనే గ్రంథాన్ని అంకితమిచ్చారు.

**సూర్యనారాయణస్వామి ఆలయం :**

ఈ ఆలయం కోటలో ఉంది. ఇది కూడా 9 - 10 శతాబ్దులలోనే కట్టబడింది. ఈ ఆలయానికి ముఖమంటపంలేదు. మూడు వైపులా మూసివేసి ఒకవైపు తెరచినట్లుగా విశాలమంటపముంది. ప్రదక్షిణ చేయుటానికి మార్గంలేదు. ఒక క్రమంలో మూడు గర్భాలున్నాయి. ప్రతాపమూర్తి సూర్యనారాయణస్వామి నడుమ ఉండగా, ఇరువైపులా శివలింగాలున్నాయి. ఈ స్వామి ఇక్కడ వెలసి ఉండటంతో ఈ క్షేత్రాన్ని భాస్కరక్షేత్రమని కూడ పిలుస్తారు.

ఈ ఆలయంలో వినాయకుడు, సప్తమాతృకలు, నంది, పరశు రాముడు నల్లరాతితో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దబడి వున్నారు.

శ్రీసూర్యనారాయణస్వామికి రథసప్తమినాడు ఉత్సవం జరుగుతుంది. యాత్రికులకు కనువిందు చేసే అలంపుర ఆలయాల్లో ఈ ఆలయం ఒకటి. విష్ణుస్వరూపమైన సూర్యుడే పృథ్విలో ప్రవేశించి ప్రత్యక్షదైవంగా పూజింపబడుతున్నాడు.

"యజ్ఞో దేవేభ్యో నిలయతే
విష్ణురూపం కృత్వా
స పృథ్వీం ప్రావిశత్"

**కామాక్షి ఆలయం :**

అలంపుర మహాద్వారంలో క్రిందిభాగాన కుడివైపుం చిన్న ఆలయాల్లో కామాక్షి - ఏకామ్రేశ్వరులు ఉన్నారు. [illegible]లో పెర్మాడి రాయుని మంత్రి అయితరాజు ప్రధాని కామాక్షి విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు తెలుస్తుంది. కామాక్షి విగ్రహపీఠానికి మధ్యభాగంలో

వరుసగా మూడు మానవ శిరస్సులు చెక్కబడివున్నాయి. కామాక్షి చాలా ఎత్తయిన ఖడ్గాన్ని ధరించి పీఠంపై కూర్చొని వుంది. నల్లరాతితో చెక్కబడ్డ ఈ మూర్తి మిక్కిలి భయంకరంగా ఉంది.

వేంకటేశ్వరాలయం :

బ్రహ్మేశ్వరాలయానికి దక్షిణదిశలో ఈ ఆలయముంది. దీన్ని వంద సంవత్సరాలక్రితం నరసింగరావనే మధ్వబ్రాహ్మణుడు కట్టించినట్లు తెలుస్తుంది. ఈ ఆలయంలో అనేక సుందర విగ్రహాలు ఉన్నాయి. స్వామివారికి (శరన్నవరాత్రి ఉత్సవాల్లో) కళ్యాణోత్సవం జరుపుతారు.

దత్తాత్రేయస్వామి ఆలయం :

బ్రాహ్మణవీధిలో ఈ ఆలయముంది. ఈ ఆలయాన్ని పూర్వం నాగేశ్వరాలయమని పిలిచేవారు. శ్రీబాలసుబ్బయ్య గారు (అలంపుర స్థానికులు) కాశీ నుండి దత్తాత్రేయ విగ్రహాన్ని తెప్పించి ప్రతిష్ఠించారని ప్రతీతి. అప్పటినుండే ఈ ఆలయాన్ని దత్తాత్రేయ ఆలయమని పిలుస్తారు.

కోటమీది ఆంజనేయస్వామి ఆలయం :

ఈ ఆలయం దక్షిణపు కోటగోడమీద ఉంది. ఈ ఆలయం శిథిలమై ఉండగా ఈ మధ్యనే శ్రీనివాసులు అనే సంగీత విద్వాంసుడు జీర్ణోద్ధారణ చేశాడు. ఇందలి మూర్తి హృదయాన్ని చీల్చి సీతారాములన్ని చూపే మూర్తి. అందుకే ఈయనను "ఆత్మారామాంజనేయస్వామి" అనికూడ పిలుస్తారు. కార్తీకమాసంలో పూజలు, శ్రీరామనవమికి ఊరేగింపు జరుగుతాయి. ఈ ఆలయసమీపంలో కోటగోడలో ఒక శివాలయం ఉంది.

బసవేశ్వరాలయం :

ఇది అలంపూరు కోటలో ఉంది. బసవ దండ నాయకుని అనంతరం వీరశైవమతం విజృంభించింది. అప్పుడు ఈ బసవేశ్వరారాధన ప్రారంభమై ఉండవచ్చు. ఇక్కడి నంది ఒక వేదికపై ప్రతిష్ఠించబడి ఉంది. ఇది నల్లరాతితో చెక్కబడింది.

నీలకంఠేశ్వరాలయం :

బసవేశ్వరాలయానికి దగ్గర్లో ఈ ఆలయం ఉంది. ఈ స్వామి వ్యవహారమంతా అలంపూరు వైశ్య సంఘం వారు చూస్తారు. పూర్వం స్వామివారికి వైభవంగా ఉత్సవాలు జరిపేవారు. కానీ ప్రస్తుతం ఆ వైభవం పోయి స్వామి అగతికుడై ఉన్నాడు. ఈ ఆలయంలో బహు చక్కని శిల్పాలు మనకు దర్శనమిస్తాయి.

దుంఠి గణపతి :

బ్రాహ్మణ వీధిలో రాగి చెట్టు అడుగు ఎదురుగా ఈ స్వామి ఉన్నాడు. ప్రస్తుతం పూజలు లేవు. భాద్రపద శుద్ధ చవితినాడు యువ భక్తబృందం వారు పూజ చేసి ఉత్సవం జరుపుతారు.

ఈ ఆలయాలేకాక దుర్గాదర్ షు దారక్, జుమ్మా మసీద్, దర్గా, షా అలీ సమాధి, రెండు క్రైస్తవ చర్చిలు ఉన్నాయి.

సప్తమాతృకలు :

అలంపురంలో సప్తమాతృకలు విశేషంగా కన్పిస్తారు. వీరు మొదట వీరభద్రునితో ప్రారంభమై, గణపతితో అంతమవుతారు. వీరితో కలిపి మొత్తం తొమ్మిది. వీరి పేర్లు వరుసగా 1) వీరభద్రుడు, 2) బ్రాహ్మి 3) మహేశ్వరి 4) కౌమారి 5) వైష్ణవి 6) వరాహి 7) చంద్రాణి 8) చాముండి 9) గణపతి.

ఈ విగ్రహాలన్నీ ఒకే రాతిమీద వరుసగా చెక్కబడి ఉంటాయి. బ్రహ్మేశ్వరాలయంలో ఎడమవైపు జోగుళాంబ ఆలయాన్ని ఆనుకొని ఈ విగ్రహాలున్నాయి. ఈ సప్తమాతృకల్ని గూర్చి ఒక కథ ప్రచారంలో ఉంది.

రాక్షస సంహార సమయంలో వాళ్ళని సంహరించడానికి దేవతలు ఒక్కొక్కరు ఒక్కొక్క శక్తిని ఇచ్చారట. వారి పేర్లతోనే ఆ శక్తులు విలసిల్లాయి. రాక్షస సంహారానంతరంకూడ ఆ శక్తులు తమ రౌద్రతను తగ్గించుకోలేదు. అప్పుడు వీరభద్రుడు వాద్య సంగీతంతోను, వినాయకుడు నాట్యవిన్యాసంతోను, ఆ శక్తుల్ని శాంతపరచినందువల్ల నాలుగు చేతులు కలిగి వీణాధారియైన వీరభద్రుడు, విఘ్నేశ్వర విగ్రహాలు సప్తమాతృకలతో కన్పిస్తాయి. ఈ క్షేత్రంలోని సప్తమాతృకలతో కూడిన వినాయకుని తొండం కుడివైపుకు తిరిగి వుంది. ఇట్టి విగ్రహాలు చాలా అరుదుగా కన్పిస్తాయి.

అష్టాదశ తీర్థాలు :

అలంపురంలో అష్టాదశ తీర్థాలున్నాయి.

1. అంతర్గంగ :

అంతర్గంగ శింగవరానికి సమీపాన ఉంది. (శింగవరం అలంపుర మండలంలోది) దీనిచుట్టూ గల వాగును భోగావతి అని పిలిచేవారని స్కందపురాణం వివరిస్తుంది. అక్కడొక పుష్కరిణి ఉంది. పుష్కరిణి గట్టున చిన్న లింగం, దాని ప్రక్కనే ఒక శక్తి విగ్రహం ఉన్నాయి. ఈ విగ్రహానికి పూజలు జరుపబడతాయి.

2. పాపనాశిని :

అంతర్గంగ తీర్థానికి ఉత్తరదిశలో అరు ఫర్లాంగుల దూరంలో

పాపనాశన తీర్థముంది. ఇది గొప్ప తీర్థం. అన్ని తీర్థాలకంటె పెద్దది. ముఖ్యమైంది. పాపనాశేశ్వరాలయంచుట్టూ ఎన్నో గుళ్ళున్నాయి. ఇందులో గదాధరస్వామి ఉండటంచే యాత్రికులు తీర్థ శ్రాద్ధ కర్మలు నిర్వహిస్తారు. పెద్దముఖమంటపముగల గర్భగృహంలో పాపనాశేశ్వర లింగముంది.

3. ప్రథమ బ్రహ్మతీర్థం :

4. ఛాయా మల్లికార్జున తీర్థం :

పాపనాశన తీర్థం ముందర నదీతీరంలో ఉన్నాయి. ఈతీరాల్లో స్నానం చేసి మొదట ఈ లింగాల్ని పూజించిన తర్వాత పాపనాశేశ్వరుని పూజించడం ఇక్కడి ఆచారం.

5. వేదావంగమ తీర్థం :

అలంపురం నుండి పాపనాశని తీరానికి పోయే దారిలో నున్న వాగు ఒడ్డున పశ్చిమాన ఈ తీర్థముంది. ఇందలి లింగం కాల ప్రవాహంలో కలిసిపోగా ప్రస్తుతం దానిరేవుగా ఉపయోగపడుతుంది.

6. గడికా సిద్ధేశ్వరం :

7. మోక్షేశ్వరం :

వేదా వంగమ తీర్థానికి తూర్పున తుంగభద్రా తీరానగల ఒక గుహలో ఉన్నాయి. అప్పుడీ ప్రదేశంలో అడుగోలుండటంతో పూజాదికాలు జరగడంలేదు.

8. భుజంగ తీర్థం :

గడికా, మోక్షేశ్వర తీర్థాలకు ఉత్తరంగా భుజంగ తీర్థం ఉంది.

గుడిచుట్టూ నాగమూర్తులున్నాయి. ఈ ప్రదేశాన్ని నాగకోట అని పిలుస్తారు. ప్రస్తుతం పూజలు లేక శిథిలావస్థలో ఉంది.

9. బ్రహ్మనారాయణ తీర్థం :

తుంగభద్రా నదీతీరంమీద భుజంగ తీర్థానికి ఈశాన్యభాగంలో రెండు దేవాలయాలు కట్టబడి వున్నాయి. ఒక గుడిలో లింగం, వేరొక గుడిలో రుద్రపాదం ఉన్నాయి. బ్రాహ్మణులు శివదర్శనం తర్వాత స్నానం చేసి ఈ స్వామిని దర్శిస్తారు.

10. మణికర్ణిక :

బ్రహ్మనారాయణ తీర్థానికి దగ్గర వెనుకభాగాన ఒక మందిరం, మణికర్ణిక తీర్థం ఉన్నాయి. ఈ పుష్కరిణిలో జలం ఎప్పుడూ ఉంటుంది. ఇందులోను పూజలు లేవు.

11 ప్రయాగ మాధవ తీర్థం :

ఇది నరసింహాలయానికి దిగువద్వారానికి ఎదురుగా ఉంది. ఇక్కడకూడా పూజలు జరగడంలేదు.

12. దేవద్రోణి :

బ్రహ్మేశ్వరాలయం నుండి నదిలోకి దిగితే దేవద్రోణి తీర్థం కనిపిస్తుంది. వీటి మెట్లు శిథిలమైపోయాయి. ఇటీవలె ఒక భక్తుడు వీటిని పునరుద్ధరించారు. ఒకేసారి నూరుమంది ఇందులో స్నానం చేయవచ్చు. మెట్ల మధ్య ఒక పెద్ద లింగముంది. ఈ లింగాన్ని పూజించిన తర్వాత బ్రహ్మేశ్వరుని పూజించాలనే నియమముంది.

13. అగ్నీశ్వరం :

అగ్నీశ్వర తీర్థం పూర్వం నదీ తీరంలోనే ఉండేది. మధ్యలో

కోటగోడ రావడంతో బ్రహ్మేశ్వరాలయ ఆవరణలో కలిసిపోయింది.

14. శుక్రేశ్వరం :

శుక్రేశ్వరం గుందిమళ్ళకు పోయే దారిలో ఉన్న అరుగొండ తోటలో ఉంది. ప్రస్తుతం ఇక్కడ పూజలు జరగడంలేదు.

15. నాగభోగేశ్వరం :

శుక్రేశ్వర తీర్థానికి ఉత్తరాన అతి దగ్గర్లో వుంది. ఇక్కడ లింగం కాక త్రిముఖ చతుర్భుజ శంకర విగ్రహముంది.

16. సోమసిద్ధేశ్వరం :

నాగభోగేశ్వర తీర్థానికి ఉత్తరాన గొందిమళ్ళకు పోయే దారిలో వుంది. బ్రహ్మేశ్వరాలయానికి ఈ తీర్థానికి తప్ప ఇంత పెద్దగోపురాలు తక్కిన తీర్థాలకు లేవు.

17. వాదాసంగమేశ్వరం :

బైరన్‌పల్లికి ఉత్తరాన వుంది. ఇక్కడ లింగంకాక చతుర్భుజ మహేశ్వర తీర్థముంది. వాదావతి, తుంగభద్రలో కలిసే చోటుకు సమీపంలో ఈ తీర్థముంది.

18. కలకలేశ్వరం :

వాదా సంగమేశ్వర తీర్థానికి 20 గజాల దూరంలో వెనుకభాగాన వుంది. నేడు పూర్తిగా శిథిలమైంది.

అలంపుర క్షేత్ర స్థలపురాణం ఈ అష్టాదశ తీర్థాల్ని మహాశ్రేష్ఠమైనవిగా పేర్కొంది. కానీ పాల్కురికి సోమనాథ మహాకవి పండితా

రాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో ఏకాదశ తీర్థాలుగా పేర్కొన్నారు. పండితారాధ్య చరిత్ర స్థలపురాణాన్ని కొన్ని చోట్ల ఖండిస్తుంది. సోమనాథ మహాకవి అలంపురానికి రాక ఆ నోట ఈ నోట విన్న వృత్తాంతాన్ని తన గ్రంథంలో చెప్పి ఉండవచ్చునని చాలామంది అభిప్రాయపడుతున్నారు.

64 ఘట్టాలు :

ఈ ఘట్టాలన్నీ కర్నూలు జిల్లాకు చెందిన పంచలింగాలనుండి కూడలి సంగమేశ్వరంవరకు గల మధ్య ప్రదేశంలో తుంగభద్రా తీరాన ఉన్నాయి. పండితారాధ్య చరిత్రలోగాని, అలంపూరు స్థలపురాణంలో గాని ఈ ఘట్టాలు వరుస క్రమంలో వ్రాయబడలేదు.

1 పంచలింగాం
2 దక్షిణేశ్వరం
3 ఆదిసిద్ధేశ్వరం
4 మయూరేశ్వరం
5 సంతరామేశ్వరం
6 అగస్త్యేశ్వరం
7 జనార్దనేశ్వరం
8 అంతర్గంగ
9 పాపనాశని
10 ప్రథమబ్రహ్మ తీర్థం.
11 ఛాయామల్లికార్జునం
12 [illegible]

TIRUPATI

13 గడిశా సిద్ధేశ్వరం
14 మోక్షేశ్వరం
15 భుజంగేశ్వరం
16 బిందుమాధవం
17 బ్రహ్మనారాయణం
18 రుద్రపాదం
19 మణికర్ణిక
20 ధర్మేశ్వరం
21 కుక్కుటేశ్వరం
22 రాజరాజేశ్వరం
23 వస్త్రకోటీశ్వరం
24 వకలేశ్వరం
25 ప్రయాగమాధవం
26 జలలింగేశ్వరం
27 అవలేశ్వరం
28 లకులేశ్వరం
29 వాగీశ్వరం
30 కపోతేశ్వరం
31 కర్దేశ్వరం
32 బ్రహ్మేశ్వరం
33 ఇంద్రేశ్వరం
34 వ్యాసేశ్వరం
35 నారదేశ్వరం
36 చండికేశ్వరం
37 పరశురామేశ్వరం
38 రామేశ్వరం
39 అగ్నీశ్వరం
40 మల్లక్షయేశ్వరం
41 సాశాతేశ్వరం
42 మార్కండేశ్వరం
43 శివద్రోణి
44 నాగద్రోణి
45 సాక్షేశ్వరం
46 సిద్ధేశ్వరం
47 త్రిపురాంతకం
48 వారదేశ్వరం
49 ఆదిదుర్గేశ్వరం
50 వారాహం
51 బలభద్రేశ్వరం
52 కమలేశ్వరం
53 యాగేశ్వరం
54 శుక్రేశ్వరం
55 నాగభోగేశ్వరం
56 సోమసిద్ధేశ్వరం

57 పాదాలింగమం

58 కంకలేశ్వరం

59 అశ్వమేధేశ్వరం

60 ధవళేశ్వరం

61 ఏలేశ్వరం

62 కంటేశ్వరం

63 భస్మేశ్వరం

64 సంగమేశ్వరం

ఈ అరవై నాలుగు మఠాల్లో చాలా మఠాలు
నేడు శిధిలమైపోయాయి.

# అలంపుర క్షేత్రం - శాసన వాఙ్మయం

## 2వ అధ్యాయము

సాధారణంగా శాసనాలు రెండు రకాలుగా కన్పిస్తాయి. ఒకటి శిలాశాసనాలు, రెండు తామ్ర శాసనాలు. దాతలు విద్వాంసులైన బ్రాహ్మణులకి దేవాలయాలకి చేసిన దానాలనుగూర్చి తెలియ చేయడం శాసనాల ప్రధాన ఉద్దేశ్యం. శిలాశాసనాలు దాతలు చేసిన పుణ్య కార్యాలను ప్రజలందరికి తెలియజేయడానికి వేయబడగా, తామ్ర శాసనాలు కూడా చేసిన అగ్రహారాల దానాలనుగూర్చి తెలుపుతాయి. ఈ శాసనాలవల్ల ఆనాటి సాంఘిక, ఆర్థిక, మత పరిస్థితులు తెలుసు కోవడానికి వీలౌతుంది.

శాసనాల్లో 'దేవాలయ' శాసనాలకు ప్రత్యేకమైన ప్రాముఖ్యత్వం. దేవాలయాలను కట్టించిన సందర్భంలోగాని, దేవాలయాల కింద

కాగా జీర్ణోద్ధారణ చేసినపుడు కాని, దేవాలయాలకు మార్పులు చేర్పులు చేసినపుడు కాని లేదా దేవాలయాలకు సంబంధించిన ఏ వివరాలనైనా నలుగురికి తెలియజేయడంకోసమే ఈ శాసనాలను మన పూర్వీకులు వేయించేవారు. ఈ శాసనాలను దేవాలయ ఆవరణలోకాని శిలలమీదకాని, దేవాలయ గోడలపైకాని, మండప స్తంభాలపైకాని, చెక్కించేవారు. తిరుపతి, శ్రీరంగం, ద్రాక్షారామం, ఆలంపురం మొదలైన ప్రముఖ దేవాలయాల్లో వందల కొలది శాసనాలను గమనించవచ్చు.

శాసన వాఙ్మయంలో దేవాలయ శాసనాలకు గొప్ప స్థానముంది. అందుకు కారణం సనాతన హైందవ సమాజం. ఈ హైందవ సమాజంలో దేవాలయాలకు గణనీయమైన స్థానముండేది. ప్రాచీన కాలంలో దేవాలయాలు కేవలం ధార్మిక విషయాలకే పరిమితం కాకుండా విద్య, లలితకళలు మొదలైన ఎన్నో రంగాలకు ప్రధాన కేంద్రాలు. దేవాలయాల ప్రాంగణాలలో విద్య, సంగీతం, నృత్యం, శిల్పం, చిత్రకళ మొదలైన లలితకళలు ఎంతగానో అభివృద్ధి చెందాయి. సామ్రాట్టునుండి సాధారణ వ్యక్తి వరకు ఎందరో దేవాలయాలను కట్టించి, విరివిగా దానాలిచ్చి పునీతులైనారు. కనుకనే దేవాలయాల చరిత్ర భారతదేశ చరిత్రలో ప్రధాన భాగమైంది.

శిథిలమౌతున్న దేవాలయాలనుగాని, శాసనాలనుగాని, ఒకసారి మనం కోల్పోతే ఇక దాన్ని మనం శాశ్వతంగా కోల్పోయినవారమౌతాం. కాబట్టి దేవాలయాలను, దేవాలయాల్లోని శాసనాలను కాపాడుకోవడమనేది ప్రతి ఒక్కరి కర్తవ్యంగా భావించినప్పుడే మన సంస్కృతిని మనం కాపాడుకొన్నవారమౌతాం.

అలంపురం, అలంపుర పరిసర ప్రదేశాల్లో ఎక్కువగా శిలా శాసనాలు లభిస్తాయి. అలంపుర క్షేత్రంలో రెండు తామ్రశాసనాలు లభిస్తాయి. ఈ శాసనాల్లో హళగన్నడ శాసనాలు ఎక్కువగాను, సంస్కృత, తెలుగు శాసనాలు తక్కువగను లభిస్తాయి.

అలంపురం శ్రీశైలానికి పశ్చిమద్వారంగా చెప్పబడింది. మిగిలిన మూడు ద్వారాలు త్రిపురాంతకం, సిద్ధవటం, ఉమామహేశ్వరం. ఈ నాలుగు క్షేత్రాలు శ్రీశైలానికి ద్వారాలుగా క్రీ. శ. 8, 9 శతాబ్దాలనాటికే ప్రసిద్ధికెక్కినట్లు పరిశోధకుల అభిప్రాయం.1 అలంపురానికి హలంపుర, హతంపురము, అలాపురి అనే పేర్లున్నట్లు శాసనాల్లో లభిస్తాయి. క్రీ. శ. 13వ శతాబ్దినాటి గురజాల (గుంటూరు జిల్లా) శాసనం అలంపురాన్ని హలంపురంగా పేర్కొంది.2

"అసలీ గ్రామదేవత ఎల్లమ్మ పేరుతో ఎల్లమ్మపురంగా వుండి రానురాను అల్లంపురమై అలంపురంగా మారియుండవచ్చును. స్థలపురాణంలోని హేమాంపురం ఎల్లమ్మపురానకు సంస్కృతీకరణమై యుండుననుటలో సందేహించలేదు."3 అని శ్రీ గడియారం రామకృష్ణశర్మ గారు అలంపుర గ్రామనామోత్పత్తిని గూర్చి అభిప్రాయపడినారు.

బ్రహ్మేశ్వర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన అలంపురంలో నవ

---

1 Srisailam, Its History and Culture, Hyd 1982, P-23
Dr P.V. Parabrahma Sastry

2. EP Ind. Vol. XXVI, P-8 123 ff

3 అలంపుర క్షేత్రం, పుటలు. 8-9

బ్రహ్మ ఆలయాలు ప్రధానమైనవి. ఈ ఆలయాల్లో ప్రతిష్ఠింపబడిన వన్నీ శివలింగాలే. శక సంవత్సరం 1448 (క్రీ. శ. 1526) శ్రీకృష్ణ దేవరాయలు చేయించిన శాసనమొకటి ఈ నవబ్రహ్మలను పేర్కొంటుంది. 2 ఈ శాసనం ప్రకారం వీర, గరుడ, పద్మ, అర్క విశ్వ, కుమార, స్వర్గ, తారక, సూర్య, బాలబ్రహ్మలు. వీటిలో తారక బ్రహ్మేశ్వరాలయం ప్రధానమైంది. ఈ ఆలయాలన్నీ ఒకే సారి కట్టబడినవి కావని, వాతాపి చాళుక్యులు రాజ్యమేలిన రెండు శతాబ్దాల కాలంలో నిర్మించబడి ఉంటాయని శ్రీ గడియారం రామకృష్ణ శర్మ గారు అభిప్రాయం.1 ఈ నవబ్రహ్మేశ్వరాలయాలే కాక కంచి కామాక్షి, ఏకామ్రేశ్వరాలయాలు, నరసింహ ఆలయం, సూర్య నారాయణస్వామి ఆలయం, అలంపురానికి దక్షిణదిశలో అరమైలు దూరంలోఉన్న పాపనాశిని తీర్థం మొదలైనవన్నీ ప్రసిద్ధాలు. అలంపుర క్షేత్రాధిదేవత జోగుళాంబకు ఒకప్పుడు ఆలయముండేది. మతాంతరంచే ఆ ఆలయం ధ్వంసం చేయబడగా ప్రస్తుతం బాల బ్రహ్మేశ్వరాలయంలో ఒక గదిలో ప్రతిష్ఠించారు.

అలంపురం, పాపనాశిని తీర్థాలనుండి దాదాపు వంద శాసనాలు లభించాయి. వీటిలో కొన్నిటిని పురావస్తు శాఖవారు అలంపురంలోని మ్యూజియంలో భద్రపరిచారు. మరికొన్ని చెక్కబడిన చోటనే దొరుకుతున్నాయి. వీటిలో కొన్ని "తెలంగాణా శాసన సంపుటాల్లోను" "*Stone Sculptures in the Alumpur Museum*" అనే

---

1. తెలంగాణా శాసనాలు, రెండో సంపుటం
పుటలు 146 - 147

2 అలంపుర క్షేత్రం - పుట 28

గ్రంథంలోను ముద్రించబడ్డాయి. మరికొన్ని *'Annual Report on Indian Epigraphy'* (1959 - 60 — 1964- 65)సంపుటాల్లో చూపబడ్డాయి.

వాతాపి చాళుక్యులు, రాష్ట్రకూటులు, కళ్యాణి చాళుక్యులు, కాలచుర్యులు, కాకతీయులు, విజయనగరచక్రవర్తులు ఈ దేవాలయ నిర్మాణానికి, అభివృద్ధికి ఎంతగానో పాటుపడినట్లు ఇక్కడి శాసనాల వల్ల మనకు తెలుస్తుంది. క్రీ. శ. 7 నుంచి 17 శతాబ్దాలు అంటే వేయి సంవత్సరాల కాలంలోని ఈ దేవాలయాల దీర్ఘచరిత్ర శాసనాల ద్వారా మనకు తెలుస్తుంది.

అలంపుర శాసనాలను, అవి లభించిన స్థలాలను అనుసరించి ఈ క్రింది విధంగా విభజించవచ్చు.

| శాసనాలున్న స్థలం | AREP సంవత్సరం, సంఖ్య |
|---|---|
| 1) మ్యూజియం | 1959 నెం. బి. 110-35 |
| | 1960-61 బి. 60-71 |
| | 1962-63 బి. 160 - 69 |
| | 1963-64 బి. 52 |
| 2) దేవద్రోణి తీర్థంవద్ద కోటగోడ | 1959-60 బి. 136 |
| 3) బాలబ్రహ్మేశ్వరాలయం | 1959-60 బి. 153-56 |
| | 1960-61 బి. 41-42 |
| | 1962-63 బి. 172-79 |
| 4) స్వర్గ బ్రహ్మేశ్వరాలయం | 1959-60 బి. 159 |
| 5) కుమార బ్రహ్మేశ్వరాలయం | 1960-61 బి. 47-55 |
| | 1962-63 బి. 170-71 |

| | | |
|---|---|---|
| 6) | సూర్య (అర్క) బ్రహ్మేశ్వరాలయం | 1960-61 బి. 43-46 |
| 7) | తారకబ్రహ్మేశ్వరాలయం | 1960-61 బి. 58-58 |
| 8) | విశ్వ బ్రహ్మ ఆలయం | 1960 - 61 |
| 9) | పద్మబ్రహ్మ ఆలయం | 1964-65 బి. 74 |
| 10) | యోగ నరసింహాలయం | 1959-60 బి. 138-42 |
| 11) | మహాదేవాలయం | 1959-60 బి. 143-45 |
| 12) | సూర్యనారాయణాలయం | 1959-60 బి. 157 |
| 13) | చండేశ్వరి ఆలయం | 1959-60 బి. 146-52 |
| 14) | కంచి కామాక్షి ఆలయం | 1959-60 బి. 158 |
| 15) | పాపనాశన తీర్థం | 1960-61 బి. 71-80 |

పై పట్టికవల్ల అలంపుర క్షేత్రంలోని ఆలయాల సంఖ్య, అందలి శాసన సంపద మనకు అర్థమౌతుంది. ఒక్కొక్క ఆలయాన్ని గూర్చి మనకు ఈ శాసనాలు ఏమి తెలపుతాయో పరిశీలించడానికి ముందు అక్కడ దొరికిన ముఖ్యమైన మూడు శాసనాలను పరిశీలించడం అవసరం.

దేవద్రోణి తీర్థ శాసనం1 :

ఈశాసనం చెక్కబడ్డ రాతిపలక దేవద్రోణి తీర్థంవద్ద కోటగోడకు బిగించబడి వుంది. సంస్కృతభాషలో వున్న ఈ శాసనం క్రీ. శ. 8వ శతాబ్దినాటికి తెలుగు - కన్నడ భాషల్లో ఉంది. ఈ శిలాఫలకం

1. AREP 1959-60 B 139
   EP Ind. Vol. 35, PP-121 ff

మీదవి దీనికి మరొక ప్రతిసిద్ధ మాతృకలిపిలో వుండటం విశేషం. క్రీ.శ. 4, 5 శతాబ్దాల్లో గుప్తకాలంలో వాడుకలో వున్న బ్రాహ్మీలిపి కొంత మార్పుతో క్రీ.శ. 6 నుండి 9 శతాబ్ది వరకు ఉత్తర భారత దేశంలో సిద్ధమాతృక లేదా కుటిల అనేపేరుతో ప్రచారంలో వుంటి వది. దక్షిణ భారతదేశంలోను సిద్ధ మాతృక లిపిలోని శాసనాలు అక్కడక్కడ లభ్యమైనాయి. దక్షిణ భారతదేశమంతటిలోను సిద్ధ మాతృక లిపిలో వున్న అతి ప్రాచీనమైన శాసనమిదే. ఈ శాసనం వల్ల చాళుక్య ప్రభువైన పులకేశి వల్లభుని వంశంలోనివాడు, వినయా దిత్య సత్యాశ్రయ శ్రీ పృథ్వీ వల్లభుని పుత్రుడైన విజయాదిత్య సత్యాశ్రయ శ్రీపృథ్వీ వల్లభుని ఆదేశానుసారం శ్రీభగవదీశావాస్వామి శక సంవత్సరం 63 (క్రీ. శ.)లో ప్రాకారబంధాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది. అంతేకాకుండా కన్నడ భాషలోని "నిరవద్య ప్రాకార మానీశానాచార్యర్పమెసిదారొళ్ళత్తాగె" (నిరవద్య ప్రాకారాన్ని ఈశానా చార్యులు నిర్మించారు. శుభం కలుగుగాక) అన్న వాక్యాలవల్ల ఈశానా చార్యస్వామి విజయాదిత్యుని బిరుదైన "నిరవద్య" పదంతో ఈ ప్రాకారాన్ని నిరవద్య ప్రాకారామని వ్యవహరించినట్లు మనకు అర్థ మౌతుంది. దీన్నిబట్టి క్రీ.శ 8వ శతాబ్దిలో నిర్మించబడిన ఈ ప్రాకా రానికి ఆ కాలంలో విజయాదిత్యుని పేర నిరవద్య ప్రాకారమనే వ్యవహారం ఉండేది.1 అయితే ఈ ప్రాకారం ఏ దేవాలయాలకు

---

1. *E.P. Ind.* లో ఈ శాసనాన్ని డా॥ బి. ఎస్. గాయి గారు పరి ష్కరిస్తూ నిరవద్య ప్రాకారమన్న పదానికి దోషరహిత ప్రాకారం అని అర్థం చెప్పారు. కానీ నిరవద్యమనే పదం వల్ల దీన్ని నిరవద్య ప్రాకారంగా పేర్కొన్నట్లు భావించడం శ్రేయస్కరమనిపిస్తుంది.

కట్టారనేది ఈ శాసనంలో పేర్కొనబడలేదు. కానీ ఈ శాసనమున్న శిలాఫలకం నవబ్రహ్మ ఆలయాలచుట్టూ కట్టబడిన కోటగోడలో బిగించబడి వుండడంవల్ల విజయాదిత్యుని ఆజ్ఞానుసారం ఈశాచార్యుని కట్టించిన నిరవద్య ప్రాకారబంధం ఇదేనని స్పష్టమౌతుంది. దీన్ని బట్టి నవబ్రహ్మేశ్వరాలయాల్లో బాలబ్రహ్మేశ్వరాలయం క్రీ. శ. 7వ శతాబ్ది చివరి కాలానికే ప్రసిద్ధి పొందినదనడంలో సందేహంలేదు.

2. బాలబ్రహ్మేశ్వరాలయ శాసనం1 :

ఈ శాసనం బాలబ్రహ్మేశ్వరాలయ ముఖమండపంలోని ఒక స్తంభంపై మూడువైపుల చెక్కబడివుంది. ఈశాసనంలో 74సంస్కృత శ్లోకాలున్నాయి. వాతాపి చాళుక్య ప్రభువులైన మొదటి విక్రమాదిత్య, వినయాదిత్య, విజయాదిత్యుల పరిపాలనకు సంబంధించిన విశేషాలు ఈ శాసనంలో వున్నాయి. విక్రమాదిత్యుడు (క్రీ. శ. 654-81) పల్లవరాజునేగాక సింహళ, కేరళ, చోళ, పాండ్యరాజ్యాల్ని కూడా జయించిన గొప్పపరాక్రమశాలి. తండ్రి సాధించిన ఈ విజయ పరంపరలో వినయాదిత్యుడు (క్రీ.శ. 681-96) కూడా పాల్గొన్నాడు. ఈతని పుత్రుడే విజయాదిత్యుడు (క్రీ.శ. 696-734).

---

1. *Key note address delivered by Dr. K.V. Ramesh in seminar a5 of the 31st international congress of human sciences in asia 4 north africa held at tokya & kyoto, japan between 31st august & 7th Sept. 1983 cuelastuled copy P.P. 30-38*

అలంపుర దేవాలయ సమూహ నిర్మాణానికి, అభివృద్ధికి పాటుపడిన వాతాపి చాళుక్య చక్రవర్తుల్లో ఒకడైన విజయాదిత్యునిగూర్చి ఈ శాసనం ఏమి తెలుపుతుందో తెలుసుకోవడం ఒకవిధంగా ఈ ప్రభువులకు అంజలి ఘటించడమే అవుతుంది. ఈ శాసనంలోని విజయాదిత్యుని ప్రశంస విలక్షణమైంది. వినూత్నమైంది కూడా.

విజయాదిత్యుని జీవిత విశేషాల్లో కొన్ని విశేషాలు 22 శ్లోకాల్లో ఈ శాసనం తెలుపుతుంది. అందులో మొదటి మూడు శ్లోకాలు, రాయి పూర్తిగా అరిగిపోయినందువల్ల నష్టమైపోయాయి. తర్వాతి ఐదు శ్లోకాలు బాలునిగా, యువరాజుగా విజయాదిత్యుని మనకు పరిచయం చేస్తున్నాయి. చివరి 14 శ్లోకాలు చక్రవర్తిగా అతని గుణగణాలను, ప్రజలపై చూపిన సౌమనస్యత, వాస్తు శిల్పకళలకు అతడు ఇచ్చిన ప్రోత్సాహం, అంతకు మించి మానవత్వం మూర్తీభవించిన మహా మనిషిగా అతనికి గల విలువలను వెల్లడిస్తున్నాయి. వృద్ధులు, నోరులేని జంతువులపైన, అనాథలపై అతడు చూపిన జాలి, ఆదరణమాటల్లో చెప్పలేనిది. శైవ, వైష్ణవ, బౌద్ధ, జైన మతాలందు అతడు చూపిన సమాన ప్రతిపత్తి ఈ శ్లోకాల్లో తెలుపబడింది. ఈ చివరి 14 శ్లోకాల్లో మొదటి శ్లోకం విజయాదిత్యుని ఈవిధంగా తెలుపుతుంది.

"దుర్ధరో నిరవద్యశ్చ సమస్త భువనాశ్రయః
కృత్వాప్రతిమయాం శాంతిం వ్యతానద్భువి విస్తృతామ్"

అప్రతిహతుడు, కళంకంలేనివాడు, సమస్త భువనాశ్రయుడు అయిన విజయాదిత్యుడు శాంతిని స్థాపించడమే కాక ఆ శాంతిని భూమండలమంతా విస్తరింపచేశాడని ఈ శ్లోకంలో ఉంది. విజయాదిత్యుని నిరవద్య బిరుదాన్ని [illegible]

కూనాచార్యస్వామి పెట్టినట్లు పైన గమనించి ఉన్నాం. విజయాదిత్యుడు బ్రాహ్మణులకు, వేలకొంది దీనులకు ఎన్నో మహాదానాలు చేసినట్లు ఈ క్రింది శ్లోకం తెలుపుతుంది.

"ధర్మార్థం వ్యసృజద్భూరి బ్రాహ్మణేభ్యః సహస్రశః
దీనానాథ దరిద్రేభ్యః మహాదానాని సప్రభుః"

ఎంతో కాలం నుండి పాటువడిన దేవాలయాలను పునరుద్ధరించడమేకాక, ఆలయాల్లో సంగీతాదులను సక్రమంగా నిర్వహించే నిమిత్తం ఎన్నో గ్రామాలను విజయాదిత్యుడు దానం చేసినట్లు ఈ క్రింది శ్లోకం తెలుపుతుంది.

"చిరసంప్రాప్త జీర్ణానాం ఖండస్ఫుటిత సంస్కృతే
సంగీతార్థం దదౌ గ్రామాన్ ప్రాదాద్దేవకులేషు చ"

ఈ శ్లోకంవల్ల విజయాదిత్యుని దానాల కారణంగా ఎన్నో దేవాలయాలు కొత్త ఊపిరి పోసుకొని, సంగీత, నృత్యాది కార్యక్రమాలతో కలకలలాడుతూ ఉండేవని చెప్పవచ్చు. సప్తసంతానాల్లో దేవాలయ నిర్మాణంతోపాటు తటాక నిర్మాణం కూడ ఒకటిగా పేర్కొనబడింది. వాతాపి చాళుక్యులు తటాక నిర్మాణాని ప్రథమ స్థానమిచ్చారు. ఈవిషయాన్ని ఎన్నో శాసనాల పేర్కొంటున్నాయి. విజయాదిత్యుడు కూడా వివిధ స్థలాల్లో ఎన్నో చెరువుల్ని నిర్మింపజేశాడు. (తటాకా బహవస్తేన దీపి దీపి తటాకితః.)1

---

1. విజయాదిత్యుని షిగ్గాంగ్ తామ్ర శాసనం (శ.స. 630) ఒక్క దానిలోనే 11 తటాకాల పేర్లు పేర్కొనబడినాయి.
   Ep. Ind. Vol. 32, PP-317 FA

దానధర్మాల్లో అయితేనేమి, ప్రజల శ్రేయస్సుకోసం చేసే కార్యాలేమి విజయాదిత్యుడు తన పూర్వ రాజులను అధిగమించాడనే చెప్పవచ్చు. ఒక్కమాటలో చెప్పాలంటే తన పూర్వీకులైన రాజులందరు కలసి చేసిన పుణ్యకార్యాలను ఇతడొక్కడే చేశాడు. తన పూర్వీకులు బ్రాహ్మణులకు గ్రామాలను, పొలాలను దానం చేస్తే, ఇతడు మంచి గ్రామాలనేకాక పట్టణాలను కూడ దానం చేసినట్లు ఈ శాసనం పేర్కొంటుంది.

విజయాదిత్యుని భార్య మహాదేవి కూడా ఇతని పుణ్యకార్యాల్లో భాగం పంచుకొంది. ఈమె ప్రశక్తి ఈ అలంపుర శాసనంలోనే మొట్టమొదటిసారిగా మనకు కన్పిస్తుంది. విజయాదిత్యుడు తాను చేసిన దానధర్మాలతో తృప్తిపడక, వాటికన్న గొప్పవైన ఎన్నో దానధర్మాలతో తన భార్యతో కూడా చేయించిన పుణ్యశీలి.

ఈవిధంగా చాళుక్య ప్రభువు విజయాదిత్యుని దానధర్మ తత్పరతకు, ప్రజారక్షణకు, విశాలహృదయానికి ఈ అలంపుర బాల బ్రహ్మేశ్వరాలయ శాసనం అద్దం పడుతుందనడంలో సందేహంలేదు. ఈ చక్రవర్తి పాలనలో అలంపురం మూడు పువ్వులు, ఆరుకాయలుగా వెల్లివిరిసి వుంటుంది.

మ్యూజియంలోని ఒక శాసనం[1] :

బాగా శిథిలమైన ఈ శాసనం ఒక మంటప స్తంభంపై చెక్కబడింది. కోట వాకిలి గోడల్లో దొరికిన ఈ మంటప స్తంభం ప్రస్తుతం అలంపురం మ్యూజియంలో భద్రపరచబడి ఉంది. శక సంవత్సరం

1. తెలంగాణా శాసనాలు, రెండో సంపుటం పుటలు 24-25

982 (క్రీ.శ. 1060) నాటి ఈ శాసనం కల్యాణి చాళుక్య చక్రవర్తి త్రైలోక్య మల్లదేవుని ప్రెగ్గడ దానవయ్య పవిత్రారోపణోత్సవ సందర్భంగా పరేశ్వరాలయానికి చెందిన లోకాభరణ పండితులకు భూదానం చేసినట్లు తెలుపుతుంది. ఈ స్తంభం నాలుగోవైపున వున్న శాసన పాఠంలో "జోగేశ్వరిదేవి" ప్రస్తావన ఉంది. శాసనం బాగా శిథిలమైనందువల్ల శాసన విషయాలు స్పష్టంగా తెలియడంలేదు. అలంపుర క్షేత్రాధిదేవత జోగుళాంబ ఈ శాసనంలోని జోగేశ్వరిదేవి ఒకరే అయి ఉండవచ్చు. అలా అయితే జోగుళాంబాలయం క్రీ.శ. 1060 నాటికే వున్నట్లు మనకు తెలుస్తుంది. జోగుళా శబ్దం యోగ శబ్ద భవం కావచ్చు. ఈ మహాశక్తి భారతదేశంలోని అష్టాదశశక్తి పీఠాల్లో ఒకటిగా విరాజిల్లుతుంది.1

లంకాయాం శాంకరీదేవి। కామాక్షి కాంచికాపురే
ప్రద్యుమ్నే శృంఖలాదేవి। చాముండీ క్రౌంచపట్టణ
అలంపుర్యాం జోగుళాంబా। శ్రీశైలే భ్రమరాంబికా
కొల్లాపురే మహాలక్ష్మి। మాహురే ఏకవీరికా।
ఉజ్జయిన్యాం మహాకాళీ। పీఠ్యాం చ పురుహూతికా।
ఓఢ్యాదే గిరిజాదేవీ। మాణిక్యా దక్షవాటికే।
కురుక్షేత్రే కామరూపి। ప్రయాగే మాధవేశ్వరీ।
జ్వాలాయాం వైష్ణవీదేవీ। గయే మాంగల్యగౌరికా
వారణాస్యాం విశాలాక్షీ। కాశ్మీరేతు సరస్వతీ।
అష్టాదశేమ। శక్తియోముని సంస్తుతాః।

అమ్మవారికి ఒక ప్రత్యేకాలయముండగా ఆది బ్రహ్మ నీ

1 అలంపుర క్షేత్రం, గడియారం రామకృష్ణశర్మ
పుట 32

సుల్తానుల కాలంలో పాడైనందున అందల ప్రతిష్ఠించబడినట్లు తెలుస్తుంది.1

పైన పేర్కొన్న ఈ మూడు శాసనాలు ఇక్కడ లభించిన ఇతర శాసనాల కంటే ఎంతో విలువైనవని చెప్పవచ్చు. మొదటి శాసనం (క్రీ.శ. 713) దక్షిణ భారతదేశంలో లభించిన సిద్ధమాతృకా లిపిలో గల శాసనాలన్నిటిలో అతి ప్రాచీనమైంది. ఈ శాసనం వాతాపి చాళుక్య విజయాదిత్యుల కాలంలో నవబ్రహ్మేశ్వరాలయాలకు "నిరవద్య ప్రాకారం" అనే పేరుతో ప్రాకార నిర్మాణం జరిగినట్లు తెలుపుతుంది. రెండో శాసనం అలంపురం ఆలయాల నిర్మాణానికి, అభివృద్ధికి పాటుపడిన వాతాపి చాళుక్య ప్రభువులను, ముఖ్యంగా విజయాదిత్యుని గుణగణాలను తెలుపుతుంది. ఇక ముచ్చగా మూడో శాసనం (క్రీ.శ. 1060) అలంపుర క్షేత్రాధిదేవత జోగుళాంబను గూర్చి తెలిపే ఏకైక శాసనం.

అలంపురంలోని ఒక్కో దేవాలయాన్ని గూర్చి తెలిపే శాసనాలను కాలానుగుణంగా పరిశీలించవచ్చు.

1. బాలబ్రహ్మేశ్వరాలయం :

బాలబ్రహ్మేశ్వరాలయాన్ని గూర్చి దాదాపు 25 శాసనాలు మనకు వేర్వేరు విషయాల్ని తెలుపుతున్నాయి. ఇక్కడి ఏ ఇతర దేవాలయంలోను శాసనాలు ఇంత అధిక సంఖ్యలో కనిపించవు. దీని క్కారణం ఈ బాలబ్రహ్మేశ్వరాలయం ప్రాధాన్యత. విజయనగర రాజుల కాలానికి ముందుగల శాసనాలన్నీ ఇక్కడి స్వామిని బాల బ్రహ్మేశ్వరుడని కాక కేవలం బ్రహ్మేశ్వరుడనే పేర్కొంటున్నాయి.

1 అలంపుర - గడియారం రామకృష్ణ శర్మ, పుట 19

రాష్ట్రకూట ధారావర్ష ధ్రువ మహరాజు (క్రీ. శ. 883 - 84) ప్రధమశాఖ్య సంవత్సరంనాటి శాసనమొకటి ఆకాలంలో ఆలంపురాన్ని పరిపాలిస్తున్న బలవర్మనరు (బలవర్మ మహారాజు) "శ్రీవాగిల" (మహాద్వారం)ను నిర్మించినట్లు తెలుపుతుంది.1 ఈ శాసనం బాల బ్రహ్మేశ్వరాలయానికి పశ్చిమ మహాద్వారాన దక్షిణపుగోడపై చెక్కబడివుంది.2 శాసనంలో పేర్కొనబడిన "శ్రీవాగిల" ఈ మహాద్వారమే కావచ్చు. సోమసిభట్టరు మఠాధిపతిగా ఉన్నప్పుడు "దుర్గాభట్టారకికి" కొన్ని దానాలు చేసినట్లు, వేయిమంది భోజనానికి మరికొన్ని దానాలు చేసినట్లు, బ్రహ్మేశ్వరస్వామికి 20 గద్యాణాలను సమర్పించినట్లు కూడా ఈ శాసనంలో ఉంది. ఈ దుర్గాభట్టారకి (ఆలయం) ప్రస్తుతం చండీశ్వరిగా పిలువబడుతుంది. ఈ ఆలయం బ్రహ్మేశ్వరాలయానికి ఎదురుగా ఉంది.

దీని తరువాతి శాసనం క్రీ. శ. 9, 10 శతాబ్దాల నాటిది3 బ్రహ్మేశ్వరస్వామి అధిష్ఠానమందు జరిగే పూజాదికాలకు ఆటంకం కలిగించే వారికి పాపం కలుగుతుందని ఈ శాసనం తెలుపుతుంది.

శక 3 సంవత్సరం 976 (క్రీ.శ. 1054) నాటి మరొక శాసనం శాసనం నాదోజు అనే కాంస్యకారునికి బ్రహ్మేశ్వరస్వామి ఆలయ మహాస్థానాధిపతి సోమేశ్వరరాసిభట్టారకులు కొంత భూమిని దానం

---

1. AREP 1959-60 B 143
   తెలంగాణా శాసనాలు, 2, పుట 175

2. తెలంగాణా శాసనాలు, 2 పుట 175

3 AREP 1959-60 No B 144

చేసిన విషయాన్ని తెలుపుతుంది.1

శక సంవత్సరం 978 (క్రీ.శ. 1057) నాటి ఒక శాసనం సమస్త భువనాశ్రయ శ్రీ పృథ్వీ వల్లభ మహారాజాధిరాజ పరమేశ్వర పరమ భట్టారక త్రైలోక్య మల్లసోమేశ్వరులు రాజ్యం చేస్తుండగా, మహా మండలేశ్వర ఇరుగణ చోళ మహారాజుల సుంకాధికారియైన ప్రెగడ లోకమాదిత్య సెట్టి బ్రహ్మేశ్వరస్వామి అఖండ దీపానికిగాను నాలుగు నాడుల నుండి వివిధ వస్తువులపై వచ్చే సుంకాన్ని దానం చేసినట్లు తెలుపుతుంది.2 ఈ వివిధ వస్తువుల్లో పోకల, కర్పూరం, చందనం, పత్తి, ఉప్పు, ఆవాలు, మిరియాలు, జీలకర్ర, శొంఠి, బెల్లం చక్కెర మొదలైనవి ఉన్నాయి.

త్రైలోక్యమల్ల సోమేశ్వరుని కాలంనాటిదే మరొక శాసనం (శక సంవత్సరం 989, క్రీ. శ 1067) మహామండలేశ్వర బిద్దణ చోళ మహారాజ అయిజిమ సూన్నాడు విషయాన్ని పరిపాలిస్తున్నప్పుడు ప్రెగ్గడ, గావుండపెట్టి మొదలైన అయిజనాడు అశేష ప్రభువులు కలిసి బ్రహ్మేశ్వరస్వామి అంగభోగానికి, ఖండస్ఫుటిత జీర్ణోద్ధరణకు, సుధాలేపానికిగాను అయిజ సున్నాడులోగల ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క సువర్ణ గద్యాణంగా చెల్లించినట్లు తెలియజేస్తుంది.2 ఈ అశేష ప్రభువులు బ్రహ్మేశ్వరస్వామి మహాస్థానాధిపతి బ్రహ్మరాశి భట్టారకుల పాదప్రక్షాళనం చేసి ధారాపూర్వకంగా సమర్పించినట్లు ఈ శాసనంలో ఉంది.

అదే బిద్దణ చోళ మహారాజ వైశాఖ పూర్ణిమా సోమవారం సోమ

1 AREP 1959 60 No B 115 Stone Sculptures No 7
2 ,, ,, 116
3 ,, 142 ,, 8

గ్రహణంనాడు శ్రీపర్వత పశ్చిమద్వారమైన అలంపుర బ్రహ్మేశ్వర స్వామి అంగరంగభోగాదులకు అలంపురం ఉపగ్రామమైన ఎటువ గిరిని ధారాపూర్వకంగా సమర్పించినట్లు శక సంవత్సరం 995 (క్రీ.శ 1073) నాటి ఒక శాసనం తెలుపుతుంది.

శక సంవత్సరం 998 (క్రీ. శ. 1076)లో సద్దరావుళ దండ నాయకుడు (సద్దరావుళమనే సుంకాన్ని వసూలు చేసే అధికారి) వారణమయ్య కోకలు మొదలైన వివిధ వస్తువులమీది సద్దరావుళ సుంకాన్ని బ్రహ్మేశ్వరస్వామి అంగరంగభోగాదులకు దానంచేసినట్లు ఈ శాసనం తెలుపుతుంది[1]

కల్యాణి చాళుక్య చక్రవర్తి త్రిభువనమల్ల విక్రమాదిత్యుని సామంతుడుగా అయిజమున్నూరు మండలాన్ని పాలిస్తున్న మహా మండలేశ్వర పైడుఁబాళరణమల్ల మహారాజు రెండవ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ. శ. 1078)లో లింగసవాని గ్రామాన్ని,[2] నాల్గవ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ.శ. 1080)లో మొనెయూరు, పడిమివాడె గ్రామాలను,[3] బ్రహ్మేశ్వరస్వామి అంగ భోగాదులకు దాన మిచ్చినట్లు ఈ రెండు శాసనాలు తెలుపుతున్నాయి.

బ్రహ్మేశ్వరాలయం ప్రవేశద్వారం ప్రక్క గోడ అడుగు భాగంలో చెక్కబడి వున్న ఈ శాసనం పదవ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ.శ. 1085) నాటిది. ప్రెగ్గడ మల్లమయ్య కొడుకు

---

1 AREP 1954-60 No B 117 Stone Sculptures No 9

2 ,, 119 ,, 11

3 ,, ,, 12

(Stone Sculptures) లో పడిమివాడెకు బదులు పడిమిపిధి అని చెప్పబడింది. అది సరికాదు. AREP పేర్కొన్నట్లు పడిమివాడె అన్నది మరిక గ్రామం పేరు.)

ఒడెయుద్ద వృత్తి సంబంధమైన (పొలానికి సంబంధించిన) వివాదంలో బ్రహ్మేశ్వర దేవర మహాస్థానాధిపతి సోమరాసి భట్టారకుల ఎదుట పొడుచుకొని మరణించగా, ప్రెగ్గడ మల్లమయ్యకు, అతని మిగిలిన కుమారులకు కొంత పొలాన్ని దానం చేసినట్లు ఈ శాసనం తెలుపు తుంది.1

10వ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ. శ. 1086) నాటి ఒక శాసనం బ్రహ్మేశ్వరస్వామి అంగభోగాదులకు కన్నె-300 విభాగంలో తుంగభద్రా నది ఒడ్డున ఉన్న పూవిమారనే గ్రామాన్ని ఒక తెలుగు మహారాజు (బహుశ చిద్దణ చోళ మహారాజే అయి వుండవచ్చు.) కర్కాటక సంక్రాంతి నిమిత్తం దానం చేసినట్లు తెలుపుతుంది.2 ఈ చిద్దణ చోళ మహారాజే స్వామి అంగరంగ భోగాదులకు సూర్యగ్రహణ నిమిత్తం "యెఱెగెఱె" అనే గ్రామాన్ని దానం చేసినట్లు 21వ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ. శ. 1097) నాటి మరొక శాసనం తెలుపు తుంది.3

కళ్యాణి చాళుక్య చక్రవర్తి ఆరవవిక్రమాదిత్యుని రాణి మలయ మతిదేవి తుంగభద్రా నది ఒడ్డున గల చిల్లర విక్రమ సంవత్సరం

---

1 AREP 1959-60 No B 153
తెలంగాణా శాసనాలు 2, పుటలు 38-39

2 AREP 1959-60 No B 122 Stone Sculptures No 15
అందులో దాన మీయబడిన గ్రామం పూమూరు అని చదవబడింది

3 ,, ,, 123
అందులో గ్రామం ఈయబడలేదు.

(క్రీ.శ. 1103) నాటి శాసనం పేర్కొంటుంది.1 అభినవ వరవ్యాళి అనే బిరుదం కలిగిన ఈ పట్టపురాణి చందలదేవి స్వామి అంగభోగాదులకు ఐదు గ్రామాలను,2 భూమిని, తోటలను3 సమర్పించినట్లు అక్కడి శాసనాలు తెలుపుతున్నాయి.

త్రిభువన మల్లుని సన్నిహితుడైన కోడూరు పురాధీశుడైన మహా మండలేశ్వర "మల్లరసరు" తుంగభద్రా నది ఒడ్డున వున్న కందన వోలు (కర్నూలు) వల్ల వచ్చే ఆదాయాన్ని బ్రహ్మేశ్వరస్వామి అంగ భోగాదులకు దానమిచ్చినట్లు 31వ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ.శ. 1107) నాటి శాసనం వివరిస్తుంది.4

శక సంవత్సరం 1221 (క్రీ.శ. 1290) నాటి ఒక శాసనం "సమస్త భువన విఖ్యాత పంచాశత వీర శాసనాలబ్ధానేక గుణగణాలంకృత సత్యశౌచాచార చారు చారిత్ర నయ వినయ విపుల విజ్ఞాన వీర బలంజ్య సమయ ధర్మ ప్రతిపాలకులైన" ముమ్మడి బ్రహ్మిసెట్టి వృధసయ, పట్టణస్వామి ఇవలిసెట్టి మొదలైన అలంపూరి స్థలంలోని సమస్త పెక్కండ్రు 32 జేనల కొలత కొలిచి 5 మత్తుల భూమిని బ్రహ్మేశ్వర స్వామికి దానం చేసినట్లు తెలుపుతుంది.5

---

1 AREP 1954-60 No B 124 Stone Sculptures No 16

2 ,, 125 ,, 18

3 ,, 126 ,, 19

4 ,, ,, 17

5. AREP 1960-61 B 60 Stone Sculptures 22
"సమస్త పెక్కండ్రు" భూమిని భోగేశ్వరస్వామికి దానంచేసినట్లు ఎ. ఆర్. ఇ. పి. పేర్కొంటున్నది. ఈ శాసనంలో పేర్కొనబడ్డ వృద్ధిసెట్టి, పట్టణస్వామి అనేవి వాణిజ్య సంస్థ (*Merchant Guild*) లో అధికార సూచక పదాలు, సమస్త పెక్కండ్రు, వాణిజ్య సంస్థలోని సభ్యులని స్థూలంగా చెప్పవచ్చు.

13వ శతాబ్దికి చెందిన శాసనమొకటి సామంత మయిలయ్య కార్య దండెవాని అలంపురి బ్రహ్మేశ్వరస్వామి అఖండ దీపానికి 14, మేకలను ఇచ్చినట్లు, ఈ మేకలను తీసుకొని భూపాల పండితులు దీపాన్ని నడపవలసినట్లు పేర్కొంటున్నది.1 అలంపుర శాసనాల్లో అఖండదీపానికి మేకలుగాని, గొర్రెలనుగాని ఇచ్చినట్లు తెలిపేశాసనా లు చాలా తక్కువ.

ఇదే శతాబ్దానికి చెందిన మరొక శాసనం మురారి అనే భక్తుడు బ్రహ్మేశ్వరస్వామికి ఛత్రాన్ని, జయఘంటను సమర్పించినట్లు తెలుపుతుంది.2

విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల నాటి శాసనమొకటి (శక సంవత్సరం 1443 క్రీ. శ. 1521) రాయలు రాచూరి (ఈనాటి రాయచూరు)ను జయించి అలంపుర సీమను గొరప దండనాయక ఒప్పవయ్యకు అమరదండ నాయకునిగా చేసినందులకు ఒప్పవయ్య అక్షత్రకాలం రాయలకు ధర్మంగాను, ఒప్పవయ్యకు పుణ్యంగాను బాలబ్రహ్మేశ్వరస్వామి అమృతపడి, అంగరంగ వైభవ వినియోగ మాసోత్సవ, పక్షోత్సవ, పర్వతిథి, రథోత్సవాదులకు షన్నూరిపాడు గ్రామాన్ని స్వామి వారికి అభిషేకం చేసే బ్రాహ్మణులకు, ఛత్రం పట్టే బ్రాహ్మణులకు, జ్యోతిష్కులకు మొత్తం 12 మందికి చెలంపాడు గ్రామాన్ని గొర దండనాయక వారాయుఇయ్య దానం చేసినట్లు తెలుపుతుంది.3

---

1 *AREP 1959-60 B 118 Stone Sculptures 22*

2 " 1962-63 బి. 173

3 " 1959-60 బి. 129 " 24

బ్రహ్మేశ్వరస్వామిని బాలబ్రహ్మేశ్వరునిగా పేర్కొన్న మొట్ట మొదటి శాసనమిది.

బాలబ్రహ్మేశ్వరాలయానికి సంబంధించిన శాసనాలనుక్షుణ్ణంగా పరిశీలిస్తే అనక్తికరమైన విషయాలు వెల్లడవుతాయి. ఈ స్వామికి బాలబ్రహ్మేశ్వరుడన్న పేరు విజయనగర చక్రవర్తుల కాలంనుండే వచ్చిందని అంతకు ముందు బ్రహ్మేశ్వరుడనే పేరుతో వ్యవహారంలో ఉండేదని ఈ శాసనాలవల్ల తెలుస్తుంది. కాకతీయుల కాలంవరకు ఆలయానికి పర్యాధికారులుగా మహావిద్వాంసులైన కాలాముఖ శైవాచార్యులుండేవారు శాసనాలు వీరిని "మహాస్థానాధిపతులని"సగౌరవంగా పేర్కొంటున్నాయి. పంచరాశి భట్టారకులు (క్రీ.శ. 1051), సోమేశ్వరాశి భట్టారకులు (క్రీ.శ. 1054, 1078), బ్రహ్మరాశి భట్టారకులు (క్రీ.శ. 1057, 1067, 1073, 1076, 1080, 1097) మౌని పండితులు (క్రీ.శ. 1103) ధరణీంద్రరాశి పండితులు (క్రీ.శ. 1107-08, 1112) మహాస్థానాధిపతుల్లో ముఖ్యులు.

ఎంత గొప్ప అధికారులైనా వీరి పాదప్రక్షాళన చేసి ధారాపూర్వకంగా బ్రహ్మేశ్వరస్వామికి దానాలర్పించేవారు. కళ్యాణి చాళుక్య చక్రవర్తుల సామంతరాజు మహాస్థానాధిపతి బ్రహ్మరాశి భట్టారకుల పాద ప్రక్షాళనం చేసి ధారాపూర్వకంగా స్వామివారికి (బ్రహ్మేశ్వరునికి) ఎఱువగిరి గ్రామాన్ని దానం చేసినట్లు పైన గమనించి ఉన్నాం. ఈ మహాస్థానాధిపతులను మహాప్రభువులతో సమానంగా భావించేవారు. "స్వస్తి హతంపుర ప్రతీత మహోదయ పంచమునసైకనాథ శ్రీ బ్రహ్మేశ్వరస్వామి మహాస్థానాధిపతి శ్రీమత్పంచరాశిభట్టారక రాజ్యదక్షు" (శ్రీ బ్రహ్మేశ్వరస్వామి మహాస్థానాధిపతి

శ్రీమత్పంచరాశి భట్టారకుల రాజ్యంలో) అని శాసనాలు పేర్కొనడంలో ఉద్దేశం బ్రహ్మేశ్వరస్వామి ఆలయం ఒక రాజ్యం వంటిదనీ, దాన్ని పాలించేవాడు మహాస్థానాధిపతి అనీ తెలుస్తుంది.1 దీన్నిబట్టి ఆలయ పరిపాలనాది వ్యవహారాలకు సంబంధించినంత వరకు మహాస్థానాధిపతి సర్వాధికారి అని ఘంటాపథంగా చెప్పవచ్చు.

క్రీ. శ. 1299 నాటికి ముందుగా ఈ వ్యవస్థలో మార్పు జరిగినట్లు ఊహించవచ్చు. క్రీ.శ. 1293 నాటి ఒక శాసనం "పెదముమ్మం రాజు" మహాస్థానాధిపతిగా బ్రహ్మేశ్వరాలయానికి వుంటినట్లు పేర్కొంటుంది.2 అంటే అప్పటికే మతపరంపరకు సంబంధించిన వ్యక్తులకు బదులు ఇతరులు మహాస్థానాధిపతులుగా బ్రహ్మేశ్వరాలయానికి వుండినట్లు పేర్కొంటుంది. అంటే అప్పటికే మత పరంపరకు సంబంధించిన వ్యక్తులకు బదులు ఇతరులను మహాస్థానాధిపతులుగా నియమించడం ఆరంభమైందని చెప్పవచ్చు. ధార్మిక పరంపరకు చెందిన వ్యక్తులు విపత్కర పరిస్థితుల్లో దేవాలయాన్ని, దేవాలయ ఆస్తుల్ని పరిరక్షించడానికి సరైన సమర్థత లోపించడంవల్ల స్థానిక అధికారుల్నే మహాస్థానాధిపతులుగా నియమించడం జరిగి వుండవచ్చునని అబ్దుల్ వహీద్‌ఖాన్ అభిప్రాయపడుతున్నారు.3

కాం బ్రహ్మేశ్వరాలయానికి దానం చేయబడ్డ గ్రామాల సంఖ్యనుబట్టి ఆలయం ఎంత ప్రాముఖ్యం పొందిందో, ఎంత వైభవంగా ఉండేదో మనకు అర్థమౌతుంది. ఈ అంశానికి ఇవ్వబడ్డ

---

[Stone Sculptures] 3 (క్రీ. శ. 1051)

2 *AREP 1960-61 B 60 Stone Sculptures 12*

3 " " 22

దానాలవల్ల స్వామి పూజాదికాలకు ఎలాంటి అంతరాయం లేకుండా అవసరమైనపుడు జీర్ణోద్ధారణ చేయడానికి, నిర్ణీత సమయంలో క్రమంగా సున్నం కొట్టించడం లాంటివి ఈ దానాలవల్ల జరిగాయి. స్వామి ఆలయానికి ఇవ్వబడ్డ దానాలను గురించి తెలిపే శాసనాల్లో దాదాపు ప్రతి ఒక్క శాసనమూ దాని ప్రయోజనాన్ని గురించి ప్రస్తావిస్తూ ఈ విషయాన్ని పేర్కొంటున్నది.

దేవాలయానికి సంబంధించిన పరిచారక వర్గ జీవనవృత్తికిగాను కొంత భూమిని దానం చేయబడింది. నాచోజు అనబడే కాంసికునికి భూమి దానం చేసిన విషయం స్వామికి పూజ చేసే బ్రాహ్మణులకు, ఛత్రం పట్టేవాళ్ళకు, జ్యోతిష్కులకు ఒక గ్రామం దానం చేయబడ్డ విషయం ఇంతకు ముందే తెలుసుకున్నాం.

పై విధంగా ఈ శాసనాలవల్ల దేవాలయానికి ఉండిన ఆదాయాన్ని, అధికారులనుగూర్చి, పూజాదికాలను గూర్చి మనం పెక్కు విషయాలు తెలుసుకోవచ్చు.

2. స్వర్గ బ్రహ్మేశ్వరాలయం :

వాతాపి చాళుక్యరాజు వినయాదిత్యుని రాణి (మహాదేవి) గౌరవార్థం లోకాదిత్య ఏలా-అరస అనేవాడు ఈఆలయాన్ని (దేవకులము) నిర్మించినట్లు ఈ ఆలయంలోని ద్వారపాలక విగ్రహంపై గల శాసనం తెలుపుతుంది.1 వినయాదిత్యుని పాలనాకాలం క్రీ. శ. 681 నుండి క్రీ.శ. 698 వరకు కావడంవల్ల ఈ ఆలయనిర్మాణం ఆ మధ్యకాలంలో జరిగి వుంటుందని భావించవచ్చు.

1 AREP 1959-60 No B 153

3. కుమార బ్రహ్మేశ్వరాలయం :

8, 9 శతాబ్దాలకు చెందిన శాసనమొకటి దారి వల్లభుని తల్లిచే ఒక స్తంభం దానం చేయబడినట్లు తెలుపుతుంది.1 ఈ శాసనం కుమార బ్రహ్మేశ్వరాలయంలోని ఒక స్తంభంమీద చెక్కబడివుండడం వల్ల శాసనంలో పెర్కొబడ్డ స్తంభం ఇదేనని ఊహించవచ్చు. దీన్ని బట్టి ఈ ఆలయం 8, 9 శతాబ్దాలనాటికే వుండిందని మనం తెలుసుకోవచ్చు.

4. యోగ నరసింహాలయం :

ప్రస్తుతం నరసింహస్వామిగా పిలువబడుతున్న ఈ స్వామి కళ్యాణి చాళుక్యుల కాలంలో మాధవ దేవుడని పిలువబడేవాడు. విజయనగర రాజుల కాలంలోనే ఈ స్వామి యోగ నరసింహస్వామిగా పిలువబడేవాడని ఇక్కడి శాసనాలనుబట్టి తెలుస్తుంది. ఈ స్వామి ఆలయం అలంపురం కోటలోనే వుంది. ఈ ఆలయానికి సంబంధించిన ఐదు శాసనాలు దొరికాయి. అందులో మొదటిది 31వ చాళుక్య విక్రమ సంవత్సరం (క్రీ. శ. 1106) నాటిది.2 అలంపురంలోని ప్రజలు ధరణీంద్రరాశి పండితులు మహాస్థానాధిపతిగా ఉండగా "ప్రహ్లాద ప్రతిష్ఠెయ మాధవ దేవరిగె" (ప్రహ్లాదునిచే ప్రతిష్ఠించబడిన మాధవ దేవునికి) ఉత్తరాయణ సంక్రాంతి నిమిత్తం స్వామి అంగభోగానికి, ఖండ స్ఫుటిత జీర్ణోద్ధరణకు, పంచోపచార పూజకుగాను మొత్తం 22

1 AREP 1954-60 No B 159

2 ,, 138

తెలంగాణా శాసనాలు, 2, పుటలు 45-46

మరుతురుల భూమిని దానం చేసినట్లు ఈ శాసనం తెలుపుతుంది. ఈ దాతల్లో ఒకరిని " ఘటియసాసి " గా పేర్కొనబడడం గమనించతగ్గ విషయం. "ఘటియసాసి" అంటే ఘటిక (విద్యాలయం) కు అధికారి అని అర్థం. ఈ దేవాలయ మహాస్థానాధిపతిగా పేర్కొనబడ్డ ధరణీంద్ర రాశి పండితులూ, బ్రహ్మేశ్వరాలయ మహాస్థానాధిపతుల్లో ఒకరైన ధరణీంద్రరాశి పండితులూ ఒక్కరే. బ్రహ్మేశ్వరాలయ మహాస్థానాధిపతులే అలంపురంలోని ఇతర ఆలయాలకుకూడా మహాస్థానాధిపతులుగా ఉండేవారని దీన్నిబట్టి తెలుస్తుంది.

రెండో శాసనం శక సంవత్సరం 1073 (క్రీ.శ. 1151) నాటిది.1 ఈ శాసనం యోగ నరసింహాలయంలోని ఒక స్తంభంపై చెక్కబడి వుంది. మహాతలవర బ్రహ్మనాయకుని కుమార్తె ప్రతిహారి నాగదేవ నాయకుని భార్య చాకమ్మ ఈ స్వామికి భూదానం చేసినట్లు ఈ శాసనం తెలుపుతుంది.

దీని తర్వాతి శాసనంలో కాలం ఇవ్వబడలేదు. కాని లిపిదృష్ట్యా 12వ శతాబ్దానికి చెందిందిగా మనం తెలుసుకోవచ్చును.1 ఈ శాసనం ఈ ఆలయ మహాద్వారంపై చెక్కబడి వుంది. శిథిలమైన ఈ శాసనం "బాగిల" (ద్వారం)ను పేర్కొంటున్నందున యోగ నరసింహ ఆలయ మహాద్వార నిర్మాణంకాని, పునరుద్ధరణకాని ఈ శాసన కాలంలో జరిగి వుండవచ్చునని ఊహించవచ్చు.

---

1 A REP 1959-60 No B 130

అలంపుర క్షేత్రం, పుటలు 38-40

2. A REP 1959-60 B 141

నాటిదో శాసనం 14, 15 శతాబ్దాలకు చెందింది.1 ఈ శాసనం స్వామిని "యోగానంద నారశింహ్వ దేవర" అని పేర్కొంటున్నది. దీన్నిబట్టి 14, 15 శతాబ్దాల ప్రాంతానికి స్వామికి మాధవ దేవుడనే పేరు తగ్గి యోగనరసింహ దేవుడన్న పేరు ప్రచారంలోకి వచ్చినట్లు తెలుస్తుంది.

శక సంవత్సరం 1443 (క్రీ. శ. 1521) లో గౌరదండనాయక బసవప్ప అనతి ప్రకారం గౌరదండనాయక నారాయణయ్య ఆషాఢ శుద్ధ ప్రథమ ద్వాదశీ పుణ్యకాలాన "శ్రీ నారసింహ దేవర శ్రీయంగడె అమృతపడి అంగరంగ వైభవ వినియోగ మానోత్సవ పక్షోత్సవ పర్వతిథి రథోత్సవ గళిగె బయరాపుర వెంబ గ్రామకెక్కె ప్రతినామ వాద నారసింహపుర గ్రామవు" (శ్రీ నారసింహస్వామి తిరుమేనికి అమృతపడి, అంగరంగ భోగాదులకు నారసింహపురమనే ప్రతినామం గల బయరాపురాన్ని) అలంపురంలో కొంత భూమిని దానం చేసినట్లు 5వ శాసనం తెలుపుతుంది.2

5. పాపవినాశేశ్వరాలయం :

ఈ ఆలయ ప్రాంతంలో మూడు శాసనాలు లభించాయి. అందులో మొదటిది క్రీ.శ. 10వ శతాబ్దానికి చెందినది.3 ఒక మార్జాల (పిల్లి) ప్రతిమపై చెక్కబడ్డ ఈ శాసనం పాపవినాశేశ్వరుని పేర్కొ

---

1 *AREP 1959-60 B 132 Stone Sculptures 23*

2. AREP 1960-61 B 140
తెలంగాణా శాసనాలు, 2

3 " " 71

నటంవల్ల ఈ ఆలయం 10వ శతాబ్దానికే వుండిందని అర్థమౌతుంది. మిగిలిన రెండు శాసనాలు శక సంవత్సరం 982 (క్రీ. శ. 1060) నాటివి. వీటిలో ఒకటి పాపనాశనంలోని ఒక మఠం స్తంభంమీద చెక్కబడి వుంది.1

ప్రెగ్గడ దేవయ్య పవిత్రారోహణ నిమిత్తంగా కుక్కుటేశ్వర స్వామి పూజాదులకు, గాయకుల, విద్యార్థుల జీవనానికిగాను 20 మరుతురుల భూమిని దానం చేసినట్లు ఈ శాసనం తెలుపుతుంది. ఈ ప్రెగ్గడ దేవయ్యయే మునుల ఆహారాదులకు, విద్యార్థులకు విద్యా దానానికి 45 మరుతురుల భూమిని, 3 మరుతురుల తోటను త్రిభువన శక్తి పండితులకు దానమిచ్చినట్లు పాపనాశనంలోని దేవాలయ స్తంభంపై చెక్కబడి వున్న శాసనం వెల్లడిస్తుంది.2 ఈ శాసనాలవల్ల అలంపురం ఒకప్పుడు విద్యాకేంద్రంగా ప్రసిద్ధి చెందినట్లు తెలుస్తుంది.

8. సూర్యనారాయణస్వామి ఆలయం :

ఆలయ వాస్తుకళ మొదలైన అంశాల ఆధారంగా ఈ ఆలయ నిర్మాణం క్రీ.శ. 9, 10 శతాబ్దాల్లో జరిగి వుండవచ్చునని తెలుస్తోంది.3 కలచుర్య చక్రవర్తి ఆహవమల్లదేవుని పాలన రాజ్య సంవత్సరం (క్రీ.శ. 1182) నాటి శాసనమొకటి ఈ ఆలయ మంటపంలో ఒక

---

1 AREP 1960 61 No B3 73

2 అలంపుర క్షేత్రం, పుటలు 40-41

3 " "

స్తంభంపైన చెక్కబడి వుంది. 1 అయ్యావళి - 500 స్వాములు, నానాదేశి, ముమ్మరిదండ, కన్నడ - 400 మొదలైన వివిధ వాణిజ్య సంస్థలు దక్షిణ వారణాశిగా పిలువబడుతున్న అలంపురంలో మహా నాడుగా సమావేశమై, వివిధ వాణిజ్య వస్తువులపై తమకు వచ్చే సుంకాలను గవరేశ్వరస్వామి నందా దీపానికి, నైవేద్యాలకు ఇచ్చి నట్లు ఈ శాసనం పేర్కొంటుంది. గవరేశ్వరస్వామి ఈ వర్తకుల కులదైవం.

7. కంచి కామాక్షి ఆలయం :

శక సంవత్సరం 1275 (క్రి. శ. 1353) నాటి శాసనమొకటి కామాక్షి ఆలయద్వారం ప్రక్కన గోడలోని స్తంభంమీద చెక్కబడి వుంది.2 "మహామండలేశ్వర అంత్యంబరగండ శ్రీహెమాద్రి దేవరాజుల ప్రధాని అయితంరాజు గారు సేయించిన ప్రతిష్ఠ" అని ఈ శాసనం పేర్కొంటుంది. దీన్నిబట్టి "కామాక్షి విగ్రహాన్ని పెర్మాడిరాయుని మంత్రి అయితరాజు ప్రధాని 1353వ సంవత్సరంలో ప్రతిష్ఠించాడని" శ్రీ యుతులు గడియారం రామకృష్ణశర్మ గారు అభిప్రాయ పడుతున్నారు.3

అంతవరకు బాలబ్రహ్మేశ్వర, కుమార బ్రహ్మేశ్వర, స్వర్గ

1 AREP 1954-60 No B 157

2 ,, 158
తెలంగాణా శాసనాలు, 2, ఒకపుట 160లో
కాలనాళాలంలో శక సంవత్సరం 1277గా

3 అలంపుర క్షేత్రం పుట 81

బ్రహ్మేశ్వర, యోగ నరసింహ, పాపవినాశేశ్వర, సూర్యనారాయణ కంచి కామాక్షి ఆలయాల్లోని ప్రధాన శాసనాలను గూర్చి మనం తెలుసుకొన్నాం. ఈ శాసనాలే కాక స్వర్గబ్రహ్మ,1 కుమారబ్రహ్మ,2 అర్కబ్రహ్మ,3 తారకబ్రహ్మ,4 విశ్వబ్రహ్మ,5 పద్మబ్రహ్మ ఆలయాల లోను,6 పాపనాశనంలోను,7 అలంపురం మ్యూజియంలోను,8 చిన్న చిన్న శాసనాలు చాలా ఉన్నాయి. వీటిలో కొన్ని ఆలయంలో చెక్క బడ్డ ఆయా ప్రతిమల్ని గూర్చి తెలిపేవి. (ఉదా. గజేంద్రమోక్షం, ఆదివరాహ, లింగోద్భవం, జటాయుద్ధం మొదలైనవి.) మరికొన్ని రామాయణ, భారతాల్లోని ఇతివృత్తాలకు సంబంధించిన శిల్పాల్ని గూర్చి తెలిపేవి. మరికొన్ని అలంపురాన్ని దర్శించిన యాత్రికుల్ని గూర్చి తెలిపేవి. ఈ శాసనాల్లో చాలావరకు అక్కడి శిల్పసంపదను మనకు పరిచయం చేసేవి. ఇవన్నీ క్రీ.శ. 9, 10 శతాబ్దాలకు చెందినవి

ఇంతవరకు సంక్షిప్తంగా పరిచయం చేయబడ్డ అలంపూర దేవాలయాల శాసనాలవల్ల అలంపురం ఒకప్పుడు "ఆలయాలంపురం" అత్యంత వైభవంగా వెలుగొందుతుండేదని స్పష్టమౌతుంది. మహా

1 AREP 1960-61 No B 47, 55
2 ,, ,, 17 , 175, 177, 178,
3 ,, ,, 43-46
4 ,, ,, 56-58
5 ,, 1960-60 బి. 59
6 ,, 1964-65 బి. 74
7 ,, 1960-61 బి. 74-78
8 ,, 1962-63 బి. 163

విద్వాంసుల నిరంతర ప్రవచనాలతో ఉన్నత విద్యాకేంద్రంగాను, శిల్పకారులు జీవకళలు ఉట్టిపడే శిల్పాలను ఎడతెరపి లేకుండా సృష్టిస్తుంటే మహోన్నత శిల్పకళా కేంద్రంగాను, పంచరాశిభట్టారకుల బ్రహ్మరాశి భట్టారకులు, సోమేశ్వరరాశి భట్టారకులు, ధరణీంద్రరాశి పండితుల వంటి మహాస్థానాధిపతుల ఆధ్వర్యంలో నేత్రానందంగా నిత్యపూజలు జరుగుతూ ఉంటే పరమ శైవ క్షేత్రంగా అలంపుర క్షేత్రం విరాజిల్లిందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

| | | | | |
|---|---|---|---|---|
| అరుగుమీదవర్చిన బండమీద | త్రిభువనమల్లుడు | 88 | | చేసిన ధర్మం ఈ శాసనంలో ఉంది. ఇది అసంపూర్ణ శాసనం. |
| 10) బాలబ్రహ్మేశ్వరుని గుడి ప్రక్క | " | " 28 | " శాలయుక్తి నామసం॥ | మహామండలేశ్వర మల్ల మహారాజు అయిద ముమ్మారుమ పరిపాలిస్తున్న కాలంలో, మహాస్థానాధిపతి సోమేశ్వరరాశి భట్టారకునికి, బ్రహ్మేశ్వరస్వామికి పూజార్థం చేసిన ధర్మం శాసనం తెలుపుతుంది. |
| 11) బాలబ్రహ్మేశ్వరుని గుడి తూర్పు ద్వారం దగ్గర | " | " 39 | " సర్వజిత్తు నామసం॥ | కోడూరు పాలకుడైన మహామండలేశ్వర మల్లరస, బ్రహ్మేశ్వరస్వామి దేవాలయ జీర్ణోద్ధరణకు పంచొపచార పూజకు వితరణేంద్రరాశి మహాస్థానాధిపతి పండితుని ద్వారా భూదానం చేసినట్లు ఈ శాసనంలో ఉంది. |
| 12) బాలబ్రహ్మేశ్వరుని గుడి ప్రక్కన | " | " 39 | " | త్రిభువన మల్లుని భార్య బ్రహ్మేశ్వరస్వామికి అఖండ దీపాన్ని దానం చేసింది. |
| 13) బ్రహ్మేశ్వరుని | బాదామిచాళుక్యులు | క్రీ.శ. | సంస్కృతం | ఇది బాదామీ చాళుక్యుల శాసనం. మధ్య మధ్య |

| | | | | |
|---|---|---|---|---|
| గుడి ముందు తుంగభద్రకు పోయే దారి ప్రక్కగోడలో | విజయాదిత్యుడు | 704 ఎ.డి. | | ...కాలు లో ప్రింబాయి. ...వు పులకేశి, ఆతని కుమారుడు విక్రమాదిత్యుడు, కుమారుడు విజయాదిత్యుడు శాసనంలో పేర్కొబడ్డారు. |
| 14) బ్రహ్మేశ్వరా లయ పశ్చిమ ద్వారాన దక్షిణపు గోడమీద | రాష్ట్రకూట ధారావర్ష ధ్రువ మహారాజు | ధ్రువుని ప్రథమ రాజ్య సం॥ | హళ గన్నడ | ధారావర్షుని రాజ్యకాలంలో బిల్లశర్మ మహారాజ అలంపుర క్షేత్రాన మహర్నవమినాడు జరిగి అన్నదానాకి 30 మంది గ్రామ ముఖ్యులు ధాన్యం, నేయి, ఇచ్చినట్లు, గాండ్లవారు కొంత నూనె ఇచ్చినట్లు పూలవారు కొన్ని పూలిచ్చినట్లు కట్టడి చేశాడనే విషయం తెలుస్తుంది. |
| 15) శాకాంబ్రి గుడి ఎదుటవున్న శివాలయ ద్వార బంధానికి ఇరువైపుల | రాష్ట్రకూటులు బలవర్మరాజు | ,, | ,, | బలవర్మ వేంగి, చోళ, కళింగ, ఖళ్ళాల రాజుల్ని జయించిన విషయాన్ని సూచిస్తూ, బ్రహ్మేశ్వర క్షేత్ర మహిమను వివరిస్తుంది. |
| 16) ఊరిబయట | ప్రభూతవర్ష | ,, | కన్నడ | ప్రభూతవర్షుని రాజ్యాభివృద్ధి నిమిత్తం ఉత్త |

| | | | | |
|---|---|---|---|---|
| బుగ్గతోటలో | మహారాజు | | | రేశ్వర దేవునికి శ్రీమారుడువేసిన దానం తెల్పుతుంది. |
| 17) బ్రహ్మేశ్వ రాలయం పక్క మ్యూజియంలో | త్రైలోక్యమల్లుడు | 1051 ఎ.డి. | " | పంచరాశి భట్టారకుని సన్నిధిలో కొందరు సమర్పించిన వృత్తులు. |
| 18) బ్రహ్మేశ్వ రాలయ పశ్చిమద్వార ఉత్తరగోడమీద | " | 1054 ఎ.డి. | " | స్థానాధిపతి సోమేశ్వరరాసి భట్టారకుడు కానెన పోజకు చేసిన దానాన్ని తెల్పుతుంది. |
| 19) మ్యూజియంలో | త్రైలోక్యమల్లుని ఇరుగప చోడుని సుంక మంత్రి మానికసెట్టి | 1056 ఎ.డి. | " | మహామండలేశ్వర ఇరుగప చోడ మహారాజుల సుంకాధికారి లోక మానికపెట్టి బ్రహ్మేశ్వరదేవుని అఖండ దీపానికి నాలుగు నాడులనుండి వివిధ వస్తువులపై వచ్చే సుంకాన్ని దానం చేసినట్లు ఈ శాసనంలో ఉంది. |
| 20) మ్యూజియంలో | త్రైలోక్యమల్లుని | " | " | పైశాసనానికి నకలు. అవే విశేషాలు |
| 21) " | ఇరుగణ చోళ | | | ఇరుగణ చోళ మహారాజు అలంపురం సిద్దసోమేశ్వ |

| | | | | |
|---|---|---|---|---|
| | మహారాజు | | | మరంలోని కాలాముఖ తపోధనునికి వేవన దానం |
| 22) కోటవాకిలిగోడల్లో దొరికిన మంటప స్తంభంపై చెక్కబడింది. | త్రైలోక్యమల్లుడు | 1060 ఎ.డి. | " | శిథిలశాసనం ప్రెగ్గడ దేవవయ్య నగరేశ్వపు లోకాభరణ పండితునకు, భుజంగేశ్వర దేవునికి చేసిన దానాలను తెల్పుతుంది. క్షేత్రాధిదేవత అయిన జోగిన్వరిదేవి ప్రస్తావన ఉంది. |
| 23) ఊరికి దక్షిణాన గల మబ్బు మెఠ మందలి శివాలయంలో | " | " | " | ప్రెగ్గడ దేవవయ్య దేవర రంగభోగానికి జీర్ణోద్ధరణకుగామ కుకుటేశ్వర లోకాభర పండితునకు ఇచ్చిన దానం తెల్పుతుంది. |
| 4) పావనాశేశ్వరుని గర్భాలయంలో ఊరికి ఉత్తరాన | " | " | " | తళెకాద కామయ్య కొడుకు పులియన్న ఇరుగయ దేవాలయాన్ని నిర్మించినట్లు తెలుస్తుంది. |
| 25) పావనాశనాలయ మంటప స్తంభంపై | " | " | " | ప్రెగ్గడ దేవపయ్య స్థానాధిపతి త్రిభువనశక్తి పండితునికి విద్యాదానానికై చేసిన దానం తెల్పుతుంది. |
| 26) మూల్యాణియం | " | " | " | త్రైలోక్యమల్లుని సామంతుడు మహామండలేశ్వర |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | చిద్దణ చోళ మహారాజు అయిజపు పాలిస్తూ శ్రీ బంటుగా అయిజనాడు ప్రముఖులు కొందరు శ్రీ బ్రహ్మేశ్వరస్వామి అంగరంగ భోగాలకు చేసిన దానాలను తెల్పుతుంది. |
| 27) | ״ | భువనైకమల్లుడు | 1073 | ״ | భువనైకమల్లుడు బంకాపురాన్ని ఏలేపుడు చిద్దణ చోళ మహారాజు కన్నె, పెడకల్లు-100, వరవాడి-500, అయిజ-300 సీమల్ని పాలిస్తూ శ్రీ బ్రహ్మేశ్వరస్వామి అంగరంగ భోగాలకు స్థానాధిపతి బ్రహ్మరాశి భట్టారకునికి చేసిన దానాన్ని తెల్పుతుంది. |
| 28) | ״ | ״ | 1076 | ״ | భువనైకమల్లుని మహామాత్యుడు వర్ధమానుల దండనాయక-నారాయణయ్య బ్రహ్మేశ్వర స్వామికి చేసిన దానాన్ని తెల్పుతుంది. నారాయణయ్య కొలను మొదలైన వివిధ వస్తువులమీద పన్నులు వంటలను ... |

| | | | | | |
|---|---|---|---|---|---|
| | | | | | అంగ భోగాదులకు దానం చేసినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 29) | మ్యూజియం | త్రిభువనమల్లుడు | 1078 ఎ.డి. | కన్నడం | త్రిభువనమల్లుని సామంతుడైన కలకడ పురవరేశ్వరుడైన వైదుంబ మల్ల మహారాజు అయిజ- 300 సీమను పాలిస్తూ బ్రహ్మేశ్వరస్వామి అంగ రంగభోగాలకు, పంచోపచార పూజకు, అంగన వావి అనే గ్రామాన్ని దానం చేసినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 30) | " | " | 1084 ఎ.డి. | " | త్రిభువనమల్ల సామంతుడైన వైదుంబమల్ల మహారాజు బ్రహ్మేశ్వరస్వామికి మునెయూరు, వడుమివాడె, అనే గ్రామాల్ని దానం చేసినట్లు ఈ శాసనంలో ఉంది. |
| 31) | " | " | 1086 ఎ.డి. | " | త్రిభువనమల్లుని కాలంలో మల్లవయ్య ప్రెగ్గడ హేమ శివవందితుడు, పంచరాశి పాదముల పరివారమువారు కలిసి.... మావతి నాయకునికి |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | అంగదాన్యాలు దానం చేసినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 32) బ్రహ్మేశ్వ రాలయం ప్రవేశద్వారం ప్రక్కగోడ అడుగు భాగంలో ఉంది. | " | 1085 ఎ.డి. | " | మల్లమయ్య ప్రెగ్గడ సోదరులు బడెయణ్ణ వృత్తి సంబంధమైన వివాదంలో బ్రహ్మేశ్వర దేవర మహాస్థానాధిపతి సోమరాసి భట్టారకుని ఎదుట వాదులాడి సురదించగా మల్లమయ్య ప్రెగ్గడ అతని మిగిలిన ఉభయాలకు కొంత భూమిని దానం చేసినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 33) మ్యూజియం | " | 1088 ఎ.డి. | " | ఒకటోళ మహారాజు బ్రహ్మేశ్వరస్వామికి సూర్య గ్రహణకాలంలో కన్నెనాడులోని ఒక గ్రామం దానం చేసినట్లు ఇందులో ఉంది. |
| 34) మ్యూజియం | త్రిభువనమల్లుడు | 1109 ఎ.డి. | కన్నడం | త్రిభువనమల్లుని ఛట్టపుదాది అభినవ సరస్వతి బిరుదాంకితుడాలు బ్రహ్మేశ్వరస్వామి అంగ రంగభోగాలకు అయిజ సీమలోని వుండవెల్లి, భోరివెల్లి, పలిమూరు, తదమూర్లలోను, కన్నె |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | సీమలోని ఒధమాఋలోను కొంత భూమిని కొల్ని గృహాల్ని స్థానాధిపతి ధరణిం ద్రరాశి పండితునికి సర్వమాన్యాలతో దానం చేసినట్లు తెల్పుతుంది. |
| 35) మ్యూజియం | త్రిభువనమల్లుడు | 1108 ఎ.డి. | కన్నడం | శిధిలశాసనం, త్రిభువనమల్లుని పట్టపురాణి అభినవ సరస్వతి సోమేశ్వరునికి తుంగభద్రానది ఒడ్డున గల బెల్లెర గ్రామాన్ని దానం చేసినట్లు తెల్పుతుంది. |
| 36) వరసింహాలయం వెళ్ళవ ఉన్న మంటప స్తంభంమీద | త్రిభువనమల్లుడు | 1081 ఎ.డి. | కన్నడం | త్రిభువనమల్లుని సామంతుడైన మహామండలేశ్వర "హాళ్ళవరుసు" యొక్క ప్రతిహారి నాగదేవ నాయుని సన్నిధిలో దాకమ్మ అనే స్త్రీ మాధవ దేవరకు (అవ్వుడే నరసింహస్వామికి) చేసిన భూదానం తెల్పుతుంది. ఈ దాకమ్మ నరసింహాలయ జీర్ణోద్ధారణ చేసింది. ఈమె తలారి బ్రహ్మయ్య నాయకుని కూతురు. |
| 37) నవబ్రహ్మాలయం | త్రిభువనమల్లుడు | శా.శ. | " | అలంపుర స్థానాధిపతి ధరణీంద్రరాశి పండితుడు |

| | | | | |
|---|---|---|---|---|
| పక్కన ఉన్న మంటపస్తంభంమీద | | 1103 | | పాలించేపుడు అశేష మహజనులు ఉత్తరాయణ సంక్రాంతి పర్వదినాన మాధవ దేవరకు (నరసింహాలయం) పెక్కు దానాలు చేసిన విషయం ఈ శాసనంలో ఉంది. |
| 38) మ్యూజియం | త్రిభువనమల్లుడు | 1107 ఎ.డి. | కన్నడం | త్రిభువనమల్లుని సామంతుడైన కోడూరు పాలకుడైన మహామండలేశ్వర మల్లరసరు నెలవాడి సీమలోని కందనవోలు (కర్నూలు) వల్ల వచ్చె ఆదాయాన్ని బ్రహ్మేశ్వరస్వామి అంగభోగాదులకు దానమిచ్చినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 39) మ్యూజియం | త్రిభువనమల్లుడు | చా.వి.శ. | " | త్రిభువనమల్లుని పట్టపుదేవి అభినవ సరస్వతి మహాదేవి బ్రహ్మేశ్వరస్వామికి చేసిన దానం, దానం విషయమున్న చోట శాసనం శిధిలమైంది. |
| 40) మ్యూజియం | త్రిభువనమల్లుడు | చా.వి.శ. 33 | " | త్రిభువనమల్లుని పట్టపుదేవి అభినవ సరస్వతి బ్రహ్మేశ్వరస్వామికి కన్నెవాటిలోని దామగట్ల |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | గ్రామం దానం చేసినట్లు ఈ శాసనం తెల్పుతుంది. ఇది శిథిల శాసనం. |
| 41) మ్యూజియం | త్రిభువనమల్లుడు | చా.వి.శ. 35 | కన్నడం | మహామండలేశ్వర జీమూత వాహన కులసంభవ తగర పురవరేశ్వర "బిక్కిరసరు"? బ్రహ్మేశ్వర స్వామి భోగాలకు స్థానాధిపతి పురందరేంద్రుని పండితునికి చేసిన దానం ఈ శాసనం తెల్పుతుంది. ఇది శిథిల శాసనం. |
| 42) మ్యూజియం | త్రిభువనమల్లుడు | చా.వి.శ. 36 | కన్నడం | ఒక చోళ మహారాజు బ్రహ్మేశ్వరస్వామికి తన్నె వాటిల్లోని తుంగభద్రా తీరంలో వున్న పూలురు అనే గ్రామాన్ని దానమిచ్చిన విషయం తెల్పుతుంది. |
| 43) సూర్యనారాయణ ఆలయ స్తంభం మీద చెక్కబడింది | కాలచుర్యులు భుజబలమల్ల ఆహవమల్లుడు | ఆహవ మల్లుని 4వ రాజ్య సం॥ ప్లవ నామ సం॥ | కన్నడం | వీరబలిజ ధర్మ ప్రతిపాలకులు అయిన అయ్యావళె అయినూరువర్ స్వాములు తమ వ్యాపార క్షేత్రాలైన కుంబళం, గొబ్బూరు, ముత్తుగోడి, అయిజ, వాయితల్లి, పుదూరు, దక్షిణ కాశి |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | స్థలాల్లో ధాన్యం అమ్మినపుడు, కొన్నపుడు వసూలై సుంకం పసుపు, మిరియాలు, ఆవాలు, జీలకర మొదలైన వస్తువులపై పన్నులను కట్టడి చేసి పన్నుల మొత్తాన్ని గౌరీశ్వర దేవ భోగాదులకు దానం చేసిన విషయం తెల్పుతుంది. ఈ సుంకం స్థానాధిపతి కేశవరో పండితునికి చెందేటట్లు శాసనం చేయబడింది. |
| 44) అలంపూర్‌లోని పందుల మఠంలో తామ్ర శాసనం ఉంది. | మల్లికార్జునరాయలు (విజయనగర రాజుల కాలం) | 1467 ఎ.డి. | తెలుగు | మల్లికార్జునరాయలు అవతి తీసుకొని పెదకాచెవ్వ బడయులు గారు శ్రీశైల సింహాసనాపీఠులైన కడలి భిక్షావృత్తి అయ్యంగారి అనుజ్ఞతో కేమి దేవుని వీరయ్య గారికి 500 వరహాలు పెట్టి గంపలపల్లి దగ్గర మన్న నెలమారిల్ల పొలం కొని సారంగపురం కట్టి, ధారాపూర్వకంగా దానం చేసిన విషయం ఈ శాసనం తెల్పుతుంది. |
| 45) మ్యూజియం | శ్రీకృష్ణదేవరాయలు | 1521 | " | శ్రీ కృష్ణదేవరాయలు రాయచూరును జయించి, |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | అలంపురానికి వచ్చి తన ప్రతినిధిగా గౌరదండ నాయకుని బసవప్పయ్యను నిలిపిన సందర్భంలో గౌరదండనాయక నారాయణయ్య శ్రీబ్రహ్మేశ్వర స్వామి అంగరంగ భోగాలకు చెమ్మనిపాడు గ్రామాన్ని, అన్న సత్రానికి రేలంపాడు గ్రామాన్ని సమర్పించిన విషయాన్ని ఈ శాసనం తెల్పుతుంది. |
| 46) నరసింహాలయంలో మహాద్వారానికి అనించి నిలిపిన ఎరరాతి శాసనం. | శ్రీకృష్ణదేవ రాయలు | 1521 | కన్నడం | గౌరదండ నాయకుని బసవప్పయ్య అనతితో నారాయణయ్య శ్రీకృష్ణదేవరాయలకు పుణ్యం కలిగేట్లు బసవప్పయ్యకుధర్మం కలిగేట్లు శ్రీనరసింహ దేవరకు బయరాపురానికి నారసింహపురమని పేరు మార్చి, దానం చేసినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 47) బ్రహ్మేశ్వరాలయంలో తామ్ర శాసనం | శ్రీకృష్ణదేవ రాయలు | 1528 | తెలుగు | శ్రీకృష్ణదేవరాయలు నాయంకరంగా ఇచ్చిన అలంపూర్ సీమలోని నవబ్రహ్మేశ్వరుల (గరుడ వీర, పద్మ, విశ్వ, కుమార, స్వర్గ, తారక, |

| | | | | |
|---|---|---|---|---|
| | | | | సూర్య, బాల బ్రహ్మలు) అంగరంగ భోగాదులకు పెద్దినాయుని కొడుకు చినపెద్దినాయుడు వెన్ను వల్లిలి దానం చేసిన విషయం తెల్పుతుంది. |
| 48) అలంపుర కామాక్షి గుడి పశ్చిమ ద్వార | హేమాదిదేవర (విజయనగరం) | 1355 | తెలుగు | మహామండలేశ్వర హేమాదిదేవ మహారాజు ప్రధాని అయితరాజు గారు చేయించిన కామాక్షి దేవి ప్రతిష్ఠను తెల్పుతుంది. |
| 49) ద్వారం ప్రక్కగోడలో స్తంభంమీద | రాయిదేవ మహారాజు | 1355 | తెలుగు | మహామండలేశ్వరుడైన ఒక రాయిదేవ మహారాజ తనకు పుణ్యంగా నరసింహ దేవరకు చేసిన దానం తెల్పుతుంది. |
| 50) మ్యూజియం | రాయలు | 1355 ఎ.డి. | కన్నడం | రాయల ద్వారపాలకుడైన బయల బంగమల్లప్ప బాల బ్రహ్మేశ్వరునికి దండం (నమస్కారం) సమర్పించినట్లు ఈ శాసనం తెల్పుతుంది. |
| 51) మ్యూజియం | రాయలు | 31వ శతాబ్దం | తెలుగు | సామంతుడైన మయిలయ్య భార్య దండసాని అలంపూరు బ్రహ్మేశ్వరస్వామి అఖండ దీపాని ఇచ్చిన మేకలు 14 ఈ మేకలను స్వాధీనపరచు కొని భూపాల వండితులు అఖండదీపం నడుప వలసినట్లుగ ఈ శాసనం తెల్పుతుంది. |

# అలంపుర క్షేత్రం - కావ్య సాహిత్యం

## 3వ అధ్యాయము

అలంపుర క్షేత్రానికి సంబంధించిన అలంపుర క్షేత్ర ప్రశస్తిక కావ్యాలు, అలంపుర క్షేత్ర దైవాంకిత శతకాలు, ఈ క్షేత్రాన్ని గూర్చిన అర్వాచీనుల రచనలు, అలంపురాన్ని గూర్చి పత్రికల్లో వెలువడ్డ వ్యాసాలు మొదలైన సంస్కృతాంధ్ర సాహిత్యంలో అంశా లన్నీ ఈ అధ్యాయంలో వర్ణించబడ్డాయి.

### అలంపుర క్షేత్రం - సంస్కృత సాహిత్యం :

భారతదేశంలోని ప్రాచీన ప్రాశస్త్య ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్ని గూర్చి స్థలపురాణాదులు, స్తోత్రాదులు అధికంగా సంస్కృత భాషలో వ్రాయబడి ఉండడం పరిపాటి. అట్టి క్షేత్ర వాఙ్మయంలో అలం

పురాణికి చెందిన సంస్కృత సాహిత్యం కూడ కనిపిస్తుంది. అలంపుర క్షేత్రానికి సంబంధించిన సంస్కృత సాహిత్యం పరిశీలనార్హం.

అలంపుర క్షేత్ర - స్థల పురాణాలు :

సర్వసాధారణంగా స్థలపురాణాలన్నీ కూడా ఎక్కువగా స్కంద, బ్రహ్మాండాది పురాణాంతర్గతాలని చెప్పబడుతున్నాయి. అలంపురానికి సంబంధించిన స్థలపురాణంకూడ స్కాంద పురాణాంతర్గతంగా చెప్పబడే రచనలు రెండు కన్పిస్తున్నాయి.

అన్ని పురాణాల్లాగే స్కాంద పురాణం కూడా వ్యాసప్రోక్తంగా మహాపురాణం ఒకటి, ఉపపురాణం మరొకటి విడివిడిగా కన్పిస్తున్నాయి ప్రస్తుతం ముద్రితమై మనకు లభిస్తున్న స్కాంద మహాపురాణం పదమూడో ఖండంగా ఉంది. రెండోది అయిన స్కాందోపపురాణం ఆరు సంహితలుగా ఉంది. అది అముద్రితం. దీని తాళపత్ర లిఖిత ప్రతులు వివిధ ప్రాచ్యలిఖిత గ్రంథాలయాల్లో ఉన్నాయి.1 స్కాందో పురాణమందలి ఆరు సంహితలు ఖండాలుగా విభజింపబడి ఉన్నాయి. స్కాంద పురాణంలోని సనత్కుమార సంహితలో శ్రీశైల ఖండంలో ఉమామహేశ్వర సంవాదాత్మకంగా శ్రీశైల పశ్చిమ ద్వారమైన అలంపుర క్షేత్ర స్థలమాహాత్మ్యం, రెండు అధ్యాయాల్లో వివరించ బడింది. అది మనోహరమైన శైలిలో రచించబడిందని పండితుల అభిప్రాయం.2

---

1. ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్స్ లైబ్రరీ, మద్రాసు
   అడయార్ లైబ్రరీ, మద్రాసు
   ఆంధ్రసాహిత్య పరిషత్తు, కాకినాడ

2. శ్రీమదలంపుర క్షేత్ర మాహాత్మ్యం
   గడియారం రామకృష్ణశర్మ, పీఠిక పుట 8

స్కాంద ఉపపురాణం శ్రీశైల ఖండ పశ్చిమద్వార మహాత్మ్య మందు అలంపుర క్షేత్ర స్థలపురాణం మరొకటి పన్నెండు అధ్యాయాల గ్రంథం ఉంది. ఇందులో ప్రథమాధ్యాయంలో పశ్చిమ ద్వార (అలంపుర) మహిమాభి వర్ణనం, ద్వితీయాధ్యాయాన తీర్థ విశేష వర్ణనం, తృతీయాధ్యాయమున భూదేవి మహిమాభివర్ణనం, చతుర్థాధ్యాయాన పాపవినాశన తీర్థమహిమాభివర్ణనం, పంచమాధ్యాయాన వారతీర్థ మహిమాభివర్ణనం, షష్ఠమాధ్యాయాన అంతర్గంగాది తీర్థ మహిమాభి వర్ణనం, అష్టమాధ్యాయాన అష్టాదశ తీర్థ మహిమాభి వర్ణనం, నవమాధ్యాయాన బ్రహ్మేశ్వర మహిమాభి వర్ణనం, దశమాధ్యాయాన సకల మహిమాభి వర్ణనం, ఏకాదశాధ్యాయాన రససిద్ధ ఆఖ్యానం, ద్వాదశాధ్యాయాన విలసద్రాఖ్యానం వర్ణింపబడ్డాయి.

మొదటి స్థలపురాణంలోని విషయమే ఈ రెండో స్థలపురాణంలో విస్తృతంగా వ్రాయబడింది. మొదటి స్థలపురాణంలో లేని భూదేవి మహిమ, పాపవినాశన తీర్థ మహిమాభి వర్ణనం రససిద్ధ చరిత్రలు ఈ రెండో స్థలపురాణంలో చోటు చేసుకున్నాయి.

రెండు అధ్యాయాలుగల మొదటి స్థలపురాణం ఎప్పుడు రచింపబడిందో తెలియజేసే ఆధారాలు కన్పించవు. కాని అది ప్రాచీనమైంది. ఇక పన్నెండు అధ్యాయాలు గల రెండో స్థలపురాణం రచనాకాలం స్పష్టంగా తెలీకపోయినా ఇతర ఆధారాలవల్ల అది పధ్నాలుగో శతాబ్దం తర్వాత రచింపబడిందని చెప్పవచ్చు. ఈ విషయాన్ని నిర్ధారించే ప్రబలమైన ఆధారాలివి.

అలంపుర క్షేత్రంలో పశ్చిమ మహాద్వారంలో కామాక్షి విగ్రహ ముంది. దాని ప్రక్కన అ కామాక్షి విగ్రహాన్ని 14వ శతాబ్దంలో హెమ్మడిరాయని మంత్రి అయిన అయితరాజు ప్రతిష్ఠించినట్లు శిలా

భావనంలో ఉంది. రెండో స్థలపురాణంలో తొమ్మిది, పది అధ్యాయాల్లో కంచి కామాక్షి ప్రస్తావన ఉంది. 14వ శతాబ్దంలో ప్రతిష్ఠించబడిన కామాక్షి ప్రస్తావన ఈ రెండో స్థలపురాణంలో ఉన్నందున ఈ రెండో స్థలపురాణం 14వ శతాబ్దంలో లేక ఆ తర్వాతనో రచించబడి ఉంటుదనడం స్పష్టం. ఈ 12 అధ్యాయాల స్థలపురాణం శ్రీ బాలబ్రహ్మేశ్వ రాలయ సమితి, అలంపురం వారిచే గడియారం రామకృష్ణశర్మ గారి పీఠిక పరిష్కరణంతో సాధారణ శివరాత్రి సందర్భాన ప్రచురించ బడింది. ఇది ప్రచురించబడక పూర్వం దీని లిఖిత ప్రతి ఆధారంగా 'దోమా వేంకటస్వామి గుప్త గారు ఈ 12 అధ్యాయాల అలంపుర స్థల పురాణాన్ని బ్రహ్మేశ్వర పురాణం' అనే పేరుతో ఆంధ్రీకరించారు.1

గోకర్ణ మాహాత్మ్యం :

సంస్కృత భాషలో రచించబడ్డ గోకర్ణ మాహాత్మ్యంలో అలం పుర క్షేత్ర ప్రస్తావన ఉంది. భారతదేశంలో భాస్కర క్షేత్రాలు పది ఉన్నట్లు చెబుతారు. అవి కాశీ, పుష్పగిరి, కంచి, నివృత్తి, సంగ మేశ్వరం, అలంపురి, శ్రీశైలం, విరూపాక్షం, సేతు కేదారం, గోకర్ణం ఈ భాస్కర క్షేత్రాల్ని గూర్చి చెప్పే సందర్భంలో అలంపుర, గోకర్ణ క్షేత్ర ప్రస్తావన ఈవిధంగా చేయబడిందని తెలుస్తుంది.2 పర్వతా

---

1. ఆంధ్రీకృత బ్రహ్మేశ్వర పురాణమందు ఈ సిద్ధాంతవ్యాసంలో తర్వాతి శీర్షికల్లో సమీక్షించబడింది.
2. "పర్వతాగ్రే వదీతీరే బ్రహ్మ విష్ణు శివైః శ్రితే
దుర్గాది బహులేయాద్యైస్తద్భాస్కరమితీర్యతే
కాశీ పుష్పగిరిః కాంచీ నివృత్త్యాఖ్యాహ్యలంపురి
శ్రీశైలం శ్రీవిరూపాక్ష సేతుః కేదార ఏవచ
గోకర్ణంచ దశైతాని భాస్కరాఖ్యాహ్యుదుత్తమాః"
గోకర్ణమాహాత్మ్యం 38వ అధ్యాయం

గ్రంపైన కానీ, నదీతీరంలో కానీ బ్రహ్మ - విష్ణు - మహేశ్వర - దుర్గ - కుమారస్వామి మొదలైన దేవతలతో కూడిన స్థలం భాస్కర క్షేత్రం అని చెప్పబడింది. అలంపురంలో ఈ దేవతలంతా ఉండడం వల్ల గోకర్ణ మహాత్మ్యంలో చెప్పిన పది భాస్కర క్షేత్రాల్లో అలంపురం కూడా చోటు చేసుకుంది.

ఆనందకందం :

దాదాపు వేయి సంవత్సరాలకు పూర్వం మాంధాన భైరవుడు పార్వతీ పరమేశ్వర సంవాదాత్మకంగా సంస్కృతంలో రచించిన "ఆనందకందం"లో శ్రీశైల విశిష్టత పేర్కొనబడింది. అందులో అలంపుర ప్రస్తావన కన్పిస్తుంది. తాంత్రికుడైన భైరవుడు ఈ గ్రంథంలో అలంపురంలో వెలసిన జోగులాంబను "యోగీశ్వరి" అని పేర్కొన్నాడు.1

రసరత్నాకరం :

క్రీ.శ. 1350 ప్రాంతంలో శ్రీశైల నివాసి అయిన నిత్యనాథ సిద్ధుడు రచించిన రసరత్నాకరంలో అలంపుర ప్రస్తావన కన్పిస్తుంది. ఇందులో కూడా అలంపురంలో వెలసిన జోగులాంబ "యోగీశ్వరి"గా పేర్కొనబడింది.

"యోగీశ్వరి విఖ్యాతా
దేవతాయాత్వలంపురే "2

---

1. అలంపుర క్షేత్రం, గడియారం రామకృష్ణశర్మ పుట 28
2. రసరత్నాకరః, 8 ఉపదేశం, 64 శ్లోకం

అలంపురంలోని లింగం స్పర్శలింగమని, అక్కడి దుర్గ కూడా అట్టిదే అని రసరత్నాకరంలో ఇలా చెప్పబడింది.

"శ్రీశైల పశ్చిమే ద్వారేనామ్నా బ్రహ్మేశ్వరేశ్వరః
తల్లింగం స్పర్శమిత్యాహుర్దుర్గా తత్రైవ తాదృశీ"।

"(అలంపురంలోని బ్రహ్మేశ్వరునికి నైఋతి దిక్కులోని చింత చెట్ల తోపులోగల కుండంలో ఒక చండిక ఉంది. ఒంటికాలిపై చింత చెట్టు కింద నిలబడి ఆ వృక్షం నుంచి ఆకులు కోసి ఒక వస్త్రంలో మూట కట్టి కుండంలో వేసి ఆ మూట బయటికి తీయగా అవి వేవళవుతాయి. వాటిని కాష్ఠాలతో పచనం చేసి కంఠం - తోక - తల వదిలి, ఒక భాగం దేవతలకు, రెండో భాగం అతిథికి (సమర్పించి), మూడో భాగం భక్షించాలి. క్షణకాలం మూర్ఛితుడై వెంటనే మేల్కొని సిద్ధుడవుతాడు. భూమిలోని నిధుల్ని తెలుసుకుంటాడు. జరామరణ భయం లేకుండా జీవిస్తాడు. దేవతలు కూడా అతన్ని బాధించలేరు.... .... అలంపుర మండలి యోగీశ్వరీ దేవత ముందు భాగంలోని గుహమధ్య భూమిని త్రవ్వవచ్చో కప్పల వంటి ఆకారంగల శిలలు కొన్ని కనిపిస్తాయి. వాటిని పిల్లి మలంతో గ్రహించి ఆ రెంటిని కలిపి తగరంలో కరిగించి అందులో వేసిన అది వెండి అవుతుంది." అని ఇత్యాది రసశాస్త్ర స్పర్శవేది విషయాదులు అలంపుర క్షేత్ర సంబంధితాలను రసరత్నాకరంలో నిత్యనాథసిద్ధుడు గ్రంథస్థం చేశాడు.

జోగుళాంబాష్టకమ్ :

"మహాయోగ పీఠస్థతే తుంగభద్రా

---

1. రసరత్నాకరః, 6 ఉపదేశం, [illegible] శ్లోకం

తటే సూక్ష్మకాశ్యా పదాపం వసంతీం
మహాయోగి బ్రహ్మేంద్ర వామాంక సంస్థాం
శిరశ్చంద్రబింబాం భజే జోగుళాంబాం"

అంటూ శంకరాచార్యుల వారు జోగుళాంబాష్టకాన్ని రచించగా శ్రీ దోమా వేంకటస్వామి గుప్త గారు దీన్ని తేటగీతి పద్యాల్లో ఆంధ్రీకరించారు.

సదా ప్రచార విచారః :

20వ శతాబ్దంలో అలంపుర క్షేత్ర ఆలయ జీర్ణోద్ధారణ చేసిన ప్రౌఢ సరస్వతి గంద్రకోట కుమారశాస్త్రి దీన్ని రచించారు. సంఘ సంస్కరణలను నిరాకరించడం ఇందలి ప్రధాన ఇతివృత్తం. ఇందులో శ్రీ జోగుళాంబా బాలబ్రహ్మేశ్వరుల కీర్తనలున్నాయి.

"శ్రీ జోగుళాంబా లింగస్తుంగభద్రా
ప్రత్యక్తీరేఽలాపురీ యం పరాయాత్
నైజాం రాజ్యే రాయచూరాయతేద్రాజ్
నిత్యం బ్రహ్మణైః ప్రపాయాదపాయాత్"

అనేది ఇందుకుదాహరణంగా చెప్పవచ్చు.

లలితా సహస్రనామ వ్యాఖ్య :

లలితా సహస్రనామాలకు వెలువడ్డ "సౌభాగ్యభాస్కరభాష్యమ్"

---

శ్రీశైల స్థలపురాణంలోని శ్రీశైల స్థల పురాణానుబంధం
రసరత్నాకరం కొన్ని సిద్ధయోగాలు,
షష్ఠ ప్రకరణం, పుటలు 221, 222
కర్త : పోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి

అనే వ్యాఖ్యలో లలితా సహస్రనామమందలి విశృంఖల అనే పదం ఇలా వ్యాఖ్యానించబడింది. "విశృంఖలాయై - ఇతి విగత శృంఖలా యస్యాః విధి నిషేధానామ విద్యావద్విషయత్వాత్. నగ్నేతివా - అలంపూరాది పీఠేష తాదృశ దేవీమూర్తి దర్శనాత్ - శృంఖలా స్యాత్ కటీవస్త్ర బంధేపి నిగళేపిచ ఇది విశ్వః

బాలబ్రహ్మేశ్వర సుప్రభాతం :

దీనికర్త సాహిత్య శిరోమణి బ్రహ్మశ్రీ కేశవ వంఠితుల నరసింహశాస్త్రి గారు. ఈ లఘుకృతిలో మొత్తం 29 శ్లోకాలున్నాయి. 3 అనుష్టుప్ శ్లోకాలు, 21 వసంత తిలకావృత్త శ్లోకాల్లోని 24 శ్లోకాల్లో సుప్రభాతం, చివరి 3 భుజంగ ప్రయాత శ్లోకాల్లో బాలబ్రహ్మేశ్వర స్తుతి, చివరి రెండు అనుష్టుప్పుల్లో మంగళాశాసనం ఉంది.•

---

• జోగుళాపాంగ పీయూషప్లావితానవ పంకజ
ఉత్తిష్ఠాలంపురనాథ! త్రైలోక్యం మంగళం కురు॥

శ్లో॥ ఖ్యాతామలంపుర వరాలయ శిల్పశోభాం
సంద్రష్టుమాగత ఇహాఖిల శిల్పి సంఘః
త్వద్వార దేశమధి తిష్ఠతి సేవనాయ
శ్రీ జోగుళాప్రియ! విభో! తవ సుప్రభాతమ్॥

శ్లో॥ వినాతుంగభద్రాం న తీర్థం న తీర్థం
వినాజోగుళాంబాం న దేవీం న దేవీం
వినాబాలసిద్ధం న సిద్ధో న సిద్ధో
వినాస్వర్ణలింగ న శంభుర్న శంభుః॥

శ్లో॥ మహాజ్యోతిర్మాయా యాలంపురీక్షేత్ర విరాజినే
జోగుళాశక్తియుక్తాయ బ్రహ్మేశాయాయ మంగళమ్॥

శ్రీశైల ఖండం :

ఇది శ్రీశైల స్థలపురాణాన్ని తెలిపే రచన. ఇది స్కాంద పురాణాంతర్గతమని పేర్కొనబడింది. ఈ అముద్రిత గ్రంథ తాళపత్ర ప్రతులు మద్రాసు, కాకినాడ ప్రాచ్య లిఖిత గ్రంథాలయాల్లో లభిస్తున్నాయి.1 ఇందులో శ్రీశైలానికి పశ్చిమద్వారమైన అలంపురం గూర్చి ప్రస్తావించబడింది. ఆసందర్భంలో అలంపుర క్షేత్ర ద్వారాన్ని వర్ణించడం జరిగింది.

"చతుర్భిర్గిరిభిర్యుక్తం చతుర్ద్వారేషు పార్వతి
జ్యోతిర్వృక్షైశ్చతుర్భిశ్చ లక్షితైర్ద్వాఃషు శోభితం
త్రిపురాంతక సిద్ధేశ బ్రహ్మా మహేశ్వరాహ్వయైః
ఏవంగుణ మహాదర్కమర్కకోటి ప్రభాధికం
శ్రీపర్వతమిమందేవి విద్ధిమే స్థావరంవపుః"2

శ్రీశైలానికి గల నాలుగు ద్వారాల్ని గూర్చి చెప్తూ ఆ ద్వారాల వద్ద నాలుగు గిరులున్నట్లు అచట జ్యోతిర్వృక్షాలున్నట్లు చెప్పబడ్డాయి ఆ నాలుగు ద్వారాల్లో బ్రహ్మేశ్వరధ ఒకటని అర్థం.

శ్రీశైల ఖండంలో అలంపుర జోగుళాంబ యోగినిగా పేర్కొ బడిందని క్రింది శ్లోకపాదం వల్ల తెలుస్తుంది.

---

1. శ్రీశైల స్థలపురాణం (ఆంధ్ర శ్రీశైలఖండం)
 కర్త : పోతుకుచ్చి సుబ్రహ్మణ్య శాస్త్రి
 శ్రీశైల దేవస్థాన ప్రచురణ - 1987

2. శ్రీశైల ఖండం - శివ అధ్యాయం

"యోగిన్యాశ్చ ప్రభావం చ
బ్రహ్మేశస్యాపి వైభవం"1

శ్రీశైల ఖండంలోనే అష్టాదశ శక్తిపీఠాల్ని గూర్చి వివరించే సందర్భంలో అలంపుర జోగుళాంబ సహితం ఒక శక్తి స్వరూపంగా చెప్పబడింది.

అలంపుర క్షేత్రం - తెలుగు సాహిత్యం

అలంపురక్షేత్రాన్ని గూర్చి ప్రత్యేకంగా వెలువడ్డ పద్యకావ్యాలు అలంపుర ప్రస్తావిత పద్యకావ్యాలు అలంపుర క్షేత్రాన్ని గూర్చి అర్వాచీనులు చేసిన తెలుగు వ్యాస రచనలు, అలంపుర దైవాలకు అంకితమీయబడ్డ తెలుగు రచనలు ఈ శీర్షికలో సమీక్షించబడ్డాయి.

అలంపురక్షేత్రాన్ని గూర్చి ప్రత్యేకంగా వెలువడ్డ తెలుగు పద్య కావ్యాలు ఇప్పటివరకు రెండే లభిస్తున్నాయి. అవి 1. సతీబాల బ్రహ్మేశ్వర పరిణయం, 2. బ్రహ్మేశ్వరపురాణం. ఈ అధ్యాయంలో ఈ రెండు కావ్యాలు పరిశీలించబడ్డాయి.

సతీబాల బ్రహ్మేశ్వర పరిణయం :

కవి పరిచయం : సతీబాల బ్రహ్మేశ్వర పరిణయ కర్త బొడ్డుచెర్ల చెన్నకృష్ణ కవి. ఇతనిది నందవధీరిక బ్రాహ్మణ వంశం, కుత్సవ గోత్రం. సుబ్బమ్మ, జ్వాలయామాత్యులు ఇతని తల్లితండ్రులు కాగా భ్రమరాంబా, రంగయామాత్యులు ఇతనిని పెంచినవారు. ఇతని దత్తుతల్లి అయిన భ్రమరాంబ బాల్యంలో చదువు చెప్పి భారతాది

---

1. శ్రీశైలఖండం - 64వ అధ్యాయం

గ్రంథాల అర్థం చెప్పి అష్టవన్న రాజయోగాన్ని బోధించినట్లు కవి కావ్యావతారికలో పేర్కొన్నాడు. ఈ కవికి రామాచార్యులు అనే వైష్ణవుడు రఘువంశ, మాఘాది గ్రంథాల్ని బోధించాడు. కాసులనాటి గురుమూర్తి శాస్త్రి గారు ఈ కవికి శివమంత్రాన్ని ఉపదేశించినట్లు అందులోని ఒక పద్యంవల్ల తెలుస్తుంది. సతీబాల బ్రహ్మేశ్వర పరిణయంలో కవి తనను గూర్చి పై (పద్యాల్లో) వివరాలు మాత్రం పేర్కొన్నాడు. కృతిని ప్రచురించిన వారు ఈ కవి కర్నూలు జిల్లా మార్కాపురం తాలూకాలో చేరిన ఒంది నాగులవర గ్రామ నివాసి అని అట్టపై (కవరు పేజీపై) ముద్రించారు. ఈ కవి 19వ శతాబ్దం ఉత్తరార్థానికి చెందినవాడు.

కృతి ముద్రణాది వివరాలు :

సతీబాల బ్రహ్మేశ్వర పరిణయం క్రీ.శ. 1862లో ముద్రింపబడింది. 118 సంవత్సరాల క్రితం ముద్రితమైన ఈ కృతిప్రతులు అందరికి అందుబాటులో లేవు నాటి ముద్రిత ప్రతిలో ముద్రణ వివరాలిలా ఉన్నాయి. "శ్రీమచ్చెన్నపట్టణమందు పెద్దినాయనిపేట పెరుమాళ్ మొదలి వీధి నెం- ౦౫ గృహంబుననే - వేంకట సుబ్బాశాస్త్రి వారి "సరస్వతి విలాస ముద్రాక్షరశాలయందు పదరు చెన్నకృష్ణ కవి చేతనున్న కోట వీరరాఘవయ్య చేతనున్ను అచ్చు వేయింపబడి ప్రకటింపబడియె - ౧౮౬౨" ఈ వివరాలవల్ల కవి గారే ఈ గ్రంథాన్ని ముద్రించినట్లు స్పష్టంగా తెలుస్తుంది. కాబట్టి కవికాలం కూడా తెలుసుకోవడానికి వీలు కలిగింది.

సతీబాల బ్రహ్మేశ్వర పరిణయ కావ్యేతివృత్తానికి మూలం :

అందలి ప్రధాన ఇతివృత్తం సతీదేవి - బాదబ్రాహ్మేశ్వరుల

పరిణయం. ఈ ఇతివృత్తానికి మూలం బమ్మెర పోతరాజకృతభాగవత చతుర్థ స్కంధం. ఈ విషయాన్ని కవి ఇలా పేర్కొన్నాడు. పోతన కవీంద్రుడు శ్రీమద్భాగవతంబను మహాపురాణంబున జతుర్థస్కంధంబు నందు దక్షుండు తన కూతురగు సతియను కన్యకను జన్మమరణాధి నివర్తకుండగు నభవునకుస్పెండ్లి సేసెనని సంక్షేమ రూపంబున నుద హరించుటంజేసి యా వృత్తాంతంబు ప్రపంచ క్రమంబువం జరిగి యుండునని నామనంబున నూహించి యయ్యభవుని బాలబ్రహ్మేశ్వ రునిగా భావించి లోకంబునందార్య జనంబులు సంతసింప నీ క్రమంబున బహుశంబుగ నీ ప్రబంధంబు భవత్కటాక్షంబున మదీయ స్వాంతంబునం దోచినయంత రచించితి."

సతీబాల బ్రహ్మేశ్వరుల పరిణయం అలంపురంలో జరిగినట్లు చెప్పడం ఇందలి విశేషం. ఈ సందర్భంగా కవి అక్కడక్కడ అలంపుర స్థలపురాణాన్ని కథలోచొప్పించాడు. కాబట్టి ఈ కావ్యానికి భాగవతంలోని చతుర్థస్కందమందలి సతీదేవి - ఈశ్వరుల సంక్షిప్త గాథ మరియు అలంపుర క్షేత్ర స్థలపురాణం మూలమని భావించ వచ్చు. కావ్యంలో కవి స్వీయ కవితా వర్ణనలు కూడా ఉన్నాయి.

**కావ్యకథ :**

ఈ కృతిని కవి ఆశ్వాసాంత గద్యాదుల్లో మహాప్రబంధంగా పేర్కొన్నాడు. ఇది మూడాశ్వాసాల గ్రంథం. ఆశ్వాస క్రమంగా కావ్యకథ ఇలా ఉంటుంది.

ప్రథమాశ్వాస కథ : దక్షుడు తన కూతురైన సతీదేవిని ఈశ్వరుని కిచ్చి వివాహం చేసిన కథను తెలుపమని నైమిశారణ్యంలోని మునులు సూతుని ప్రార్థిస్తారు. అప్పుడు సూతుడు మునులకు సతీబాలబ్రహ్మేశ్వ రుల పరిణయం ఇలా చెప్తాడు.

దక్ష ప్రజాపతి స్వాయంభువ మనువు కూతురైన ప్రసూతి యందు 16 మంది పుత్రికల్ని కని వారిలో 13 మందిని ధర్మునికి, ఒకరిని అగ్నిహోత్రునికి, మరొకరిని పితృదేవతలకు ఇచ్చి పెళ్ళి చేస్తాడు. చివరి కూతురైన సతీదేవికి శివుడు స్వప్నంలో సాక్షాత్కరించి ఆధ్యాత్మ, వేదాంత విషయాల్ని బోధించి విశ్వరూపం చూపుతాడు. సదాశివుని రూపాన్ని స్వప్నంలో చూపిన సతీదేవికి శివునిపై వలపు కలుగుతుంది.

ద్వితీయాశ్వాస కథ :

మరునాడు సతీదేవి తన స్వప్న వృత్తాంతాన్ని చెలులకు చెప్పి విరహంతో మూర్ఛపోతుంది. అపుడు కీరవాణి అనే చెలికత్తె ఇలా చెప్తుంది. "కామరూప ధరత్వంబు, వశః సంచారంబు మహాత్ములకు దక్క నితరులకు గావరాకుండుట, ఏ దేవతలకైన గమ్యంగామ శక్తి" మొదలైన విద్యలు మహా తపోధనుడైన నా తండ్రి అనుగ్రహంవల్ల నాకు తెలుసు కాబట్టి నేను సదాశివుని కాడ తెలుసుకొని సతీదేవి వృత్తాంతం అతనికి తెలియచేస్తానని చెప్తుంది. ఈ మాటలు విన్న చెలికత్తెలు కీరవాణికి ఆ విద్యలెలా తెలుసని అడుగుతారు. ఆమె వారికి ఇలా చెప్తుంది – నా తండ్రి అయిన సుచంద్రుడు నారదున్ని గూర్చి తపస్సు చేయగా నారదుడు సంతోషించి సుచంద్రా నీకు ప్రేమావతి వల్ల కీరవాణి అనే కుమార్తె కలుగుతుంది. ఆమె సతీ పరమేశ్వర వివాహార్థమై రాయబారం జరుపుతుంది. అందుకవసరమైన విద్యలు నీకు ఉపదేశిస్తాను. ఆ విద్యలు నీద్వారా నీ కూతురు పొందగలదు. అని చెప్పి నారదుడు ఆ విద్యలు బోధించగా నా తండ్రి నాకావిద్యలు నేర్పించాడని" కీరవాణి చెప్తుంది. తర్వాత కీరవాణి శివుని వద్దకు

రాయబారం కోసం గగనమార్గాన వెళ్తుంది. చెలికత్తెలు సతీదేవి శిశిరోపచారాలు చేస్తారు. దక్షుడ శివుని ప్రార్థించి సతీదేవి మూర్ఛను తొలగొడ్తాడు. కీరవాణి రాయబారం ముగించి సతీదేవి వద్దకు తిరిగి వస్తుంది. తన రాయబార విశేషాల్ని వివరిస్తుంది. మార్గంలో నారదు డెదురై తన పూర్వజన్మ వృత్తాంతాన్ని తెలియజేయడం, తాను తుంగభద్రా నదిని చూసి ధర్మవిదుడనే మహర్షివల్ల తుంగభద్ర నదిలోని తీర్థాల్ని తెలుసుకోవడం, తాను అలంపురాన్ని దర్శించి అక్కడి బాలబ్రహ్మేశ్వరుని ఆలయానికి వెళ్ళి తాను వచ్చిన వృత్తాంతాన్ని బాలబ్రహ్మేశ్వరునికి విన్నవించడం. మొదలైన వివరాలన్నీ కీరవాణి సతీదేవికి చెప్తుంది

తృతీయాశ్వాస కథ :

దక్షుడు అలంపురంలోని బాలబ్రహ్మేశ్వరుని వద్దకు శుభలేఖతో బ్రాహ్మణులను పంపుతాడు. సుమిత్ర, సుదేవుడనే బ్రాహ్మణులు అలంపురం నుండి దక్షుని దగ్గరకు వెళ్ళి అలంపురంలో జరిగే శుభ లక్షణాలను దక్షునికి విన్నవిస్తారు. ఆ తర్వాత వివాహ సంరంభం ప్రారంభమౌతుంది. సతీదేవి బాలబ్రహ్మేశ్వరులకు పరిణయం జరుగుతుంది.

సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయ కృతిలో అలంపుర క్షేత్ర ప్రశంస :

దక్షుని కూతురైన సతీదేవి ఈశ్వరుని పెండ్లాడ్డం పురాణ ప్రసిద్ధమైన కథ కాగా ఈ గ్రంథంలో ఈశ్వరుని అలంపురంలోని బాలబ్రహ్మేశ్వరునిగా చెప్తూ సతీ బాలబ్రహ్మేశ్వరుల పరిణయం అలంపురంలోనే జరిగినట్లు చెప్పటం విశేషం. ఈకృతి మూడు ఆశ్వాసాలుగా

రచించబడింది. ద్వితీయాశ్వాసంలో, తృతీయాశ్వాసంలో అలంపుర వర్ణనాదులు ప్రస్తావించబడ్డాయి. ఆ సందర్భంలో 'అలంపుర స్థల పురాణం కూడా కొంతవరకు ఆధారమైనట్లు కృతిలోని ఆయా వాక్యాలు నిర్ధారిస్తున్నాయి.

ద్వితీయాశ్వాసంలో ధర్మవిదుడనే మహాపురుషుడు తుంగభద్రా నదిని గూర్చి కీరనాదికి చెప్పాడు. ధర్మవిదుడు చెప్పిన తుంగభద్రా నదీ వృత్తాంతం నదీవర్ణనలో కూడి ఉంది. అలంపురానికి పశ్చిమాన బహుయోజనాల దూరంలో సహ్య పర్వతముంది. ఆ పర్వతంలో అనేక నదులు జన్మించాయి. అందులో తుంగానది, భద్రానది అనే రెండు నదుల జన్మించి, ప్రత్యేకంగా ప్రవహించి పిదప రెండు నదులు ఏకమై "తుంగభద్రానది" అనే పేరుతో వ్యవహరించబడ్డాయి. తుంగ భద్రానది అలంపురానికి పూర్వంగా వచ్చి బాలబ్రహ్మేశ్వరాలయ పూర్వద్వార ప్రాకారాన్ని ఒరుసుకుంటూ ఉత్తరవాహినియై కొంత దూరం ప్రవహించి అక్కడ పశ్చిమదిక్కునుండి వచ్చిన కృష్ణానదితో కలుస్తుంది, బాలబ్రహ్మేశ్వరాలయానికి దక్షిణదిక్కున కొంతదూరంలో "అంతర్గంగా తీర్థం" అనే పుష్కరిణి ఉంది. ఆ తీర్థానికి పశ్చిమతటాన అంతర్గంగేశ్వరుడు ఉండడంవల్ల ఆ ఘట్టాన్ని అంతర్గంగేశ్వరఘట్టం అంటారు. ఆ తీర్థం ఆగ్నేయకోణంలో ప్రవహించి దగ్గర్లో ఉన్న తుంగభద్రా నదిలో కలుస్తుంది. ఈ క్రమంలో బాలబ్రహ్మేశ్వ రాలయం నుండి ఉత్తరంగా కొంతదూరంలో ఉన్న కలకల తీర్థం వరకు అరవైనాలుగు తీర్థాలున్నాయి. ఈ అరవైనాలుగు తీర్థాలు తుంగభద్రా నదికి అంతర్భూతంగా ఉంటాయి. తుంగభద్రా నదిలో

అంతర్భూతంగా ఉండే అరవైనాలుగు తీర్థాల పేర్లు కూడ ఈ సందర్భంలో పేర్కొబడ్డాయి. అవి

1 అంతర్గంగా తీర్థం
2 పాపవినాశన తీర్థం
3 ఛాయా మల్లికార్జున తీర్థం
4 ప్రథమ బ్రహ్మ తీర్థం
5 వేదవతీ తీర్థం
6 మోక్షేశ్వర తీర్థం
7 స్వర్గద్వార తీర్థం
8 బ్రహ్మతీర్థం
9 గడికాసిద్ధేశ్వర తీర్థం
10 భుజంగేశ్వర తీర్థం
11 రుద్రపాద తీర్థం
12 బ్రహ్మనారాయణ తీర్థం
13 జనార్దన తీర్థం
14 నారదేశ్వర "
15 మలక్షయేశ్వర "
16 దక్షిణేశ్వర "
17 రామేశ్వర "
18 లక్ష్మణేశ్వర "
19 వారుణేశ్వర "
20 ప్రయాగమాధవ "
21 కర్ణేశ్వర "
22 సప్తకోటీశ్వర "

| | | |
|---|---|---|
| 23 | సిద్ధేశ్వర తీర్థం | |
| 24 | ఇంద్రేశ్వర | ,, |
| 25 | కుక్కుటేశ్వర | ,, |
| 26 | రాజరాజేశ్వర | ,, |
| 27 | వాగీశ్వర | ,, |
| 28 | నాగేశ్వర | ,, |
| 29 | భోగేశ్వర | ,, |
| 30 | నాదావతీసంగమ | ,, |
| 31 | సోమేశ్వర | ,, |
| 32 | నవబ్రహ్మేశ్వర | ,, |
| 33 | పంచరామేశ్వర | ,, |
| 34 | సోమసిద్ధేశ్వర | ,, |
| 35 | దివద్రోణి | ,, |
| 36 | అగ్నేశ్వర | ,, |
| 37 | శుక్లేశ్వర | ,, |
| 38 | త్రిజటేశ్వర | ,, |
| 39 | జలలింగేశ్వర | ,, |
| 40 | కపాలేశ్వర | ,, |
| 41 | చండికేశ్వర | ,, |
| 42 | సాక్షేశ్వర | ,, |
| 43 | ఆది దుర్గేశ్వర | ,, |
| 44 | భగవతీశ్వర | ,, |
| 45 | మయూరేశ్వర | ,, |
| 46 | మాధవేశ్వర | ,, |

47 మణి కర్ణికేశ్వర పుష్కరిణీ తీర్థం
48 ఆది సిద్ధేశ్వర ”
49 దివ్య సిద్ధేశ్వర ”
50 త్రిపురాంతకేశ్వర ”
51 విశ్వేశ్వర ”
52 కేదారేశ్వర ”
53 కపిలేశ్వర ”
54 సూర్య ”
55 నక్షత్ర ”
56 మల్లినాథ ”
57 అగస్త్యేశ్వర ”
58 దుర్వాస ”
59 ఘటికాసిద్ధి ”
60 బాదేశ్వర ”
61 కామేశ్వర ”
62 ఋణ మోక్షేశ్వర ”
63 భైరవ ”
64 కలశలేశ్వర ”

ఆయా తీర్థాలపేర ఆయా లింగాలు పైన పేర్కొబడ్డ పేర్లతో పిలువబడు రున్నాయి. పై తీర్థాల్లో పద్దెనిమిది తీర్థాలు ముఖ్యమైనవని ఈ కృతి తెలియజేస్తుంది. అష్టదశ తీర్థాలు వాటి ఉనికి సతీ బాలబ్రహ్మేశ్వర పరిణయం ద్వితీయాశ్వాసం (౪౩ పుట)లో తెలియజేయబడింది

1 అంతర్గంగా తీర్థం

| | | |
|---|---|---|
| 2 | పాపనాశన తీర్థం | ఇది అంతర్గంగా తీర్థానికి పూర్వభాగాన ఉంది. |
| 3 | ప్రథమబ్రహ్మ తీర్థం | పాపనాశన తీర్థానికి సమీపాన ఉంది. |
| 4 | ఛాయా మల్లికార్జున తీర్థం | ప్రథమబ్రహ్మ తీర్థం ఉప కంఠాన ఉంటుంది. |
| 5 | వేదవతీ సంగమ తీర్థం | ఛాయామల్లికార్జున తీర్థం ఉత్తరభాగాన ఉంటుంది. |
| 6 | గడికసిద్దేశ్వర తీర్థం | వేదవతీ తీర్థానికి ఉత్తర భాగాన దశధనుః ప్రమాణ దూరాన వుంటుంది. |
| 7 | మోక్షేశ్వర తీర్థం | గడికా సిద్దేశ్వర తీర్థం ఉత్తర భాగాన పంచధనుః ప్రమాణ దూరాన వుంటుంది. |
| 8 | భుజంగేశ్వర తీర్థం | మోక్షేశ్వర తీర్థానికి ఉత్తర భాగాన వుంటుంది. |
| 9 | బ్రహ్మనారాయణ తీర్థం | భుజంగేశ్వర తీర్థానికి ఉత్తర భాగాన వుంటుంది. |
| 10 | మణికర్ణికా తీర్థ పుష్కరిణి | బ్రహ్మనారాయణ తీర్థానికి పశ్చిమ భాగాన వుంటుంది. |
| 11 | ప్రయాగమాధవ తీర్థం | మణికర్ణికా తీర్థ పుష్కరిణికి |

| | | |
|---|---|---|
| | | ఉత్తరభాగాన వుంటుంది. |
| 12 | దేవద్రోణి తీర్థం | ప్రయాగ మాధవ తీర్థానికి ఉత్తరభాగాన ఉంటుంది |
| 13 | అగ్నీశ్వర తీర్థం | దేవద్రోణి తీర్థానికి ఉత్తర భాగాన వుంటుంది. |
| 14 | శుక్లేశ్వర తీర్థం | అగ్నీశ్వర తీర్థానికి ఉత్తర భాగాన దశధనుః ప్రమాణ దూరాన వుంటుంది. |
| 15 | నాగేశ్వర తీర్థం | శుక్లేశ్వర తీర్థానికి ఉత్తర భాగాన వుంది. |
| 16 | సోమసిద్ధేశ్వర తీర్థం | నాగేశ్వర తీర్థానికి ఉత్తర వుంది. |
| 17 | పాదావతీసంగమతీర్థం | సోమసిద్ధేశ్వర తీర్థానికి ఉత్తర భాగాన వుంటుంది. |
| 18 | కాంతేశ్వర తీర్థం | పాదావతీ సంగమ తీర్థానికి ఈశాన్య భాగాన వుంటుంది. |

ఈ అష్టాదశ తీర్థాల మహాత్మ్యాలు వివరంగా మనకు లభిస్తున్నాయి. ప్రదోషకాలాన దేవ గంధర్వాదులు ప్రతిదినం ఈ తీర్థాల్లో స్నానం ఆచరించి బాలబ్రహ్మేశ్వరుని సేవిస్తారు. భూలోకవాసులు ఈ తీర్థాల్లో ఒక్కొక్కటి ఒకదినం కానీ అన్నింటినీ ఒక దినంలో కానీ స్నానం చేసి బాలబ్రహ్మేశ్వరుని సేవిస్తే దోషరహితులై అహవర

సౌఖ్యాల్ని పొందుతారు అట్టివారు కాశీ క్షేత్రంలో ఒక సంవత్సరం విశ్వేశ్వరుని సేవించిన ఫలం పొందుతారు.

పై తీర్థాల్లో ఏడింటిని వార తీర్థాలని అంటారు. అవి....

1 పాపనాశన తీర్థం — ఆదివారం
2 కంకలేశ్వర తీర్థం — సోమవారం
3 సోమసిద్ధేశ్వర తీర్థం — మంగళవారం
4 అగ్నేశ్వర తీర్థం — బుధవారం
5 భుజంగేశ్వర తీర్థం — గురువారం
6 బ్రహ్మనారాయణతీర్థం— శుక్రవారం
7 శుక్లేశ్వర తీర్థం — శనివారం

పై సప్తవార తీర్థాల్లో ఆయా తీర్థాల్లో వాటికి సంబంధించిన వారాల్లో స్నానమాచరించి బాలబ్రహ్మేశ్వరుని పూజించిన వారు అఖిల సౌఖ్యాలనుభవించి చివర్లో శివసాయుజ్యాన్ని పొందుతారు.

అలంపురానికి ఉత్తరభాగాన ప్రవహించే నాదావతీనది, దక్షిణ భాగాన ప్రవహించే వేదావతి నది తుంగభద్రా నదిలో కలుస్తాయి. అవి కలిసే స్థలాల్ని నాదావతీ సంగమ తీర్థం అనీ, వేదావతీ సంగమ తీర్థం అని అంటారు.

పాపనాశనేశ్వర తీర్థ పట్టాన ఉండే నృసింహస్వామి వారిని దర్శించి ఆ తరువాత గురిగింజ మాధవస్వామి వారిని ఆరాధించే వారు పాపాల్ని ఎడబాసినవారై శివసాయుజ్యాన్ని పొందుతారు.

అంతర్గంగా తీర్థం, మణికర్ణికా తీర్థం ప్రత్యేకంగా పుష్కరిణులై ప్రవహించి తుంగభద్రా నదిలో కలుస్తాయి. తక్కిన అరవై రెండు

తీర్థాలు కూడ నదీ ప్రవాహంలో అంతర్భూతంగా ఉంటాయి.
ఇతి బాలబ్రహ్మేశ్వర పరిచయం : ద్వితీయాశ్వాసం

"బ్రహ్మేశోయత్ర విశ్వేశశ్శ్రీ కాశీ హేమాలాపురీ
సాగంగా తుంగభద్రేయం సత్యమేతన్న సంశయః"

అని స్థలపురాణ సూక్తి ఈ కృతి శ్లోకాన్ని ఉదహరించి ఇలా పేర్కొంది. "ఇట్లు స్థల పురాణంబులందు జెప్పంబడియున్నది. గావున హేమలాపురి యనందగు నీ యలంపురంబు దక్షిణకాశీ నబ్బడంబై తేజరిల్లు. ఈ నదీ స్థలమహాత్మ్యంబులు వర్ణింప బ్రహ్మాదులకైన నగోచరంబు" ఈ వాక్యంవల్ల ఈ కృతికర్త అలంపుర క్షేత్ర స్థల మహాత్మ్యాన్ని గూర్చి తెలిపేటి ఆ స్థలపురాణాన్ని అక్కడక్కడ అను సరించి రచన సాగించాడని స్పష్టమవుతుంది.

అక్కడి తుంగభద్రా నదిని గూర్చి "తనయందలి పుణ్యంబు లగు తీర్థంబులెల్లనెల్ల జగత్ప్రసిద్ధంబై స్మరించు మాత్రమున సకల జంతు పాప నిర్మూలనంబు సేయుచు నిష్టార్థంబు లొసగుచు నుత్తర వాహినియై వెలుంగు నమ్మహానది" అని ఈ కృతి పేర్కొంది.

కం. తుంగభద్రాస్నానాత్మక రంగద్వైభవాత్యత్తకళ
శ్రీకరమగు నీ మహిమను
ప్రాకటముగ నెంచు నద్భుతపుతతు తరమే
లోకములన్నెల్ల నరసిన
లోకనముల బ్రోచు నమ్మహాంత దక్షీ 1

---

ద్వితీయాశ్వాసం పుట [illegible]

కం. దేశముల బుట్టి దుఃఖ
క్లేశంబుల నొందకెపుడు గీతల కావ్య
వేశంబగు నీ తలమున
నాశన్వృక్షమయి పుట్టుటది భద్రమగున్ 2

కం. కుందేలులు గెంతు నీ
బిందువులందొకటి జలధి పృథుపాతములన్
బ్రమందించదే సహృదయా
నందంబగు నీ చరిత్ర మంచిదియె పొగడన్ 3

కం. తొమకొని భక్ష్యాదుల రుచి
గమనాల్కరసజ్ఞయగునె కళ్యాణభవ
ద్గుణమృదు చరితామృత రుచి
గమనాల్కరసజ్ఞయవగ గదునావ్యాసిలన్ 4

కం. వ్రతముల తపము లొనర్చుచు
తతతంబు గృశించుటల పద్మాక్షిపథున్
మతిదలచ విహారాలంకుల
గతులెరుగమెంగ నెంతా గరతలామలకముగన్ 5

కం. అలపూర్వపాపముల వరు
లతయుగ నీడుదాయాదవ్రతయ్యా వదలన్
తొలగించి తత్తము తీడుతన్
నలియించెను నీదు తులగల ద్రావ్య తగన్ 6

కం. ఓరమైన నీ కటాక్ష
స్ఫురణము బడయుంగ వరిది సురమౌనులకున్
పరమముగ బడయనిద్దర
నరయగ నేవెంత దానవాదున్ జనసీ 7

కం. నిను బ్రాతః కాలంబున
వినయంబున దలచు జనువా విభవోజ్వలులై
ఘనసాయుజ్యము నొందుదు
రని బుధులెవ్వుడు గణింతురది నిక్కముగున్ 8

పై కంద పద్యాష్టకం 'తుంగభద్రా నది మహిమాధిక్యాన్ని వెల్లడించేదిగా ఉంది. పూర్వపాపాలు గల జనులు తుంగభద్రానదిని చేరగా వారి ఆపదలు తొలగి శుభం కలగడంవల్ల దానికి "తుంగభద్ర" అనే పేరు కలిగినట్లు పై ఆరో పద్యంలో కవి గారు పేర్కొన్నారు.

అలంపుర పట్టణ వర్ణనం :

కీరవాణి దర్శించిన అలంపురాన్ని కవి ద్వితీయాశ్వాసంలో ప్రబంధోచితంగా వర్ణించాడు. "ధవళ విశాలసాలంబులు, అగాధ ఖేయంబులు, విరాజమానంబులగు మద్యానవనంబులు, నేత్రానందం బొనర్చు సరోవరంబులు, మహోన్నత సౌధంబులు, ఉజ్వలములగు గోపురములు" మొదలైన వానిని ప్రబంధ ధోరణిలో రమణీయంగా వర్ణించాడు.

ఆనాటి అలంపుర పట్టణం నిరంతర మహావాద్య ఘోషలతోను, వ్యవహారాలు చేసే శ్రీమంతులగు రాజులతోను, ఆస్థానమంటపాలతోను, దివ్య వస్త్రాభరణాలతోను, ధనధాన్య పదార్థ సమృద్ధితోను, నవరత్న దేదీవ్యమానంగా ఉండేదని కవి పేర్కొన్నాడు.

కీరవాణి ప్రవేశించిన బాలబ్రహ్మేశ్వర ఆలయాన్ని కవి

వర్ణించిన దాన్నిబట్టి ఆనాడు ఆలయం జనంతో కిటకిటలాడుతూండేదో తెలుస్తుంది.

సీ. శంకర విజయ భాస్కత్కథావిరుదాళి
చదువుమాగధభట్ట సంతతి గని
వేదాంతవేత్తలై వెలయు మార్కండేయ
భృగ్వత్రిముఖముని బృందము గని
దర్శనాపేక్షులై ద్వారమందతి భక్తి
గాచియుండెడు దేవగణముల గని
బలవంతులై బరాబరులు సేయుచునుండు
నందీశ ముఖగణనాథుల గని
వజ్రపంజరములనుండి వదలకెపుడు
శివ శివ యటంచు బలికెడు చిల్కల గని
సంశయము మాని యిదియె సచ్చరితుడైన
యమ్మహాదేవు మందిరంబనుచు నలరి.... ....

వ : దీపమాలికా రాజితంబులును, మహాభట నికర పాలితంబులును, సుందరీ సందోహ వీణాగాన వినోదంబులునైన యొప్పు చతుర్దశ కక్ష్యాంతరంబులు కడిచి ముందట సామ్రాజ్య గరుగంధ ధూపపరిమళాహ్లాదంబును పారిజాత కుసుమమాలికా తోరణ నిబద్ధంబును, చిత్ర రత్న ప్రతిమావళీ శోభితంబును, కర్పూర దీప కళికా విరాజమానంబునునగు రమ్యాంతర్గృహంబున" (ద్వితీయాశ్వాసం-పుటలు-59-60)

అలంపురంలోని జోగుళాంబను గూర్చి కవి ఇలా తెలియచేశాడు

"సదాశివుడు లోకంలో భక్తజనాలకు ఇష్టార్థాలిచ్చి రక్షించేందుకు ఎక్కడెక్కడ ప్రసిద్ధంగా వెలసిఉంటాడో అక్కడక్కడ మహాప్రకృతి

అయిన దాక్షాయణీ సాధురూపంలో పరమేశ్వరుని సేవిస్తూ ప్రత్యేకకగా ఘోరరూపాన వెలసి జనులు ఇచ్చే (మద్యమాంసాది) ఆహార పదార్థాల్ని స్వీకరిస్తుంటుంది. లంకా పట్టణంలో శాంకరిదేవి అనీ, కాంచీ పట్టణాన కామాక్షి అనీ, ప్రద్యుమ్నమందు సింహళాదేవి అనీ. క్రౌంచ పట్టణాన చాముండిక అనీ, అలంపురాన జోగుళాంబ అనీ, శ్రీశైలాన భ్రమరాంబ అనీ, కొల్లాపురాన మహాలక్ష్మి అనీ, మాహురిలో రేణుక అనీ, ఉజ్జయినిలో మహాకాళి అనీ, పీఠాపురాన పురుహూతిక అనీ, ఓఢ్యాణాన గిరిజ అనీ, మాణిక్య నగరాన చక్రకోటిక అనీ, గయ క్షేత్రాన కామరూపిణి అనీ, జ్వాలాపట్టణాన వైష్ణవి అనీ, ప్రయాగలో ప్రదమాదేవి అనీ గయలో మాంగల్యగౌరి అనీ, వారణాసి అనే కాశీలో విశాలాక్షి అనీ, కాశ్మీరంలో సరస్వతి అనీ అష్టాదశ పీఠాల్లో అష్టాదశరూపనామాలు వహించి లోకంలో జనులు అర్పించే బలులు అంగీకరిస్తూ వారికి ఇష్టార్థాలు కలుగజేస్తుంది మహాప్రకృతి. ఆమెయే అలంపురిలో జోగుళాంబగా ప్రసిద్ధి వహించింది.

కవిగారు పైన తెలిపిన భావాలకు మూలం "లంకాయాం శాంకరిదేవి" అనే శ్లోకం అని తెలుస్తుంది.

ఈ విధంగా సతీబాలబ్రహ్మేశ్వర పరిణయంలో సందర్భోచితంగా తుంగభద్రా నదీ, అంతర్గంగాది తీర్థాలు మొదలైన వాటిని వర్ణిస్తూ దాక్షాయణీ సదాశివుల పరిణయం అలంపురంలోనే చేశాడు కవి. అలంపురంలోని తీర్థాదుల్ని గూర్చిన వివరాదులు చెప్పే తొలి తెలుగు పద్యకావ్యం సతీబాలబ్రహ్మేశ్వరపరిణయం అని చెప్పవచ్చు

తెలుగు సాహిత్యంలో శైవకవులకొక ప్రత్యేక స్థానముంది. శైవకవుల్లో ప్రసిద్ధుడు నన్నెచోడ కవిరాజు. ఇతడు కుమారసంభవ

మనే ప్రబంధ కావ్యాన్ని వ్రాశాడు. సతీబాలబ్రహ్మేశ్వర పరిణయం లోను, కుమార సంభవంలోను దక్షునిగూర్చి ఒకటిగా ఉన్నా అతని కుమార్తెల సంఖ్య విషయంలో భేదాలు కన్పిస్తున్నాయి.

సతీబాలబ్రహ్మేశ్వర పరిణయంలో దక్షునికి పదహారుమంది కుమార్తెలని, వారిలో పదమూడు మందిని ధర్మునికి, ఒకరిని అగ్నికి, మరొకరిని పితృదేవతలకు ఇచ్చాడు. చివరి కూతురైన సతీదేవిని శివునకిచ్చి అలంపుర క్షేత్రంలో వివాహం చేసినట్లు చెప్పబడింది.

కుమారసంభవంలో దక్షప్రజాపతికి యాభై ఒక్క కూతుళ్ళని చెప్పబడింది.

దక్షుడు దక్షక్రియా దక్షత జగముల
ప్రకటింప దలచి యేబంద్ర సుతల
బడసె వారలలోన బదమువ్వురు విదల
గారవంబున నిచ్చె గశ్యపునకు
జీవితేశ్వరునకు జీవితైశ్వరుల
నాబదుంద్రుమ బరిణయంపేసె
నెలమితో మతియిర్వదేడ్గుర సుదతుల
సురచిరంబుగ సుధాసూతికిచ్చి
వరుసనిచ్చె దగిన వరులకు గూతుల
నిచ్చి సతియుదాను నిచ్చమెచ్చి
తన్నుగన్న యా విధాతకందెను దాన
శేషగాంచె నఖిల సృష్టిలోన" ప్రథమాశ్వాసం 74వ శ్లో

కుమార సంభవంలో సతీదేవిని పెద్దకుమార్తె అని చెప్పబడగా, సతీబాలబ్రహ్మేశ్వర పరిణయంలో చిన్న కుమార్తె అని చెప్పబడింది.

కథల్లో ఎలాంటి మార్పులేకపోయినప్పటికీ కూతుళ్ళ సంఖ్య విషయం లోనే భేదాలు కన్పిస్తున్నాయి.

## బ్రహ్మేశ్వర పురాణం

కవిని గూర్చి : బ్రహ్మేశ్వర పురాణాన్ని వేంకటస్వామిగుప్త రచించారు. ఇతడు ఆర్యవైశ్యకులసంభవుడు దోమా వంశజుడు. గోవిందయ్య-కోటమ్మ అనే దంపతులకు ప్రథమపుత్రుడు. కవిగారు కర్నూలు పట్టణనివాసి ఈ వివరాలన్నీ బ్రహ్మేశ్వరపురాణం ఆశ్వాసాంత గద్యల్లో కవి తెలియజేశాడు. కవి ఈ శతాబ్దం పూర్వార్థం వాడు. తిరుపతి వేంకటకవులు, ఇంద్రకంటి సుబ్రహ్మణ్యశాస్త్రిలు అనుముల విశ్వనాథశాస్త్రిలు కవిగారి గురువర్యులు. వీరిని కవిగారు బ్రహ్మేశ్వరపురాణంలో గురుస్తుతిగా కీర్తించారు. ఇతడు తన ఈ కృతిని జననీ జనకులకు అంకితం చేశాడు. షష్ఠ్యంత పద్యాల్లో "అంగిరసగోత్రయుతులకు" అనడంవల్ల కవిగారిది అంగిరస గోత్రమని తెలుస్తూంది.

భవరోగాలకు ఔషధం, శుభప్రాప్తికి మార్గం, వైభవసాధనం పాపదూరం అయిన శాంభవ సంబంధమగు బ్రహ్మేశ్వరపురాణాన్ని కవిగారు వ్రాయాలనుకున్నారు. "మల్లికేశ్వరకుభృద్రాట్పశ్చిమ ద్వారమౌ పటుపుణ్యంబు నలంపురం బొగడు భావంబూని"[1] "పురాభవ దుర్వారతరాఘవారణముగా బ్రహ్మేశ్వరాఖ్యానం"[2] తాను రచిస్తున్నట్లు కవిగారే కావ్యపీఠిక పద్యాల్లో పేర్కొన్నారు.

---

1. బ్రహ్మేశ్వర పురాణం 1-17
2. బ్రహ్మేశ్వర పురాణం 1-18

కృ తి నా మాం త రా లు :

బ్రహ్మేశ్వర పురాణం, శ్రీశైల పశ్చిమద్వార మహత్యం, శ్రీమదలంపురి స్థలపురాణం, శ్రీమదలంపురి మహాత్మ్యం, బ్రహ్మేశ్వ రాఖ్యానం అనేవి ఈ కృతికిగల నామాంతరాలు. ఈపేర్లు ఈ కృతిలో అక్కడక్కడా కవిగారే ఉపయోగించారు. ఈకృతి కేవలం అలంపుర క్షేత్ర మహాత్మ్యాది వర్ణనాత్మకమైంది. అలంపుర క్షేత్రాన్ని గూర్చిన ఇది పద్యకృతి లభించినంతవరకు ఇదొక్కటే.

కృతికి మూలం :-

వేంకటస్వామి గుప్త రచించిన బ్రహ్మేశ్వర పురాణానికి మూలం సంస్కృతభాషలో పన్నెండు అధ్యాయాలుగల స్థలపురాణ గ్రంథం. ఈ కవిగారికి సంస్కృతమూలం వ్రాత ప్రతి లభించింది. దానిని అనుసరించి సందర్భోచితంగా మూలాన్ని పెంచుతూ, కుదిస్తూ చేసిన అనువాదకృతి బ్రహ్మేశ్వర పురాణం. గుప్తగారు ఆంధ్రీకరణకు పూనుకునేనాటికి సంస్కృత మూలం అముద్రితంగా వ్రాతపతుల్లో లభిస్తు ఉండేది. తదనంతరకాలాన సంస్కృతమూలం ముద్రింప బడింది. 1

కృతి వృత్తం :-

అలంపుర క్షేత్రాన్ని గూర్చి శివుడు పార్వతికి చెప్పిన అంశా న్నే నైమిశారణ్యంలో సూతుడు మహర్షులకు వినిపిస్తాడు. ఈ కావ్యం లోని అలంపుర క్షేత్ర తీర్థ మహాత్మ్యాది కథల్ని మొదటి వక్తశ్రోతలు

---

1 సతీచాలబ్రహ్మేశ్వర పరిణయం దాక్షాయణీ పరమేశ్వరుల వివాహం ఇతివృత్తంగా కలది. అందులో అలంపురం ప్రస్తావితం.

శివుడు - పార్వతి. తర్వాతివారు సూతుడు - మహర్షులు.

బ్రహ్మేశ్వర పురాణం - అలంపురక్షేత్ర తీర్థ ప్రశంశ :

తుంగభద్రానది :-

ఈ నదీ తీర్థాదిక మహాత్మ్యాదికాలు తొమ్మిది పద్యాల్లో వర్ణించబడ్డాయి.

శ్రీశైలమందు ప్రవహించే కృష్ణవేణీనదికి పడమటి దిక్కున తుంగభద్రానది ప్రవహిస్తోంది. ఈ నది శ్రీ కళ్యాణప్రదమైంది. (ప్రథమా 11). ఈ నదిలో స్నానమాచరిస్తే ఘోరపాపాలు హరించబడతాయి. ఆశ్రితుల మనస్సులకు ఆనందం కలుగుతుంది. స్వర్గ నివాసానందం చేకూరుతుంది. (ప్రథమా 12) సర్వభూతాలకు సకల ప్రమోదాలు చేకూర్చి కైలాస పదవిని కరతలామలకం చేస్తుంది. ఈ నది. అందుకు సందేహంలేదు. (ప్రథమా 13) ఈ నదిలో "తుంగ" "భద్ర" అనే నదులు ఏకమై ఉన్నాయి. తుంగానది విష్ణుస్వరూపం' భద్రానది శివ స్వరూపం, ఈ రెండింటి సంగమం మోక్షకరం' (ప్రథమ 14) విజ్ఞులు "గంగాస్నానం తుంగా పానం" అంటారు. కళ్యాణప్రదమైన తుంగభద్రానది కృష్ణావాహినితో సమానమైంది, ఈ రెండు నదుల్ని కొల్చేవారు సర్వయజ్ఞాలు చేస్తే కలిగే ఫలితాన్ని పొందుతారు. (ప్రథమ-15) ఈ రెండునదుల సంగమస్థానం వెలసినవలో ఈశ్వరునకు సంగమేశ్వరుడనిపేరు. సంగమేశ్వరుని కొలిస్తే అట్టి పుణ్యాత్ములు సకల యాగాలు చేస్తే కలిగే పుణ్యాన్ని పొంది, సర్వ భోగాలుకలిగి, అంత్యలో రుద్రగౌరవాన్ని పొందగలరు. (ప్రథమ-17) తుంగభద్రా కృష్ణవేణినదులు సంగమించేచోటవెలసిన సంగమేశ్వరుని సేవిస్తే తాను, తన హితులు పుత్రపౌత్రాభివృద్ధితో సంపొంది ధన్యతను గడిస్తారు. (ప్రథమా-16)

కటకమాసంలో తుంగభద్రానది భాగీరథిని కూడి ఉంటుంది, కనుక అపుడది పునరావృత్తి రహిత విముక్తిని కలుగజేస్తుంది. సకలార్థ కరంగా ఉంటుంది. (ప్రథమ-55) కార్తీక శుద్ధ ద్వాదశినాడు తుంగ భద్రానదిలో స్నానంచేసినవారికి, వారి పితరులకు పాపక్లేశాలు తొలగి సుఖం అబ్బుతుంది. (చతు 25) భార్యా పిల్లలు లేనివారు, అగ్ని సంస్కార హీనులు, శ్రాద్ధకర్మంలేక చెడినవారు, పిండోదకాలులేనివారు అగ్నికి అహుతై ప్రాణాలు కోల్పోయినవారు, భృగుపాతంచేసి చని పోయినవారు, జలగండంవలన మరణించినవారు, మృగాదులచే చంప బడ్డవారు అంతరిక్షంలో ప్రేతరూపంగా ఉంటారు. వారు తుంగభద్రా స్నానంవల్ల పుణ్యాత్ములై వారి కుటుంబ సమేతంగా స్వర్గసౌఖ్యాల్ని పొందుతారు. (చతు.26, 27). తుంగభద్రా తీరంలో గయా శ్రాద్ధం చేస్తే పితృదేవతలు శివలోకప్రాప్తిని పొందుతారు. (చతు. 28) తుంగ భద్రా తీరానగల గోపీజనప్రియుడగు శ్రీకృష్ణుని సేవించి శక్త్యను సారంగా దానంచేస్తే ముక్తిస్థలి గయా, గంగా, యమున, కురుక్షేత్రం నైమిశం, బదరికా స్థలం, హిమవన్నగం మొదలైన చోట్లలో దానం చేసిన ఫలితం లభిస్తుంది. సూర్యుడు కటకరాశిలో ప్రవేశించునపుడు అలంపురక్షేత్ర సమీపానగల తుంగభద్ర నీటిని ముట్టినంతమాత్రాన్నే ఒక సంవత్సరం పాటు ప్రతి దినం గంగాస్నానం చేసిన ఫలితం అని నమ్మకం. రవి సంక్రమణపు దినాన తుంగభద్రలో ఒకమునక వేయు టంవల్ల గంగా యమున సంగమస్నానం ఒక సంవత్సరం చేసినంత ఫలితం కలుగుతుంది.

క్షేత్రమందలి పుణ్యతీర్థాలు బ్రహ్మేశ్వర పురాణంలో (రెండు సీస పద్యాలు ఒక వచనంలో) ప్రస్తావించబడ్డాయి. 1. అవి

---

1. ప్రథమాశ్వాసం 28, 29, 30.

1. పాపనాశిని 2. మోక్షేశ్వరం 3 వేదవతీ తుంగభద్రా సంగమం 4. స్వర్భువన కవాటం 5. బ్రహ్మతీర్థం 6 గదికాంగనా సిద్ధిగణ్యస్థలం 7. రుద్రపాదం 8. బ్రహ్మనారాయణం 9. జనార్ధనేశం 10, నారదేశ్వరం 11. మాలక్ష్మయేశ్వరం 12. దక్షిణేశ్వరం 13. రామేశ్వరము 14. లక్ష్మణేశ్వరం 15 నారదేశ్వరం 16. అంతర్గత 17. ప్రయాగమాధవం 18. సప్తకేశ్వరం 19. రాజరాజేశ్వరం 20. అంబరీశ్వరం 21. సిద్ధేశ్వరం 22. కంపేశ్వరం 23. వాగేశ్వరం 24. నాగేశ్వరం 25, భోగేశ్వరం నాదావతి 26 సోమేశ్వరం 28. కలకేశ్వరం 29. నవబ్రహ్మస్థలం 30. పంచరామేశ్వర స్థలం 31. సోమసిద్ధశివం 32. దేవద్రోణి 33. అగ్నేశ్వరం 34. శుక్లేశ్వరం 35 త్రిజటేశ్వరం, 36. జలలింగేశ్వరం 37. కపాలేశ్వరం 38. ప్రథమబ్రహ్మేశ్వరం 39. మల్లికార్జునం 40. చండికేశ్వర తీర్థం. 41. సాక్షేశ్వరం 42. ఆదిదుర్గామహాతీర్థం 43. మయూరేశ్వరం 44. మాధవసిద్ధేశ్వరం 45. త్రిపురాంతక 46 దైవత తీర్థం.

పై తీర్థాలేకాక మోక్షలక్ష్మి సంధాయకాలైన అక్షిణ పుణ్యతీర్థాలు అక్షయంగా అలంపుర క్షేత్రంలో ఉన్నాయి.

అలంపుర క్షేత్రంలోని అష్టాదశ తీర్థాల్ని బ్రహ్మేశ్వర పురాణములో బహుధా ప్రశంసించబడింది.

అష్టాదశ తీర్థాలు :

అలంపుర క్షేత్రమందలి అష్టాదశ తీర్థాలో భార్యా సమేతుడై ఒకేదినాన స్నానమాచరించి, నృసింహస్వామిని, బ్రహ్మేశ్వరుని భూదేవిని కొలిచేవారికి, సకల సంపదలు కలిగి ఎల్లకోర్కెలు తీరి, శివసాయుజ్యం, బంధు మన్ననలు కలుగుతాయి. అట్టివానికి వాడే సాటి

అవుతాడు. (ప్రథమా-49, 50, 51) శ్రీశైల పశ్చిమ ద్వారాన్ని ఆశ్రయించి ఎన్నో తీర్థలున్నాయి. అందులో 64 తీర్థలు ప్రధానమైనవి. వాటిలో అష్టాదశతీర్థలు ఎంతో యోగ్యమైనవి. (తృతీయా 29.)

### 1.1. అంతర్గంగ

పూర్వం బ్రహ్మదేవుడు అంతరిక్షంలో ఘోరతపస్సు చేశాడు. అప్పుడు దేవతలంతనితో "భూలోకంలో మంగళకరమైనతీర్థాల్ని సృష్టించ మనగా బ్రహ్మ అట్లే చేశాడు. వాటిలో అంతర్గంగ ఒకటి." అందులో స్నానం చేసినవాళ్లు సర్వార్థాల్ని పొందుతారు. గోబ్రాహ్మణవధాది దురితాల్ని మాతృపితృవధ పాపాల్ని ఎడలాని పునర్జన్మలేనివారై కైలాసాన్ని పొందుతారు. (ప్రథమా 52, 53, 54.)

అంతర్గంగ ఆలంపుర క్షేత్రానికి దక్షిణదిశలో కొంతదూరాన ఉంది. అది పాతాళం నుండి భూమిని చూడ్డానికి వచ్చిన భోగవతేకానీ పేరుకాదు. దాన్ని చూచినంతనే పాపాలు పటాపంచలైపోతాయి. ముక్తి కలుగుతుంది. అందులో స్నానమాడిన వారి సర్వ పాపాలు హరించుకుపోతాయి. అచట గల ఈశ్వరుని సేవిస్తే సంతాన హాని కలగదు. ముక్తి కరతలామలకమవుతుంది. అక్కడ పితృతర్పణం, బ్రాహ్మణార్చన చేస్తే ఐహికాముష్మిక సుఖాలు కలుగుతాయి. (తృతీయా 30,31,32,33)

### 2. పాపనాశన తీర్థం

అంతర్గంగకు తూర్పుదిక్కులో పాపనాశన తీర్థం ఉంది అది పాపహరం. ఆయువు శ్రేయస్సు కూర్చేది పన్నెండేండ్ల గొడ్రాళ్ళు నష్టపుత్రులకు సంతానం కలిగించేది. ఈ తీర్థంలో స్నానం ఆచరించి

నృసింహుని, బ్రహ్మేశుని, మాధవుని, దుర్గను పూజించి యాత్ర చేసే నరులకు సంతతి కలుగుతుంది. కీర్తి ఐశ్వర్యాదులు కలిగి సర్వ పాపాలు తొలుగుతాయి.

ఒక సంవత్సరం భాగీరథ సేవ చేసిన పుణ్యం కేవలం పాప నాశన తీర్థ దర్శనంవల్ల లభిస్తుంది. నాలుగు సంవత్సరాలు నర్మద ఒడ్డున చేసిన ఫలం ఇక్కడ ఒకసారి స్నానమాచరిస్తే కలుగుతుంది. ఇక్కడ కార్తీకస్నానం చేసినవారు కోటి తరాలు తమ కులాన్ని ఉద్ధరించగలుగుతారు. నిస్సంతులు, సంతానాన్ని పొందగలరనడానికి "శీలవతీ చరిత్ర" ఇందుకు ఒక ఉదాహరణ.1 సూర్యుడు కటకలగ్నం ఉన్నప్పుడు ఈ తీర్థంలో శనివారంనాడు స్నానమాచరిస్తే సంవత్కరట పాపహరం.

### 3. దుర్గమాతృకా సన్నిధులు

ఇక్కడ జోతసచ్చి దుర్గను, మాతృకను పూజించి భక్తులకు భోజనం పెట్టి దానాదులు వాయనాలు ఇస్తారు. అట్టివారు పుత్రప్రాప్తిని ఐశ్వర్యాదుల్ని పొందుతారు.

### 4. ప్రథమ బ్రహ్మతీర్థం

ఈ తీర్థతీరాన బ్రహ్మాకారమైన లింగం ఉంది. దాన్ని పూర్వం బ్రహ్మదేవుడు దేవతల కోరికమేరకు లోక కల్యాణార్థం ప్రతిష్ఠించారు. ఈ తీర్థ స్నానమాచరించి లింగపూజ చేసేవారికి సర్వపాప విముక్తి కలుగుతుంది.

---

1. శీలవతీ చరిత్ర-బ్రహ్మేశ్వర పురాణమండలి కథలు అనే ఉప శీర్షికలో చెప్పబడింది.

## 5. ఛాయా మల్లికార్జున తీర్థం

ప్రథమ బ్రహ్మతీర్థానికి ఉత్తరదిశలో ఛాయాపూర్వమైన మల్లికార్జున తీర్థం ఉంది. అక్కడ విచిత్ర స్ఫురద్రూపమైన లింగముంది. ఈ తీర్థంలో స్నానమాడి లింగపూజ చేసినవారు శ్రీశైల మల్లికార్జున లింగాన్ని పూజించిన ఫలాన్ని పొందుతారు. వారి పాపాలన్నీ నశిస్తాయి. ఇక్కడ సాలగ్రామ, నెయ్యి, ముత్యాలు దానం చేసేవారికి పుత్రసౌభాగ్యం, ముక్తి కలుగుతుంది.

## 6. వేదా సంగమేశ్వర తీర్థం

ఛాయామల్లికార్జున తీర్థానికి ఉత్తరదిశలో వేదా సంగమేశ్వర తీర్థం ఉంది వేదావతీనది, తుంగభద్రానది-ఈ రెండూ సంగమించే స్థలమిది. ఇక్కడి లింగాన్ని సంగమేశ్వరలింగం అంటారు. ఇక్కడ స్నానంచేసి శివుని పూజించిన వారు పాపాల్ని పోగొట్టుకొని ముక్తిపదంలో ఐక్యం అవుతారు. స్త్రీలు జీవితాంతం మాంగల్యత్వం కలవారు అవుతారు.

## 7. గడికా సిద్ధేశ్వరం

వేదాసంగమేశ్వర తీర్థనికి ఉత్తరదిశలో ఈతీర్థం ఉంది.దీన్ని అప్సర స్త్రీలు నిర్మించారు. ఇక్కడ స్నానంచేసి, శివుని పూజించి లోకాంబికకు వస్త్రాది అలంకారాదులనొసగేవారు సర్వసౌఖ్యాల్ని పొంది శివలోక వాసానికి అర్హులౌతారు. ఇక్కడ ఏడురాత్రులు ఉపవాస జాగరణాదులు చేసి శివునికి పంచామృతాభిషేకం చేసి పూజలు చేసే వారు సిద్ధిని పొందుతారు. కాబట్టి దీనికి గడికాసిద్ధేశ్వరమని పేరు వచ్చింది.

## ౮. మోక్షేశ్వరతీర్థం

గణికాసిద్ధేశ్వర తీర్థానికి ఉత్తరదిశగా కొంతదూరంలో ఈతీర్థం ఉంది. ఇది దేవతా ప్రతిష్ఠితమైంది, అపవర్గదాయకమైంది. ఇక్కడ దానంచేస్తే పాపహరం. ఇక్కడ శివునిపూజిస్తే ముక్తికామిని"గమ్మా" అని పిలుస్తుంది.

## ౯. భుజంగతీర్థం

మోక్షేశ్వర తీర్థానికి ఉత్తరాన ఈ తీర్థం ఉంది. ఇది ఆదిశేషునికి నియతస్థానం. ఇక్కడ భుజంగేశ్వరుడున్నాడు. ఈ తీర్థస్నానం భుజంగేశ్వర తీర్థం ఆచరించేవారికి ఇష్టలాభాలు, పుత్రపౌత్రలాభాలు, ముక్తిలాభం చేకూరుతాయి.

## 10. బ్రహ్మనారాయణ తీర్థం

పూర్వం వాగీశ్వరుడు ఇక్కడ లింగప్రతిష్ఠ చేశాడు. ఈ తీర్థస్నానం, లింగపూజనం చేసేవారు సుకృతులై శైవపదాన్ని పొందుతారు. ఇహలోకంలో సంపదలు గలవారవుతారు. గురువారంనాడు తీర్థస్నానం సంవత్సరమైంది. (తృతీయా—18, 19, 20, 21)

## 11. మణికర్ణికా తీర్థం

ఈ తీర్థంలో భాగీరథిచేరినపుడు ఇందులో స్నానమాచరించిన వారు యౌవనవంతులై, జరామృత్యులను జయించినవారై, తేజోవంతులై ఉంటారు. అక్కడ కాంస్యదానంచేస్తే ముక్తి లభిస్తుంది. భర్త, పుత్రసంతతి కలిగిన స్త్రీ అక్కడ పాయసదానుచేస్తే దివత్వం పొందుతుంది. నిష్పంతువులు దానం చేస్తే సంతానం పొందుతుంది. (ప్రథమా. 56—60)

12, ప్రయాగ తీర్థం :-

ఈ తీర్థస్నానం ఆచరించి అక్కడి మాధవుని సేవించి, పితృ తర్పణంచేసి సెనగలు, ఆవు దానం చేసినవారికి మోక్షపంపద చేకూరు తున్నది. అక్కడ "తుంగ" పేరుగాంచింది. ఈ తీర్థస్నానం, అక్కడి మాధవసేవనము సర్వపాపహరం.

13. దేవద్రోణీ తీర్థం :-

"దేవద్రోణి తీర్థము - దేవశ్రేణీ సతమయి దీపించుటచే - నా విఖ్యాతిని జెందెను" అని ఈ తీర్థాన్ని గూర్చి చెప్పబడింది. తీర్థాల్లో యిది ఉత్తమోత్తమమైంది, అక్కడ స్నానంచేసి అగ్నినాద లింగ పూజ చేస్తే అశ్వమేధయాగ ఫలం వస్తుంది. మోక్షప్రదమైన ఈతీర్థం సర్వపాపహారిమయింది. సమస్తదేవగణ సన్నుతమయింది.

(ప్రథమ, తృతీయ)

14. శుక్రేశ్వర తీర్థం :-

శుక్రవారంనాడు శుక్రేశ్వర తీర్థంలో స్నానమాడి శివపూజ చేసి బుధులకు భుక్తి నొసగేవారికి ముక్తి కలుగుతుంది. ఇది సాటిలేని తీర్థం. యజ్ఞఫలాన్ని మించిన ఫలం యిచ్చే ఈ తీర్థం కాశీపురితో సమానమయింది, (తృతీయా 22, 63)

15. నాగభోగేశ్వర తీర్థం :

ఇది శుక్రేశ్వర తీర్థానికి ఉత్తరదిశలో ఉంది. ఇది తీర్థరాజం ఆశ్రితులకు ఇష్టార్థాల్ని కరతలామలకం చేస్తుంది. అక్కడ స్నానం ఆచరించి శివపూజ చేసేవారు సంతత సంపన్నత్వాన్ని, అంత్యంలో ముక్తిని పొందుతారు.

16. సోమసిద్ధేశ్వర తీర్థం :-

నాగభోగేశ్వర తీర్థమునకు ఉత్తర దిక్కున ఈతీర్థంఉంది. ఇక్కడ సోమవారంనాడు స్నానంచేసి, బ్రహ్మయజ్ఞం, పితృయజ్ఞంచేసి అర్హమయిన భక్తులకు బియ్యం దానంచేస్తే సంతానం కలుగుతుంది. సకల పాపాలు నివారించబడతాయి. అభీష్టాలు నెరవేరతాయి.

(తృతీయ 14, 15, 68)

17. ప్రవాళ లింగం :-

సోమసిద్దేశ్వరతీర్థానికి ఉత్తరదిశలో నాదవతీతీరాన ప్రవాళ లింగ తీర్థముంది. ఇక్కడి శివున్ని సంగమేశ్వరుడంటారు. ఈ తీర్థం కామితప్రద మంటుంది, ముక్తిప్రద మయింది.

18. నాదావతీ తుంగభద్రా సంగమ తీర్థం :-

నాదవతీనది తుంగభద్రానది సంగమించే స్థలమిది. ఇక్కడ స్నానంచేసి సంగమ లింగాన్ని ఆరాధిస్తే, కోరికలు నెరవేరి, ముక్తి చేకూరుతుంది.

ఈ విధంగా అలంపుర క్షేత్రమందలి అష్టాదశ తీర్థరాజాలను గూర్చి బ్రహ్మేశ్వర పురాణం బహు విధాలుగా వర్ణించింది.

కలకలేశ్వర తీర్థం :-

అష్టాదశ తీర్థాల్లో లేని కలకలేశ్వర తీర్థం ప్రసిద్ధ మయింది. సురలు, కిన్నరులు, యక్షులు భార్యా సహితులై ఈ తీర్థానికి కలకల శబ్దంతో వస్తారు. కాబట్టి ఇక్కడి శివునికి కలకలేశ్వరుడని పేరు దీన్ని భైరవుడు నిర్మించాడు. (తృ - 9)

పైన పేర్కొన్న తీర్థాల్లో కొన్ని సప్తవార తీర్థాలుగా పేరు పొందాయి. ఆ తీర్థాలలో ఆయా వారాలలో స్నానమాచరిస్తే ఉత్తమ ఫలం కలుగుతుందని బ్రహ్మేశ్వర పురాణం చెపుతుంది. ఆ సప్తవార తీర్థము లివి :-

ఆదివారం - కలకలేశ్వర తీర్థం, సోమవారం - సోమసిద్ధేశ్వర తీర్థం - మంగళవారం - అగ్నీశ్వర తీర్థం - బుధవారం భుజంగేశ్వర తీర్థం - గురువారం - బ్రహ్మనారాయణ తీర్థం - శుక్రవారం - శుక్రేశ్వర తీర్థం - శనివారం పాపనాశన తీర్థం.

సప్తవార తీర్థాల్ని గూర్చి తెలిపే పట్టిక.

| క్రమ సంఖ్య | వారం | తీర్థం పేరు | అక్కడ పూజించవలసిన దైవాలు | చేయవలసిన దానాలు | ఫలితం | ఇతర వివరాలు |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆది | కలకలేశ్వర | కలకలేశ్వరుడు భైరవుడు | శక్తికొలది దానాలు | పుత్రపౌత్రసర్వార్థములు కలుగును | పితృతర్పణాలు ప్రాముఖ్యం |
| 2 | సోమ | సోమసిద్దేశ్వర | సోమసిద్దేశ్వర | బియ్యం,వస్త్రం | సంతానం | బ్రహ్మయజ్ఞ,పితృయజ్ఞాలు చేయడం ఉత్తమం. |
| 3 | మంగళ | అగ్నీశ్వర | అగ్నీశ్వర | కందులు | స్వర్గలోకసౌఖ్యం | |
| 4 | బుధ | భుజంగేశ్వర | భుజంగేశ్వర | భక్తులకు అన్నదానాలు | ఇష్టార్థసిద్ధి | |
| 5 | గురు | బ్రహ్మనారాయణ | | శైవపదవికలుగుతుంది సంపద ప్రాప్తి | | |
| 6 | శుక్ర | శుక్రేశ్వర | శుక్రేశ్వర | ఏదైనా అర్హమైనదానం బుధుల భుక్తి | ముక్తి | |
| 7 | శని | పాపనాశన | పాపనాశేశ్వర నారసింహ | ఆవుమొదలైనవి భోజనం | పాపహరం సంతానప్రాప్తి | సూర్యుడు కటక లగ్నంలోవున్నపుడుచేసినదాన ఉత్తమఫలాన్నిస్తుంది |

## బ్రహ్మేశ్వర పురాణం-కథలు

బ్రహ్మేశ్వరపురాణంలో ప్రధానంగా నాలుగు కథలు కన్పిస్తాయి. అవి—

| | |
|---|---|
| బ్రహ్మేశ్వరావిర్భావ కథ | శీలవతీ చరిత్ర |
| భూదేవి (రేణుకాదేవి) కథ | రసాసిద్ధ చరిత్ర |

ఈ నాలుగు కథల్లో మొదటి కథ క్షేత్ర దైవసంబంధి. రెండోది తీర్థ మాహాత్మ్య సంబంధి మూడోది క్షేత్రంలోని స్త్రీ దేవత అయిన రేణుకా (భూ)దేవి సంబంధి కాగా నాల్గవ కథ క్షేత్రమందలి ఆలయ ఆలయ నిర్మాణాదులకు సంబంధించింది. వీటి కథాసంగ్రహం ఇలా ఉంటుంది.

### బ్రహ్మేశ్వరావిర్భావ కథ

బ్రహ్మేశ్వర క్షేత్రం దేవ మునిగణ సంభావ్యమైంది. సప్తర్షి శోభాంకమైంది. ముల్లోకాల్లో పేరు గాంచింది. సకల పాపాల్ని పోగొట్టగలది.

పూర్వం బ్రహ్మదేవుడు శివునిగూర్చి బ్రహ్మాక్షరాల్తో స్తోత్రం చేస్తూ ఘోరతపస్సు చేస్తాడు. శివుని కృపవల్ల బ్రహత్వం పొందు తాడు. కనుక దీనికి బ్రహ్మేశ్వరమనే పేరు వచ్చింది. ఈ దివ్యస్థలం చుట్టూ యోజనదూరందాకా గల స్థలాన్ని ఏ జంతువైనా సరే చూచి నంత మాత్రాన్నే స్వీయ వంశంతో కోటితరాలు పావనత్వం పొందు తుంది.

ఇక్కడి హేమకుండంలో పూర్వం బ్రహ్మేశ్వరుడు తేజోజ్యోతి కిరణాల్తో లింగాకారంగా ఆవిర్భవించాడు. ఈ లింగం ముముక్షు,

సిద్ధులకు మాత్రమే కనబడి ప్రాకృతులకు కనబడదు. బ్రహ్మేశ్వరుని ఆశ్రయించి సిద్ధులనేకంగా ఉండడంవల్ల ఈ క్షేత్రాని కిసిద్ధేశ్వరమని కూడ పేరు కలిగింది. (ప్రథమా 35-45) పైకథ క్షేత్రమందలి దైవ మహాత్మ్యాన్ని తెలియజేస్తుంది.

## శీలవతీ చరిత్ర

భద్రాశ్వుడు అనే చంద్రవంశపు రాజు భార్య శీలవతి ఈ పుణ్య దంపతులకు (పుత్ర) సంతానం లేకపోవడంవల్ల చాలా చింతిస్తుంటారు

ఒకసారి శీలవతి మైత్రేయముని ఆశ్రమానికివెళ్తుంది. మైత్రేయుడామెను కుశలమడగ్గా ఆమె మునితో "అందరూ క్షేమమే. ఎన్ని భోగ భాగ్యవైభవాలున్నా ఏమి ఫలం? దానధర్మాలెన్నో చేశాం. జ్ఞానుల్ని పూజించాం. కానీ సంతానం లేకపోవటంతో చాలా చింతిస్తున్నాం" అని విచారం వ్యక్తం చేస్తుంది. అపుడు మైత్రేయుడు యోగదృష్టితో విషయాన్ని ఆలోచించి తెలుసుకొని ఇలా చెప్తాడు. అమ్మా! పూర్వ జన్మలో నీవు అసూయతో నీ సవతిని చంపి ఆమె కుమారునికి తల్లి లేకుండా చేశావు. ఆ ఘోరపాపంవల్లే నీవు వంధ్యవయ్యావు. ఆపాపం పరిహారం అయ్యేందుకు నీవు నీ భర్తతో కలిసి పాపనాశన తీర్థంలో స్నానంచేస్తే నీ పాపాలన్ని పరిహారమై, నీకు పుత్రులుకలుగుతారు."

మైత్రేయముని మాటలకు శీలవతి పాపనాశన తీర్థాల్ని గూర్చి తెలుపవలసిందని అడుగుతుంది. అపుడు ముని పాపనాశన తీర్థాన్ని గూర్చి ఇలా చెప్తాడు—

"శ్రీశైల పశ్చిమద్వారమైన అలంపుర క్షేత్రంలో పాపనాశన తీర్థముంది. అది తీర్థాలన్నిటిలో శ్రేష్ఠమైంది. అపవర్గప్రదమైంది. దంపతులు ఏకవస్త్రం ధరించి కలశాన్ని నడుగు గా పెట్టుకొని

పాపనాశన తీర్థంలో స్నానంచేసి అక్కడి శివునికి అభిషేకం చేసి పూజించాలి. లోకోపకారార్థమై సుమంగళులకు అక్కడ మంగళ వస్తువులు దానం చెయ్యాలి. పార్వతికి వందనంఆచరించి ప్రార్థించాలి ఆ తర్వాత గో, భూ, స్వర్ణ, ఘృతవస్త్ర దానాలు చెయ్యాలి. అపుడు పాపపరిహారమై పుత్రప్రాప్తి తప్పకకలుగుతుంది"అని మైత్రేయుడు శీలవతికి చెప్తాడు.

శీలవతి భర్తయైన భద్రాశ్వునితోకూడ పాపనాశనతీర్థ స్నానం చేసి, అక్కడ శివపార్వతుల్ని పూజించి,దానధర్మాదుల్ని చేసి పుత్రుల్ని పొందుతుంది.

బ్రహ్మేశ్వరపురాణంలోని ఈ శీలవతి చరిత్ర పాపనాశన తీర్థ మహాత్మ్యన్ని వెల్లడించేదిగా చెప్పబడింది. ద్వితీయా 18-91

భూదేవి (రేణుకాదేవి) కథ

అలంపుర క్షేత్రంలో జమదగ్ని ఆశ్రమం ఉండేది. జమదగ్ని భార్య రేణుకాదేవి. ఆమె మహా పతివ్రతాశిరోమణి. రేణుకాదేవి ప్రతి నిత్యం ఏటికి వెళ్ళి (తుంగభద్రకు) ఇసుకతో కుండను చేసి అందులో ఏటినీళ్ళు ముంచుకొని ఆశ్రమానికి వచ్చేది.

ఇలా జరుగుతుండగా ఒకనాడు సుద్యుమ్నుడు అనే రాజు భార్యలతో అక్కడికి వచ్చి జలకమాడ్డం చూసిన రేణుక అతని వైభవానికి, ఆయన భార్యల అదృష్టానికి మనోవికారం చెందింది. అందువల్ల ఆనాడామె ఇసుక కుండను తయారు చేయలేకపోయింది ఆశ్రమానికి నీళ్ళు తీసుకొనివెళ్ళకపోవటమేకాక, ఆలస్యంగా కూడా వెళ్ళవలసివచ్చింది. జమదగ్ని యోగదృష్టితో చూసి జరిగిన విష యాన్ని గ్రహించి రేణుకకు కలిగిన మనశ్చాంచల్యానికి ఆగ్రహం

కలిగి "మూర్ఖురాలా! నాచెంత ఉండే సంపదను గురించి నీవు తెలుసు కోలేకపోయావు. రాజు సంపదను మనస్సులో మెచ్చుతున్నావు" అని ఒక యవబీజాన్ని రేణుకకు ఇస్తూ దీని తూకంగల బంగారాన్ని ఆ రాజుచెంత తేగలవా? తెచ్చినచో అతడు నాకన్న సంపదకలవాడే అని సువర్ణ యవబీజాన్ని జమదగ్ని రేణుకకు ఇస్తాడు. రేణుక రాజు చెంతకు వెళ్ళి ఆ గోధుమగింజంత పైడిని ఇవ్వవలసిందని ప్రార్థిస్తుంది రాజు తన సంపదనంతా తూకంచేసినా దానితో సరితూగదు. అపుడామె భర్త ఘనతను కొంత ఎరిగి భీతితో ఆశ్రమానికి వద్దివేతుల్తో తిరిగి వస్తుంది. జమదగ్ని ఆగ్రహంతో రేణుకను వధింపవలసిందిగా పుత్రుడైన పరశురాముని ఆజ్ఞాపిస్తాడు. పరశురాముడు తండ్రిమాటను జవదాటక తల్లి తల నరుకుతాడు, అపుడు జమదగ్ని పరశురాముని ఏదైనా కోరుకొమ్మనగా పరశురాముడు తన తల్లిని బ్రతికింపవలసిందిగా కోరుకుంటాడు. అప్పటికి రేణుకాదేవి తల ఎగిరిపోయి అక్కడికి దగ్గర్లో ఉన్న చండాలవాటికలో పడి ఉంటుంది. కనుక మొండెంతో తలను సంధించేందుకు వీలుకాదని చెప్పి ఇకమీదట రేణుక తల ఎల్లమ్మగా గ్రామదేవతగా ఆరాధింపబడుతుందనీ మొండెం బ్రహ్మేశ్వరాలయంలో ఉండి సంతానంలేని స్త్రీలచే ఆరాధింపబడుతుందని జమదగ్ని అనుగ్రహిస్తాడు. ఇది భూదేవి చరిత్ర. ఈకథ బ్రహ్మేశ్వరపురాణంలో రమణీయంగా 55 పద్యాగద్యాల్లో వర్ణించబడింది. (ద్విప్రీయా 2-57)

## రసాసిద్ధ చరిత్ర

బ్రహ్మేశ్వరపురాణంలో పంచమాశ్వాసంలో రసాసిద్ధ చరిత్ర 134 పద్యాగద్యాల్లో చెప్పబడింది. కృతిలో ఈ కథ అన్నిటికన్నా విస్తృతంగా అవల్పకల్పనాచాతుర్యంగా చెప్పబడింది

రససిద్ధుని కథాసంగ్రహం :-

గంగాతీరావగల వారణాసీపురంలో సుమతి అనే పతివ్రతారత్నం ఉండేది. "రండ" అయిన ఆమె కాశీ విశ్వనాథుని సేవిస్తుంటుంది. ఒకనాడు కాశీవిశ్వనాథుడు కరుణించి ఆమెను ఏదైనావరం కోరుకొమ్మనగా ఆమె పుత్రుని కోరుతుంది. పుత్రప్రాప్తి కలిగితే నేతితో దీపారాధనచేసి నైవేద్యం సమర్పిస్తానని విశ్వనాధునికి మొక్కుకుంటుంది. కొంతకాలానికి ఆమెకు పుత్రుడు కలుగుతాడు. ఆ బాలుడు పెరిగి పెద్దవాడై పదిసంవత్సరాల వాడవుతాడు. ప్రజలు వితంతువుకు పుట్టిన ఆ బాలుని రండా పుత్రుడని హేళనచేస్తుంటారు తన జన్మ రహస్యాన్ని తెలుపమని ఆబాలుడు తల్లిని ప్రార్థిస్తాడు. ఆమెకాశీవిశ్వనాధుని అడగమని చెపుతుంది. ఆబాలుడు కాశీవిశ్వనాధునిఅడగ్గా అనడుతనఅంశతో జన్మించినట్లు శివుడు చేప్తాడు. "రససిద్ధుడు" అనే పేరుతో నీవు ప్రసిద్ధి పొందగలవని తన కోర్కెనొకదాన్ని నెరవేర్చమని శివుడు బాలునికోరుతాడు. శ్రీశైల పశ్చిమద్వారమైన అలంపురంలో బాలబ్రహ్మేశ్వరునకు అలయ నిర్మాణం చేయిమనిచెప్పి అదృశ్యుడవుతాడు. అలంపురంలోని బ్రహ్మేశ్వరుడు, జోగుళాంబ, విఘ్నాధీశుడు, భైరవుడు, పార్వతీరసము నావగి రససిద్ధునికి ఆలయి నిర్మాణంలో సహకరిస్తారని కూడ విశ్వనాధుడు రససిద్ధునకు చెబుతాడు. ఆ బాలుడు ఇంటికి వెళ్ళి జరిగిన విషయం తల్లికిచెప్పి అలంపురానికి బయలుదేరుతాడు. అక్కడ కాశీలో తల్లి దీపాలు వెలిగించి, ఇమకను నైవేద్యంగా శివునకు ప్రమొక్కుబడి చేల్లిస్తుంది

అలంపురానికి విచ్చేసిన రససిద్ధునికి కాశీవిశ్వనాధుని ప్రేరణతో తలనుండి - బ్రహ్మేశుడు, నాభినుండి గనేశుడు. ఎడమకాలి నుండి గిరిజ, ముఖపద్మము నుండి - జోగులాంబ, కుడితొడ నుండి - భైరవుడు

"రసాన్ని" యిస్తారు. దాంతో సిద్ధుడు పరశువేదిని తయారు చేసుకొని అలంపురంలోని దేవతలకు ఆలయాలు నిర్మింప పూనుకుంటాడు. ఆసమయంలో విలస్రదాజు రససిద్ధునిపై దండెత్తి వస్తాడు. అపుడు సిద్ధుడు బ్రహ్మేశునిలో ఐక్యమవుతాడు. సిద్ధుని కోపానికి విలపద్రాజు రాజ్య భ్రష్టుడై అనేక సంకటాల్ని అనుభవిస్తూ చివరకు ఒక జింకవేట ఉపదేశాన్ని పొంది చివరిలో శివసాయుజ్యాన్ని పొందుతాడు. ఈగాథ అలంపుర క్షేత్రంలో ప్రవేశ ద్వారమందు గల తోరణ స్థంబానికి చెక్కబడి ఉంది. ఇది రససిద్ధ చరిత్ర.

బ్రహ్మేశ్వర పురాణంలోని రససిద్ధుని కథ వేములవాడ భీమకవి కథ ఇంచుమించు ఒకే విధంగా కన్పిస్తాయి. భీమకవి కాలాన్ని గూర్చి విద్వాంసుల మధ్య అభిప్రాయ భేదాలున్నాయి. వేములవాడ భీమకవి కూడా రససిద్ధునివలె ఈశ్వర వరపుత్రుడు. భీమకవి ద్రాక్షారామ భీమేశ్వరవరపుత్రుడు. రససిద్ధుడు కాశీవిశ్వనాధునివరపుత్రుడు శ్రీనాథ మహాకవి భీమకవిని గూర్చి తన కావ్యాలలో ప్రస్తుతించాడు. ఈనాడు భీమకవి గ్రంథాలు దొరకనప్పటికీ కొన్ని చాటువులు మాత్రం లభిస్తున్నాయి.

బ్రహ్మేశ్వర పురాణంలోని రససిద్ధచరిత్ర చదువుతుంటే భీమకవి జీవితం గుర్తుకు రావడం గమనార్హం. భీమకవిపై ఒకతెలుగుచలన చిత్రం కూడా రావడం జరిగింది. దీంట్లో రససిద్ధునిలాగా భీమకవిపడిన కష్టాల్ని చూపడం జరిగింది.

బ్రహ్మేశ్వర పురాణం - ఆంధ్రీకరణ విధానం

సంస్కృతంలో 12 అధ్యాయాలు గల అలంపుర క్షేత్ర మహాత్మ్యం తెలుగులో 5 ఆశ్వాసాల బ్రహ్మేశ్వర పురాణంగా అనువదించ

బడింది. ఈఅనువాదంలో యథామూలానువాదం, మూలవ్రిపంచనం, మూలకుంచనం అనేవి స్థూలంగా కనిపిస్తాయి.

యథామూలానువాదం : ప్రథమాశ్వాసం

శ్లో॥ తుంగా నారాయణస్సాక్షాద్భద్రాదేవో మహేశ్వరః

ఉభయోస్సంగమోయత్ర ముక్తిస్తత్ర దసంశయః"

\- పుట - 3

పై శ్లోకం తెలుగులో యథామూలకంగా ఇలా అనువదించ

తే॥గీ॥ అందు దుంగయున్ భద్రయు నలిమిఁగొనియు
తుంగభద్రానానేకమై తొడరు నటను
తుంగహరిరూపు, భద్ర యిందుధరరూపు
నగును, రెంటిసంగమము మోక్షాకరము. ప్రథమా 14

ఈ అనువాదములో ఈ పద్యానికి, పూర్వ పద్యానికి అన్వయాను సంధానంగా ఈ పద్యంలో "అందు" అని ప్రారంభంలో చెప్పబడింది. మిగిలిన పద్యమంతా యథా మూలకంగా భావానువాదం చేయబడింది.

శ్లో॥ బ్రహ్మేశోయం సవిశ్వేశః సా కాశీ హేమలాపురి
సా గంగా తుంగభద్రేయం సత్యమేతన్న సంశయః

ద్వితీయ, పుట : 6

పై శ్లోకం యథామూలానువాదం యిలా ఉంది :

---

ఈ పుట సంఖ్యలు 1971 లో అలంపుర బాలబ్రహ్మేశ్వరాలయ సమితివారు ప్రచురించిన శ్రీమదలంపురీ క్షేత్ర మహాత్మ్యంలోనివి.

తే॥గీ॥ హేవర నల కాశీ యా యలంపురియు, వందు
నెనగు విశ్వేశ్వరుండె బ్రహ్మేశుడితడు
ఈ దరియల్ల జాహ్నవియె యీ తుంగభద్ర
వత్యమిది యిందులేదెట్టి వందియంబు" ప్రథమా-31

అలంపురికి హేమలాపురమనే పేరుకూడా ఉంది. కాబట్టి మూలం లోని పై శ్లోకంలో హేమలాపురి అని ఉండగా అనువాదంలో అలంపురి అని ఉండడం పర్యాయపద ప్రయోగం అవుతుంది. కనుక ఇది మూలాన్ని యథాతథంగా అనువదించినట్లే. మూలంలోని భావం ఎక్కడా మార్పులేక తెలుగు సేతలో రచన సాగింది.

శ్లో॥ శ్రీగిరే : పశ్చిమేద్వారే అలంపురమితి శ్రుతం
వరుణస్యాలయందివ్యం సర్వభూతనిషేవితం ।
పాతాళేయదివాస్వర్గే లోకాలోకావరాయజే
శ్రీపర్వతసమం తీర్థం నభూతో నభవిష్యత్॥
— చతుర్థోధ్యాయః, పుట 25

పై రెండు అనుష్టుప్ శ్లోకాలు తెలుగు సేతలో ఉత్పలమాలిక యందు యథామూలంగా ఇలా రచించబడ్డాయి.

ఉ॥ శ్రీగిరిపశ్చిమాశను బొందగు ద్వారము వారుణాలయం
బై గరిమన్ వహించుమహితావని యద్దియలంపురాఖ్యతో
భోగిసురాసురేంద్రమునిముఖ్యనుతంబయియొప్పునమ్మ! యా
శ్రీగిరిబోలు తీర్థముబొరింగినసాధ్యమె ముజ్జగంబులన్.
ద్వితీయా-66

పై అనువాదంలో మూలంలోని "నభూతో నభవిష్యతి" అనేది "బొరింగనసాధ్యమె ముజ్జగంబులన్" అని మార్పుచెందింది. ఈ చిన్న

శ్లో॥ కేదారే జలపానపూర్వమరణం వారణాసీపట్టణే
రాహుగ్రస్త దివాకరే కురుమహాక్షేత్రేచదానం మహత్
శ్రీశైలే శిఖరావలోకనమిదం సంసారిణాం దుర్లభం
లోకేస్మిన్ నవలింగదివ్యశరణే వ్యాసోమహాదుర్లభమ్
తృతీయా-పుట-22

పై శార్దూల విక్రీడిత శ్లోకం తెలుగుపేతలో యథామూలంగా ఉత్పలమాలలో ఇలా అవతరించింది.

ఉ. (గౌరిరొ) కాశియందు మృతిగాంచుటయున్
కురుభూమి దానముల్
సారస బాంధవగ్రహణ సత్సమయంబున జేయు
టింకగే
దారమునందు నీరమును ద్రావుట, శ్రీగిరి
శృంగదర్శనో
దారమహంబు, లింగనవకాలావాసము
దుర్లభంబగున్ ద్వితీయ-58

పైఅనువాదంలో మూలంలో చెప్పిన క్రమంలేకున్నా భావంమాత్రం యథామూలంగా ఉంది.

శ్లో॥ రవే కర్కట సంస్థేతు వారతీర్థాని యానిచ
తానివక్ష్యామ్యహం విప్రాః శృణుధ్వం మునిసత్తమాః॥
మందవారం సమారభ్య పాపనాశన పూర్వకం
పునస్తద్వార పర్యంతం తీర్థంగచ్ఛే ద్విజన్మజాః॥
మందవారే తు సంప్రాప్తే ప్రాతరుద్ధాయ మానవః॥
దేవంస్మృత్వా శౌచపూర్వం కర్మాది విధివచ్చరేత్
తతోగచ్ఛేద్వరం తీర్థం పాపనాశన నామకం

యత్రవై స్నాన మాత్రేణ నరః పాపహరో భవేత్
తత్రగత్వాతు విధివత్సంకల్ప్యైవ సఖిజనః
స్నానంతుర్వన్మునిశ్రేష్ఠాస్సంధ్యా కర్మసమాచరేత్
పితౄంస్తు తర్పయిత్వాతుశ్రద్ధయాచైవ సాదరం
మహాత్మ్యం పాపనాశస్య సర్వసంపద్ప్రదాయకం
పంచమ-పుట-28

పైఆరు అనుష్టుప్పులు అనువాదంతో యథామూలంగా సీసగీతపద్యాల్లో ఇట్లా రచించబడ్డాయి.

సీ. (ఆకలంకులార) కంజాప్తుండు కటకల
గ్నమున నుండగ గొల్వగ వగువార
తీర్థంబులనుగూర్చి తెల్పెద, వినుడయ్య
మునులార మీరలు పూన్కిమీర
శనివారమునాడు వరగ పాపవినాశ
తీర్థంపు సేవతోనర్థిమొదలు
గావింపనగనల కంజాప్త సుతదిన
మున వరుండుదయమందునమలేచి

గీ. కాలకృత్య నిర్వహణము గడచు పిదప
బంధుమిత్రులతోగూడి పాపనాశ
తీర్థమునకేగి సంకల్పదివ్యగతిని
స్నానమొనరింప నఘముల్ బిరానపమయు

గీ. స్నానమగుడు సంధ్యావందనంబు సల్పి
విధిమెయిని పిత్ృయజ్ఞంబు వెలయజేసి
యఖిల సంపదలిడగల యల్లపాప
హరణ తీర్థమహాత్మ్యంబు నాలకించి తృతీయా-3

శ్లో॥ తస్యదిగ్భాగే తత్రైవ క్రోశమాత్రతః
అంతర్గంగేతి నామ్నాతు తీర్థం త్రైలోక్యవిశ్రుతః॥
భోగావతీ మహాగంగా పృథివీ దర్శనోత్సుకా
అంతర్గంగేతి నామ్నాహి నిర్గతా స్వర్గదాయినీ॥
తస్యాదర్శన మాత్రేణ ముక్తిరేవ న సంశయః
తత్రమజ్జనమాత్రేణ సర్వపాప క్షయోభవేత్॥
తత్రలింగం సమభ్యర్చ్య జంబూనద సమప్రభం
తస్మిన్ తీర్థే ప్రకుర్వీత పితృదేవద్విజార్చనం
యః కరోతి ధర్మాత్మా లక్ష్మీవాన్ జాయతేభువి
భుక్త్వాతు విపులాన్ భోగాన్ అంతే మోక్షమవాప్నుయాత్
తస్యతీర్థస్య మహాత్మ్యం శ్రుత్వాభక్తియుతోనరః
తత్రలింగం సమభ్యర్చ్య వస్త్రం దేయం ద్విజాతయే
నతస్య సంతతేర్హానిః తస్యముక్తిః కరేస్థితా
తత్ క్షేత్రస్య మహాత్మ్యం (సంక్షేపాదుక్తవానహం)
షష్ఠాధ్యాయః-పుట-34-35

పైఏడు అనుష్టుప్ శ్లోకాలు తెలుగులో పదానికి పదం అనువదించబడకున్నా యథామూలమైన భావానువాదం బ్రహ్మేశ్వరపురాణంలోని ఈ క్రింది గీత పద్యాల్లో కన్పిస్తుంది.

గీ. .... .... ....
ఆ యలంపురికిం దక్షిణాన క్రోసు
దవ్వునంద్రి లోకఖ్యాత తత్తమెనసి
యొప్పుచుండునంతర్గంగయురుమహిమను 2-30

సీ. అద్రిపాతాళమునునుండి యవనిగాంచ
వచ్చినట్టిదా శ్రీభోగవతియ కాని

పేరుకాదు సుమీ యతి కావ్యించినంత
సేవలావంతలై విద్యాప్రవృత్తినవితతి 3-31

గీ. పావన నది గన్నవారికి ముక్తిగల్లు
నందు-దానమాడినవారి యఘములడుగు
సందు మునుకలిడి యట నలరు బంగ
రంపు రంగు చెలగు పురహరు గొల్వ 3-32

గీ. అవల బిత్రృతర్పణోర్వి సురార్చనముల
బొనరుచు జనము లైహికాముష్మికము
ములను గాంతురు తత్తీర్థకలిత కథను
వినియు నటపొల్పు హరునకు బేర్మిపూజ
సల్పి శివభక్త వితతి పూజను బొనరుచు
నెరసు సంతానహాని రాదికను ముక్తి
కరతలామలకంబయి గ్రాలు నిజము
శీతజగు నిదంతర్గంగ తీరమహిమ 3-33

చతుర్థాశ్వాసం

శ్లో॥ కాలబ్రహ్మ కుమారార్కవీరో విశ్వశ్చ తారకః
గరుడ స్వర్గ పద్మాశ్చ నవబ్రహ్మణ ఈరితాః॥

శ్లో॥ లక్ష్మీస్వరూపే కలిల పుణ్యధాత్రీ
పుత్రప్రదాత్రీ సురవంఘనేత్రీ
కరాళవ్యక్త్రే కరుణాలవాలే
భజామి తాం జోగుళ నామదేయామ్॥

నవమోధ్యాయః పుట.53

మూలంమందలి పై శ్లోకాలు అనువాదంలో మొదటిది. శార్దూల విక్రీడిత వృత్తంగా, రెండోది గీతపద్యంగా యధామూల భావాను గుణంగా రచించబడ్డాయి. అయితే చెప్పే క్రమం కొంత తారుమారుగా కన్పిస్తుంది. అయినా ఈ క్రింది పద్యాలు పై శ్లోకాలకు యధాభావాను వాదాలే అవుతాయి.

శా. బాల బ్రహ్మ శివుడు, సర్వ్కుడును
కుమార బ్రహ్మముల్ తారకా
ఖ్యాలీలుండును, విశ్వనాధుడును
పద్మాఖ్యాకుడున్ గారుడ
క్ష్వేళాహరుడు, స్వర్గనాయకు దికన్
వీరుండనంగా నవ
శ్రీరాజీవభవ ప్రతిష్ఠితములర్చన్
లింగముల్ (శైవముల్) 4-8

గీ॥ శ్రీస్వరూప సమస్త సుకృత ప్రదాత్రి,
దృష్టిమాత్ర బుత్రుల జెలంగించు తల్లి
రో, కరాళముఖీ, కరుణాకరమతి,
పొరిది నిన్ను భజింతును జోగుళాంబ॥ — 4-11

పం చ మా శ్వా స ం

శ్లో॥ శ్రీశైల పశ్చిమద్వారే తుంగభద్రాతటీ తదా
దేవాయతన నిర్మాత్ర రససిద్ధం మహాత్మనాం॥
రాజ్ఞా విలసదాఖ్యేన పాపిష్ఠేన దురాత్మనా
దేవమందిర నిర్మాణ కార్యవిఘ్నం కృతంమహత్॥
ఏకాదశోధ్యాయః పుట 63

పై మూలశ్లోకం అనువాదంలో ఇలాయథామూలకంగా రచింప బడింది.

ఉ॥ శ్రీగిరి పశ్చిమస్థలిని జెన్నలరారు నలంపురంబు నం
బాగుచెలంగు దీవళముబాగు దొలిన్‌విలనత్యమాఖ్య భూ
భాగవరుండు విఘ్నముల పాలొనరించె.... 5_4

మూలంలో "తుంగభద్రాత" అన్నపదంలో "అలంపురంబు వన్" అని మారింది. ఇది పదానువాదం కాదు ఈ పదం భావాను వాదం చేయబడింది.

మూల ప్రపంచనం

పురాణ పద్ధతి వేరు. పురాణాన్ని కావ్యంగా అనువదించవలసి వచ్చినపుడు మూలాన్ని కొన్నిచోట్ల సందర్భోచితంగా పెంచటం పూర్వ కవుల అనువాదాల్లోను కన్పిస్తుంది అలాగే బ్రహ్మేశ్వర పురాణాను వాదంలో మూలాన్ని ప్రపంచించిన సందర్భాలలో వున్నాయి.

ఉదాహరణకు - ప్రథమాశ్వాసంలో

శ్లో॥ తస్యాంపద్యాం కృతస్నానాత్ సర్వయజ్ఞ ఫలంలభేత్
కృష్ణవేది యథాపద్యా తుంగభద్రాతదైవచ
తయోశ్చసంగమేస్నాత్వా సర్వపాపైః ప్రముచ్యతే॥
ప్రథమాధ్యాయం పుట : 2

పై అనుష్టుప్శ్లోక పాదాల అనువాదంలో మూల ప్రపం చిత అనువాద పద్యం -

శా॥ గంగాస్నానము తుంగాపానమని వాక్యంబొప్పవిజ్ఞాశిలో
వం గళ్యాణద తుంగభద్రయలకృష్ణావాహినింబోలుమన్
రంగారున్ కరమానదీద్వయము నారంగొల్చు వార్యజ్ఞముల్
సొంగంబై తగపర్వముల్ వలుపుమేలందందగున్ దక్షతన్॥

ప్రథమా - 15

పై అనువాద పద్యంలో గీతలుంచినచోట మూల ప్రపంచి తానికి ఉదాహరణ కాగలదు.

ద్వితీయాశ్వాసం

శ్లో॥ మృగయాసక్త చిత్తస్య అగతః ప్రియయాసహ
ఋష్యాశ్రమమే మహాపుణ్యే తద్యసేచనరిస్రటిః॥
నివాసయామాసరాజా పుణ్యైరణ్యే సమాహితః
చతురంగబలైరుక్తస్య స్త్రీకన్యచ భవామివః
ఋష్యాశ్రమం సమాగత్యత ద్వనేవ్యవత స్తదా
ఋషిపత్నీ రేణుకాపి స్నానార్థం చాగతా పతీ
పత్నీ సహితరాజానాం దృష్ట్వాచాతీవమోహితా
మనశ్చంచల తామేత్య స్వాంతశ్చింతా పరాయణా॥

తృతీయోధ్యాయః పుట 16

మూలమందలి పై నాలుగు అనుష్టుప్పులు అనువాదంలో ఈ క్రింది పద్యాల్లో ప్రపంచింపబడ్డాయి.

మ॥ మృగయా మానస లాలస మానసంబున
సతీమిత్రా ప్త సర్వాంగ సై
వ్యగణంబుల్ తమజేరి కొల్వ పల
కాంతార ప్రదేశంబు పం

దగువట్టెన్ రవివంశ మండనుడు
ప్రోద్వ్రత్న భూషావళీ
యుగనూనాముల సుందరాంగుడగు
సుద్యుమ్నుండు తత్కాంతకున్।

2-8.

ఉ॥ ఆయమలాంగి యానృపుని నాతనిపై భవమల్లవానియ
త్యాముతసైన్యమాతని నవాంబురుహాంబు కలంగనంగ నెం
తో యెదయందు నద్భుతమునొందియు దన్నృపరూపవైభవ
శ్రీయుతరీతి జూచియు బోరంగనె నంగజబాణ పీడనన్.

2-9

వ. అపుడావతి యెదందం దలంచి

సీ॥ తళతళత్తళ కాంతులొలయు నాయుధములం
జెలిపించు చతురంగ సైన్యములును
పవమాన నవమాన జవమాన యుగనూన
యాగమానిత తురంగాకరములు
నేలకేతెంచిన నీలాంబుదాళి నా
బోలెడిమత్త శుండాలములును
తంపాలతాపాళి యింపుదింపు నిలింప
పతులబ్ధి శుద్ధాంత పతులగమియు.

సీ. గల్గువైభవంబును గల్గి-కాలకంఠ
కంఠభయదహంకారంబు-గాంచవచ్చి
కంతురూపొందు నీధరాకాంతుగాంతు
గాగగల కాంతయే భాగ్యగుణంబు 2-10

మ. అని చెల్లాచెదురైన డెందమున 2-11

తృతీయ చతుర్థాధ్యాయాల్లో మూలప్రపంచనం చేయలేదు.

పంచమాశ్వాసం

వారణాసీ పురేరమ్యే గంగాయాః పశ్చిమేతటే
ఏకాదశోధ్యాయః-63

పై మూలశ్లోకపాదంలో వారణాసీపురం నామమాత్రంగా ఉంది వారణాసీపుర పద ఆధారంగా అనువాదంలో పై శ్లోకపాదం నాలుగు వృత్తాలుగా ప్రపంచించబడింది. మూలంలో నామమాత్ర ప్రస్తావనం ఉన్నందువల్ల దీని అన్యథాప్రకల్పనం అనడానికూడా వీలు లేదు. కనుక ఇది మూలప్రపంచనానికి చక్కని ఉదాహరణకాగలదు. అనువాదంలో ప్రపంచింపబడ్డ పద్యాలు—

ఉ. మేరుయమాశయందు గడిమిందగు
జాహ్నవి తీరమందు జె
న్నారు వసనదీ తటిని హర్మ్యచెలంగెడు
కాశి తత్పుర
శ్రీరమణీయరీతి వివరింప నిలింప
మునీంద్ర కోటికిన్
వారకయెంత యత్నపడినం
దరమంను వచింపబోలునే? 5-7

ఉ. ఆ రమణీయ పట్టణముదారధరాతలమందు హర్మ్యప్రా
కారచిరత్నమయగణ సుతోరణ మండితంబునై
సారసపత్రనేత్ర జలజావన వాసవముఖ్యభవ్య బృం
దారకసేవ్యమానమయి పల్యాగనున్విభవాభిరామమై 5-8

మ. జటులన్, జోగుల, సిద్ధులన్ గములుగా
సద్భక్తియై బొల్చియె
వ్రతికిల గొల్వన వల్ప్రపైభవముతో
బొగొండెడుల దత్పురో
త్కటనాధుండగు విశ్వనాధుడు
జగన్నాధుండు మానాధుడ
చ్చట గారుణ్యపనాధుడై ప్రమధ
మెచ్చంబొల్చు భవ్యాకృతిన్ 5-9

ఉ. పొందుగ దెల్విని గలిగి పూర్ణతరంబగు భక్తిమై జిదా
నందుని విశ్వనాధుని గనందగి యర్చన పేయువారుదై
వందిన సేవ్యమాన మదనాంతకమౌ శివలోకలాభమున్
జెందుదురిద్ది విశ్వపతి సేవఫలంబునుతింప శక్యమే 5-10

మూలకుంచనం

కథాగమనానికి అడ్డుతగిలేవి, పునరుక్తులు మొదలైన మూలం లోని భాగాల్ని అనువాదంలో కుదించి (కుంచించి) చెప్పటం మూల కుంచనం. అనువాద తెలుగు కావ్యాల్ని రచించేవారు ఈ మూలకుంచ నాన్ని అందరూ చేశారనటానికి వారి కావ్యాలే సాక్ష్యాలు. అట్టి మూల కుంచనం బ్రహ్మేశ్వరపురాణంలోకూడా ఉన్నాయి.

ఉదాహరణకు....

రేణుకాదేవి సుద్యుమ్నుని దగ్గరకువెళ్ళిన సందర్భానమూలంలో ఈ క్రింది శ్లోక పాదాలున్నాయి.

తదానమాగతాం పార్శ్వం దృష్ట్వా
రాజాతి విస్మితః
సహోత్థాయ తన్వగీం ప్రత్యుత్థానాభివందనై
ఆస్యద్యుపచారైశ్చ ప్రవచ్ఛ కుశలంతథా।
తృతీయోధ్యాయః-పుట-17

రేణుకవెళ్ళినపుడు రాజుగారు ఉత్థాన, ప్రత్యుత్థాన, అభినందన అననాది ఉపచారాల్ని ఆచరించి కుశలప్రశ్నలు వేశాడని పైశ్లోక భావం. దీన్ని తెలుగులో చక్కగా కుంభించాడు కవి. మూలకుంచనం చేసిన పద్యభాగం—

"....సమర్చ సుశ్రీకరముగ
రాజవర్యుడామెకు గౌరవము సల్పి 2-22

## బ్రహ్మేశ్వర పురాణం-ఛందః ప్రయోగపట్టిక

| క్రమ సంఖ్య | పద్యభేదం | ప్రథమా శ్వాసం | ద్వితీయా శ్వాసం | తృతీయా శ్వాసం | చతుర్థా శ్వాసం | పంచమా శ్వాసం | మొత్తం |
|---|---|---|---|---|---|---|---|
| 1 | ఉత్పలమాల | 14 | 26 | 07 | 08 | 37 | 92 |
| 2 | చంపకమాల | 04 | 17 | 05 | 01 | 17 | 44 |
| 3 | శార్దూలవిక్రీడితం | 17 | 09 | 13 | 05 | 19 | 63 |
| 4 | మత్తేభవిక్రీడితం | 05 | 14 | 15 | 11 | 24 | 69 |
| 5 | కందం | 12 | 06 | 05 | 02 | 04 | 29 |
| 6 | సీసం | 05 | 04 | 03 | 05 | 12 | 29 |
| 7 | తేటగీతి | 16 | 13 | 27 | 12 | 10 | 78 |
| 8 | ఆటవెలది | — | 01 | 01 | 02 | — | 04 |
| 9 | మాలిని | — | 01 | — | — | — | 01 |
| 10 | మత్తకోకిల | — | — | — | — | 01 | 01 |
| 11 | వచనం | 08 | 06 | 02 | 06 | 10 | 32 |
| | మొత్తం | 81 | 97 | 78 | 56 | 134 | 446 |

బ్రహ్మేశర పురాణంలో ఐదు అశ్వాసాల్లొ కలిపి మొత్తం 484 పద్య గద్యాలున్నాయి. పై పట్టిక పరిశీలనం వల్ల బ్రహ్మేశ్వర పురాణములో దేశిజాతి పద్యాలపరిశీలనకన్నా సంస్కృత వృత్తప్రయోగంలో ఉత్పలమాలాది ప్రథమస్థానం కాగా ద్వితీయస్థానం మత్తేభ విక్రీడిత వృత్తాలది. దేశిజాతి పద్యాల్లో తేటగీతుల ప్రయోగం అధికంగా కన్పిస్తుంది. పంచమాశ్వాసంలో మిగతా ఆశ్వాసాలకన్న ఎక్కువగా పద్య గద్యాలున్నాయి. పంచమాశ్వాసంలో రసాసిద్ధ చరిత్ర అని స్పష్టమౌతుంది. అలంపురిలోని ఆలయ నిర్మాణాదులను చేపిన రసాసిద్ధుని గూర్చి మిగతా వాటికన్న ఎక్కువగా వ్రాయటం అలంపురంక్షేత్రంపై గల రససిద్ధ ప్రభావం ఎంతటిదో తెలుస్తుంది. ఈపురాణంలో వచనాలు తక్కువ సంఖ్యలో ప్రయోగింపబడ్డతో కవిగారు పద్యరచనలో భావాల్ని ఇమిడ్చి పరిగా వ్యక్తంచేయడంలో సిద్ధహస్తుదని భావించవచ్చు తెలుగులో ఎక్కువవ్యాప్తి చెందిన ప్రధానమైన శార్దూల, మత్తేభ ఉత్పలమాల, చంపకమాలవృత్తాలు మాత్రమే అందులో ప్రయోగింపబడ్డాయి. విశేష సంస్కృత వృత్తాల్లో మాలిని ఒకటి మత్తకోకిల ఒకటి ప్రయోగించబడింది. మొత్తంమీద సామాన్య సాహిత్య జిజ్ఞాసువులకు పరిచయం గల వ్యాప్తిని పొందిన పద్యాలే ఈ కావ్యంలో ప్రయోగించబడ్డాయి.

—...—

## అలంపుర క్షేత్ర ప్రస్తావిత కావ్యాలు

తెలుగు సాహిత్యంలో అలంపురక్షేత్ర ప్రస్తావన తెలియవచ్చి నంతలో పాల్కురికి సోమనాథుని కాలంనుండి కన్పిస్తుంది. 1280-1340 పాల్కురికి సోమనాథుని పండితారాధ్య చరిత్ర, బసవపురాణం, తరి పాటి రంగనాథుని - నయన రగడ, వాగులేటి శేషనారాధ్యుని - శ్రీ పర్వత పురాణం, అత్తలూరి పాపకవి - శ్రీశైలఖండం, ఉప్పలవేంకట శాస్త్రి - శ్రీశైల మహాత్మ్యం - మొదలైన తెలుగువాఙ్మయాల్లో అలంపుర క్షేత్ర ప్రస్తావన కన్పిస్తుంది పైనపేర్కొన్న తెలుగుకావ్యాల్లోకి అలం పురక్షేత్ర ప్రస్తావనను గూర్చి సమీక్షించడం ఎంతయినా అవసరం.

పండితారాధ్య చరిత్ర :

పాల్కురికి సోమనాథుడు (1-80-1340)1 రచించిన పండితా రాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో అలంపురాన్ని గురించి ప్రస్తావించ బడింది. శ్రీశైలాన్ని పర్వత ప్రకరణంలో వర్ణించడం జరిగింది. అందులో శ్రీశైల పశ్చిమ ద్వార ప్రశంస వచ్చిన సందర్భములు అలంపురం వర్ణించబడింది. అరవై ద్విపద పాదాల్లో బ్రహ్మేశ్వర క్షేత్రాన్ని గూర్చి వర్ణించబడింది.

యుగయుగాల నుంచి విష్ణువు, బ్రహ్మ, జిష్ణు (ఇంద్రుడు) అమరులు, మునులు, శ్రీగిరి పశ్చిమ ద్వారాన తమ పేర లింగాలను ప్రతిష్ఠించారు. అవి "వరసాధ్రుప్రదములు" అర్థివానిని చూడడానికి చెప్పడానికి తరంకాపు అసంఖ్యాకమైన లింగప్రతిష్ఠలోఉండే శ్రీగిరి పశ్చిమద్వారానికి (అలంపురక్షేత్రాన్ని) లింగపర్వతం, లింగనగరం

1. సమగ్రాంధ్ర సాహిత్యం, రెండో సంపుటం

లింగమందిరం, లింగవార్ధి, లింగమంజరి, లింగరాశి, లింగసురభూజ, లింగసురభి అనే విధంగా ఉంటుంది. శ్రీశైల పశ్చిమ ద్వారంలో (అలంపుర క్షేత్రంలో) "ఏకాదశ నవ్యతీర్థాలు" ఉన్నట్లు పర్వత ప్రకరణం యిలా పేర్కొంది.

"ఆశ్చర్యకరమఘహర మీ నగంబు
పశ్చిమద్వార ప్రకాశంబు జూడు
తుంగభద్రాంకిలోత్తుంగ భద్రాత
రంగిణీ చారుతీరమున మోక్ష ప్ర
దంబు దేవద్రోణి తత్పశ్చిమమున
వంబి శ్రీ వారాహ బ్రహ్మేశ్వరములు
వేదనాదావళీ వృత్తమధ్య ప్ర
వాదితస్థాన విభ్రమ పంక్తిలోన
అమరు తీర్థాది ఛాయామల్లికార్జున
ము గటికాసిద్ధనాథ మోక్షేశ్వ
రమును భుజంగేశ్వరము నారదేశ్వ
రమును బ్రహ్మేశ్వర రాజరాజేశ్వ
రంబు వహ్నీశ్వర రమ్య భోగేశ్వ
రంబును సోమేశ్వరంబును గల క
లేశ్వరంబును నాగనెన్నంగ జను న
పశ్చ"రైకాదశ నవ్యతీర్థంబు"(లు)"

బ్రహ్మేశ్వరం శ్రీరుద్రపాదాది తీర్థాలకు ఆదిమూలస్థానమని పర్వత ప్రకరణంలో చెప్పబడింది.

అతిశేషునకు కూడ అక్కజాన్ని కలిగించే అక్కడి లింగాల్లో కొన్నిటి పేర్లు ఉదాహరణకు పర్వత ప్రకరణలో పేర్కొనబడ్డాయి. అవి

ఆ యా దేవతాదులు ప్రతిష్ఠించడంతో వాటికి ఆయా పేర్లు కలిగాయి. ఆ లింగాలు బ్రహ్మేశ్వరం, బలభద్రేశ్వరం, కమలేశ్వరం, యాగేశ్వరం, పాపనాశేశ్వరం, అగస్త్యేశ్వరం, నాగేశ్వరం, సప్తకోటీశ్వరం, కుక్కుటేశ్వరం, అశ్వమేధేశ్వరం, అకులేశ్వరం, రామేశ్వరం, లక్ష్మణేశ్వరం, ధవళేశ్వరం, ధర్మేశ్వరం, విమలేశ్వరం, ఇంద్రేశ్వరం, కరేశ్వరం వ్యాపేశ్వరం, వరుణేశ్వరం, మలక్షయేశ్వరం, ఉత్తరేశ్వరం, అవలేశ్వరం, ఏలేశ్వరం, పంచలింగేశ్వరం, సప్తలింగేశ్వరం, ఉభయసంగమేశ్వరం, పంలేశ్వరం, కపకేశ్వరం, స్వర్గద్వారసీమ బ్రహ్మేశ్వరం, త్రిపురాంతకేశ్వరం, నిపాదిత భస్మేశ్వరం, సిద్ధేశ్వరం మొదలైనవి. అలంపురం అనే పేరు మాత్రం పండితారాధ్య చరిత్ర పర్వత ప్రకరణంలో పై లింగాల పేర్లు తెలియజేసే సందర్భంలో కన్పించదు. ఏది ఏమైనా శ్రీగిరి పశ్చిమద్వార స్థానమైన అలంపురాన్ని గురించి మహిమోపేతంగా పర్వతప్రకరణం తెలియజేస్తుంది

బసవపురాణంలో కేవలం అలంపురి నామమాత్రంగా ప్రస్తావించబడింది. ఈ ద్విపదకావ్యంలో అలంపురాన్ని గురించిన విశేషాలు అభివర్ణించబడలేదు.

### నయనరగడ

పద్మాలుగో ?శతాబ్ది పూర్వార్థం పాల్కురికి సోమనాథునితో వాదించి ఓడిపోయి శివదీక్ష పొంది శైవుడిగా మారిన చక్రపాణి రంగనాథుడు శ్రీశైలేశుని స్తుతిస్తూ నయనరగడను చెప్పాడు. నయనరగడలో ప్రతిపాదం చివర "కంటి" అనేపదం ఉంది. నయనరగడ 342 పాదాలకృతి. దీనికి " శివభక్తదీపిక " అనికూడా నామాంతరం ఉంది. ఈ కృతిలో ఈక్రింది పాదాల్లో గీతఉగల చోట్ల అలంపుర ప్రస్తావన చేయబడింది.

మహినొప్పు శ్రీశైలమహిమనే బొడగంటి
బహువేద శాస్త్రముల్ ప్రణుతినేవటగంటి
భూలోక కైలాసపురమునగ బొడగంటి
ఫాలాక్షుడచ్చోట బాయకుండుటగంటి
ధృతి దూర్పు మొగసాల త్రిపురాంతకము గంటి
వతుల జ్యోతిర్లింగమటయామ్యమున గంటి
బలు పశ్చిమద్వార బ్రహ్మేశ్వరము గంటి

శ్రీశైలానికి పశ్చిమద్వారం బ్రహ్మేశ్వరం అంటే అలంపురం అని అర్థం. చక్రపాటి రంగనాధుడు అట్టి అలంపుర బ్రహ్మేశ్వరాన్ని కనినట్లు (చూచినట్లు) తన నయనగతి రగడలో పై రగడ పాదాల పేర్కొన్నాడు[1]

శ్రీపర్వతపురాణం[2]

ఈ కావ్యం తృతీయాశ్వాసంలో "శ్రీనగ మందిర నిలయము నకు పశ్చిమ ద్వారమగు" అలంపుర క్షేత్ర ప్రస్తావన అక్కడి తీర్థ ప్రశంస చేయబడింది. బ్రహ్మేశ్వరుని సేవిస్తే బ్రహ్మజ్ఞానం కలుగు తుందని బ్రహ్మ స్త్రీ వధాధి పాపాలు పోతాయని శ్రీపర్వతపురాణంలో ఇలా చెప్పబడింది.

కం॥ బ్రహ్మేశ్వర లింగంబును
జిహ్వాగ భూషణుని భక్తిసేవిరప వర

1. నయనగడ (శివభక్తిదీపిక) చాటుపద్యమణి మంజరిలో ప్రచురితం. చూడు-చాటుపద్యమణిమంజరి దేవతాస్తుతిప్రకరం పంచలనకర్త-వేటూరి ప్రభాకరశాస్త్రి, సంపాదకులు-వేటూరి ఆనంధమూర్తి-పుటలు-83-84
2. 1978లో ప్రచురితం.

బ్రహ్మజ్ఞానం కలుగును
బ్రహ్మ స్త్రీ గోవధాది పాపములణగున్"

తుంగభద్రా తీర్థం, యోగితీర్థం, వేదవతీ తీర్థం, పాదవతి, మణికర్ణికేశ్వరం, రామేశ్వరం, అమరేశ్వరం, యమునేశ్వరం, గణేశ్వరం, ముక్తి రామేశ్వరం, భోగేశ్వరం, తరుదేశ్వరం, సప్తమునీశ్వరం, లక్ష్మదేశ్వరం, సెత్తడి రామేశ్వరం, మణిభద్రేశ్వరం, గుప్త మాహేశ్వరం, సప్త మల్లికార్జునం, ఆంధ్రదేశ్వరం,సిద్ధేశ్వరం మొదలైన తీర్థాలున్నాయని ఆయా తీర్థలచెంతగల శివలింగ దర్శనంవల్ల అశ్వమేధసహస్ర, వాజపేయశతం చేసిన ఫలం సిద్ధిస్తుందని శ్రీ పర్వత పురాణం పేర్కొంది.

శ్రీపర్వత పురాణం-తృతీయాశ్వాసం
శ్రీగిరి చతుర్ద్వార నిర్ణయం-అందలి
దేవతా తీర్థల మహిమము.

## శ్రీశైలఖండం

దీన్ని అత్తలూరి పాపకవి రచించాడు. ఈ కృతిక్షేత్రమహిమాభివర్ణనం అతివృత్తంగా ఉంది. శ్రీశైల పశ్చిమద్వార ప్రస్తావన సందర్భంలో అలంపుర క్షేత్ర ప్రశంస సంక్షిప్తంగా అందులో చెప్పబడింది.

## శ్రీశైలమాహాత్మ్యము

కృతికర్త ఉత్పల వెంకటశాస్త్రి శతావధాని, అతడు కాశీకివెళ్ళగా అక్కడ ఒక యోగి శ్రీశైల మహాత్మ్యానికి చెందిన కొన్ని శ్లోకాల్ని వినిపించాడు. కవి వాటిభావాల్ని సంపుటీకరించి ఈ కావ్యం రచించా

డం.1 అందులో 25 శివక్షేత్రాల్ని గూర్చి చెప్పబడింది. అందులో అలంపురక్షేత్రంఒకటి. శ్రీశైలాన్ని గూర్చి చెప్పేటపుడు దీని పశ్చిమ ద్వారమైన అలంపురాన్ని గూర్చి కూడా చెప్పడం సర్వసాధారణం. అలంపురాన్ని గూర్చి ఇతర కావ్యాల్లోలేని ప్రత్యేక విశేషాలు అందులో కన్పించవు.

పాలుట్ల విశ్వనాథరావు రచించిన శ్రీశైల మహాత్మ్యంలో అలంపురంలోని బాలబ్రహ్మేశ్వరుని సేవిస్తే కామసిద్ధి కలుగుతుందని పురాణాలు చెప్పినట్లు చెప్పబడింది.

అలంపురంలోని దైవాంకిత రచనలు

అలంపుర క్షేత్రంలో ప్రెలసిన దైవాలకు కొందరు కవులు తమ గ్రంథాల్ని అంకితమిచ్చారు. ఆ గ్రంథాలు అలంపుర క్షేత్రచరిత్రను కానీ, లేదా ఆ దైవాల పురాణకథల్ని కానీ వర్ణించేవికావు. గ్రంథంలోని ఇతివృత్తం ఏదైనా అది అలంపురక్షేత్ర దైవాకింతలైన గ్రంథాలు సంక్షిప్తంగా పరిశీలింపబడ్డాయి.

సౌవర్ణికాఖ్యానం

ఈకావ్యం అలంపూరులోవెలసిన నరసింహస్వామివారికి అంకితం చేయబడింది. దీనికర్త కోరవెల్లి నరసింహకవి. ఇతడు తరిగొప్పుల మల్లన్న (1560-1614) మనుమడికి మనుమడు. కనుక తరానికి 30 సంవత్సరాలు లెక్కిస్తే ఇతడి కాలం దాదాపు క్రీ.శ. 1700-1730 అవు తుంది. కోరవెల్లి నరసింహకవి "సౌవర్ణికాఖ్యానము"ను రచించినట్లు ఇతడి శిష్యుడైన పానుగంటి దుర్గాధిపతియైన కుమార వేంకటరాయులు

---

1. ప్రకాశం జిల్లా రాయలసీమ కవుల చరిత్ర పుట.47
కవి శంకరశాస్త్రి, కవి రాధాకృష్ణమూర్తి

తాను రచించిన "ద్రౌపదీ కళ్యాణం" అనే కృతిలో పేర్కొన్నాడు.1

యోగీశ్వర విలాసం :-

దీని కర్త నందికొటుకూరి సిద్ధయోగి. అతని గురువు అలంపూరు వాస్తవ్యుడైన గడిగె చిక్కయ్య. కాలం 18 వ శతాబ్దం. అలంపూరు బాలబ్రహ్మేశ్వరాలయంలో సిద్ధయోగి గురువుతో బ్రహ్మోపదేశాన్ని పొంది తాను రచించిన కృతుల్ని గురువు ఆజ్ఞచొప్పున బాలబ్రహ్మేశ్వరాంకితం చేశాడు.2 అట్టికృతుల్లో యోగీశ్వర విలాసమొకటి. ఇది మూడాశ్వాసల ద్విపద కృతి. ఇందులో ఒక ఆశ్వాసం మద్రాసు ఓరియంటల్ మాన్యుస్క్రిప్ట్ లైబ్రరీవారి బులిటిన్‌లో ప్రచురించబడింది. ఇటీవల ఈకృతిని విపుల పీఠికతో 3 ఆశ్వాసాలు సమగ్రంగా వైద్యం వేంకటేశ్వరాచార్యులుగారు ప్రచురణకు సిద్ధంచేశారు. ఈలిఖితశుద్ధప్రతి3 వైద్యంవారి అక్షరార్చన గ్రంథాలయం కర్నూలులో ఉంది. ఈ కృతిలోని ద్విపద పాదాలు ఉదాహరణకు....

---

1. ద్రౌపదీకళ్యాణం-అముద్రితం దీని అసమగ్ర తాళపత్ర ప్రతి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రాచ్యలిఖిత గ్రంథాలయం హైదరాబాదులో ఉంది. అక్సెషన్ నెం.475 కాల్‌నెం. టి.3.203

2. వివరాలు : "సమాలోచన పత్రిక" సంపుటం 13, సంచికలు 24, 25 లోని వైద్యం వేంకటేశ్వరాచార్యులవారి "నందికొటుకూరి సిద్ధయోగి కృత నవపద్య పుష్పమాలిక" పుటలు 5-7

3. వైద్యంవారు పరిష్కరించి విపుల పీఠికాయుక్తంగా లిఖించిన ప్రతి.

శ్రీగురుండై పట్టి - చిక్కయ్య గారిని
యోగీశ్వర విలాస మొప్పంగ నేను

.... .... .... ....

ఘనత బ్రహ్మేశ లింగమున కంకితము
గానొనరించి మోక్షపు త్రోవగాంచి
కరధృత సారంగ - కరుణాంతరంగ
చిరసిత భసితాంగ - శ్రీబ్రహ్మలింగ - ప్రథమాశ్వాసం

సన్నవళళాక్షాంగ - నంది తురంగ
భవ్యాంతరంగ శ్రీ-బ్రహ్మేశలింగ!

.... .... .... ....

దురితాబ్ధ మాతంగ - దుఃఖ విభంగ
భరితాత్మ సంగ శ్రీ - బ్రహ్మేశలింగ! ద్వితీయాశ్వాసం

.... .... .... ....

కలితహస్త కురంగ - కంఠ విషంగ
లలిత సితాంగ! బాల బ్రహ్మలింగ!

.... .... .... ....

సూతాదిమునిసంగ సోమోత్తమాంగ
వేతాళమదభంగ శ్రీబ్రహ్మలింగ. తృతీయాశ్వాసం

ప్రతి అశ్వాసం చివర్లో ఈ క్రింది ద్విపద పంక్తులున్నాయి,

ఇది బ్రహ్మలింగ మహితకృపాలబ్ధ
పదముల కవితా ప్రసంగవాగ్జాల
సవిశేష శివభక్తజన సఖాయుక్త
శివకులాంబుధి చంద్ర - సిద్ధయోగీంద్ర

రచితమై యోగీశ్వర విలాసమనగ
భ్రమరమై తగిన ప్రబంధంబునందు
....    ....    ....    ....

అలంపూరు బాలబ్రహ్మేశ్వరాంకితమైన ఈ గ్రంథములో శైవ వేదాంతం విపులంగా వర్ణించ బడింది.

వేదాంత సూత్రాలు :-

కర్త నందికొటుకూరి సిద్ధయోగి. ఈ గ్రంథం సీసపద్యాల్లో రచించబడింది. బ్రహ్మలింగ అనే మకుటంతో సీసపద్యాల్లో రచింపబడ్డ ఈ కృతిలోని ఇతివృత్తం శైవవేదాంతపరమయింది.

షట్స్థల దర్పణం :-

కర్త : నందికొటుకూరి సిద్ధయోగి. శైవ వేదాంతకమైన ఈ కృతి "భక్తహృత్పద్మ భృంగ శ్రీబ్రహ్మలింగ" అనే మకుటంతో సీస పద్య మాలావళిలో రచించబడింది.

తత్వాలు, కీర్తనలు, మంగళ హారతులు :

నందికొటుకూరి సిద్ధయోగి అనేక తత్వాదులను చెప్పినట్లు తెలుస్తోంది. అవి అముద్రితాలు. కొన్ని తత్వాలు జిజ్ఞాసువుల యిళ్ళలో వ్రాతప్రతుల్లో జీవిస్తున్నాయి. వైద్యం వేంకటేశ్వరాచార్యులు సేకరించిన కొన్ని తత్వాల్లో బ్రహ్మలింగాంకాలైనవి.

తోడిరాగం - ఆదితాళం

కాలిల్లె కాలిల్లె కానె కాలిల్లె
కాలిల్లె యమకీర్తి - కప్పెట వేయంచి

యోలి బ్రజవము కొమ్మ నూదింతురాలింగ ॥తాలిక్లై॥

.... .... .... ....

సతతము శ్రీవీర - శైవాముగని నేను
మతములారుదాటినే - మములను మీటి
హితమతి బాలబ్రహ్మేశ్వరుని దయగూడి
సితసిద్ధయోగినై - చరియింతురాలింగ. ॥తాలిక్లై॥

మంగళహారతి

మంగళము గురులింగ - జంగమాకారునకు
మంగళము యోగిహృ-న్మందిరునకూ
జయమంగళం - నిత్య శుభమంగళం
జయమంగళం జగన్మయ మంగళం ॥మం॥

మునుపు యిప్పుడుమీద - నముకాలమును లేక
నెనయదూర సమీప - మేమిగాకా -
కనవినంగా జెప్పగారాక పరిపూర్ణ
ఘనతర బ్రహ్మ లింగంబునకునూ ॥జయ॥

శంకర శతకము :-

దీనికర్త నందికొటుకూరి సిద్ధయోగి పుత్రుడయిన శంకర యోగి. అతడు తన తండ్రిలాగే తాను రచించిన రచనల్ని బాల బ్రహ్మేశ్వరునికి అంకిత మిచ్చాడు. అతని తల్లి పుట్టిల్లు అలంపూరు1. శంకర శతకం చంపకోత్పలమాలతో రచించబడ్డ 101 పద్యాలుగల శతకం. శతకాంతంలో ఈ క్రింది కందం ఉంది.

---

1. యోగీశ్వర విలాసం, శంకర శతకాలకు శ్రీవైద్యం వేంకటేశ్వరాచార్యులు సంతరించిన పీఠిక. (వ్రాతప్రతి)

కం॥ బాలబ్రహ్మేశుని కృప
హేలాగతి తత్త్వసారమటు జేసితినే
బాలల వాక్యంబుల గతి
నాలించియు స్వామిభూతి నందుడివిబుధుల్.

ఈ శతకం వైద్యంవారి అక్షరార్చన గ్రంథాలయంలో (కర్నూలులో) ఉంది.

అలంపురంలో వెలసిన బాలబ్రహ్మేశునకు నరసింహస్వామికి అంకితాలయిన కృతులు ఈ ఉపశీర్షికలో పరిచయం బడ్డాయి.

---

## అలంపురక్షేత్రం - అర్వాచీనుల రచనలు

అలంపురక్షేత్రాన్ని గూర్చి వెలువడ్డ అర్వాచీనుల (వ్యాస) రచనల్ని స్థూలంగా మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి 1. అలంపుర క్షేత్రాన్ని గూర్చి వెలువడ్డ రచనలు.

2. అలంపుర క్షేత్రాన్ని గూర్చి ప్రస్తావించిన (వ్యాస) రచనలు.
3. వివిధపత్రికల్లో కేవలం అలంపురాన్ని గూర్చి వెలువడ్డ వ్యాస రచనలు :

ప్రస్తుతం ఈ శీర్షికలో ఈ మూడు విభాగాలకు సంబంధించిన రచనలు వరుసగా సమీక్షించబడ్డాయి.

1. కేవలం అలంపుర క్షేత్రాన్ని గూర్చి వెలువడ్డ రచనలు:

అలంపుర క్షేత్రాన్ని గూర్చి ప్రత్యేక వ్యాసాలు రచించి, పుస్తకంగా వెలువడ్డ రచనలు మూడు మాత్రమే ఉన్నాయి. ఆ మూటింటిని అలంపూరు వాస్తవ్యులు ప్రముఖ కవి పండిత పరిశోధకులు అయిన బ్రహ్మశ్రీ గడియారం రామకృష్ణశర్మగారు రచించారు. అవి

1. అలంపూరు శిథిలాలు
2. దక్షిణ వారణాశి
3. అలంపూరు క్షేత్ర (చరిత్ర)ము

### 1. అలంపూరు 'శిథిలములు'

ఈ రచన 1948లో శ్రీయుత దుంపలి రామిరెడ్డి గారి ఈ రచన ప్రామాణికమైన రచనగా వెలువడింది. అందులో అలంపూరు అందలి ధార్మిక విశేషాలు, అలంపూరు ప్రాచీనత, అలంపూరు సంక్షిప్తచరిత్ర అలంపూరులో దుర్గ విశేషాలు, ఆలయ శాసనాలు, వీరగల్లులు, క్షేత్రమందలి అష్టాదశ తీర్థాలు, అరవైనాలుగు ఘట్టాలు, ఆలయ జీర్ణోద్ధారణ, అన్నదాన సంస్థ, సంస్థ వ్యవస్థాపకులైన శ్రీ కుమారస్వామి శాస్త్రి గారు వ్రాసిచ్చిన వీలునామా మొదలైన అంశాలు ప్రామాణికంగా సరైన ఆధారాలతో వ్రాయబడ్డాయి.

### 2. దక్షిణ వారణాశి

ఈ రచనకూడా శ్రీ బాలబ్రహ్మేశ్వర దేవస్థానం (అలంపూరు) వారిచే ప్రకటించబడింది. అందులో సంక్షిప్తంగా అలంపురక్షేత్రానికి సంబంధించిన స్థలపురాణం, చరిత్ర మొదలైన విషయాలు చెప్పబడ్డాయి, "అలంపూరు శిథిలములు" అనే రచనలోని అనేకాంశాలు అందులో చెప్పబడ్డాయి. రెండింటిలోని ప్రాముఖ్యం దాదాపు ఒకటే. అయితే చెప్పే తీరు, భాష మొదలైన వాటిలో ఈ రెండు రచనలూ దేనివద్దది దానిదే అన్నట్లున్నాయి. మొత్తంమీద ఈ రచనలు బ్రహ్మశ్రీ గడియారం రామకృష్ణశర్మగారి బహుముఖ పరిశోధనాత్మక ప్రజ్ఞాపాటవాలకు నిలువుటద్దాలుగా అనిపిస్తాయి.

## 3. అలంపురక్షేత్రం

బ్రహ్మశ్రీ గడియారం రామకృష్ణశర్మ గారి ఈరచన 40 పుటలు గల లఘు రచన అయినాకూడా అలంపురాన్ని గురించి వివిధాంశాల్ని కొండను అద్దంలో చూపించినట్లు చూపించారు సంస్కృతం, తెలుగు, కన్నడం, ఉర్దూ, ఇంగ్లిషుభాషల్లోగల వివిధ ప్రాచీనార్వాచీనరచనలు ఈ పుస్తక రచనకు ఉపయుక్తాలు స్థల పరిచయం, స్థలచరిత్ర, స్థల మాహాత్మ్యం, చాళుక్య వాస్తుశిల్పకళలు, చూడతగ్గ ఆలయాలు, పురావస్తు సంగ్రహాలయం (మ్యూజియం) అనే ఆరుశీర్షికల్లో అలంపూరును గురించి సర్వాత్మనా తెలిపేందుకు శర్మగారు ఈ పుస్తకంలో సర్వప్రా ప్రయత్నించి సఫలీకృతులైనారు. ఇది క్రోధి-మహాశివరాత్రినాటికి తృతీయ ముద్రణ పొందిన రచన. అలంపుర క్షేత్రస్వామికి (బాల బ్రహ్మేశ్వరస్వామికి) ఈ రచన (పూజా) బిల్వదళంగా సమర్పింపబడింది.

గడియారం రామకృష్ణశర్మ గారు (అలంపుర స్థలపురాణం) శ్రీమదలంపురీ క్షేత్రమాహాత్మ్యమ్ (సంస్కృతం) అనే గ్రంథానికి పీఠిక వ్రాస్తూ కొన్ని విశేషాలు తెలియజేశారు. స్థలపురాణంలో ఈ ఆలయాల్ని రససిద్ధుడు నిర్మించినట్లు చెప్పబడింది. ఆ శిల్పాచార్యులు రసవాదులై ఉంటారు. రసరత్నాకరాది గ్రంథాల్లో అలంపురక్షేత్రంలో బంగారును, వెండిని చేసే యోగాలకు పనికివచ్చే ఓషధులు పరుసవేదికి పనికివచ్చే ధాతువులున్నట్లు చెప్తున్నాయి. కాబట్టి ఇక్కడ వెలసిన నవబ్రహ్మలపేర్లు రససంబంధమైన మూలికలపేర్లుగా తోస్తాయి. వైద్య గ్రంథాల్లో ఈ నవబ్రహ్మల పేర్లను ఈ క్రింది మూలికలుగా అర్థాలు చెప్పబడ్డాయి.

బాల-కురువేరు, కుమార-కలబంద, అర్క-జిల్లేడు, పీర-కిడి-గజనిమ్మ, విశ్వ-అల్లం, విశ్వగంధి-హంసపాది, విశ్వతులసి-కుక్క తులసి, గరుడ-అతవస, స్వర్గ-దొండ, తారక-వరవ్వతి.

రసాయన శాస్త్రజ్ఞులు ఈదృష్టితో అలంపురంలో పరిశీలిస్తే, పరిశోధిస్తే విశేషాలు తెలుస్తాయని ప్రముఖ సాహిత్యవేత్త అలంపురక్షేత్ర శాసనాది పరిశోధకులు అయిన శ్రీ గడియారం రామకృష్ణశర్మ గారు అభిప్రాయపడుతున్నారు.

2. అలంపుర క్షేత్రాన్ని గురించి ప్రస్తావించిన (వ్యాస) రచనల
శ్రీశైల క్షేత్ర మహిమము[1]

ఈ రచనకు కర్త ఎవరో తెలియదు. పుస్తకంపై కేవలం పబ్లిషరు పేరు మాత్రమే పేర్కొనబడింది. ఈ రచనలో (పుట-8-10) "శ్రీశైలం ద్వారములయందలి తీర్థములు" అనే శీర్షికలో శ్రీశైలక్షేత్రానికి చతుర్ద్వారాలుగా చెప్పబడే త్రిపురాంతకం, సిద్ధవటం, అలంపురం, ఉమామహేశ్వరం అనే ద్వారాల్లోగల తీర్థాలు, అందలి దర్శనీయ దైవాలు పేర్కొనబడ్డాయి. ఆ సందర్భంలో శ్రీశైల పశ్చిమద్వారమైన అలంపూరులో ఈ క్రింది తీర్థములున్నట్లు చెప్పబడింది.

| | |
|---|---|
| తుంగభద్రా తీర్థం | నాదావతీ తీర్థం |
| పాపనాశన తీర్థం | బ్రహ్మేశ్వర తీర్థం |
| భుజంగేశ్వర " | గటికాసిద్ధ " |
| గణేశ్వర " | బ్రహ్మనారాయణ " |

1. పబ్లిషరు : బి. బి. రాజు రాజమండ్రి
శ్రీ సీతారామాంజనేయ ప్రెస్ రాజమండ్రి 1934

| | |
|---|---|
| రుద్రపాద " | సూర్యేశ్వర " |
| చంద్రేశ్వర " | సోమశిఖరేశ్వర " |
| పరశురామేశ్వర " | అమరేశ్వర " |
| యమునేశ్వర " | ముక్తిరామేశ్వర " |
| భోగేశ్వర " | అరుణేశ్వర " |
| లక్ష్మేశ్వర " | మదీలంద్రేశ్వర " |
| సప్తమునీశ్వర " | సప్తమాహేశ్వర " |
| గుప్తమల్లికార్జునేశ్వర " | సిద్ధేశ్వర " |
| పాపవినాశేశ్వర " | శ్రీ జోగుళాంబాశక్తి " |

వీటిలో కొన్ని ఇదివరకు పరిశోధకులెవ్వరూ ప్రస్తావించని పేర్లు కూడా ఉన్నాయి. అట్టి అలంపూరు క్షేత్రసంబంధితాలైన నామాలకు ఆధార గ్రంథాలు ఏవోకూడా తెలియడంలేదు. ఈ రచనలో చివరి మూడుపుటల్లో శ్రీశైల మహాసంకల్పం చెప్పబడింది. అది "అస్యశ్రీ మదాది దేవస్యాభగవతః" అని ప్రారంభింపబడి "నిషధహేమకూట వింధ్యాచలానాం బ్రహ్మగిరి విష్ణుగిరి రుద్రగిరి, వలయాకార పుణ్య క్షేత్ర వర్తమాన వ్యవహారిక చాంద్రమాన......సంవత్సరే...... అయనే.... ఋతు.... మాసే.... తిధి.... వాసర...." అని ముగించ బడింది. సంధ్యావందనాదులందు చెప్పబడే ప్రసిద్ధమైన సంకల్పం ఈ సంకల్పం పూర్తిగా భిన్నాలు. ఈ సంకల్పంలో "త్రిపురాంత సిద్ధవటాలంపురీ మహేశ్వరాఖ్య చతుర్ద్వారేవ శోభిత" అని....పశ్చిమ ద్వార అలంపురీ బాలబ్రహ్మేశ్వర శోభిత" అనీ అలంపుర ప్రస్తావనం చేయబడింది. ఈ వ్యాసంలోని కొన్ని తీర్థముల నామాలు, సంకల్పం ప్రసిద్ధమైనవిగాకాక మరుగున పడి ఉన్నాయి.

2, దేవాలయాల మీద బూతు బొమ్మలెందుకు ! :

తెలుగునాట బాగా ప్రచారం పొందిన ఈ రచనలో "యోని పూజ"2 అనే శీర్షికలో "అలంపురమన్న పురాతన క్షేత్రముంది. ఇక్కడ ఉన్న దేవతకు ఈ యోనిపూజ చేస్తుంటారు....ఇప్పుడుకూడా ఇక్కడి దేవి విగ్రహము రాతితో చెక్కుతూ శిల్పి తొడలను దూరముగావుంచి యోని స్పష్టంగా విప్పారి కనిపించేలాగున మలచినాడు. ఈ భగపూజ చేసినవారికి అష్టభాగ్యాలు అనాయాసంగా లభిస్తాయని నమ్మకము...." అని వ్రాయబడింది. ఈ అంశం జనశ్రుతిలో కూడ ఉంది. వీటికి "నగ్నకబంధం" అనే ఆ విగ్రహం గూర్చి తెలియచేసే స్థలపురాణం లోని ఈ క్రింది శ్లోకాలు ప్రాచీనమైన ప్రబలాధారాలుగా భావించ వచ్చు. స్థలపురాణంలో ఈ అంశాన్ని తెలిపే శ్లోకాలివి....

"తతః ప్రభృతిసాదేవీ భాగ్యం పుత్రాన్‌దదాతిహి
పుత్రికామాశ్చ యానార్యాః కుర్యుర్న వనీతకం
తద్యోనాస్థాప్య శ్రీఘ్రేణ జిహ్వాగ్రేణ లేహయేత్
ఏవం త్రివారకరణాత్ తాసాంపుత్రాన్‌దదాతిసా"

-శ్రీమదలంపురీ క్షేత్రమహాత్మ్యం.
తృతీయోధ్యాయః

3 అలంపూరు సంచిక: 1

ఈ సూచికలోని "పుణ్యక్షేత్రాలు - చారిత్రక స్థలములు" అనే

---

1. రచన : తాపీ ధర్మారావు, విశాలాంధ్ర పబ్లిసింగ్ బుక్ హౌస్, విజయవాడ, ఏడోకూర్పు - 1981

2. పుట : 103

2. రచయిత : మధురకవి బాపు అష్టావధాని, పాములపాడు,కర్నూలు జిల్లా ప్రథమ ముద్రణ 1973 ఆగష్టు.

3. కర్త : శివలంక శ్రీరామమూర్తి : ప్రచురణ : శ్రీనివాసభారతి, తిరుపతి 1984.

ఖ్యాతిలు అలంపుర క్షేత్రాన్ని గురించి సంక్షిప్తంగా (18-18 పుటల్లో) వ్రాయబడింది వ్యాసకర్త గడియారం సాంఖ్యాయన శర్మ. స్థలపురాణం, చరిత్ర, ఆలయాలు - శిల్పకళ మొదలైన విషయాలిందులో రేఖామాత్రంగా చెప్పబడ్డాయి. అలంపుర క్షేత్రాన్ని దర్శించేందుకు దేశీయులేకాక విదేశీయులయిన జర్మనీ, అమెరికా ఫ్రాన్సు, హాలెండ్, మొదలయిన దేశాలనుండి చరిత్ర పరిశోధకులు ప్రతి ఏటా వస్తుంటారని వ్యాసంలో పేర్కొబడింది. అలంపూరుక్షేత్ర అష్టాదశ తీర్థాల్లో ఒకటైన పాపనాశిని తీర్థ క్షేత్రాన్ని గురించి కూడ ఈవ్యాసంలో వివరించ బడింది.

"అలంపురం దేవాలయిమును నిర్మించిన తర్వాత రససిద్ధులు ఇచటికి వచ్చి బావిని త్రవ్వి లింగమును ప్రతిష్ఠించి బావిలో నందిని ఉంచారని అందువలన దీనికి లింగనవాపి అని పేరు వచ్చినది" అని లింగనవాయి అనే చారిత్రక స్థలాన్ని గూర్చి చెప్పేటప్పుడు అలంపుర క్షేత్రానికి లింగనవాయి గ్రామానికి గల సంబంధం వివరించబడింది. "అలంపూరు సీమలోని ప్రసిద్ధ వ్యక్తులు" అనే శీర్షికలో అలంపుర క్షేత్ర అలయ జీర్ణోద్ధారం చేసిన ప్రౌఢ సరస్వతి గంధకోట శంకర కుమార స్వామిశాస్త్రి పాదులవారి ఆలయ జీర్ణోద్ధారణ సేవలు చెప్పబడ్డాయి

4. శ్రీశైల క్షేత్ర మహాత్మ్యము.1 :

ఇందులో అలంపుర క్షేత్ర ప్రస్తావన (పుట 6-9) ఉంది. ఈ వ్యాసానికి ఆధారాలు స్కాంధపురాణం, పండితారాధ్య చరిత్ర. పెద్దలు చెప్పే కథలు, ప్రస్తుత సిద్ధాంత వ్యాసంలో ఆ యా స్థలాల్లో వివరించ బడ్డాయి. ఇక ఆన్తరికి సంబంధించిన గాధలిపి-బ్రహ్మేశ్వరుడిగాను సరస్వతీదేవి జోగులాంబగాను అలంపురంలో వెలసినట్లు పేర్కొనబడింది "అలంపుర క్షేత్రం మహానగరమై దినదినము వర్ధిల్లుచుండ ఒక సిద్ధుడు

చూచి ఓ అలంపురీ! ఇక చాలును అని గద్దించి పలికెనట నాటి నుండి అలంపుర పట్టణం పెరుగుట మానెనట "అనే మాటలకు జనశ్రుతిలో కల గాథలు ఆధారాలు పూర్వం అలంపురంలోని ఆలయాల్ని నిర్మించే పని వారికి తమశక్తినిబట్టి, నైపుణ్యాన్ని బట్టి తుంగభద్రానదిలోని ఇసుకలో వెండి బంగారు నాణాలు లభించేవని ఈ వ్యాసంలో జనశ్రుతి గాథ చెప్పబడింది. ఈ గాథ రససిద్ధుల రసవాద విద్యను ధృవీకరించేదిగా ఉండడం గమనార్హం. ఇక మిగతా వ్యాసమంతా ఇతరత్రి గ్రంథాల్లోని అంశాలే సంక్షిప్తంగా క్రమపద్ధతిలో చెప్పబడ్డాయి.

5. ఆంధ్రప్రదేశ్ దేవాలయ శాసన సమీక్ష 1 :

ఈ వ్యాస రచనలోని 76-96 పుటల్లో " అలంపురం " అనే శీర్షికలో అక్కడి శాసనాలు ప్రామాణిక పరిశోధనాత్మక పద్ధతిలో సమీక్షించబడ్డాయి. అలంపుర శాసనాల్ని గూర్చి తెలుసుకునేవారికి ఈ వ్యాసం కరదీపికగా ఉపయుక్తమవుతుంది. అలంపుర క్షేత్రానికి సంబంధించి దాదాపు వందశాసనాలు లభ్యమైనట్లు ఈ వ్యాసం తెలియచేస్తుంది. శాసనాల ఉనికి, కాలం, శాసనవస్తు, విషయం మొదలయిన అంశాలిందులో సంక్షిప్తంగా సమీక్షించబడినాయి. ఏకశాసనం ఎప్పుడు ఏ పుస్తకంలో ప్రచురిత మైందీ కూడా ఈవ్యాసం తెలియచేస్తుంది. ఈ రచనఅనుబంధం-1 లో దేవద్రోణి తీర్థ శాసనంపూర్తిగా ఇవ్వబడింది.

6. శ్రీశైల సంపూర్ణ చరిత్ర:- శ్రీశైల పడమరద్వారమైన అలంపుర క్షేత్రాన్ని గురించి చెపుతూ ఈ వ్యాసం "అలంపురంలో అధిష్ఠాన దేవతలు బ్రహ్మేశ్వరుడు. జోగుళాంబ, మదికర్ణికేశ్వరం, అమరేశ్వరం,

---

1. కర్త: శివలంక శ్రీరామచంద్రమూర్తి.
ప్రచురణ : శ్రీనివాస భారతి, తిరుపతి.

యమునేశ్వరం, గణేశ్వరం, జోగేశ్వరం, తరుణేశ్వరం, లక్ష్మణేశ్వరం, ఎద్దరామేశ్వరం, మణిభద్రేశ్వరం, వత్తమునీశ్వరం, గుప్త మహేశ్వరం, ఇంద్రేశ్వరం, సిద్ధేశ్వరం, మల్లికార్జునం, తుంగభద్రా తీర్థం, యోగినీతీర్థం, నాదవతీ తీర్థం, అని తెల్పింది ఇక్కడిలింగానికి ఎవరికి వారు స్వయంగా అభిషేకం చేసుకోవచ్చుననీ మిగతాచోట్ల పురోహితులు చేస్తారని ఇక్కడి విశేషపూజను ఈ వ్యాసం పేర్కొంది. ఇంగా మిగిలిన అంశాలన్నీ మిగతా గ్రంథాల్లోని వాటినే పంక్తిశః గా పేర్కొనడం జరిగింది.

7. శిల్పకళా క్షేత్రాలు (ద్వితీయభాగం)[1]

ఈ వ్యాసంలో "అలంపుర క్షేత్రం" అనే శీర్షికన ఆ క్షేత్ర సంబంధిత శిల్పాది విశేషాలు చక్కగా పరిశోధనాత్మకంగా విశేషించబడ్డాయి.[2] బాలబ్రహ్మ, కుమారబ్రహ్మ, అర్కబ్రహ్మ, వీరబ్రహ్మ, విశ్వబ్రహ్మ, తారకబ్రహ్మ, గరుడబ్రహ్మ, స్వర్గబ్రహ్మ, పద్మబ్రహ్మ అనే నవబ్రహ్మలచే ప్రతిష్ఠించబడిన అలంపూరులోని (లింగాలకు) ఈశ్వరునకు బాలబ్రహ్మాది పేర్లతో బాలబ్రహ్మేశ్వర, కుమారబ్రహ్మేశ్వర, అర్కబ్రహ్మేశ్వర, వీర బ్రహ్మేశ్వర, తారక బ్రహ్మేశ్వర, గరుడబ్రహ్మేశ్వర, స్వర్గబ్రహ్మేశ్వర, పద్మబ్రహ్మేశ్వర అనేపేర్లు కలిగాయి ఈ నవబ్రహ్మలు తపోయోగ రసాదుల సంసిద్ధిని పొందిన శివబ్రహ్మలేమో అనికూడ ఊహించడానికి కొన్ని కారణాలు కన్పి

---

1. రచయిత : డా॥ కొండూరు వీరరాఘవాచార్యులు
ప్రచురణ : తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి-1987

2. పుటలు 100-120

న్నాయి. నవబ్రహ్మల్లోని విశ్వబ్రహ్మపరం, పైఊహకు ఒక ఉపో ద్బలకం అని వ్యాసకర్త చెప్పడం ఆలోచనాత్మకంగా, పరిశీల నాత్మకంగా కన్పిస్తుంది.

అలంపుర క్షేత్రంలోని మహాద్వారానికి దిగువ చిన్నగుడిలో "కామాక్షి" ప్రతిష్ఠించబడింది. ఈ కామాక్షి పాదపీఠం మీద మూడు మానవ శిరస్సులు చెక్కబడి ఉన్నాయి. ఈ శిరస్సులు ఎందుకిలా అక్కడ శిల్పించబడ్డాయో పరిశోధకులకు ఊహకు అందకుండా ఉండింది "ధర్మపాల విజయం" అనే కావ్యంలో రుద్రసేన, భద్రసేన, ఇంద్ర సేన అనేవారి తలలే కామాక్షి పాదపీఠం క్రింద చెక్కబడ్డాయని తేలి పోయింది. "ధర్మపాల విజయం" శిల్పకళాక్షేత్రాలు అనే ఈవ్యాసాని రచించిన కొండూరు వీరరాఘవాచార్యులు పరిష్కరించారు. కాబట్టి మూడు మూడు తలలు కామాక్షి పాదపీఠంక్రింద చెక్కబడి ఉండ డాన్ని కొండూరి వారు ఈ వ్యాసంలో సహేతుకంగా తెల్పారు. అలం పూరును గూర్చిన మరే ఇతర వ్యాసాలు కానీ, గ్రంథాలు కానీ ఈ విషయాన్ని పేర్కొనలేదు. అలంపూరు జోగుళాంబను ధర్మపాలుడు ఆరాధించాడు. కనుక ఆయనకు ఈ నగరంతో సంబంధం ఉండి ఉంటుందని కొండూరి వారు ఈ వ్యాసంలో ఊహించిన ఊహ సబ బైందిగానే అన్పిస్తుంది. నవబ్రహ్మల రహస్యమేమిటి? రససిద్ధులైన శిల్పాచార్యులు, శైవ విద్యాపీఠాలు, కంచి కామాక్షి, జోగుళాంబ, బాలబ్రహ్మేశ్వరస్వామి, హరిహర పంచాయతన మూర్తులు, విశ్వ బ్రహ్మాలయం మొదలైన వాటి శిల్ప విశేషాలు మ్యూజియంలోని శిల్పాల విశేషాలు ఈ వ్యాసంలో వెల్లడించబడ్డాయి.

8. శ్రీశైల స్థలపురాణం1

దీనికే ఆంధ్ర శ్రీశైలఖండం అని నామాంతరం. స్కాందపురా

---

1. రచయిత : బోతుకుచ్చి సుబ్రహ్మణ్యశాస్త్రి
ప్రకాశకులు : శ్రీశైల దేవస్థానం
శ్రీశైలం 1987

ఖాంతర్గత శ్రీశైలఖండానికి ఇది తెలుగుసేత. ఈ రచన సరళ గ్రాంధిక భాషలో సాగింది. శ్రీశైల పశ్చిమ ద్వార ప్రస్తావన వచ్చే సంద ర్భాల్లో అలంపురక్షేత్రాన్ని గూర్చి ఇందులో వ్రాయబడింది. రవరత్నా కరాది గ్రంథాల్లోని వివరాలుకూడ శ్రీశైల స్థల పురాణానుబంధంలో వివరించబడ్డాయి. అందులోకూడా అలంపుర ప్రస్తావన ఉంది.

## 9. పాలమూరు జిల్లా దేవాలయాలు1

మహబూబ్‌నగర్ జిల్లాలోని ఆలయాల సమాచారాన్ని అందించే ఈ పుస్తకంలో " అలంపూరు సీమలోని ఆలయాలు "2 అనే శీర్షికలో క్షేత్రమందలి ఆలయాల సమాచారం రామకృష్ణశర్మ గారి రచనలు ఆధారాలు అందులోని అంశాలే ఇందులో సంక్షిప్తంగా పరిచయం కున్నాయి.

## 10. విజ్ఞానసర్వస్వము3

ఈ గ్రంథంలో అలంపూరు అనే శీర్షికలో ఒక చిన్న వ్యాస ముంది. అలంపుర క్షేత్రాన్ని గూర్చి ఈ వ్యాసంలో సంక్షిప్తంగా చేయబడింది "జోగుళాంబ అనేపేరు జోగేశ్వరి, అంబాజోగేశ్వరి అనే నామములతో మహారాష్ట్ర ప్రాంతమునగల దేవతామూర్తికి నామాం తరమని తోచుచున్నది. ఈ వ్యాసంలో అలంపురం జోగుళాంబను గూర్చి వ్రాయబడింది.

---

1. రచన : కపిలవాయి లింగమూర్తి
   ప్రథమ ముద్రణ-ప్రజోత్పత్తి-చైత్రం
2. పుటలు 61-68
3. నాలుగో సంపుటం-1961 ప్రచురణ

### 11. ప్రాచీన తెలుగు కావ్యాల్లో తెలుగువాడు

ఇది పాపిరెడ్డి నరసింహారెడ్డిగారి రచన. ఈ వ్యాసంలో పండితారాధ్య చరిత్రలోగల అలంపుర ప్రస్తావనాదివిశేషాలు చెప్పబడ్డాయి[1]

### 12. శ్రీశైల చరిత్ర[2]

ఇందులో శ్రీశైల పశ్చిమద్వారమైన అలంపురక్షేత్రాన్ని గూర్చి సంక్షిప్తంగా ప్రస్తావించబడింది.

### 13. శ్రీశైలం క్షేత్ర చరిత్ర యాత్రా గైడ్[3]

శ్రీశైల పశ్చిమద్వారాన్నిగూర్చి చెప్పే సందర్భంలో అలంపురాన్నిగూర్చి అతి సంక్షిప్తంగా (అర్ధపుటలో 32వ పుట) పరిచయం చేయబడింది.

### 14. ఆంధ్ర శిల్పము

ఈ వ్యాస రచనలో శ్రీపాద గోపాలకృష్ణమూర్తి గారు అలంపురాన్నిగూర్చి సంక్షిప్తంగా వ్రాశారు.

దాదాపు శ్రీశైల క్షేత్రాన్నిగూర్చి వ్రాసే రచనలన్నిట్లోను శ్రీశైల పశ్చిమద్వారమైన అలంపురాన్నిగూర్చి నామమాత్రంగా అయినా చెప్పబడి ఉంటుంది.

అలంపురాన్ని గూర్చిన వ్యాసరచనలు ఈవిధంగా శ్రీశైల క్షేత్ర చరిత్రాది వ్యాస రచనల్లో చోటుచేసుకున్నాయి. వీటిలో గడియారం రామకృష్ణశర్మ గారి రచనలోని విశేషాల్ని మించి అంత అధికంగా కన్పించటంలేదు.

---

1. పండితారాధ్య చరిత్రలోని అలంపుర ప్రస్తావనము గురించి ప్రస్తుత సిద్ధాంత గ్రంథంలో పిరొకచోట వ్రాయబడింది.
2. మాతలపాటి పేరంరాజు
3. రచన : పి.బి. వీరాచార్యులు రాజమండ్రి 1980

—ఇతర పత్రికల్లో వెలువడ్డ అలంపుర సాహిత్యం—

3. (కేవలం అలంపురాన్ని గురించి) పత్రికలో వెలువడిన వ్యాసాలు

1. నగ్నదేవతారాధన1 : దేశంలో వివిధ ప్రాంతాలో ప్రకృతి

3. (కేవలం అలంపురాన్ని గురించి) పత్రికల్లో వెలువడిన వ్యాసాలు :

1. నగ్నదేవతారాధన2 :

దేశంలో వివిధ ప్రాంతాలలో ప్రకృతి శక్తిగా గుర్తింపును పొంది మాతృదేవతగా దుర్గాది స్త్రీ దేవతలు నామభేదాలతో పూజలందు కొంటుంది. అలంపూరులోని నగ్నకబంధం అనే స్త్రీ మూర్తి కూడా అలాంటిదే. నగ్నదేవతా ప్రస్తావన ఋగ్వేదంలో ఉన్నట్లు సాయణ భాష్యం చెప్తుంది. అలంపురంలోని నగ్నదేవత 7-8 శతాబ్దాల నాటి చాళుక్యశిల్ప సంప్రదాయానికి చెందింది. ఈ శిల్పం ఐగ్నిస్తున్న మాతృమూర్తిని గుర్తుకు తెస్తుంది. కనుక దీన్ని సంతానంలేనివారు పూజిస్తారని వ్యాసకర్త పేర్కొన్న అభిప్రాయంలో ఔచిత్యం కని పిస్తుంది.

2. అలంపురంలోని ఆలయాలు :-2

క్షేత్రనామ నిర్వచనం, ఆలయాలు వాటి శిల్ప విశేషాలు మొదలయినవి యిందులో పేర్కొబడినాయి.

3 దక్షిణ వారణాసి (అలంపుర క్షేత్రము) 1 :

అలంపుర చరిత్రను క్షుణ్ణంగా పరిశోధించిన గడియారంవారి రచన ఇది. ఇందులో స్థలపరిచయం, ధార్మిక విశేషాలు, తీర్థవిశేషాలు దేవతావిశేషాలు, మహాద్వారం, శ్రీబాలబ్రహ్మేశ్వరాలయం, జోగుళాంబ వీరభద్రుడు, శ్రీబాలబ్రహ్మేశ్వరస్వామి, క్షేత్రచరిత్ర, ఇతర విశేషాలు, ఇతరాలయాలు, ఈ వ్యాసంలో సంక్షిప్తంగా వివరించ బడినాయి.

---

1. వ్యాసరచన : శివనాగిరెడ్డి, సుబ్రమణ్యం
ఆంధ్రజ్యోతి ఆదివారం 21-2-1988

2. వ్యాసరచన: గడియారంరామకృష్ణశర్మ, ఆరాధనమాసపత్రిక 1974

# నాలుగో అధ్యాయం

## అలంపుర క్షేత్రం - జానపద సాహిత్యం.

"ముఖే ముఖే సరస్వతీ" అన్నట్లు జానపదుల గేయాలు, కథలు ప్రతినోటా గలగల ప్రవహిస్తూ ఉంటాయి పండుగలు, వేషభాషలు, ఆట పాటలు, ఆహారం, వైద్యం వంటి ఎన్నో విషయాల్లో జానపదుల జీవన విధానం, ఒక వైవిద్యాన్ని కలిగివుంది.

సాధారణంగా జానపదులకు గ్రామదేవతలు ఆరాధ్య దైవాలుగా ఉంటారు. గ్రామదేవతల్ని గురించి Henry White Head ఇలా అంటారు.

"Probably these Village Dieties came into being at the period when the people began to Settle. down in agricultural communities"1

అంటే ప్రజలు వ్యవసాయపరంగా జాతిగా ఏనాడు స్థిరపడ్డారో, అనాడే గ్రామదేవతలు ఉనికి కూడా ఏర్పడి ఉండవచ్చు.

సాధారణంగా గ్రామదేవతలు స్త్రీపరంగానే వెలసివుంటారు. ప్రతి ఊరివెలుపల దగ్గరలో ఉన్న చెటుక్రిందో వేట్టుక్రిందో నెరువు కట్ట మీదనో గ్రామదేవతలకు గుళ్ళు ఉంటాయి. జానపదులు రాళ్ళకు పుట్టలకు, పసుపు కుంకాలు పెట్టి గ్రామదేవతలుగా భావించి పూజిస్తారు.

తెలుగుదేశమంతటా చూచిన "చిన్నరాళ్ళు - చిల్లర దేవుళ్ళే" కాని ప్రత్యేకమైన ఆకారాలు కలిగినవి చాలా అరుదుగా కనిపిస్తాయి. బలి ఇవ్వడానికి ఒక ప్రత్యేకస్థలాన్ని ఎన్నుకొని ఆ స్థలాన్ని ఎన్నుకొని ఆస్థలాన్ని గుర్తుంచుకోవడానికి అక్కడ కొన్నిరాళ్ళు రాతిస్థంభాలు

---

1. The Village Gods of South India.

ఉంచేవారు. అవే తరువాత కోపల్లో దేవతామూర్తులై పూజలందుకొం టున్నాయని Henry white Head గారు అభిప్రాయపడు

గ్రామదేవతల స్వభావాన్ని గూర్చి Henry white Aead గారిలా తెలియజేశారు.

"The Village Dieties and their worship are widly different from the popular Hindu dieties, Siva and Vishnu and the worship that enters in the great Hindu Temples" 2

గ్రామదేవతల పూజా విధానం శివ, విష్ణు దేవతలకంటె భిన్న మయింది. సాధారణంగా గ్రామదేవతల్ని పూజించేవారు బ్రాహ్మణేత రులు. గ్రామాలకు సంభవించే కరువుకాటకాలు మనుష్యులకు వచ్చే అంటువ్యాధులు మొదలయిన గ్రామదేవతలు తమకు రక్షిస్తారని జాన పదుల నమ్మకం. ఆ నమ్మకంలోనే పూజలు, జాతర్లు చేస్తారు. జాతర్లలో అందరూ పాల్గొని మొక్కులు చెల్లించుకోవడం ఈ రోజుల్లో కూడా కనిస్తుంది. తెలుగుసీమలో వ్యక్తులకు గ్రామదేవతలపేర్లు పెట్టుకోవడం గమనార్హం. ఉదాహరణకు, ఎల్లమ్మ, మారెమ్మ, గంగయ్య, ఎల్లయ్య మొదలయినవి.

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్లమ్మ, మారెమ్మ, మద్దమ్మ, మంట లమ్మ, పోలేరమ్మ, దుర్గమ్మ, గంగమ్మ, అంకాలమ్మ, ముత్యాలమ్మ, చౌడమ్మ, మాతాలమ్మ, మొదలగు గ్రామదేవతలు జానపదుల పూజలు అందుకొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్లమ్మ దేవతలకు సంబంధించిన గాథలు, గేయాలు అనేకంగావున్నాయి. ఆంధ్రరాష్ట్రంలోని అలంపురక్షేత్రంలో

1 The Village Gods of South India
(2nd Edition - Revised) p-149

2 The Village Gods of South India.

(మహబూబ్‌నగర్ జిల్లా) తలలేని మొండెంతో నగ్నంగా కన్పించే ఒక స్త్రీ దేవతా శిల్పాన్ని అక్కడవారు ఎల్లమ్మ అని పిలుస్తారు. రేణుకా దేవినే ఎల్లమ్మ అని అంటారు. ఈ దేవత సంతానం లేనివారికి సంతాన మిస్తుందని అలంపుర మహాత్మ్య స్థానిక గ్రంథం పేర్కొంటుంది.

"ఎల్లమ్మ ఇతిసాదేవీ పరశక్త్యశీ
నవనీతం తత్ - సంస్థాప్య జిహ్వాగ్రేణ తామహోత్
పుత్రపౌత్రాను ధనం ధాన్యం దదాతిసా"।

పూర్వం పరశురాముడు తండ్రి జమదగ్ని ఆజ్ఞప్రకారం తల్లి రేణుక తల నరికాడు. ఆ తల ఎగిరి ఊరిదగ్గరవున్న చండాల వాటికలో పడింది. తండ్రిమాటను పాలించి, తిరిగి తండ్రిదగ్గర వరం పొంది, తల్లిని బ్రతికించుకోవడానికై తలను వెదుకుతూ చండాలవాటిక చేరగా ఆ వాటిక ప్రజలు ఆ తలను పూజించడం చూశాడు, ఈ విషయాన్ని తండ్రికి చెప్పగా, జమదగ్ని చండాలురు తాకిన తలను అతికించడానికి వీలుకాదని చెప్పాడు. తలవున్నవారు హేమలాపురమై మొండెం-వున్న ఊరు ఎల్లమ్మపురమైందని, ఎల్లమ్మపురమే అలంపురంగా మారి ఉం టుందని గడియారం రామకృష్ణశర్మగారి అభిప్రాయం. 1

ఏది ఏమెయినా ఈ క్షేత్రంలో ఎల్లమ్మ (రేణుక) ప్రత్యేక మైన స్థానాన్ని కలిగి ఈనాటికి సంతాన వరప్రసాదినిగా విరాజిల్లు తున్నది.

నగ్న దేవతగా పేర్కొంటున్న స్త్రీశక్తి ఆరాధన సుమారు సింధు నాగరికతలోనే కన్పిస్తుంది. సాధారణంగా ఈ నగ్న దేవత కూర్చొని వుండి, రెండు చేతుల్లో పూలమొగ్గలు ధరించినట్లు కనిపిస్తుంది. తలవుండ

---

1. ఆంధ్రుల సాంఘిక చరిత్రలో ఉదాహృతం.
   1949, పుట 1 [illegible].
2. అలంపుర క్షేత్రం - గడియారం రామకృష్ణ శర్మ.

వలసిన స్థలంలో పద్మముంటుంది. నగ్నరూపంలో కూర్చొనివున్న నగ్నదేవతను ఋగ్వేదం పేర్కొన్నట్లు తెలుస్తుంది. ఈ దేవినిగూర్చి మహాభారతం, హరివంశం, చండీశతకం, గవుడవహ మొదలయిన గ్రంథాలు వివరిస్తున్నాయి. కర్నాటకలో ఈ నగ్నదేవతను "లజ్జ గవురి" "నగ్నకబంధ" అని పిలుస్తారు.

సింధునాగరికత తర్వాత మౌర్య, కుషాణ, శాతవాహన, ఇక్ష్వాక, విష్ణుకుండిన గుప్త, చాళుక్య, రాష్ట్రకూటులకాలాల్లో ఈనగ్న దేవతారాధన కొనసాగినట్లు చారిత్రకాధారాలున్నాయి. దేశంలో వివిధ ప్రాంతల మాదిరిగా ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఈ నగ్నదేవతారాధన విశేషంగా జరిగినట్లు కనిపిస్తుంది. గుంటూరుజిల్లా బాపట్ల ప్రాంతం లోని "బుద్దాం" గ్రామంలో లభించిన సున్నపురాతితో చెక్కబడివున్న నగ్నదేవతామూర్తి క్రీస్తుశకారంభంలోదని పురాతత్వవేత్తల అభి ప్రాయం. నాగార్జునకొండలో ఇక్ష్వాకుల రాణి మహాదేవి బంధువులు చేయించిన సున్నపురాతి నగ్నదేవతా ప్రతిమ క్రీస్తుశకం 3వ శతా బ్దం నాటిది. హైదరాబాదుకు సమీపములోని కీసరగుట్టలో లభించిన నగ్నదేవతా శిల్పం క్రీ. శ. 4-5 శతాబ్దాలకు చెందిన విష్ణుకుండినుల కాలంలో మరుగయింది.

ఆలంపురంలో రల్లమ్మగా పిలువబడుతున్న నగ్నకబంధకం క్రీ. శ. 7-8 శతాబ్దాల చాళుక్య శిల్ప సంప్రదాయపు శిల్పం.

ఈ విగ్రహం అలంపుర మ్యూజియంలో బాలబ్రహ్మేశ్వరాలయంలో చూడవచ్చు. ఈ దేవతా విగ్రహం నల్లరాతితో అందంగా నునుపుగా కూర్చొని వుంది. ఈ దేవతకు తలలేదు. కాని కంఠంపైన తల ప్రదేశంలో విచ్చుకొన్న పూవు మలచబడి వుంది. పూర్తి నగ్నరూపంలో ఉంది, రెండు చేతులూ పైకి మడచుకొని మోకాళ్ళపై ఆన్చి, ఆ చేతుల్లో పూమొగ్గల్ని పట్టుకొని ఉన్నట్లుగా, రెండు తొడలను రెండు ప్రక్కలకు వంచి కాళ్లు మడచుకొని, పాదాల్ని చెరోప్రక్కకు ఉన్నట్లుగా మలచబడి వుంది. చేతులకు ఆభరణాలు, పాదాలకు పాదసరాలు తప్ప శరీరంపై ఏమాత్రం వస్త్రమన్నదిలేక జన్మనిస్తున్న తల్లిని గుర్తుకు తెస్తుంది. అందుకే కాబోలు ఈ నగ్నదేవతను మాతృదేవత అని పిలిచి వుంటారు.

అలంపురంలోనేగల బాలబ్రహ్మేశ్వరాలయ ధ్వజస్తంభపీఠంపై వున్న మరొక నగ్నదేవతామూర్తిని ప్రజలు నేటికీ పూజిస్తున్నారు. స్థానికుల కథనం ప్రకారం సంతానంలేని దంపతులు తుంగభద్రా నదిలో స్నానంచేసి వెన్నతెచ్చి ఈ నగ్న దేవత అవయవాలపై పూసిన దాన్ని సేవించిన వారికి సంతానం కలుగుతుందనే భావన ఈ వాడుకూడా వుంది. దీన్నే తాపీ ధర్మారావు గారు యోనిపూజ అని అన్నారు.

సాధారణంగా ఎల్లమ్మ కథలను, ఆమె కొడుకు పరశురాముని కథలను బైండ్లవారు కథలుగా పాటల రూపంలో చెబుతూ ఉంటారు.

ఎల్లరకు అమ్మ ఎల్లమ్మ అని, ఎల్ల-పరిహద్దు అంటే పరిహద్దులో ఉండే దేవత కాబట్టి ఎల్లమ్మ అనే పేరు వచ్చి వుంటుంది. ఈమె పరిహద్దులో ఉండి గ్రామాన్ని సంరక్షిస్తుందని జానపదుల నమ్మకం.

ఈమె సర్పాకారంలో ఉండి పూజింపబడుతున్నది. గవ్వలు, సర్పం ఎల్లమ్మకు ప్రతీకలుగా చూపిస్తారు. తెలంగాణా ప్రాంతంలో శ్రావణ మాసంలో మంగళవారం ఎల్లమ్మకు పూజ చేసే సంప్రదాయమింతవరకు కూడా కనిపిస్తుంది. ఎల్లమ్మ కథలు పలు ప్రాంతాల్లో పలురకాలుగా చెప్పబడుతున్నాయి.

పూర్వం పరశురాముడు తండ్రి జమదగ్ని ఆజ్ఞ ప్రకారం తల్లిని చంపడానికి వెదుకుతుంటే కొడుక్కు దొరక్కుండా ఆమె వివిధజంతువుల వేషంలో తప్పించుకొని తుదకు నిజరూపంతో తండ్రి వృత్తాంతాన్ని తెలుపుతుంది. తండ్రి ఆజ్ఞమేరకు పరశురాముడు తల్లి తలను నరికి తండ్రి వరంవల్ల తిరిగి ఆమెను బ్రతికిస్తాడు. కార్తవీర్యార్జునుడి రాక్షస సంహారంకోసమే తాను జన్మించానని తెలుసుకొని పరశురాముడు కార్తవీర్యునిపై యుద్ధానికి వెళ్ళి, తల్లి సాయంతో గెలుస్తాడు. జమదగ్ని స్వర్గానికి వెళ్తాడు. మొగుడులేకుండా పిల్లల్ని కన్నది-అని తనమీద పడ్డ మచ్చను పోగొట్టుకోవడానికి ఎల్లమ్మ ఊరూరా తిరిగి తనమహిమల్ని ప్రదర్శించి చివరికి ఆలంపురంలో హరిజోగుళాంబగా వెలిసిపోయినట్లు చెబుతారు. ఈ కథ అరు రాత్రుల కథ. రేణుకాదేవిచరిత్ర- ఇందుకు ఆధారం దీనికే ఎల్లమ్మ కథ అని మరోపేరు. ఈ కథను అయిర్యకులు బాలయ్య, గోపాలయ్య (కల్లూరు, కర్నూలు) చెబుతారు.[1] ఈ కథ ఇలా ఉంటుంది.

శివభక్తుడైన గిరిరాజు తన భార్య నీలవేణితో అరణ్యంలోకి వస్తాడు. పరమేశ్వరుడు చెదలుపట్టిన తన తాళపత్ర గ్రంధాన్ని

1. కర్నూలు మండలం జానపద గేయగాథలు పరిశీలన సిద్ధాంత వ్యాసం-జాటిపర్ల గురురామ ప్రసాద్

శిశువుగా మార్చి వారికి ఇవ్వించేలా చేస్తాడు, ఆ శిశువే రేణుకా ఎల్లమ్మ. ఆమె పెరిగి పెద్దదవుతుంది.

ఒకనాడామె తన అన్న అయిన కార్తవీర్యార్జునితో కలిసి అడవికి వస్తుంది. ఆమె జింక రూపం ధరించి, అడవంతా కలయతిరుగుతూ జమదగ్ని తపస్సు చేసుకునే పుట్ట దగ్గరికి వస్తుంది. ఆ జింకను పట్టాలని పుట్టలోంచి బయటకు వస్తాడు. (ఎల్లమ్మ నిజరూపం దాల్చి తన వివాహానికి వెళ్ళిపోతుంది. జమదగ్ని ముసలి జంగం వేషంలో ఆమె ఇంటికి వచ్చి భిక్షం అడుగుతాడు. ఆమె భిక్షం తెస్తుంది. అతను భిక్షం వద్దంటాడు. ఆమె వెనక్కి తిరిగిన వెంటనే జమదగ్ని ఆమె భుజంపై చేయి వేస్తాడు. ఆమె భగ్గునమండి బంగారు శిలౌతుంది. జమదగ్ని ఆ విగ్రహాన్ని తనజోలెలో వేసుకొని అరణ్యంలోకి తెచ్చి తిరిగి ఆమెను ఎల్లమ్మగా మార్చి నీవు నా భార్యవు నేను నీకు భర్తవని చెబుతాడు. అక్కడ ఉండే రాతిగుండులో ఆమెనుంచి, పన్నెండేళ్ళకు ఆ రాతిగుండు పగులుతుందని, అపుడు తనకు ఇసుక బిందెలో వద్ది తీసుకురమ్మని ఆమెతో చెప్పి తపస్సు చేసుకోవడానికి వెళ్ళిపోతాడు. జమదగ్ని పెట్టిన గడువు తీరిపోతుంది. బయటికి వచ్చిన ఎల్లమ్మ ఇసుక బిందెలో వద్ది తీసుకొని బయలుదేరుతుంది. తనను పరీక్షించడానికి జమదగ్ని రూపంలో వచ్చిన వాయు, వరుణదేవుళ్ళని గుర్తించి వారిని అన్నలుగా సంబోధించి తన దారిన బయలుదేరుతుంది.

కార్తవీర్యార్జునుడు ఎల్లమ్మను వెతుక్కుంటూ అరణ్యమంతా తిరుగుతూ జమదగ్ని ఉండే పుట్టదగ్గరికి వస్తాడు. ఆయన భక్తికి మెచ్చి ఇంద్రుడు వజ్రాయుధాన్ని అక్కడే పెట్టి వెళ్తాడు. దాని

వదును చూడాలని కార్తవీర్యార్జునుడు వెదుక్కు వరుకుతూ పుట్టలో తపస్సు చేసుకుంటున్న జమదగ్ని రెట్టను తెలియక నరుకుతాడు. పారే రక్తాన్ని చూసి భయపడి కార్తవీర్యార్జునుడు అక్కడనుండి తన నగరానికి వెళ్లిపోతాడు.

అంతలో ఎల్లమ్మ చద్దితో వస్తుంది. పుట్టలోనుండి పారే రక్తంలో నద్దిని నద్దిని కలిపి మూడుముద్దలు చేసి త్రిమూర్తుల్ని ప్రార్థించి మింగుతుంది. ఆమె భక్తికి మెచ్చి త్రిమూర్తులు మూడుముద్దల్లో ఐక్యమౌతారు. ఎల్లమ్మ గర్భం ధరిస్తుంది. ఆమె మావురాళపట్నం చేరుతుంది. ఎల్లమ్మకు జంపెన్న, ముద్దురాముడు, వరశురాముడు అనే ముగ్గురు కొడుకులు పుడతారు. వారికి తండ్రి విషయం తెలియకుండా పెంచి పెద్దచేస్తుంది. వరశురాముడు ఎల్లమ్మ ఎంత చెప్పినా వినకుండా బొంగరాలాట చూస్తాడు. తనకో బొంగరం చేసివ్వమని తల్లిని వేధిస్తాడు. అమ్మవారు పిడుగు దీవుని బొంగరంగా, ఉరుముని చీలగా, మెరుపును జాలగా చేసి కొడుక్కి ఇస్తుంది. ఆటలో వరశురాముడు బలంగా విసిరిన బొంగరం ఒక వితంతువుకు తగులుతుంది. ఆవిడ మండిపడి "తండ్రిలేకుండా పుట్టిన రండకొడకా" అని తిడ్తుంది వరశురాముడు తల్లి దగ్గరకు వచ్చి తన తండ్రి విషయం చెప్పమంటాడు.

కొడుకు పోరువడలేక ఎల్లమ్మ జైలెల్లి పిడికెడు బండారు చల్లుతుంది. వరశురాముడు మూర్ఛపోతాడు. అమ్మవారు పాముగామారి ఒక పుట్టలోకి ప్రవేశిస్తుంది. వరశురాముడు మూర్ఛనుండి తేరుకొని అంజనం వేసి చూసి, తల్లిపాముగా మారిందని తెలుసుకొని, తాను ముంగిసగా మారి ఆమెను చంపబోతాడు. ప్రాణభీతితో ఎల్లమ్మ

నిజరూపంతాల్చి తంత్రి విషయం చెబుతానంటుంది. మళ్లీ పరశురామునిమీద బంగారు బల్లి మూర్ఛపోయేలా చేసి, అమ్మవారు తాను గొడ్డుబండగా మారుతుంది. పరశురాముడు మూర్ఛనుంచి తేరుకొని తాను వడ్డేవానిగా మారి ఆ బండను పగులకొట్టడం ప్రారంభిస్తాడు. విధిలేక ఎల్లమ్మ నిజరూపం ధరిస్తుంది.

కొడుకును ఇంకోసారి నమ్మించి ఎల్లమ్మ, కారుకోడి రూపం ధరిస్తుంది. పరశురాముడు మేల్కొని ఎరుకలవాడిగా మారి ఆ కోడి గొంతు నులిమి చంపబోతాడు. ఆమె తన నిజరూపంధరిస్తుంది. మళ్ళీ కొడుకును మోసంచేసి, బంగారు చేపగా మారుతుంది. పరశురాముడు బెస్తవాడిగా మారి చేపను పట్టి ఒడ్డుకు వేయబోతాడు. అప్పుడామె నిజరూపం ధరించి, మళ్లీ కొడుకును నమ్మించి తాను రొయ్యగా మారుతుంది. పరశురాముడు ఎండ్రకాయగా మారి చంపబోతాడు. ఎల్లమ్మ ఈసారి కల్లు తెస్తే నిజం చెబుతానంటుంది. పరశురాముడు కల్లును తేలేనంటాడు. మంచికల్లు తానే తెచ్చుకుంటానని అమ్మవారు ముసలి ఎరుకలవాని వేషంలో బయలుదేరుతుంది. జంగం యాగంటయ్య పిసినారి కొడుకులు అమ్మవారిని హేళన చేస్తారు. దానికి కోపించిన అమ్మవారు వారికి కుష్ఠువ్యాధి వచ్చేలా శపిస్తుంది.

తనకు కల్లుపోయని ఈడిగ గౌండ్లకు తన మహిమలుచూపుతుంది వారు జాతరలో తొలిపూజ తమదేనని శరణువేడడంతో శాంతిస్తుంది.

సిద్ధాపురంలోని జంగాల్ని అమ్మవారు కోపించి లింగమ్మలుగా మారుస్తుంది.

తల్లిని వెదుక్కుంటూ పరశురాముడు అక్కడికి వస్తాడు. ఆమె

కోడిరూపం ధరిస్తే, పరశురాముడు గండుపిల్లిగామారి ఆమె నిజరూపం ధరించేలా చేస్తాడు.

అమ్మవారు మళ్ళీ దున్నపోతుఅవుతుంది.అపుడు పరశురాముడు పోతురాజుగా మారి అమ్మవారిని నరకబోతాడు. ప్రాణభీతితో ఎల్లమ్మ నిజరూపంధరిస్తుంది. కొడుకును తిరిగి తప్పించుకొని మాపురాశపట్నం చేరుతుంది బ్రాహ్మణులు, కోమట్లు, రెడ్లు, కురువలు ఆమెను తాము భరించలేమని ప్రార్థిస్తాడు. అమ్మవారు దోమగా మారి మాదిగ వాడ లకు వస్తుంది. పరశురాముడు మాదిగవానిగా మారి తోలగుట్టలమధ్య తల్లిని వెతకలేక ఎల్లమ్మ పరశురాముని లేపి తండ్రి వృత్తాంతాన్ని తెలుపుతుంది.

తల్లీ కొడుకులు జమదగ్ని ఉండే పుట్టదగ్గరకువచ్చి ప్రార్థిస్తారు తపోభంగం అయినందుకు జమదగ్ని కోపిస్తాడు. అపుడు ఎల్లమ్మ తమ గత వృత్తాంతాన్ని తెలుపుతుంది దాంపత్య జీవితంలేకుండా సంతానం ఎలా సాధ్యమని జమదగ్ని ఎల్లమ్మ శీలాన్ని శంకిస్తాడు. ఎల్లమ్మ అగ్ని ప్రవేశం చేసి శీలాన్ని నిరూపించుకున్నా కూడా శాంతిం చక జమదగ్ని ఎల్లమ్మ తలను నరకమని కొడుకుల్ని ఆజ్ఞాపిస్తాడు. పరశురాముడు తల్లి తలను నరుకుతాడు. తండ్రి సంతోషించి వరం కోరుకొమ్మనగా, తన తల్లి ని, సోదరుల్నికూడా శాప విముక్తుల్ని చేస్తాడు.

ఎల్లమ్మ పరశురామునితో నీవు దుష్టశిక్షణార్థంపుట్టిన నారాయణు డవని చెబుతుంది. పరశురాముడు కార్తవీర్యార్జునుని తల్లి సాయంతో గెలుస్తాడు. జమదగ్ని స్వర్గానికి వెళ్తాడు. "భర్త లేకుండా పిల్లల్ని

తన్నది"అని తనమీదవున్న లోకోపవాదాన్ని పోగొట్టుకోవడానికి ఎల్లమ్మ ఊరూరా తిరిగి, తన మహిమల్ని ప్రదర్శిస్తుంది.

ఎల్లమ్మ దేశసంచారానికి పూనుకుంటుంది. విజయవాడకు వెళ్లి కనకదుర్గాంబగా నిలుస్తుంది. ఐదేండ్ల కాలంకు శవం నిండుతుంది. ఆమెవెంట మాదిగ మాతమ్మ పరశురాముని పాదరక్షలు మోస్తూ వస్తుంది. ఆమె కొడుకులు గొండ్ల బుచ్చన్న, గొండ్ల కాశన్న పులి గమ్మను వస్తారు శక్తి తనను పూజించిన వారికి పాడిపంటలు, అష్ట ఐశ్వర్యాలు కలుగజేస్తుంది.

అక్కడ నుండి "హుళగ"కి వస్తుంది. వెంగళరెడ్డికి కలలో కనిపించి తన ఉనికిని తెలిపి నిండు పేకటి మనిషిని బలి అవ్వమంటుంది అలా బలియిస్తే రోగాలు తీపుతానంటుంది. హుళగిలో దేవళంకరవారు కనక తప్పెట్లతో, కాలికొమ్ములతో రంగులాట్లతో, బారికోళ్ళతో, నల్లమేకపోతులతో అమ్మవారికి పూజ చేస్తారు. ఒకవద్దాది తనంతట తానేవచ్చి అమ్మవారికి తనను బలి అవ్వమంటుంది. గ్రామస్థులు ఆమె తల నరుకుతారు. గోల్కొండ నిజాం అలీ ఖుర్నాలు నవాబుకు ఈ విషయం తెలుపుతాడు. ఆయన పోలీసుల్ని పంపుతాడు. శవంపై కాలువ కప్పి ఉంటారు. పోలీసులు కాలువా తీసిచూస్తారు. నిర్జీవమైన నిండు గొర్రెగా అమ్మవారు ఆ స్త్రీ శవాన్ని మార్చి ఉంటుంది. భక్తులైనవారు వీపున గాలాము వేసి "సిడి" ఎత్తుతారు. అక్కడ తనను చూసి హేళనగా నవ్విన మగవారిని అమ్మవారు ఉలిగమ్మలుగా మారుస్తుంది. చీరలు కట్టిస్తుంది. గాజులు తొడిగిస్తుంది.

అక్కడినుండి అమ్మయ్య కొల్లాపురికి వస్తుంది. మహిమలు ప్రదర్శిస్తుంది.

"అలువ" కొచ్చి ఇల్లాడ ఎల్లమ్మ అవుతుంది. కోపితళు తెచ్చి గుళ్లు గోపురాలు కట్టిస్తుంది.

గద్వాల్లు సోమనాద్రి నవాబుపై యుద్ధంలో గెలిపించమని అమ్మయ్యను అర్థిస్తాడు. అతని కోరిక సిద్ధిస్తుంది.

"మచ్చిలు" ఓరుగల్లు పట్నంలో కుమార రామునిచేత పూజించ బడుతుంది.

"కంచుపాటి" ఎల్లమ్మగా అవతరిస్తుంది. కర్నూలు నవాబుకోరిక ప్రకారం ఎర్రబురుజులో చేరి నవాబు కోటిని గెలిపిస్తుంది.]

పుల్లూరులో పుట్టలో మహిమలుచూపుతుంది. వడ్డెమానుకువస్తుంది పన్నెండు కాడెల సేద్యగాడు అమ్మవారిని ఎగతాళి చేస్తాడు. ఎద్దులు అడ్డం పడిపోతాయి. మేత మేయవు. నీళ్ళు త్రాగవు. ఐదేండ్ల కాలం అతు శిపం నిందించి మొక్కులు చెల్లించవలసుంటుంది. ఆ విధంగా చెయ్యగానే శాంతిస్తుంది. "ఎవకవల్లె" వస్తుంది. ఐదేండ్ల బాలగా మారి పశువుల కాపరి పిల్లలతో రోజూ ఆటలు ఆడి ఆ పిల్లలు సాయంత్రం ఇళ్ళకుపోయే సమయంలో కోనేరు పక్కవుండే ఏముగంత పుట్టలో మాయమౌతుంది. ఒక మునలికాపు జముల్లయ్య చూపి భయంతో మంచమెక్కుతాడు. ఆమె వాడికి కలలో కన్పించి తనకు గుడికట్టించ మని చెప్తుంది. వారు తిరునాలచేసి పరశురాముని పావుకోళ్లు పెట్టి గుడి కట్టిస్తారు.

అమ్మవారు ఆలంపురానికి హరిజోగులాంబగా అవతరిస్తుంది. అక్కడ సాహెబు ఆమె రూపురేఖలుచూసి భ్రమపడి ఆమెను పట్టి

పోతాడు. ఆమెమీద చేతులు వేసేటప్పటికి అవి అతుక్కునిపోయి వాడు మసీదు పక్కనే పడిపోతాడు.

చివరకు అమ్మవారు హరిజోగుళాంబగానే అలంపురంలోనే నిలిచిపోతుంది.

జానపదులు ఎల్లమ్మ కథలో పురాణకథనుండి తీసుకున్న అంశం ఒక్కటే. జమదగ్ని పరశురాముని చేత తల నరికించి, తిరిగి బ్రతికించడం, జమదగ్ని, రేణుక, (ఎల్లమ్మ) పరశురాముడు అనే వ్యక్తినామాలు మినహాయిస్తే మిగిలినవన్నీ జానపదులు కల్పించినవే. ఎల్లమ్మకథలో ఆమె చుట్టూనే కథ కేంద్రీకృతమైంది. వారు ఆమెను ఒక శక్తిగా చిత్రీకరించి, దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కావించినట్లు చెప్పడం జరిగింది.

చెదలు పట్టిన శివుని తాళపత్ర గ్రంథమే ఎల్లమ్మగా పుట్టిందని చిత్రించడంలోని ఉద్దేశ్యం ఆమెను శివాంశ సంభూతంగా చెప్పడమే.

జమదగ్ని ఆమెను భార్యగా చేసుకోవడం కూడా ఆమె గొప్పతనాన్ని గుర్తించడమే,

రక్తంతో తడిపిన ముద్దల్ని తినడం ద్వారా ఎల్లమ్మ సంతానాన్ని పొందినదనడం జానపదులకు వింత పుట్టుకలపై వుండే నమ్మకం తెలుపుతుంది. ఇసుక బిందెలో చద్దిని తీసుకరావడం జానపదులకు విచిత్రాలపట్ల గల మమకారం, ఎల్లమ్మ కొడుకుల జన్మ రహస్యాన్ని వారికి చెప్పకుండా పెంచడంలో తను కులటగా ముద్ర వేసుకోబడుతానేమో అనే భయం లోకంలో పాతివ్రత్యానికి ఉండే విలువ అర్థమౌతుంది.

ఎల్లమ్మ సృష్టించిన విశిష్టమైన బొంగరం ఆమె అతీత దివ్య శక్తిని, అలాంటి వస్తు విశేషాలపట్ల, జానపదులకున్న మమకారం వ్యక్తమౌతుంది. బొంగరాలాటలో నిజం తెలుసుకొని తన తండ్రి ఎవరో చెప్పమని తల్లిని కొడుకులు వేధించడం జానపద గేయ గాథల్లో కనుపించే సాధారణ విషయం. బాలచంద్రుని కథ లోక ప్రసిద్ధం. ఈ సంఘటన వల్ల పరశురాముడికి లోకనిందపట్లగల భీతి, తల్లి శీలంపట్ల గల ఆసక్తి నిరూపితమౌతున్నాయి.

ఆమె చూపించిన మాయలూ, ధరించిన రూపాలూ నిర్లక్ష్యం చేసినవారికి ఆమె ప్రదర్శించిన మహిమలు ఇవన్నీ జానపదుల్లోని ఊహాశక్తిని, ఆచార వ్యవహారాలను సూచించేవేవని, పు రా ణా ల తో పోల్చడానికి వీలుపడదు.

ఎల్లమ్మ శక్తి రూపంలో చిరంజీవిగా ఉంటుందనడానికి కారణం త్రిమూర్తుల వరాన్ని ఉటంకించడం జరిగింది.

స్త్రీ శక్తి ఏ రూపంలో ఎక్కడవున్నా అందరూ ఎల్లమ్మ అంశాలేనని పేర్కొనడంకోసం కనకదుర్గమ్మను, హరిజోగులాంబను జానపదుడు ఎల్లమ్మ అవతారాలుగా చెప్పాడు. పూజించినవారికి సుఖాలను, దూషించిన వారికి, నిర్లక్ష్యం చేసినవారికి అష్ట కష్టాలనూ కలిగిస్తుందనే విశ్వాసం ప్రచారం చేయబడింది. అమ్మవారు అలంపురంలో హరిజోగులాంబగ నిలిచిపోయిందని చెప్పడంలో గాథాకారుని తన స్థానిక అమ్మవారిపట్ల వుండే అభిమానమే తప్ప వేరుకాదు.

జానపదులకు దేవుని ప్రత్యక్షంగా ఎదుట కనబడదన్నా నమ్మకం వారి నరనరాల్లో ఉంటున్నది. ఆ నమ్మకంతోనే సమస్త దేవతల్ని నిండు మనసుతో పూజిస్తారు. ఉత్సవాలు, జాతర్లలో, తీరికవేళల్లో తమ భక్తి

ప్రవృత్తుల్ని చాటుకోవడానికి మేలుకొలుపు, మంగళ హారతులు, భజనలు, చమత్కారపాటలు, లాలిపాటలు వంటివి ఎన్నో పాడతారు. వండితులతోపాటు శాస్త్రాల్ని చదవకపోయినా వీరు భావప్రకటనలో వారికి ఏమాత్రం తీసిపోరు.

అలంపుర క్షేత్రాధిదేవత జోగుళాంబమీద దేవీ నవరాత్రుల్లో పాడే మంగళహారతి పాట 1 అలంపురం ఎల్లమ్మ తల్లి మీద మేలుకొలుపు పాట మొదలైన పాటలెన్నో ప్రచారంలో ఉన్నాయి. 2 అంతేకాక అలంపుర క్షేత్రాన్ని గూర్చి, పరిసర ప్రాంతాల్ని గూర్చి కాలజ్ఞానంలో ఉన్నట్లు తెలుస్తుంది. 3

1. జోగుళాంబ మీద మంగళ హారతి పాట.

జోగుళాంబ దేవి మమ్మ
బాగుగ కరుణించవమ్మ
నీ పాదములను మనమున
ఓ పార్వతీ నెరనమ్మితి.
పాపహారిణీ భక్తకల్ప మనస్తాప శమని ॥జోగుళాంబ॥
బాలబ్రహ్మేశ హృదయ నిలయ
బాలమేల ఏలటే మముపాలింపవు
హేళనముప వేళ గడువ
చాలు చాలు కాళజాల.
శ్రీరాజలంపూర్వ శృంగార పీఠికామణి
కామరసా పహృదయ
సరోజరూఢ కళాపార గౌరు
దయను జేయు ॥జోగుళాంబ॥

— మహబూబ్ నగర్ జిల్లా
జాతరలు-ఉత్సవాలు (M Phil)
జనార్ధన్ భట్టు

2. అలంపురం ఎల్లమ్మ తల్లి మేలుకొలుపు పాట:

ఎడమన కుడమన ఏతవనమ్మ -
ఎదురుగాను నిమ్మల వనమూ
నిమ్మల నీడన నిలిచినావమ్మా
ఏయి తమ్మల ఎల్లమ్మ తల్లీ
మేలుకోయి మేలుకోవమ్మా।
పుట్టలోన బుట్టినావూ
వడ్లవారింటిలో పుటుబతయ్యె
తేరుమీద నిలిచినావమ్మా
ఏయి తమ్మల ఎల్లమ్మ తల్లీ
మేలుకోయే మేలుకోవమ్మా"

- "తెలుగులో కొత్త వెలుగు"
తూమాటి దొణప్ప—పుట-195

3. కాలజ్ఞానంలో పాట:

అలంపురిలోను పుణ్యాతం బుట్టని అంట జోగుళాంబ
అవలించేనియా। వెంకాం వడియున్న
భూదేవి లేచిని కులుకు కుచముల
॥హరిగోవింద॥

ఐదు మారుతముల్ ఏడహోరాత్రిళ్ళు ఏమాతర
యిమురుచుండినియా। ఇంటికొంకా అలంపూరు

మొదలైన యేడూర్ల
వివరీతాలు బుట్టినయా ।హరి గోవింద।

తడగండ్లు వచ్చెని తమలాకు ముందర
తడగండ్లు
వర్షములే గుర్తించిరయా వడగండ్లు
దగ్గర తలంపూరు
వద్దమువడి రాచకార్యముయ్యానియా ।హరి గోవింద।

—కొత్తపల్లి వీరబ్రహ్మేంద్రస్వామి—
వారి కాలజ్ఞానం
వీరభోగ వసంత వేంకటేశ్వర కృతం

—౦—

## —ఉపసంహారం—

ఆంధ్రదేశంలో తెలంగాణా ప్రాంతంలో మహబూబ్‌నగర్ జిల్లాలో తుంగభద్రా నదీఒడ్డున కృష్ణానదికి దగ్గర్లో వెలసిన శైవక్షేత్రం అలంపురం శ్రీశైలానికి పశ్చిమద్వారంగా అలంపురం ప్రసిద్ధి చెంది ఉంది.

ఆలయాలపురమైన ఈ అలంపురాన్ని గూర్చి పాల్కురికి సోమనాధుని పండితారాధ్య చరిత్రలోని పర్వత ప్రకరణంలో కన్పిస్తుంది. తెలుగుసాహిత్యంలో ఇప్పటికి లభించినంతవరకు ఈఆధారమే ప్రసిద్ధమైంది. సంస్కృత సాహిత్యంలో స్కాందపురాణంలో ఈ క్షేత్రాన్ని గూర్చిన ప్రసక్తి ఉంది. ఈ క్షేత్ర ప్రసక్తి ఎక్కువగా శ్రీశైలం పశ్చిమద్వారంగా చేయబడింది.

క్రీ.శ. మూడో శతాబ్ది కాలంనుంచి ఈ ప్రాంతాన్ని పరిపాలించిన రాజవంశస్థులందరుకూడా ఈ క్షేత్రాభివృద్ధికి ఇతోధికంగా సహకరించినట్లు శాసనాధారాలు కన్పిస్తున్నాయి

అనేక ఆలయాలు కలిగిన ఈ అలంపురి క్షేత్రంలో ఎక్కువగా బాలబ్రహ్మేశ్వరస్వామి, జోగులాంబ, నరసింహస్వామి, సూర్యనారాయణ ఆలయాలు ప్రసిద్ధి చెంది ఉన్నాయి.

తెలుగు సాహిత్యంలో వ్యాసాలు, కథలు, అనేకం ఈ క్షేత్రాన్ని గూర్చి ప్రశంసించగా ప్రత్యేకంగా ఈ క్షేత్రాన్నిగూర్చిన కావ్యాలు రెండున్నాయి.

1. పతీబాలబ్రహ్మేశ్వర పరిణయం
2. బ్రహ్మేశ్వర పురాణం

మొదటి గ్రంథం పేరులోనే శివ-పర్వతి వివాహ ప్రాముఖ్యం కన్పిస్తుంది. దాక్షాయణి ప్రదక్షుల విషయం ఈ గ్రంథంలో మనకు కన్పిస్తున్నాయి. నన్నెచోడుని కుమారసంభవంలో ఆదిదంపతుల వివాహానికి ఈ గ్రంథంలో సతీశివుల వివాహానికి కొంచెం భేద సాదృశ్యాలు మనకు కన్పిస్తాయి. ఈ గ్రంథకర్త 19వ శతాబ్దంవాడైనా నన్నెచోడుని కుమార సంభవాన్ని చూసినట్లు మనకు ఆధారాలులేవు.

రెండో గ్రంథంలో అలంపురక్షేత్ర వర్ణనల్తోపాటు పరిసరప్రాంత వర్ణనలు, పరిసర తీర్థవర్ణనలు చేయబడ్డాయి. అందులో ప్రధానంగా నాలుగు కథలు మనకు కన్పిస్తాయి. అందులో మొదటి బాలబ్రహ్మేశ్వరుని కథ. రెండోది శీలవతి చరిత్ర. ఈ శీలవతి చరిత్ర ఆధారంగా కవి పాపనాశిని తీర్థాన్ని వర్ణించాడు. మూడోది రేణుకాదేవి కథ. నాలుగోది రససిద్ధుని చరిత్ర. ఈ రససిద్ధుని చరిత్ర చాలవరకు మహాకవి వేములవాడ భీమకవి చరిత్రతో సంబంధం కలిగి వుంది.

పైనపేర్కొన్న కావ్యాలేకాక అనేకవ్యాసాలు ఈ క్షేత్రాన్నిగూర్చి మనకు లభిస్తాయి. ఆంధ్రదేశంలోని అతిముఖ్యమైన శైవక్షేత్రాల్లో అలంపురం ప్రధానమైందిగా ఈ వ్యాసాలు పేర్కొంటున్నాయి.

అలంపుర క్షేత్రాన్నిగూర్చి జానపదుల వాడుకలో చిత్రవిచిత్రమైన కథల మనకు వినిపిస్తున్నాయి. జోగుళాంబనుగూర్చిన కథలు కూడా ఉన్నాయి. గ్రామదేవత ఎల్లమ్మే జోగుళాంబ అని జానపదుల నమ్మకం.

అలంపుర క్షేత్రనివాసి అయిన శ్రీ గడియారం రామకృష్ణశర్మ గారు ఈ క్షేత్రాన్నిగూర్చి వ్యాసాలు, కొన్ని చిన్న చిన్న పుస్తకాలు ప్రకటించారు.

తెలుగు సాహిత్యం మనకు లభించిన దానికంటె అధికంగానే లోపించిపోయినదనడం అందరు ఎరిగిన సత్యమే. కాలగర్భంలో కలిసిన ఆ సాహిత్యంలో అలంపుర క్షేత్ర సాహిత్యం ఎంత వుందో తెలియదు. కాలగమనంలో ఈ క్షేత్రసాహిత్యానికి సంబంధించిన గ్రంథాలు ఏవైనా లభిస్తే అదృష్టవంతులమే.

అలంపురంలోని అనేక ఆలయాలు శిథిలావస్థలో ఉన్నాయి. వాటిని పునరుద్ధరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అనేక శాసనాలు శిథిలావస్థలో ఉన్నాయి. వాటిలో కొన్నిటిని అలంపుర మ్యూజియంలో భద్రపరచారు. మిగిలినవి కూడ జాగ్రత్తపరచవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఈ నా పరిశోధన అలంపుర క్షేత్ర అభివృద్ధికి ఏ కొంతైనా సూచనప్రాయం కాగలదని విశ్వసిస్తున్నాను.

—o—

SRI VENKATESWARA CENTRAL LIBRARY & RESEARCH CENTRE
TIRUPATI